14-10Pg1exHMNWJQE:Layout 1 1/1/02 6:32 AM Page 1

సాహితీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

14-10-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 255, పేజీలు : 10+6 వెల : 6.50

**రామమందిరం ప్రాణప్రతిష్ఠ రోజున అయోధ్య రావొద్దు: ట్రస్టు**

**హాలీవుడ్ హీరో మైఖేల్ డగ్లస్‌కు సత్యజిత్‌రే అవార్డు**

# అందరికి 'ఆరోగ్య సురక్ష'



## రాష్ట్రంలో ఇప్పటి వరకు 5216 సురక్ష క్యాంపులు

**ఎటువంటి వ్యాధి చికిత్సకైనా ప్రభుత్వం భరోసా**

**ప్రకాశం జిల్లాలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్**

**విజయవాడ, గుంటూరు, విశాఖలో పిల్లల ఆస్పత్రులు: సిఎం జగన్**

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ అంటే అవగాహన లేని వ్యక్తి ఉండకూడదని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఆరోగ్యశ్రీ చికిత్సల కోసం వెళ్లే రోగులకు ప్రయాణ చార్జీలు కుడా ఇవ్వాలని ఆదేశించారు.ప్రతి ఒక్కరి ఫోన్లోను ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్లోడ్ చేయాలన్నారు. దీంతో పథకం పర్యవేక్షణ సులభతరం అవుతుందన్నారు.ఎటువంటి ప్రాణాంతక వ్యాధికి చికిత్స అవసరమైన అది జగనన్న ప్రభుత్వం అందిస్తోందనే భరోసా ప్రతి ఒక్కరి ఇవ్వాలన్నారు. క్యాన్సరో,గుండె జబ్బో,బోన్ మ్యారోనో మరే దైనా ప్రమాదకరమైన వ్యాధికైనా ప్రభుత్వం ఎంత ఖర్చయిన భరించి వైద్యం అందిస్తుందన్నారు.మన రాష్ట్రంలోనే కాక,పక్క రాష్ట్రాల్లోని ఆస్పత్రులను అందుబాటులో ఉంచు తుందన్నారు. వైద్యఆరోగ్యశాఖపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమానికి విశేషస్పందన లభిస్తోందన్నారు.ఈ నెల 11 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 1,22,69,512 కుటుంబాలపై ఆరోగ్యసిబ్బంది సర్వే చేసినట్లు తెలిపారు.ఇప్పటి వరకు మొత్తంగా 3,17,65,600 మంది ఆరోగ్య సిబ్బంది కవర్ చేసినట్లు వివరించారు.జగనన్న ఆరోగ్యసురక్ష పరిధిలో క్యాంపులకు స్పెష లిస్టు వై ద్యులను పంపే విషయంలో మరింత శ్రద్ధను వహించాలన్నారు,ప్రతి క్యాంపుకు తప్పని సరిగా నలుగురరు వైద్యులు వెళ్ళాలన్నారు. అందులో ఇద్దరు స్పెషలిస్టులు ఉండేలా చూడాల న్నారు. దీనికి తగినట్లుగా స్పెషలిస్టులను అందుబాటులో ఉంచేలా చూసుకోవాలన్నారు అలాగే పరీక్షలు చేసేటప్పుడు మరింత నిర్ధారణ కోసం అదనపు పరీక్షలు కుడా చేసి,సరైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఇప్పటి వరకు 5216 ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించినట్లు తెలిపారు.ఈ శిబిరాల్లో తీవ్ర ఆరోగ్య సమస్యలున్న వారిని గుర్తించామన్నారు. వారికి అవసరమైన వైద్యం చేయిస్తామన్నారు. గుర్తించిన వారికి చేయూతనిచ్చి వారికి మెరుగైన చికిత్సలు అందిస్తామన్నారు.రోగికి నయం అయ్యేంత వరకు విలేజీ క్లినిక్,ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో వారికి చేయూతనిస్తామన్నారు. ఇందులో ప్రజాప్రతినిధులను, పార్టీ శ్రేణులను మమేకం చేస్తామన్నారు,మొత్తం 5 ధశల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు. మొదటి దశలో వాలొంటీర్లు.గృహా సారధులు ప్రతి ఇంటికీ వెళ్ళి ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి వివరిస్తారు. రెండో దశలో ఏఎన్ఎంలు, సీహెచ్‌దవోలు,ఆశా వర్కర్లు ప్రతి ఇంటికి వెళ్ళి పరీక్షలు చేయడానికి వెళ్తారు.ఆరోగ్యశ్రీపై అవగాహన కల్పిస్తారన్నారు. మూడో దశలో వాలంటీర్లు.గృహసారధులు, ప్రజా ప్రతినిధులు క్యాంపు ఏర్పాటు, తేదీ. వివరాలు తెలియ చేస్తారన్నారు.నాలుగో దశలో క్యాంపులను ఏర్పాటు చేసామన్నారు, వీటికి మంచి స్పందన వచ్చిందన్నారు.ఐదో దశలో అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి వారికి నయం అయ్యేంత వరకు చేయూత నిస్తా రని వివరించారు. ఏఎన్ఎం/సిహెచ్‌ఓల ఇం టింటి సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో అవసరమైన శిక్షణను, ప్రచార సామాగ్రిని టెస్టింగ్ కిట్లను, ఔషదాలను,అవసరమైన ఇతర సామాగ్రిని ముందుగానే వారికి అందజేయాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో సాధారణ వ్యాధుల ≫2



శుక్రవారం రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతున్న కోస్తాజిల్లాల జైళ్ల శాఖ డిఐజి రవికిరణ్

# చంద్రబాబు పూర్తి ఆరోగ్యంతో ఉన్నారు..

**రోజుకు 3సార్లు వైద్య పరీక్షలు**

**భద్రతా లోపాలున్నాయనే వార్తలు నమ్మొద్దు**

**హైప్రొఫైల్ ఖైదికి ఇచ్చే అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం**

**ఆయన కదలికలు సీసీటీవీలో రికార్డు**

**దుష్ప్రచారం చేసే వారిపై తగిన చర్యలు**

**కోస్తా జిల్లాల జైళ్ల శాఖ డిఐజి రవికిరణ్**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోగ్య, భద్రత విషయంలో అప్రమత్తంగా ఉంటూ అన్ని చర్యలు తీసుకుంటున్నామని కోస్తా జిల్లాల జైళ్ల శాఖ డిఐజీ రవికిరణ్ స్పష్టం చేశారు. శుక్రవారం రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన ఆయన పలు అంశాలను వివరించారు. చంద్రబాబు నాయుడుకు సంబంధించి భద్రత విషయంలో ఎటువంటి అనుమానాలు అక్కర్లేదన్నారని డిఐజీ రవికిరణ్ పేర్కొన్నారు. మొదటి నుంచి హైప్రోఫైల్ ఖైదీకి ఇచ్చే అన్ని సౌకర్యాలు చంద్రబాబుకు ఇస్తున్నామని స్పష్టం చేశారు. 24/7 చంద్రబాబు నాయుడుకు ఒక హెడ్ వార్డర్, ఆరుగురు వార్డర్లతో స్నేహ బరాక్ వద్ద భద్రత ఏర్పాటు చేశామన్నారు. వీరంతా నిరంతరం అందుబాటులో ఉన్నారన్నారు. చంద్రబాబు నాయుడుకు వచ్చే ఆహారం, ఇతర అంశాలను తనిఖీ చేసి అందించేందుకు ఒక జైలర్ స్థాయి అధికారిని ప్రత్యేకంగా నియమించామన్నారు. బయట నుంచి వచ్చిన భోజనాన్ని పరీక్షించి మరీ లోపలికి పంపుతున్నామని స్పష్టం చేశారు. ఎస్పీ సలహా, సూచనలు పాటిస్తూ ఎప్పటికప్పుడు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.చంద్రబాబు ఆరోగ్యపరిస్థితి బాగానే ఉందని వెల్లడించారు.జైలులో ఉన్న ≫2



# విద్యాసంస్థలకు నేటి నుంచి దసరా సెలవులు

**3,295 అధ్యాపక పోస్టుల భర్తీ: మంత్రి బొత్స**

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని విద్యాసంస్థలకు దసరా సెలవులు ప్రకటించినట్లు రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. 14వ తేదీ నుంచి ఈనెల 25వరకు ఈ శెలవులు కొనసాగుతాయన్నారు.రాష్ట్రంలో 3,295 అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తున్నామని తెలిపారు.మంత్రి బొత్స మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో విప్లవాత్మకమార్పులు తీసుకుని ≫2



# 26 నుంచి ఉత్తరాంధ్ర మంత్రుల బస్సు యాత్ర

**విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉత్తరా ంధ్రలో తొలివిడత బస్సుయాత్ర అక్టోబర్ 26 నుంచి 9వరకు ఉత్తరాంధ్రలో ఇచ్ఛాపురం నుంచి మొదలవుతుందని విజయనగరం జిల్లా గజపతినగరంలో 27న, 28న భీమిలి, 30న పాడేరులో, 31న శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలో బస్సుయాత్ర సమావేశం జరుగుతుందని వైసీపీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి తెలిపారు. రాజ్యాధికారం అన్ని వర్గాలకు అందించాలన్న ధ్యేయతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని అన్ని ప్రధాన పదవులు వెనుక బడిన వర్గాలకు కేటాయించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, చంద్రబాబు ఆరోగ్యం గురించి ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని బాబు కుటుంబ సభ్యుల సూచనలు కోర్టు పరిగణలోకి తీసుకుంటే ఆచరిస్తాం అని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర మంత్రుల సామాజిక బస్సుయాత్ర 26న ఇచ్ఛాపురం, 27న గజపతి ≫2

# టిడిపివి ప్రయోజనం లేని వ్యూహాలు

**-ఎంపి విజయసాయిరెడ్డి** 6లో

# లోకల్, నాన్‌లోకల్ మధ్య యుద్ధం



**పురందేశ్వరి, పవన్ అంతా ఎన్ఆర్ఎలే**

**చంద్రబాబు ఇంట్లో కంటే జైల్‌లోనే ఆరోగ్యంగా ఉన్నారు: మంత్రి అమర్‌నాథ్**

**విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** బీజెపీ రాష్ట్ర అధ్యక్షురాలు, జననేత నేత పవన్ కళ్యాణ్, ఈనాడు రామోజీరావు, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ , టీవీ 5 యాజమాన్యాలు నాన్ రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ (ఎన్ఆర్ఏ) అని, వీరంతా పక్క రాష్ట్రాల్లో ఉంటూ, ఈ రాష్ట్రం పై అనుక్షణం విషం చిమ్ముతున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమరనాథ్‌లు అన్నారు.శు క్రవారం ప్రభుత్వ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. విశాఖను పరిపాలన రాజధానిగా చేసే క్రమంలో సీఎంతో సహా పలువురు అధికార్లకు అవస రమైన నివాసగృహాలు సమకూర్చేందుకు ప్రభు త్వం కమిటీని నియమించిందని, అప్పటినుంచి కొన్ని పత్రికలు, చంద్రబాబునాయుడు మీడియా ఛానల్స్ ఉత్తరాంధ్రపై విషం చిమ్ముతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.ఇవి ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు. ఈనాడు పుట్టింది విశాఖలోని వ్యాపార కార్యకలాపాలను విస్తరించింది ఈ ప్రాంతంలోనే, తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే విధంగా రామోజీరావు వ్యవహరిస్తున్నారని, అమరావతిలో ఆయన పెట్టిన పెట్టుబడులు ఎక్కడ దెబ్బ తింటాయో అన్న బాధతో ఈ ప్రాంతాన్ని అన్ని రకాలుగా దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారని ఆరోపించారు. అధికార వికేంద్రీకరణతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని సీఎం భావిస్తుంటే, రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఈ రా ష్ట్రంలో లోకల్,నాన్‌లోకల్ మధ్య యుద్ధం జరుగుతోందన్నారు.నాలుగున్నరేళ్లుగా చంద్రబాబు ఎప్పుడైనా ఈ రాష్ట్రంలో ఉన్నారా? ప్రతిపక్ష నాయకుడిగా ఈ రాష్ట్రంలో ఉండాల్సిన బాధ్యత ఆయనకు లేదా? మంత్రి ప్రశ్నించారు. పోనీ 2014ఆయన సీఎంగా ఉన్నప్పుడు కూడా రాష్ట్రంలో లేరని 300 కోట్ల రూపాయలతో జూబ్లీ హిల్స్‌లో నిర్మించిన ప్యాలెస్‌లోనే కాలం గడిపారన్నారు. రాష్ట్రానికి చెందినవారైతే కుప్పంలోనే అయినా ఆయన ఇల్లు కట్టుకునే వారు కదా? అని ఆయన అన్నారు. దీన్ని బట్టి ఆయన నాన్ రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ (ఎన్ఆర్ఏ) అని చెప్పడానికి ఇంకేం కావాలని మంత్రి ప్రశ్నిం చారు. నాలుగు సంవత్సరాల నుంచి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో నివాసం ఉన్నారా? చంద్రబా బుకు అవసరం వచ్చినపుడు ఏపీకి వస్తారని, ఆయనకు రాజకీయంగా ఉపయోగపడేందుకు అప్పుడప్పుడు చుట్టపుగా ఏపీకి వచ్చి తిరిగి వెళ్లి పోతున్నారన్నారు.గాజువాక నుంచి పోటీ చేసిన పుడు తాను గెలిచినా ఓడినా గాజువాక ప్రజల తో ఉంటానని చెప్పిన పవన్ కళ్యాణ్ ఓడి పోయాక ఎన్నిసార్లు గాజువాక వచ్చారని ఆయన ప్రశ్నించారు. పురందేశ్వరీ ఈ ≫5



# 'క్వాష్‌'పై సుప్రీం విచారణ 17కు వాయిదా

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ స్కామ్‌లో తెలుగుదేశం పార్టీ నేత నారా చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఈ నెల 17కి వాయిదా వేసింది.ఈ కేసులో శుక్రవారంకూడా భారత అత్యున్నత న్యాయస్దానంలో సెక్షన్17ఏ చుట్టూనే చంద్రబాబు,సీఐడీ తరపు న్యాయవాదుల నడుమ వాదనలు తీవ్రస్థాయిలో సాగాయి.చంద్రబాబుపై రాజకీయ కక్షసాధింపు చర్యతోనే సీఐడీ కేసు నమోదు చేసిందని ఆయన తరపున న్యాయవాది సిద్దార్ లూథ్రా వాదించారు.సవరించిన చట్ట నిబంధనల నుంచి ఈ కేసులో చంద్రబాబుకు సెక్షన్ 17ఏ వర్తిస్తుందని స్పష్టం చేసారు.ఈ కేసులో న్యాయస్దానం నిర్ణయం కీలకమైందని, తాత్సర్యం చేయకుండా తీసుకోవాలన్నారు.స్కిల్ కేసు విచారణకు ఫైబర్‌నెట్ కేసుతో సంబంధం ఉందన్నారు. మరో కేసులో చంద్రబాబును 16న విజయవాడ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టేందుకు వారెంట్ తీసుకున్నారని కోర్టు దృష్టికి తీసుకుని వచ్చారు.కేసులపై కేసులు పెట్టి తమను సర్కస్ చేయిస్తున్నారని వ్యాఖ్యానించారు.ఇక్కడ కూడా 17ఏను ఛాలెంజ్ చేస్తున్నారా? అని లూథ్రాను జస్టిస్ త్రివేది ప్రశ్నించగా అవును 17ఏ ప్రతి చోటా వర్తిస్తుందని లూథ్రా తెలిపారు.అంటే నేరశోధన నివేదికలు,ఇతరంశాలు, ఆధారాలున్నా,17ఏని వర్తించి కేసులు క్వాష్ చేయాలనే వాదన సరైనదేనా అని న్యాయమూర్తి ప్రశ్నించారు.17ఏ సెక్షన్ ఇదే చెబుతుందనే స్థిర అభిప్రాయంతో ఉన్నారా అని ధర్మాసనం న్యాయమూర్తులు జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్‌బేలా ఎం,త్రివేది ప్రశ్నించారు. సీఐడీ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు విన్పిస్తూ ≫2

**అంగళ్ళు ఘటనలో బాబుకు ముందస్తు బెయిలు** 2లో



# ఇక వైఎస్సార్ రంగస్థల పురస్కారాలు

**ఎన్టీఆర్ పురస్కారాలు కొనసాగుతాయి: పోసాని**

**విజయవాడ.అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు నాటక రంగం ప్రోత్సహానికి, అభివవృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న రంగస్దల సమాజాలకు.పరిషత్‌లకు ఈ ఏడాది నుంచి వైఎస్సార్ రంగస్దల పురస్కారం కింద రూ.5లక్షల నగదు బహుమతిని ఇవ్వాలని సీఎం జగన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ఏపీ చలనచిత్ర,నాటక.టీవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణ మురళి తెలిపారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాటకరంగ కళాశాలలకుఅందించే పురస్కారాలు కొనసా ≫2

# దేశంలో కరోనా తాజా కేసులు-37

**నవరాత్రి బ్రహ్మోత్సవాలకు**

# తిరుమల సిద్ధం

**రేపటి నుంచి వాహనసేవలు, నేడు అంకురార్పణతో శ్రీకారం**



**తిరుమల, అక్టోబరు 13ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి నవరాత్రి బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సకల ఏర్పాట్లు చేసింది. ఇందుకోసం ఇప్పటికే తిరుమలగిరులను సర్వాంగసుందరంగా విద్యుద్దీపాలతో, పుష్పాలతో అలంకరించారు. భక్తులను స్వాగతిస్తూ స్వాగత తోరణాలు సిద్ధం చేశారు. వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే నవరాత్రి బ్రహ్మోత్సవాలకు తొలి ఘట్టంగా శనివారం రాత్రి అంకురార్పణతో మొదలుకానున్నాయి. సకలదేవతలను ఆహ్వానిస్తూ తిరుమలేశుని సర్వసేనాధిపతి విశ్వక్సేనులవారు ఆలయ మాఢవీధుల్లో ఊరేగుతూ ఆలయం లోనికి చేరుకుంటారు. దీంతో నవరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం పడుతుంది. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, అవరోహణం ఉండవు.తొలివాహనంగా ఆదివారం రాత్రికి పెద్దశేషవాహన సేవతో మొదలై చివరగా అక్టోబర్ 23వతేదీ సోమవారం ఉదయం చక్రస్నానంతో ఉత్సవాలు ముగుస్తాయి. ఆలయ మాఢవీధుల్లో భక్తుల మధ్య భగవంతుని వాహనసేవలు నిర్వహిస్తుండటంతో దసరా సెలవులు ప్రారంభంతో భారీగా భక్తులు తిరుమ లకు చేరుకో నున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లు టిటిడి ధర్మ కర్తల మండలి ఛైర్మన్ భూమన కరుణా కర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అధికారయంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించారు. ఆలయ మాఢ వీధుల్లో ఉండే భక్తులకు గ్యాలరీలు, తాగునీరు, అన్నప్రసాదాలు, మజ్జిగ,వైద్యసేవలు అన్నీ అందుబాటులో ఉంచారు. నేటి సాయం త్రం జరిగే అంకురార్పణతో మొదలవుతున్నాయి. సాయంత్రం శ్రీవారి సేనాధిపతి శ్రీవిశ్వక్సేనులు ఆలయానికి నైరుతిమూలలో వున్న వసంతమండపానికి ఛత్రఛామర మంగళవాయిద్యాలతో వెళతారు. అక్కడ పుణ్యాహావచనం, భూమిపూజ తదితరాలు నిర్వహించి పుట్టమనున్న సేకరించి మృత్సంగ్రహణంచేస్తారు. ప్రదక్షిణగా ఆలయం లోనికి చేరుకుంటారు. నవధాన్యాలతో అంకురార్పణం జరుగుతుంది.బ్రహ్మోత్స ≫2

# ఉత్తరాంధ్ర, సీమ అభివృద్ధికి కమిటీ

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** దసరా నుంచి ఏపీ సీఎం జగన్ కార్యనిరా ్వక వ్యవస్దను ప్రారంభించే అవకాశాలు లేవు.సీఎం జగన్ తాత్కాలికంగా ఒకటి,రెండు రోజులు లాంఛనంగా మజిలీ చేసి పరిపాలనా వ్యవహారాలు మాత్రమే చక్కబెట్టే అవకాశం ఉందని తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. న్యాయ పరమైన అంశాల దృష్ట్యా ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం ఈ విషయంలో కొంత అవగాహనతో ముందుకు వెళ్ళాలని నిర్ణయించుకుంది.ఇదే సందర్భంలో ఉత్తారంధ్ర.రాయలసీమ వెనుక బడిన ప్రాంతాల అభివృద్ది లక్ష్యంగా కీలక వ్యవహరించాలని స్దిరంగా నిశ్చయించింది.ఇందులో భాగంగా ముగ్గురు ఉన్నతాధికారులతో ఒక కమిటీ ఉత్తరాంధ్ర ,రాయలసీమఅభివృద్ది ప్రధానంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఏర్పాటు చేసారు.విశాఖలో ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో పాటుగా, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన కార్యదర్శులు,హెచ్‌వోడిలు, ప్రత్యేక అధికారులు ఇక నుంచి ఉత్తరాంధ్ర జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉత్తర్వులు ఇచ్చింది.ఆయా కీలకశాఖల అనుబంధ కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించింది. ఇందులో భాగంగానే ట్రాన్సిట్ అకామిడేషన్‌ల గుర్తింపు కోసం ఆర్ధికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ ≫5



శుక్రవారం గాజాపై ఇజ్రాయెల్ బాంబుదాడి దృశ్యం

# 'భాస్వర' బాంబులు!

**గాజాపై దాడులను ముమ్మరం చేసిన ఇజ్రాయెల్**

**ఆరు రోజుల్లో ఆరువేలుపైగా బాంబులు ప్రయోగం**


**బందీలను నరికి చంపుతున్న హమాస్ దళాలు**

**పోరు తీవ్రతపై ఆందోళనలో పలు దేశాలు**

**టెల్‌అవీవ్, అక్టోబరు 13:** గాజాపై వైమానిక దళం భీకర దాడులు చేస్తోంది. ఆరు రోజుల వ్యవధిలో ఆరువేలకు పైగా బాంబులు గాజాపై జారవిడిచినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. హమాస్ ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తోంది. ఇప్పటివరకు గాజాలోని 3,600 హమాస్ స్థావరాలపై దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ వైమానిక దళం ఒక ప్రకటనలో పేర్కొంది. ఆరురోజుల్లో నాలుగువేల టన్నుల బరువున్న ఆరువేల బాంబులను గాజాపై జారవిడిచినట్లు తెలిపింది. మరోవైపు యుద్ధంలో ఇజ్రాయెల్ వైస్ పాస్ఫరస్ బాంబులు ఉపయోగిస్తోందని ≫2

14-10Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:31 AM Page 1





బాగ్దాద్‌లోని తహ్రీర్ స్క్వేర్‌వద్ద ఇజ్రాయెల్ వ్యతిరేక ఆందోళనకారులు భారీగా జరిపిన ప్రదర్శన దృశ్యం

# సుప్రీం విచారణ 17కు వాయిదా

≫ చట్టాన్ని రద్దు చేసినా, వెనక్కి తీసుకున్నప్పటికీ నేరం జరిగినప్పుడు ఉన్న చట్టమే వర్తిస్తుందన్నారు కొత్త చట్టం అమలులోకి రాకముందే నేరం జరిగింది కాబట్టి సవరణ చట్టం ఈ కేసుకు వర్తించ దన్నారు. చట్టసవరణ ముందు కేసు కాబట్టి 17ఏ వర్తించదని రోహత్గీ వాదించారు. 17ఏ అనేది పుట్ట కముందే నేరం జరిగింది. కాబట్టి ఈ కేసుకు చట్టసవరణ వర్తించదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. 17ఏ అన్నదినిజాయితీకి రక్షణ కల్పించే కవచమే. అవినీతి పరులను రక్షించేందుకు 17ఏ సాధనం కాకూడద న్నారు. 2018లో చట్ట సవరణ జరిగింది కాబట్టి 2014, 2015 కేసులను బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద పరి గణించలేము కదా? అన్నారు. సెక్షన్ 19 మాదిరిగా 17ఏ సంపూర్ణంగా కేసు నమోదుకు నిరోధం కల్పిం చలేదన్నారు. ఈ చట్టం వచ్చిన భవిష్యత్తులో నిజాయితీ పరులైన అధికారులు ఇబ్బంది తలెత్తకుండా ఉండటం కోసమని గమనించాలన్నారు. ఈ కేసులో వాద,ప్రతివాదనలను విన్నకోర్టు విచారణను మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేసింది.

# అంగళ్లు ఘటనలో బాబుకు ముందస్తు బెయిలు

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టులో అంగళ్లు ఘటనలో విపక్షనేత చంద్ర బాబుకు భారీ ఊరట లభించింది. హైకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అన్నమయ్య జిల్లా అంగళ్లు అల్లర్ల ఘటనకు కీలక బాధ్యుడంటూ ఆ జిల్లా ముదివేడు పోలీసులు చంద్రబాబుపై కేసు నమోదు చేసారు. అంగళ్ళు అల్లర్ల కేసులో విపక్షనేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ హైకోర్టులో విచారణ నిన్న పూర్తయింది. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. తీర్పును శుక్రవారం వెల్లడిస్తామని తెలిపింది. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి' ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. తీర్పును శుక్రవారం ప్రకటించింది. చంద్రబాబు అంగళ్ళులో ఉద్దేశపూరిత ప్రసంగం చేసి,కార్యకర్తలను రెచ్చగొట్టారని ప్రభు త్వ న్యాయవాది పొన్నవోలు సుధాకరరెడ్డి హైకోర్టులో వాదించారు. చంద్రబాబు ప్రోద్బలంతోనే ఆయన అనుచరులు అల్లర్లు సృష్టించారని ఆరోపించారు. ఈ దాడిలో పలువురు గాయపడినట్లు వివరిం చారు. పిటిషనర్ ఈ కేసులో పోలీసులపైకి సైతందాడులకు పురికొల్పారని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి పేరిట ఆగస్టు4న అన్నమయ్య జిల్లాలో చంద్రబాబు పర్యటించారు. అంగళ్ళు మీదుగా ఆయన వెళ్తున్నప్పుడు టీడీపీ,వైకాంగ్రెస్ శ్రేణుల నడుమ పరస్పర కవ్వింపు చర్యలు చోటు చేసుకున్నాయి. ఇవి తీవ్రఘర్షణలకు దారితీసాయి. ఈ ఘటనలో ఉభయపక్షాల కార్యకర్తలతో పాటు, పోలీసులు గాయపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి పలువురు ఫిర్యాదులను అనుసరించి కేసులు నమో దయ్యాయి. చంద్రబాబుతో సహా టీడీపీకి చెందిన 179 మంది నేతలపై కుట్రలకేసు మండలం ముది వేడు పోలీసులు కేసులు నమోదు చేసారు. ఇందులో చంద్రబాబును ఏ-1 నిందితునిగా చేర్చారు. కేసులో కొందరు నిందితులకు బెయిల్ లభించింది. చంద్రబాబు ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం గత నెల 26న హైకోర్టులో పిటిషన్ వేసారు. ఇందుకు సంబంధించి గురువారం జరిపిన విచారణలోను చంద్రబాబు తరపు న్యాయవాది పోసాని వెంకటేశ్వరరావు వాదిస్తూ చం ద్రబాబుపై అధికార పార్టీ నేతలే దాడిజేసి, వాళ్ళే కేసుపెట్టారని కోర్టుకు తెలిపారు. ఇందుకు సంబంధించి కొన్ని వీడియో క్లిపింగ్స్‌ను ఆయన న్యాయస్థానం ముందు ఉంచారు. ఇరు పక్షాల వాదనలు విన్న తరువాత హైకోర్టు తీర్పు నిన్న రిజర్వు చేసింది, నేడు చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేస్తూ బెయిల్ మంజూరు చేసింది.

# అందరికి 'ఆరోగ్య సురక్ష'

≫ తో పాటు దీర్ఘకాలిక వ్యాధులు. గర్భిణీలు, బాలింతలు తగిన బరువులేని పిల్లలు,క్షయ,కుష్టు సంక్రమించని,సంక్రమించే వ్యాధులతో బాధ పడేవారిపై ప్రత్యేక దృష్టి సారించేలా చూడాలన్నారు. ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో సికిల్‌సెల్ అనీమియా,మలేరియా,డెంగ్యూ తదితర వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాల న్నారు.పట్టణ ప్రాంతాల్లోని మురికివాడ ప్రజలకు పూర్తిస్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాల న్నారు.వారిలో ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా వెంటనే తగిన వైద్యసేవలు అందజేయా లని ఆదేశించారు.ముఖ్యంగా శిశువులు,బాలలు, యుక్త వయస్సుల్లోని బాలికలు, మహిళలు, గర్భిణీలు,బాలింతలు ఎటువంటి రక్తహీనతకు గురికాకుండా తగు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందజేయాలని సీఎం జగన్ ఆదేశించారు..అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధులతో బాధపడే విద్యార్థులను గుర్తించి, వారికి కుడా తగు వైద్య సేవలు అందజేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు రక్తహీనతతో ఉన్నవారిని గుర్తించారన్నారు.వారికి పౌష్టికాహా రాన్ని అక్కడే అందించేలా ఎస్ఓపీ రూపొం దించాలన్నారు. పుట్టుకతో వివిధ రోగాలతో బాధపడుతున్న వారికి 251 మందిని శిబిరాల్లో గుర్తించామని అధికారులు అన్నారు.దివ్యాంగులకు సర్టిఫికేట్లు ఇచ్చే విధానంలో మార్పులురావాలన్నారు.నిపుణులైన వైద్యులు ఆరోగ్య సురక్షా శిబిరాలకు వస్తున్నప్పుడు అక్కడే వీరికి సర్టిఫికెట్లు జారీ చేసేలా ఆలోచన చేయాలన్నారు.తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పెన్షన్లు ఇచ్చే కార్యక్రమం,వారికి అవసరమైన ఖరీదైన మందులు అందించే కార్యక్రమం కుడా జరగాలని సీఎం జగన్ అన్నారు.నాకు మందులు అందడంలేదన్న మాట రోగుల నుంచి రాకూడదన్నారు.ఆరోగ్యశ్రీ హెల్ప్‌డెస్క్‌లు రోగులకు సంపూర్ణ సేవలు అందించే విధంగా చూడాలని సీఎం జగన్ సూచించారు.అన్ని ఆస్పత్రుల్లో సీసీ కేమెరాలు తప్పని సరిగ్గా ఏర్పాటు కావాలని సీఎం జగన్ ఆదేశించారు.రోగుల పట్ల మనం సానుకూల దృక్పథంతో ఉండాలన్నారు. తిరుపతి తరహాలోనే చిన్న పిల్లల కోసం అత్యాధునిక ఆస్పత్రిని విజయవాడ- గుంటూరు,విశాఖపట్టణంలో ఏర్పాటు చేయాలన్నారు. ప్రకాశం జిల్లాలో కుడా కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటుకు చర్యలు తీసుకో వాలని సీఎం జగన్ ఆదేశించారు.వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, వైద్యఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి(ఎఫ్ఏసీ) అజయ్‌జైన్,వైద్యఆరో గ్యశాఖ కార్యదర్శి(కోవిడ్-19) మంజుల డీ హోస్మణి,ఆరోగ్య ,కుటుంబ సంక్షేమశాఖ డైరక్టర్ జె.నివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చంద్రబాబు పూర్తి ఆరోగ్యంతో ఉన్నారు..

≫ వైద్యాధికారులు రోజుకు మూడు సార్లు ఆయనకు వైద్య పరీక్షలు చేయిస్తున్నారన్నారు. చంద్రబాబు జైల్లోకి వచ్చినప్పుడు 66కిలోలు ఉండగా, ప్రస్తుతం 67 కిలోల బరువుకు చేరుకున్నారని వివరించారు. చంద్రబాబు బరువు తగ్గారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు.చంద్రబాబు ఆరోగ్యంపై ఎలాంటి భయాలు అవసరం లేదన్నారు. కొంత డీహైడ్రేషన్‌కు గురై చర్మ సంబంధిత సమస్యలు తలెత్తిన మాట వాస్తవమేనని, అయితే వెంటనే డెర్మటాలజిస్ట్‌లను రప్పించి చికిత్స అందించామన్నారు. తాగునీరు, భోజనం విషయంలో నిబంధనల ప్రకారమే చర్యలు తీసుకుం టున్నామన్నారు. ఏ మందులు ఇస్తున్నారనేది డాక్టర్‌కు, పేషెంట్‌కు మధ్య ఉండే ప్రైవసీ అన్నారు. చంద్రబాబు నాయుడు రోజూ వినియోగిస్తున్న మందులనే వాడుతున్నారన్నారు. చంద్రబాబు ఆరోగ్యంపై దుష్ప్రచారం తగదన్నారు. జైల్లో 2వేల మంది ఖైదీలు ఉంటారన్నారు. వారిలో ప్రతీ ఒక్కరి ఆరోగ్యంపై బాధ్యత తమపైనే ఉందన్నారు. వాటర్ పొల్యూషన్ కారణమైతే అందరికీ రావాలి కదా అని ప్రశ్నిం చారు. స్టెరాయిడ్స్ అంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నామన్నారు. హెల్త్ బులెటిన్స్ రోజూ విడుదల చేస్తామన్నారు. చంద్రబాబుకు నిబంధనల ప్రకారం ఏసీ, కూలర్స్ ఇవ్వలేమన్నారు. ఏసీ వసతి జైళ్ల మ్యాన్యువల్‌లో లేదని తెలిపారు. దోమ తెర ఇచ్చామన్నారు. కోర్టు నుంచి ఏం ఆర్డర్స్ వస్తే వాటి ప్రకారం నడుచుకుటున్నామని వెల్లడించారు. మాపై ఎటువంటి ఒత్తిళ్లూ లేవని స్పష్టం చేశారు. చంద్రబాబుకు భద్రతా లోపాలు ఉన్నాయన్న వార్తలు నమ్మొద్దన్నారు. చంద్రబాబు దగ్గరకు వేరే ఏ ఖైదీని అనుమతించడం లేదని డీఐజీ రవికిరణ్ స్పష్టం చేశారు. చంద్రబాబు ప్రతీ మూమెంట్ సిసిటీవీలో రికార్డవుతుందన్నారు. చంద్రబాబు ఉంచిన బ్యారెక్ చాలా విశాలంగా ఉందని తెలిపారు. జైలులోకి డ్రోన్ వచ్చిందన్న వార్త పూర్తిగా అవాస్తవమేనన్నారు. ఊహించని రీతిలో తప్పుడు వార్తలు రావడంతో స్పష్టతనిస్తున్నామన్నారు. ఇకపై ఎవరైనా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఇప్పటికే తప్పుడు వార్తలు ప్రచారం చేసిన వారిని హెచ్చరిస్తున్నామని డిఐజీ పేర్కొన్నారు.



శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన జి-20 పార్లమెంటరీ స్పీకర్ల సదస్సుకు హాజరైన ప్రతినిధులు

# ఇక వైఎస్సార్ రంగస్థల పురస్కారాలు

≫ గుతాయన్నారు. నంది నాటక అవార్డు ఫైనల్స్ నవంబరు మాసాంతంలో గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుగుతాయన్నారు. ఈ ప్రదర్శనలకు రాష్ట్ర వ్యాప్తంగా 38 నాటకాలు, నాటికలను ఎంపిక చేసినట్లు తెలిపారు. కళాకారులకు గుర్తింపు కార్డుల జారీకి ఈ నెల 15 నుండి ఆన్‌లైన్ దరఖాస్తుకు అవకాశం కలిస్తున్నామన్నారు. రాష్ట్రంలో రంగస్థల కళాకారులకు అండగా నిలిచింది దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి అన్నారు. ఆయన నంది నాటకోత్సవాలను ఘనంగా నిర్వహించారన్నారు. నాటకోత్సవాలంటే హైదరాబాద్ రవీంద్రభారతీకి వచ్చే పరిస్థితులను మార్చి ప్రతి జిల్లా కేంద్రంలో ఈ ఉత్సవాలను అందుబాటులోకి తెచ్చారన్నారు. కళాకారులకు అండగా నిలిచిన ఘనత చరిత్రలో ఆయన పేరిట లిఖించి ఉంటుందన్నారు. అందుకే ఆయన పేరిట ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న కళాకారులకు అండగా ఉంటామని, వారందరికి గుర్తింపు కార్డులు, పలు సదుపాయాలు కల్పిస్తామని పోసాని కృష్ణమురళి వెల్లడించారు. ఇందుకోసం వారి నుంచి సభ్యత్వ రుసుముగాని కమీషన్ తీసుకోమని స్పష్టం చేసారు. నంది నాటక అవార్డులకు ఎటువంటి విమర్శలకు తావు లేకుండా ఉత్తమ కళాకారులను ఎంతో పారదర్శకంగా ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ రంగస్థల పురస్కారం కింద రూ.5లక్షల నగదు బహుమతిని ఇస్తామన్నారు. సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా సినిమా, బుల్లితెర కళాకారులకు, సాంకేతిక నిపుణులకు ఐడీ కార్డులు ఇస్తామన్నారు. దాని వల్ల బయటవారికి ఆర్టిస్టుల ఎంపిక సులభతరమవుతుందన్నారు., సినిమా రంగంలో మా అసోషియేషన్ ఉందని కానీ, అక్కడ సభ్యత్వం కావాలంటే డబ్బులివ్వాలన్నారు. ఇతర అసోషియేషన్‌లోను డబ్బులు తీసుకుంటారన్నారు. కానీ ఇక్కడ ఒక్క రుపాయి కుడా కమీషన్ తీసుకోమన్నారు. జూనియర్ ఆర్టిస్టులు ఎంతో కష్టపడుతున్నా వారి డబ్బు సగంఏజెంటే తింటున్నాడన్నారు. డైరెక్టర్ ఆన్‌లైన్‌లో సెర్చ్ చేస్తే కళాకారుల వివరాలన్ని వస్తాయన్నారు. మధ్యవర్తిత్వంలేకుండా సినిమాలు చేయాలన్నారు. వారికి ఇంకా ఎటువంటి రాయితీలు ఇవ్వాలన్నదే ఆలోచిస్తున్నామన్నారు.

# తిరుమల సిద్ధం

≫ వాలు జరిగే తొమ్మిది రోజులు అన్ని ఆర్జిత సేవలు, విఐపి బ్రేక్ దర్శనాలు, ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. **రేపు తొలివాహనం 'పెద్దశేష వాహనం':** నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు ఆదివారం తొలివాహనంగా ఏడుతలల శేషునిపై ఉభయనాంచారులతో కలసి విహరించనున్నారు. స్వామివారినినిత్యం కొలిచి సేవించే వారిలో శేషుడు ఒకడు. స్వామికి క్షీరసాగరంలో ,పరమపదంలో శయనమంది రంగా ,పడకగా, ఆసనంగా ,పాదుకలుగా, వస్త్రంగా ,గొడుగుగా ఆయా అవసరాలకు తగినట్లు రూపాంతరం చెంది కైంకర్యం చేసే మూర్తి. విశేష జ్ఞాన బలముకలిగినవాడు. ఈ శేషవాహనం దాస్యభక్తికి నిదర్శనం.

| SINGAM KUIL ORANGE FRIDAY DrawDate on:13/10/23 | | ROSA DEAR GOLD FRIDAY DrawDate on:13/10/23 | |
|---|---|---|---|
| DAY - SINGAM SERIES Dr No:208 | DAY - KUIL SERIES Dr No:208 | DAY - ROSA SERIES Dr No:208 | DAY - DEAR SERIES Dr No:208 |
| 1st Prize Rs.100000/- 472315 | 1st Prize Rs.100000/- 652829 | 1st Prize Rs.100000/- 932241 | 1st Prize Rs.100000/- 268493 |
| 2nd Prize Rs.7000/- 61994 | 2nd Prize Rs.7000/- 36708 | 2nd Prize Rs.7000/- 94069 | 2nd Prize Rs.7000/- 99711 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07801 16484 21867 23357 31072 | 09531 27843 29477 52872 56148 | 12061 20799 39851 41810 69956 | 25647 31531 55794 74681 74925 |
| 68305 80233 89139 94340 95215 | 58181 59543 75412 83084 87928 | 70877 72695 91165 93333 95867 | 78508 81852 85373 90021 90512 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1948 2463 2837 3770 4271 5261 7014 | 0349 0791 1960 3428 3475 3993 5703 | 0281 1869 4932 5296 5795 6095 6906 | 1151 1761 2355 3998 4242 4389 4546 |
| 7430 8577 9443 | 6033 6139 9902 | 7819 8924 9834 | 6809 8583 8597 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1808 2454 2530 4342 6559 6643 7941 | 0891 2091 2139 3483 3949 3965 6364 | 0602 0817 1690 1925 3093 4021 4379 | 1682 1919 3039 3355 4087 6784 7443 |
| 8514 8796 9185 | 6910 7205 9819 | 6222 7790 9051 | 8344 8704 8963 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0153 1646 3001 4335 5795 7478 8849 | 0110 2203 3486 4700 5928 7386 9133 | 0302 2092 3377 5238 6284 7575 8520 | 0087 2206 3414 4982 6027 7691 9329 |
| 0168 1764 3046 4638 5817 7529 9109 | 0232 2217 3549 4701 6075 7609 9335 | 0480 2263 3484 5298 6354 7580 8598 | 0163 2434 3667 4991 6066 7752 9361 |
| 0249 1772 3246 4651 6057 7545 9127 | 0369 2261 3656 4729 6165 7673 9367 | 0637 2266 3548 5326 6444 7587 8685 | 0241 2644 3934 5091 6191 7839 9625 |
| 0276 1775 3304 4787 6070 7677 9294 | 0508 2359 3664 4895 6172 7824 9415 | 0674 2269 4012 5372 6462 7646 8879 | 0311 2732 4293 5210 6480 8094 9708 |
| 0325 1827 3599 4813 6390 7707 9746 | 0773 2406 3708 4984 6224 8307 9519 | 0744 2282 4079 5434 6706 7671 9024 | 0590 2812 4314 5215 6505 8126 9806 |
| 0630 1833 3605 4821 6401 7868 9783 | 0786 2523 3739 5010 6254 8473 9695 | 0903 2293 4094 5508 6763 7686 9394 | 0776 2846 4326 5378 6546 8283 9808 |
| 0727 2035 3642 4906 6658 8008 9818 | 0949 2616 3758 5088 6528 8483 9842 | 0996 2428 4207 5519 6764 7842 9501 | 0841 2914 4407 5427 6571 8343 9835 |
| 0909 2083 3740 4922 6756 8283 9911 | 1055 2665 3968 5122 6693 8494 9898 | 1074 2463 4221 5770 6839 8109 9510 | 1053 2925 4505 5493 6576 8624 9861 |
| 1020 2101 3755 5015 6795 8285 9913 | 1096 2843 3977 5185 6738 8529 9911 | 1249 2573 4431 5916 7100 8126 9583 | 1183 3007 4550 5527 6705 8644 9895 |
| 1021 2152 3947 5018 6949 8333 9973 | 1243 2938 4078 5382 6749 8615 9985 | 1295 2608 4574 5936 7123 8137 9590 | 1194 3137 4552 5687 6995 8709 9993 |
| 1108 2190 3986 5185 6983 8588 | 1441 3056 4175 5491 6785 8840 | 1450 2717 4635 5973 7124 8183 | 1473 3185 4588 5705 7140 8842 |
| 1229 2242 3997 5192 7104 8604 | 1522 3155 4253 5630 6902 8927 | 1589 2791 4640 6043 7126 8256 | 1805 3242 4593 5738 7417 9076 |
| 1245 2283 4135 5298 7188 8751 | 1590 3263 4380 5729 7107 8960 | 1683 2972 4809 6075 7364 8437 | 1820 3318 4646 5874 7541 9094 |
| 1339 2417 4150 5596 7234 8774 | 1804 3281 4478 5810 7254 8970 | 1708 2994 4991 6189 7546 8441 | 1897 3353 4961 5911 7555 9251 |
| 1618 2623 4168 5601 7272 8788 | 1927 3358 4524 5825 7346 8995 | 1767 3336 5199 6225 7549 8451 | 2018 3372 4981 6012 7620 9264 |

| THANGAM VAIRAM CHARM FRIDAY DrawDate on:13/10/23 | | NALLANERAM MANI CHARM FRIDAY DrawDate on:13/10/23 | |
|---|---|---|---|
| DAY - THANGAM SERIES Dr No:208 | DAY - VAIRAM SERIES Dr No:67 | DAY - NALLANERAM SERIES Dr No:208 | DAY - MANI SERIES Dr No:67 |
| 1st Prize Rs.100000/- 521507 | 1st Prize Rs.50000/- 417476 | 1st Prize Rs.50000/- 584324 | 1st Prize Rs.50000/- 685295 |
| 2nd Prize Rs.7000/- 07648 | 2nd Prize Rs.7000/- 22305 | 2nd Prize Rs.7000/- 20473 | 2nd Prize Rs.7000/- 23658 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19074 22859 46882 59292 63549 | 01345 01945 23172 35010 36850 | 05274 06225 23091 25981 40316 | 11495 13848 17796 34290 39752 |
| 65791 76869 88670 89044 90846 | 63010 66688 70215 93472 95987 | 44917 45826 53870 83835 97738 | 47552 79580 81847 93083 94782 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1720 2147 6582 7300 7580 8147 8996 | 0671 2151 2267 3527 6120 6429 6954 | 0065 0906 1629 2397 5173 5840 6611 | 0064 0449 0677 2187 3419 4251 6229 |
| 9221 9238 9393 | 7434 7661 9449 | 7058 7519 7833 | 6523 6815 9827 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0046 0673 3800 4926 5788 5893 6906 | 0510 4314 4415 4578 5864 6797 6808 | 0452 0535 1933 1974 3292 3520 4373 | 0880 1367 1545 1617 1744 2254 5710 |
| 8014 9184 9537 | 7676 8169 9364 | 5462 5514 8826 | 6681 8505 8835 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0205 2243 3657 4765 6468 7431 8433 | 0040 2098 3766 5353 6900 7789 9305 | 0000 1280 3158 4503 5627 6986 8784 | 0152 0985 2483 3975 5729 7748 9082 |
| 0597 2245 3681 4813 6475 7463 8609 | 0222 2321 3774 5366 6903 7956 9328 | 0005 1304 3185 4573 5847 7208 8828 | 0183 1104 2592 4185 5842 7850 9091 |
| 0657 2401 3775 4993 6509 7516 8626 | 0302 2388 3785 5466 6995 7989 9491 | 0026 1366 3493 4671 6048 7209 8940 | 0199 1272 2769 4274 5857 7899 9169 |
| 0664 2481 3806 5156 6524 7660 8857 | 0448 2441 3805 5526 7062 8085 9517 | 0308 1541 3565 4723 6072 7293 8950 | 0213 1450 2981 4316 5860 7965 9190 |
| 0946 2513 3861 5448 6624 7753 8869 | 0479 2732 3806 5570 7069 8142 9581 | 0400 1763 3592 4797 6166 7312 9100 | 0404 1558 3050 4759 6275 7992 9194 |
| 1285 2531 3895 5560 6690 7791 8929 | 0855 2928 4019 5681 7198 8206 9691 | 0450 1813 3615 4842 6186 7425 9110 | 0427 1680 3180 4888 6289 8032 9223 |
| 1538 2844 3938 5826 6729 7801 8937 | 0903 2967 4214 5926 7206 8374 9696 | 0459 1992 3664 4914 6355 7596 9267 | 0447 1886 3308 4905 6404 8071 9327 |
| 1552 2929 4048 5847 6758 7976 9343 | 0953 3044 4232 6082 7306 8507 9717 | 0626 2275 3705 5016 6377 7780 9499 | 0542 1917 3323 4946 6406 8093 9461 |
| 1679 2990 4171 5924 6910 8076 9724 | 0981 3063 4529 6094 7334 8535 9775 | 0676 2499 3737 5017 6541 8114 9586 | 0589 1923 3409 5000 6411 8251 9562 |
| 1876 3056 4182 6047 7061 8209 9986 | 1018 3253 4536 6140 7365 8614 9802 | 0739 2755 3841 5051 6708 8139 9639 | 0650 2030 3418 5088 6468 8389 9767 |
| 1932 3101 4259 6078 7126 8311 | 1216 3305 4538 6281 7377 8737 | 0810 2850 4115 5111 6823 8195 | 0848 2044 3567 5275 6693 8402 |
| 1957 3194 4325 6134 7156 8328 | 1512 3327 4764 6515 7446 8841 | 1023 2984 4284 5247 6868 8206 | 0862 2057 3594 5405 6719 8493 |
| 2016 3254 4364 6237 7291 8330 | 1612 3650 4792 6741 7573 8971 | 1051 3008 4345 5487 6877 8547 | 0927 2111 3607 5451 6860 8610 |
| 2206 3333 4732 6387 7327 8414 | 1853 3743 4834 6844 7618 9042 | 1100 3049 4392 5532 6881 8766 | 0957 2204 3611 5534 7315 8811 |
| 2227 3562 4757 6463 7354 8426 | 1931 3750 5107 6899 7665 9258 | 1167 3094 4496 5595 6949 8769 | 0971 2318 3630 5606 7588 9035 |

| KUMARAN VISHNU STORM FRIDAY DrawDate on:13/10/23 | | SWARNALAXMI LION DIAMOND FRIDAY DrawDate on:13/10/23 | |
|---|---|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:208 | DAY - VISHNU SERIES Dr No:208 | SWARNALAXMI SERIES Dr No:208 | DAY - LION SERIES Dr No:67 |
| 1st Prize Rs.50000/- 823210 | 1st Prize Rs.50000/- 152377 | 1st Prize Rs.50000/- 742139 | 1st Prize Rs.50000/- 241916 |
| 2nd Prize Rs.7000/- 75631 | 2nd Prize Rs.7000/- 42475 | 2nd Prize Rs.7000/- 18410 | 2nd Prize Rs.7000/- 52939 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01238 02765 04779 30942 41168 | 09456 13045 23752 41826 45099 | 29633 31427 53160 64188 64314 | 17627 28397 39831 41646 52305 |
| 42641 55704 62653 75825 78332 | 47498 48086 69910 82824 95507 | 64795 64895 75380 86615 97140 | 63491 64812 74829 85587 96900 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2273 2453 3474 5800 5916 7093 7415 | 0449 1696 2587 3606 4815 5064 6094 | 1780 1925 2984 5020 5991 6170 7780 | 0760 1942 2387 5728 6600 7529 8758 |
| 8603 9148 9672 | 7711 9402 9746 | 8001 8593 9681 | 8860 9195 9570 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0484 1286 1687 2217 2485 3020 6548 | 0471 2103 5276 5866 6458 6783 6920 | 0726 1933 2552 3083 3703 4297 6022 | 0369 0390 2923 5443 5835 7083 7735 |
| 7095 8571 9572 | 7157 7434 9929 | 6806 7010 7337 | 8441 9478 9698 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0007 1134 2865 4149 5777 7668 8678 | 0071 0990 2745 4116 5902 7523 9148 | 0069 1863 2851 4765 6434 7690 8724 | 0052 1554 2918 5099 6166 7381 8760 |
| 0318 1145 2951 4271 5786 7730 8993 | 0109 1111 2879 4264 5991 7569 9519 | 0140 2094 2918 4819 6620 7781 8897 | 0180 1633 3456 5104 6197 7418 9146 |
| 0364 1223 3088 4276 5835 7769 9123 | 0179 1237 2884 4442 6145 7598 9552 | 0556 2112 2951 4836 6815 7806 9186 | 0270 1678 3487 5107 6237 7572 9177 |
| 0381 1310 3107 4564 6161 7792 9161 | 0214 1313 2972 4454 6203 7654 9592 | 0605 2157 2978 4862 6836 7815 9281 | 0398 1707 3536 5262 6280 7622 9273 |
| 0382 1374 3258 4680 6198 7854 9325 | 0222 1347 2973 4503 6317 7716 9629 | 0713 2159 3070 5053 6873 7837 9410 | 0465 1797 3645 5281 6282 7668 9358 |
| 0388 1456 3275 4717 6260 7928 9526 | 0234 1424 3030 4582 6325 7836 9703 | 1080 2231 3584 5276 6903 7838 9451 | 0480 2058 3775 5313 6369 7816 9399 |
| 0392 1536 3344 4771 6434 7947 9779 | 0369 1427 3209 4899 6339 7861 9787 | 1117 2356 3880 5298 6971 7860 9526 | 0491 2162 3934 5483 6574 7928 9410 |
| 0439 1567 3555 4839 7012 7956 9905 | 0437 1472 3408 4970 6383 8001 9852 | 1163 2389 3997 5346 6986 7873 9660 | 0811 2219 4050 5484 6609 8169 9735 |
| 0503 1573 3619 5044 7146 8006 9922 | 0455 1489 3519 5213 6647 8049 9876 | 1309 2402 4042 5754 7072 7991 9672 | 0888 2311 4376 5534 6723 8203 9769 |
| 0517 1584 3688 5072 7173 8172 9925 | 0510 1583 3563 5258 6678 8121 9999 | 1477 2559 4060 5861 7149 8170 9797 | 1004 2461 4453 5605 6767 8331 9915 |
| 0633 1686 3794 5343 7302 8350 | 0563 1636 3795 5567 6701 8261 | 1672 2624 4130 6006 7192 8353 | 1025 2472 4498 5619 6786 8336 |
| 0695 2318 3951 5408 7442 8408 | 0583 1995 3842 5624 6703 8316 | 1733 2634 4379 6053 7248 8384 | 1099 2596 4525 5685 6813 8346 |
| 0751 2384 4079 5546 7455 8442 | 0604 2021 3887 5805 6819 8467 | 1748 2642 4442 6280 7449 8412 | 1137 2654 4655 5807 6837 8476 |
| 0805 2423 4122 5579 7476 8598 | 0750 2314 3952 5815 6991 8604 | 1812 2799 4578 6326 7588 8420 | 1443 2714 4784 5814 6968 8572 |
| 0999 2642 4129 5749 7498 8676 | 0981 2434 3994 5825 7377 8759 | 1850 2834 4628 6342 7658 8623 | 1451 2816 4899 6071 7003 8603 |

# 'భాస్వర' బాంబులు!

≫ న్యూయార్క్‌కు చెందిన హ్యూమన్ రైట్స్ వాచ్ అనే సంస్థ ఆరోపించింది. ఇవి పౌరులపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఇజ్రాయెల్ సైన్యం మాత్రం గాజాలో వైట్ పాస్ఫరస్ బాంబులు ప్రయోగించలేదని తెలిపింది. అక్టోబరు 10న లెబనాన్‌పై, 11న గాజాపై ఇజ్రాయెల్ ప్రయోగించిన ఆయుధాలకు సంబంధించిన విడియోలకు పరిశీలించామని, వాటిలో వైట్ పాస్ఫరస్ ఆనవాళ్లు ఉన్నాయని హ్యూమన్ రైట్స్ వాచ్ తెలిపింది. గతంలో 2008-09లో గాజాపై ఉపయోగించిన వైట్ పాస్ఫరస్ బాంబులను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నామని 2013లో ఇజ్రాయెల్ ప్రకటించింది. తాజాగా మరోసారి ఇజ్రాయెల్ వీటిని గాజాపై ప్రయోగించిందని ఆరోపించడం చర్చనీయాంశంగా మారింది.

**హమాస్ చేతుల్లో ఉత్తర కొరియా ఆయుధాలు?**

హమాస్ ఉగ్రవాదులు ఉపయోగిస్తున్న ఆయుధాలు ఉత్తర కొరియా సరఫరా చేసిందనే వార్తలు వచ్చాయి. అయితే వీటిని ఉత్తరకొరియా ఖండించింది. ఇజ్రాయెల్‌పై రాకెట్లతో మెరుపుదాడి మొదలుపెట్టిన హమాస్ ఉగ్రవాదులు.. వందల మందిని పొట్టనబెట్టుకున్న విషయం విదితమే. దీంతో గాజా కేంద్రంగా ఉన్న హమాస్‌పై ఇజ్రాయెల్ ప్రతిదాడులు చేస్తున్నప్పటికీ.. తీవ్ర ప్రతిఘటన ఎదురవుతోంది. ఈ క్రమంలో హమాస్ వినియోగిస్తోన్న ఆయుధాలు ఉత్తర కొరియా సరఫరా చేసిందనే వార్తలు వచ్చాయి. పలువురు సైనికరంగ నిపుణులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తీకరించారు. అయితే.. వీటిని ఉత్తర కొరియా ఖండించింది. సంక్షోభం నిందను మూడో దేశంపై తోసేసేందుకు అమెరికా చేసిన యత్నాల్లో ఇదో భాగమని పేర్కొంది. ఇజ్రాయెల్‌పై జరుపుతోన్న దాడులకు హమాస్ మిలిటెంట్లు ఉత్తర కొరియా ఆయుధాలను ఉపయోగిస్తున్నారంటూ కొందరు సైనిక నిపుణులు ఇటీవల ఆరోపించారు.

**'చేతులకు సంకెళ్లు వేసి చంపేశారు'**

గత శనివారం ఇజ్రాయెల్‌లోకి చొరబడిన హమాస్ ఉగ్రవాదులు.. వందల మందిని బందీలుగా చేసుకుని వారిని అతిదారుణంగా చంపేశారని ఐడిఎఫ్ ప్రకటించింది. 'మహిళలు, పిల్లల చేతికి సంకెళ్లు వేసి వారి నుదిటిపై కాల్పులు జరిపి చంపేశారు. చిన్నారుల తలలు నరికి చంపినట్లు మా వద్ద ఆధారాలున్నాయి' అని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సు (ఐడిఎఫ్) అధికార ప్రతినిధి జొనాథన్ క్రానికస్ ఆవేదన వ్యక్తం చేశారు.

**ఇజ్రాయెల్‌లో బ్లింకెన్**

అమెరికా విదేశాంగమంత్రి ఆంటోని బ్లింకెన్ గురువారం ఇజ్రాయెల్ చేరుకున్నారు. గురువారం రాత్రి ఆయన అధ్యక్షుడు ఇసాక్ హెర్జాగ్‌తోనూ, ఇతర నేతలతోనూ భేటీ అయ్యారు. శుక్రవారం వెస్ట్‌బ్యాంకులో పాలస్తీనా అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్‌తో, ఆ తర్వాత జోర్డాన్ రాజుతోనూ భేటీ అయ్యారు. పాలస్తీనా యుద్ధంలో తమ దేశానికి చెందిన 25 మంది ఇప్పటి వరకూ మరణించారని అమెరికా ప్రకటించింది. వెస్ట్‌బ్యాంకులో ఇద్దరు పాలస్తీనా వాసులు మరణించారని ప్రభుత్వం ప్రకటించింది. గురువారం పాలస్తీనా మృతుల అంత్య క్రియల సందర్భంగా ఇజ్రాయెలీలు కాల్పులు జరిపారని తెలిపింది.

# 26 నుంచి ఉత్తరాంధ్ర మంత్రుల బస్సు యాత్ర

≫ నగరం, 28 భీమిలి, 30న పాడేరు, 31న ఆముదాలవలస, నవంబర్ 1 పార్వతీపురం, నవంబర్ 2 మాడుగుల, నవంబర్ 3 నరసన్నపేట, నవంబర్ 4 ఎస్.కోట, నవంబర్ 6న గాజువాక, నవంబర్ 7న రాజాం, నవంబర్ 8 సాలూరు, నవంబర్ 9 అనకాపల్లిలో జరుగునని తెలిపారు. చివరి నాలుగు నెలలు టీడీపీకి రానున్న ఎన్నికల్లో గెలిచే పార్టీ వైఎస్సార్ సీపీదేనని ఈ రోజు నుంచే జగన్మోహన్ రెడ్డి విశాఖ కేంద్రంగా పాలన చేయాలన్న కోరిక మాలో ఉందని, ఇక్కడ పుట్టి పెరిగిన మాకు సెంటిమెంట్ ఉంటుందని, విశాఖ కేంద్రంగా పాలనను ఉత్తరాంధ్ర ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని, జగన్మోహన్ రెడ్డి వాస్తవాలే మాట్లాడారని, వ్యక్తి గత దూషణలు చేయలేదని, లోకేష్ అమిత్‌షాను కాదు అమితాబ్‌ను కలిసినా మాకు అభ్యంతరం లేదని చట్టప్రకారం చంద్రబాబుపై చర్యలు తీసుకున్నారని వ్యక్తిగతంగా కాదని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్‌నాథ్, సీదరి అప్పలరాజు, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, ధర్మాన కృష్ణదాస్, పార్టీ అధ్యక్షులు కోలా గురువులు, ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు, జెడ్పీ చైర్మెన్ మజ్జి శ్రీనివాసరావు,ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, పేడాడ రమణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలకు నేటి నుంచి దసరా సెలవులు

≫ వచ్చామన్నారు.ప్రాథమిక విద్యాస్థాయి నుంచే టోఫెల్‌ను ప్రవేశపెడితే సరైన అవగాహన లేని విపక్ష నాయకులు,ప్రసార మాధ్యమాలు విష ప్రచారం చేస్తున్నాయన్నారు..పేద విద్యార్థుల అభ్యున్నతిని అడ్డుకునే దిశలోనే అక్కసుతో వారు ఈ ప్రచారం చేస్తున్నారన్నారు.విద్యార్థుల భవిష్యత్తు దిశ ఇది మంచి కార్యచరణ అన్నారు.సీఎం జగన్ ఆలోచనలన్ని పేద విద్యార్థుల కోసమేనన్నారు.ఏపీలో విద్యాసంస్కరణల్లో సీఎం విజన్ నచ్చి.బైజూస్ సంస్థ కార్పోరేట్ సామాజిక బాధ్యతగా ఉచితంగా కంటెంట్ అందించేందుకు ముందుకు వచ్చిందన్నారు.బైజూస్ ఒప్పందంలో ఎక్కడా ఆర్థిక లావాదేవిలకు అవకాశంలేదన్నారు.ఆ తరువాత5.18లక్షల ట్యాబ్‌లలో బైజూస్ కంటెంట్‌ను ఇన్‌స్టాల్ చేసి విద్యార్థులకు,ఉపాధ్యాయులకు ఉచితంగా అందించామన్నారు.దీని వలన 35లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం జరుగుతుందన్నారు.విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధనతో పాటు ప్రాథమిక స్థాయి నుంచే స్పోకెన్ ఇంగ్లీష్ నైపుణ్యాన్ని పెంచేలా టోఫెల్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకోసం అంతర్జాతీయ సంస్థ ఈటీఎస్(ఎడ్యుకేషనల్‌టెస్టింగ్ సర్వీసు)తో ఒప్పందం చేసుకుని ప్రభుత్వ పాఠశాల్లోని 3 నుంచి 9వ తరగతి విద్యార్థులకు టోఫెల్ ప్రైమరీ.జూనియర్ శిక్షణను ఇస్తున్నామన్నారు. ప్రైమరీలో 6.31లక్షలు,జూనియర్‌లో 14.39లక్షల మంది విద్యార్థులు కలిపి మొత్తం 20.70లక్షల మందికి శిక్షణ ఇస్తున్నామన్నారు ఒక్కో విద్యార్థికి ఆన్‌లైన్ టెస్ట్ ఫీజు కింద రూ.7.50లను మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు.ఉన్నత విద్యాసంస్థలు, త్రిపుల్‌ఐటి, విశ్వవిద్యాలయాల్లో అన్ని స్థాయిల అధ్యాపక పోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 14-10-2023, శనివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
**అమావాస్య** రా.11.24, హస్త
సా.4.23, వ.రా.1.00-2.43,
దు.ఉ.6.00-6.47
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. చర్చల్లో పురోగతి సాధిస్తారు. వాహన యోగం.

**వృషభం :** కుటుంబ సభ్యులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. వ్యాపారంలో లాభాలు పొందుతారు.

**మిథునం :** మిత్రులతో ఏర్పడిన విరోధాలు పరిష్కారమవుతాయి. ఆదాయం తగ్గుతుంది.

**కర్కాటకం :** అరుదైన ఆహ్వానాలు. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు.

**సింహం :** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**కన్య :** బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు. కొత్త విషయాలు తెలుసుకొంటారు.

**తుల :** వృత్తివ్యాపారాలు లాభిస్తాయి. కాంట్రాక్టులు దక్కుతాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం :** చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**ధనుస్సు :** పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వస్తు లాభం.

**మకరం :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విరోధాలు తొలుగుతాయి. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**కుంభం :** వ్యాపారాలు లాభిస్తాయి. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మీనం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

14-10Pg3exHMNWJQEVR:Layout 1 1/1/02 6:30 AM Page 1



## షార్ బ్రహ్మప్రకాష్ హాలులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్

### అప్రమత్తమైన సిబ్బంది

### నిమిషాల్లోనే మంటలు ఆర్పివేత

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 13 ప్రభాతవార్త:** శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలోని బ్రహ్మప్రకాష్ హాలులో శుక్రవారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో స్వల్ప ప్రమాదం చోటుచేసుకుంది. పలు సమావేశాలు, పిల్లలచే అవగాహన కార్యక్రమాలు ఈ బ్రహ్మప్రకాష్ హాలులో జరిపే వారు. గతంలో ఇది మీడియా సెంటర్‌గాను చాలాకాలం కొనసాగింది. ఈ హాలు కింద షార్ గ్రంథాలయం కూడా ఉంది. అయితే శుక్రవారం అక్కడ ఎటు వంటి కార్యక్రమాలు జరగని సమయంలోనే ప్రొజెక్టర్ రూములో పొగ కనిపించడంతో అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమయ్యారు. క్షణాల్లో అక్కడికి చేరుకొని పొగలు కమ్మిన చోట మంటలను అదుపులోకి తెచ్చారు. ఇది కేవలం స్వల్ప ప్రమాదమే అని షార్ వర్గాలు వెల్లడించాయి.

# చంద్రబాబుకు ఏమన్నా జరిగితే జగన్‌రెడ్డిదే బాధ్యత

## తక్షణమే సూపర్‌స్పెషాలిటీ వైద్యం అందించాలి: నందమూరి బాలకృష్ణ

**అమరావతి, అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** అభివృద్ధిలో చంద్రబాబును ఎదుర్కొనలేక అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేసినా కూడా జగన్‌రెడ్డి పగ చల్లారినట్టు లేదని టిడిపి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. చంద్రబాబును ప్రజల నుంచి దూరం చేసేందుకు తాడేపల్లి ప్యాలెస్ వేదికగా కుట్ర చేస్తున్నారని అన్నారు. 73ఏళ్ల చంద్రబాబు ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. స్కిన్ ఎలర్జీతో బాధపడుతున్న చంద్రబాబును 34 రోజులుగా జైలులో కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బంది పెట్టడమే కాకుండా ఆయన్ని అనారోగ్యం పాలు చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని బాలయ్య పేర్కొన్నారు. డాక్టర్ల పేరుతో జైలు సూపరింటెండెంట్ హెల్త్ రిపోర్టు ఇవ్వటం జగన్‌రెడ్డి కుటిల రాజకీయం భాగం కాదా;?అని ప్రశ్నించారు. ఒక తెల్ల కాగితంపై మీ ఇష్టమొచ్చినట్టు రాసుకుని సంతకం పెట్టే అథారిటీ జైలు అధికారికి ఎవరిచ్చారన్నారు. సొంత పార్టీ ఎంపి రఘురామరాజును శారీరకంగా హింసించి దొంగ రిపోర్టులు



ఇచ్చినట్టే చంద్రబాబు విషయంలో చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు జగన్‌రెడ్డిలా అవినీతి చేసి జైలు కెళ్లలేదని, జగన్ రెడ్డిలా ముద్దాయి కాదన్నారు. జైల్లో పెట్టేశాం, మా ఇష్టమొచ్చినట్టు చేస్తామంటే కుదరదు అన్నారు. చంద్రబాబు వ్యక్తిగత సిబ్బందితో వైద్యం చేసేందుకు ఎందుకు నిరాకరిస్తున్నారని అన్నారు. చంద్రబాబు నెల రోజుల్లో 5 కిలోల బరువు తగ్గటం ఆందోళన కలిగిస్తోందన్నారు. మరో 2 కిలోలు బరువుతగ్గితే ఈ ప్రభావం కిడ్నీలపై పడే అవకాశం ఉందన్నారు. విరిగిన ఎముకలు ఎక్స్‌రేలో కన్పించకుండా మ్యానేజ్ చేసే పనులకు జగన్‌రురెడ్డి కొదవేలేదన్నారు. చంద్రబాబు ఆరోగ్యంపై ప్రజల్లో ఎమోషన్స్ రాకుండా ఉండటం కోసం ఎంతకు దిగజారేందుకైనా జగన్‌రెడ్డి సిద్ధమన్నారు. తక్షణమే చంద్రబాబు వ్యక్తిగత వైద్యులను అనుమతించాలని, ఎయిమ్స్ లాంటి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్పించి, మెరుగైన వైద్యంఅందించాలని కోరారు. చంద్రబాబుకు ఏమైనా జరిగితే జగన్‌రెడ్డిదే బాధ్యత అని అన్నారు.



పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, అభివృద్ధిపై జరిగిన సమావేశంలో వై.శ్రీలక్ష్మి

## పారిశుద్ధ్య కార్మికుల ఆత్మగౌరవం పెంచే దిశగా అడుగులు

### రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** సమాజంలో సమానత్వాన్ని తీసుకుని రావడంతో పాటు,పారిశుద్ధ్య కార్మికుల ఆత్మగౌరవం పెంచే దిశగా అడు గులు వేస్తున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాబివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి తెలిపారు.తాడేపల్లిలోని పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, అభివృద్ధిపై స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు విడుదల చేసారు. రాష్ట్రంలోని పారిశుద్ధ్య.సఫాయి కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు.పారిశుద్ధ్య పనుల్లో ఇకపై యంత్రాల వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన తడి,పొడి చెత్త విషయంలో ప్రజలు సహకారం సరిగా లేకపోవడం వల్ల చెత్తను వేరుచేసేందుకు పారిశుద్ధ్య కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కరోనాపై వచ్చినట్టుగానే పారిశుద్ధ్యం నిర్వహణ సఫాయి కార్మికుల విషయంలో కుడా ప్రజల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని శ్రీలక్ష్మి తెలిపారు.మాన్యువల్ స్దానంలో యంత్రాలను వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె సూచించారు.స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఎండీ గంధం చంద్రుడు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75ఏళ్ళ తరువాత కుడా స్కావెంజర్లు వ్యవస్ద కొనసాగడం బాధాకరమన్నారు.రాష్ట్రంలోని సఫాయి కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ మాట్లా డుతూ సామాజిక పరిశుభ్రత అనేది ఎవరి ఇండ్లను వారు పరిశుభ్రంగా ఉంచడం పైన ఆధారపడి ఉంటుందన్నారు.కొంతవరకుఆయా ఇంటివారి బాధ్యతగా ఉన్నప్పటికి, వ్యవస్దాగతంగా, సామాజికంగా చేయాల్సిన కృషి ఎంతో ముఖ్యమైనదని ఆయన చెప్పారు.

# దసరా ఉత్సవాలకు ముస్తాబవుతున్న దక్షిణ కైలాసం

## కనకాచలంపై ఏర్పాట్లు పరిశీలించిన చైర్మెన్ అంజూరు, మహిళా భక్తులకు సుదర్శనం లక్ష్యం



కనకాచలంపై ఏర్పాట్లును పరిశీలిస్తున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 13 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా మహోత్సవాలకు ముస్తాబౌతుంది.ఈ నెల 15 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలకు ఓ వైపు దేవస్థానం మరో వైపు ప్రైవేటు వ్యక్తులు వివిధ దేవి దేవాలయాల్లో నిర్వహణకు సిద్ధం చేస్తున్నారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో శుక్రవారం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయాధికారులతో కలసి ఆలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయం వద్ద 9 రోజుల పాటు జరిగే నవరాత్రి మహోత్సవాల ఏర్పాట్లును పరిశీలించారు. అలాగే ముత్యాలమ్మగుడివీధిలోనూ, ఏడుగంగమ్మలు నిల్చుస్థలంలోని అమ్మవారి ఆలయంలో ఏర్పాట్లును పర్యవేక్షించారు. దేవస్థానం సారథ్యంలో ఆలయంలో వెలసిన జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆలయంలోనూ, ఎదురుగా బొమ్మల కొలువు ఏర్పాటు చేయం ఆనవాయితి. అలాగే బాల జ్ఞానాంబ ఆలయంలో ఉత్సవాలు నిర్వహిస్తారు.ఇక మహిళా భక్తుల భాగస్వామ్యంతో కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో భారీ ఎత్తున నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ అమ్మవారికి పూజలు అభిషేకాలతో పాటు పొంగళ్ళు పెట్టే సంప్రదాయం అమలులో ఉంది.అలాగేఆలయానికి అనుబంధంగా ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో భారీ ఎత్తున అలంకారాలు, పూజలు నిర్వహిస్తారు.ఇందుకు ఆలయాన్ని శనివారం నుంచే ఏర్పాట్లు చేపట్టారు.కాగా పట్టణ నడిబొడ్డులోని కొత్తపేట శీతలాంబ ఆలయంవద్ద పదిరోజుల పాటు రాష్ట్ర స్థాయి కళాకారులను ఆహ్వానించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుంది.ఈ మేరకు ఇక్కడ భారీ ఎత్తున సెట్టింగ్‌లు ఏర్పాటు చేసారు.ఇక పట్టణానికి దక్షిణాన వెలసిన దక్షిణ కాళి మాత ఆలయంలో పూజలతో పాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇందుకు దక్షిణ కాళి మాత ఆలయం ముస్తాబౌతుంది. పుణ్యక్షేత్రంలో వినాయక చవితి ఉత్సవాలను 12రోజులు నిర్వహిస్తే దసరా మహోత్సవాలను 9రోజుల పాటు నిర్వహిస్తారు. ఎటు చూసినా చక్కటి చలువ పందిళ్ళతో ముస్తాబు చేసారు.

**ముస్తాబౌతున్న వాసవి అమ్మవారి ఆలయాలు:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని బహదూరుపేట, కొత్తపేట, బజారువీధుల్లో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవార్ల ఆలయాలు ఉన్నాయి. ఇక్కడ నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తి చేసారు. ఇప్పటికే ఈ ఆలయం వద్ద పెద్ద పెద్ద చలువ పందిళ్లు విద్యుత్ దీపాలతో ముస్తాబు చేసారు. ఉత్సవాల్లో ఏరోజు ఏ రోజు ఏ అలంకారం చేయాలో ఖరారు చేసారు.ఈ ఆలయాల్లో పాలకమండలితో పాటు వాసవి మహిళా సంఘం వాసవి యువజన సంఘం సంయుక్తంగా కార్యక్రమాలను విజయవంతం చేయటానికి ప్రణాళికలు రూపొందించారు.

**కనకాచలంపై ప్రత్యేక ఏర్పాట్లు:** దసరా ఉత్సవాలు శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబం ధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై వేలాది మంది మహిళా భక్తులు పాల్గొంటారు. ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లును శుక్రవారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దేవస్థానం అధికారులతో కలసి పరిశీలించారు.ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మెట్లకు కూలింగ్ పేయింటింగ్ వేయించారు. కొండపైనే కాకుండా మార్గమధ్యలో మండపం వద్ద కూడా మంచినీరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొండపైకి వచ్చే భక్తులు దర్శనానికి ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాల న్నారు. ముఖ్యంగా మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని దేవస్థానం సిబ్బందికి ఆదేశించారు.

అంతేకాక పొంగళ్ళు పెట్టుకునే భక్తులకు అభిషేకాల్లో పాల్గొనే వారికి సాధారణ దర్శనం చేసుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక క్యూలు ఏర్పాటు చేయాలని అంజూరు శ్రీనివాసులు సూచించారు. ఆయనతో పాటు ఎఇఒ లోకేష్‌రెడ్డి, ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఎఇఇ వేణుగో పాల్‌రెడ్డి బాలాజి,వెంకటస్వామి, ఆలయార్చకులు తులసీ శర్మ సుదర్శనం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కోడికత్తి ఘటనపై లోతైన విచారణ

### హైకోర్టులో జగన్ పిటిషన్, 17కు వాయిదా

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి :** సీఎంజగన్ కోడికత్తితో హత్యాయత్నం సంఘటనలో దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణను ఈ నెల17కు వాయిదా వేసింది.విశాఖలో కోడికత్తితో తనపై శ్రీనివాస్ అనే యువకుడు దాడి చేసిన ఘటనపై లోతైన విచారణ జరపాలంటూ సీఎం జగన్ ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.విశాఖ విమానాశ్రయంలో తనపై కోడికత్తితో దాడి ఘటన కేసులో లోతైన దర్యాప్తు కోసం చేసిన అభ్యర్ధనను ఎన్ఐఏ కోర్టు తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ సీఎం జగన్ హైకోర్టును ఆశ్రయించారు.కోడికత్తితో తనపై జరిగినద దాడిలో కుట్రకోణం ఉందని,లోతైన దర్యాప్తు జరపాలని విజయవాడలోని ఎన్ఐఏ కోర్టులో పిటిషన్ వేసారు.అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోకుండానే ఎన్ఐఏ అబియోగపత్రం దాఖలు చేసిందని పిటిషన్‌లో జగన్ పేర్కొన్నారు.నిందితుడు శ్రీనివాసరావుకు నేర చరిత్ర ఉన్నా ఆ విషయాన్ని పట్టించుకోకుండా క్యాంటిన్ నిర్వాహకుడు విధుల్లోకి తీసుకున్నారన్నారు. కుట్ర కోణం తేల్చేందుకు మరింత లోతైన విచారణ జరపాలని కోరారు.ఎన్ఐఏ కోర్టు జూలై 25న ఈ పిటిషన్‌ను కొట్టివేసింది.ఈ నేపథ్యంలో ఆయన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణను చేపట్టింది. పిటిషన్ నెంబరు ఇవ్వాలని రిజిస్ట్రీని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల17కు వాయిదా వేసింది.



## శ్రీవారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

**తిరుమల,అక్టోబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తూ స్వామివారిని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం స్వామివారి అభిషేకసేవలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ సతీమణి దుర్గాస్టాలిన్, ప్రతాప్‌సిరెడ్డి, ఏపి ఫైబర్‌నెట్ ఛైర్మన్ గౌతమ్‌రెడ్డి ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రాష్ట్రంలో 77వేల ఎకరాల్లో పేదలకు ఇండ్లు: మంత్రి పెద్దిరెడ్డి


**పుంగనూరు, అక్టోబరు 13 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి పాలకుల వైభవచరిత్రలు తిరగరాస్తున్నారని, దేశ చరిత్రలో ఛత్రపతిశివాజీ, అశోక్ సామ్రాట్టు, సాహితీసమరాంగణ శ్రీకృష్ణదేవరాయల వంటి పాలకుల కాలంలో మాత్రమే సాధ్యమైన ఊర్ల,నగరాల నిర్మాణం ఇపుడు దేశంలోనే నెంబర్‌వన్ ముఖ్యమంత్రిగా కీర్తించబడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి సుసాధ్యం చేసి చూపిస్తున్నారని రాష్ట్ర అటవీ,ఇంధన,భూగర్భగనుల శాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రశంసించారు. శుక్రవారం ఆయన పుంగనూరులో జగనన్ననగర్,టిడ్కో గృహాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ పాలనా దక్షతలను కొనియాడారు. తన సుదీర్ఘమైన రాజకీయజీవితంలో ఇంతటి ధీశాలి అయిన ముఖ్యమంత్రిని రెండోదఫా చూస్తున్నానన్నారు. తనప్రీతిపాత్రమైన దివంగత వైఎస్సార్ తరువాత ఆయన కుమారుడు అత్యుత్తమ పాలకుడుగా ఆవిర్భవించారన్నారు. ప్రజలకు ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం సాయం చేయడం సాధరణమని, అయితే, ఏకంగా నగరాల సదు పాయాలతో అపార్ట్‌మెంట్ల సముదాయాలు నిర్మించి ఏకంగా ఊర్లనే సృషించాలననే ఆలోచన ఆయన మస్తిష్కంలోనుంచే ఉద్భవించిందనా న్నరు. అనుకున్నదే తడవుగా రాష్ట్రంలో టిడ్కోగృహముదాయాలు, జగనన్న కాలనీలు నిర్మించేందుకు 77 వేల ఎకరాలను ప్రభుత్వం సిద్దంచేసి,30.75లక్షల మంది మహిళలకు వారిపేర్లమీద పట్టాలు ఇచ్చిందన్నారు. పట్టాలు ఇవ్వడంతో బాధ్యత తీరిపోలేదని,ఇందులో టిడ్కో ఇండ్లకు పేదలను ఎంపికచేసి ప్రభుత్వమే ఇండ్లనిర్మాణాలు పూర్తిచేసి వారి కాలనీలకు అనేక సదుపాయాలు కల్పించడం ఆయన పాలనా దక్షతతకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో ఇంత భారీ ఎత్తున ఇండ్లనిర్మాణాలు సాగుతుంటే, దీనిని ఆపాలని చంద్రబాబు కోర్టుకు వెళ్లి తీవ్ర యత్నంచేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. మాటలు చెప్పిన ప్రభుత్వాలు దేశంలో,రాష్ట్రంలో కాలగర్భంలో కలసిపోయాయన్న విషయాన్ని చంద్రబాబు గుర్తించుకోవాలన్నారు. ఇక రాష్ట్రంలో ఆయనకు ఇంకేమీ పని ఉండబోదని, వారి మామ వద్దనుంచి లాక్కున పార్టీ పరిస్థితి కూడా దయనీయమైపోయిందన్నారు. రాష్ట్రంలో పేదల ఆరోగ్య,విద్య, వైద్య, సదుపాయాలు, ఇండ్లు,



జగనన్ననగర్ పైలాన్ ఆవిష్కరిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

ధృవీకరణలు, మహిళల సంక్షేమం, పేదలకు ఇండ్లు,పేదల ఆర్థిక పరిపుష్టి, వృద్దుల పెన్షన్‌లు వంటి విషయాలలో రాష్ట్రం ఆదర్శంగా ఉందన్నారు. ఇదే విధంగా రాష్ట్రంలో గృహనిర్మాణాలలో చిత్తూరు జిల్లా ప్రథమస్థానంలో ఉందన్నారు. ఈసందర్భంగా పుంగనూరులో 1536 ఇండ్లను ప్రజలకు అంకితం చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షన్మోహన్, ఎంపి ఎన్.రెడ్డెప్ప, పలమనేరు శాసనసభ్యుడు వెంకటేగౌడ, జడ్పీఛైర్మన్ గోవిం దప్పగారి శ్రీనివాసులు, జడ్పీసిఇఓ ప్రభాకర్‌రెడ్డి, హౌసింగ్ పిడి పద్మనాభం, టిడ్కో ఇఇ వెంకటముని, రాష్ట్ర వైకాపా కార్యదర్శి పెద్దిరెడ్డి,రాష్ట్ర జానపదకళల అకాడమీ కొండవీటి, పిఎంకె అర్బన్ అథారిటీ ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్.రాష్ట్ర మున్సిపల్ ఛైర్మన్ అలీంబాషా,ఎంపిపి అక్కిసాని భాస్కర్‌రెడ్డి,నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి జింకాచలపతి,వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అమ్ము,ఆర్టీసి మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు జయరామిరెడ్డి,జిల్లా వైకాపా కార్యదర్శి ప్రభు, మున్సిపల్ కమిషనర్ నర్సింహప్రసాద్,తహసీల్దార్ సీతారాం, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ సర్కార్ రాక్షసత్వం: దేవినేని ఉమ



**అమరావతి, అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు విషయంలో జగ న్‌రెడ్డి సర్కార్ రాక్షసంగా వ్యవహరిస్తోందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపించారు. నేడు చంద్రబాబు ఆరోగ్యం క్షీణిస్తే, అనేక అనారోగ్య సమస్యలతో ఆయన బాధపడుతుంటూ ఈ ప్రభుత్వం కనీస వైద్యసేవలు కూడా అందించకుండా కాలయాపన చేయటాన్ని ఏమనాలి అని ప్రశ్నించారు. చర్మసంబంధిత సమస్యలు తలెత్తి చంద్రబాబు ఇబ్బంది పడుతుంటే సాదాసీసా చర్మవైద్యుల్ని ఆయన వద్దకు పంపించి ఏవో మందులిచ్చే ప్రయత్నం చేసి ప్రభుత్వం చేతులు దులుపుకోవటం ఎంతమాత్రం సరైన పద్ధతి కాదన్నారు. మాజీ సిఎం దేశం గర్వించే నాయకుడైన చంద్రబాబు విషయంలో జగన్‌సర్కార్ వ్యవహరిస్తున్న తీరుని తీవ్రంగా తప్పపడుతున్నామని అన్నారు. తప్పుడు కేసులో చంద్రబాబును జైలుకు పంపి, 34 రోజులు అవుతున్నా, న్యాయస్థానాల్లో ఎలాంటి ఆధారాలు చూపలేకపో యారన్నారు. ఒకవైపు ఎండలు పెరిగి ఉక్కపోతతో ఆయన డీహైడ్రేషన్‌కు గురై చర్మసంబంధిత సమస్యలతో జైల్లో బాధపడుతుంటే తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్ ప్రకారం పనిచేసిన జైలు అధికారులు సమస్యను చిన్నదిగా చూపే ప్రయత్నం చేశారన్నారు. చంద్రబాబు వ్యక్తిగత వైద్యులను జైలులోకి అనుమతించి, వారితో ఆయనకు వైద్యపరీక్షలు నిర్వహించాలన్నారు. వారి సూచనలు, సలహాల ప్రకారమే ఆయనకు వైద్యసేవలు అందేలా చూడాలన్నారు. ఆయన వ్యక్తిగత వైద్యు లు సూచించిన మందులనే వాడాలన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో పార్టీని గెలిపించడమే లక్ష్యం

### పిసిసి కమిటీ ప్రధాన కార్యదర్శి గౌడపేరు చిట్టిబాబు



**తిరుపతి, అక్టోబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** బడుగు,బలహీనవర్గాల ప్రజలకు అం డగా నిలబడి వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్‌పార్టీని రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో గెలిపించుకునే స్థాయిలో పనితీరుసాగిస్తానని రాష్ట్ర కాం గ్రెస్‌పార్టీ (పిసిసి)ప్రధానకార్యదర్శి గౌడపేరు చిట్టిబాబు తెలిపారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపుతున్నారని, క్షేత్రస్థాయిలో పార్టీలో కార్యకర్తలు,నేతలను కలుపుకుని వెళ్ళి పనిచేయడమే తన ముందున్న బాధ్యత అన్నారు. ఎన్నికలు జరగనున్న కీలకసమయంలో జాతీయకాంగ్రెస్‌పార్టీ నాయకురాలు సోనియాగాంధీ,యువనేత రాహుల్‌గాంధీ, జాతీయఅధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి, పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, పిసిసి ఎస్‌సి విభాగం ఛైర్మన్ సాకే శంకర్‌లు తనకి పదవిని అప్పగించడం తన పనితీరు, సామర్థ్యం మరింతగా నిరూపించుకోవాల్సి ఉందన్నారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగాకార్యకర్తలు, నేతలతో కలసి సమీక్షసమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను తీసుకుని ముందుకు వెళతామన్నారు. కాంగ్రెస్‌పార్టీలో తొలి నుంచి పలు రకాలుగా సేవలుక గుర్తింపుగా నేడు ఎంతో ప్రాధాన్యత,కీలకమైన పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించడం పార్టీ పట్ల విశ్వాసం ఉంటుందన్నారు. పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తిరుపతికి చెందిన గౌడపేరుచిట్టిబాబును నియ మిస్తూ ఆ పార్టీ ఎంపి, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీచేశారు. 2001లో కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలకు పార్టీలో కార్య కర్తగా రాజకీయప్రస్థానం ప్రారంభించిన గౌడపేరు చిట్టిబాబు గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రోత్సాహంతో అనేక పదవులు చేపట్టారు. 2007లో తిరుపతి పట్టణ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, 2009లో పిసిసి ఎస్‌సి కో ఆర్డినేటర్‌గా, 2015 నుండి 2022 వరకు ఉమ్మడి చిత్తూరుజిల్లా ఎస్‌సి విభాగం ఛైర్మన్‌గా సమర్థవంతంగా పనిచేశారు. 2022లో పిసిసి ఎస్‌సి విభాగం కో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి పార్టీలో అందరినీ కలుపుకుని పనిచేస్తున్నారు. తనకీ బాధ్యత రావడానికి కాంగ్రెస్ పార్టీలో అధినేతలు తనపై నమ్మకం ఉంచడం ప్రదానమన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత కేంద్రానిదే

### చంద్రబాబుపై అత్యాచారం కేసు తప్ప అన్ని సెక్షన్లూ పెట్టారు

### కేంద్ర మాజీమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు



మీడియాతో మాట్లాడుతున్న అశోక్‌గజపతి రాజు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత కేం ద్రానిదేనని కేంద్రమాజీ మంత్రి, టిడిపి సీనియర్ నేత పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు. రాష్ట్రంలో సీఎంగా జగన్ బాధ్యతలు తీసుకున్నాక ప్రజల హక్కులు హరిస్తున్నారని మండిపడ్డారు. టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు అనంతరం రాజమహేంద్రవరంలోనే ఉంటున్న ఆయన సతీమణి భువనేశ్వరిని అశోక్ గజపతి రాజు కుటుంబ సభ్యులతో వచ్చి పరామర్శించారు. అనంతరం అశోక్ గజపతి రాజు మీడియాతో మాట్లాడారు. చంద్రబాబును అరెస్టు చేసిన రోజున ఆయనపై రేప్ కేసు తప్ప అన్ని సెక్షన్లూ చూపించారు. అక్రమంగా జైల్లో పెట్టిన వ్యక్తికి కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వరా చంద్రబాబు పట్ల ఈ ప్రభుత్వం అమా నుషంగా వ్యవహరిస్తోందని ఇది సైకో వ్యవహారం కాక మరేమిటి చంద్రబాబు నాయుడు ఎందులోనూ దోషి కాదు. ధర్మం ప్రకారం చంద్రబాబు రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే నాయకుడు ప్రజాస్వామ్య కృషికి పాటుపడే వ్యక్తి ప్రజాస్వామ్య వ్యతిరేకులు అడ్డు తగులుతున్నారన్నారు. దేశంలో పార్లమెంట్ కూడా ఉంది. ప్రతిపక్ష నేతలను లోపలేసి పార్లమెంట్ నడుపుతున్నారా ఏంటి ఈ తమాషాలు. చంద్రబాబు పర్యటనలో దాడులు చేస్తున్నారు. ఎన్‌ఎస్జీ సిబ్బందికి కూడా గాయాలవుతున్నాయి. వైసిపి మంత్రులు చట్ట విరుద్ధంగా రోడ్లపై చొక్కాలిప్పుతున్నారు. దాన్సులు కూడా వేస్తున్నారు. కానీ వారిపై కేసులుండవు. రాష్ట్రంలో జరిగే పరిస్థితులు కేంద్రం ఎన్ని రోజులు గమనిస్తుందో గమనించనీయండి. పరిస్థితులు గమనించి రాజ్యాంగాన్ని అమలు చేయడం కేంద్రం ధర్మం. ధర్మాన్ని రాగద్వేషాలకు అతీతంగా అమలు చేస్తామని పదవులు తీసుకునేటప్పుడు ప్రమాణం చేశారు. ధర్మాన్ని అమలు చేయాలనే అడుగుతున్నాం. జైల్లో సదుపాయాలు ప్రభుత్వమే ఇవ్వాలి. ఒక వ్యక్తిని జైల్లో పెట్టేది కరోనా అంటించి, డీహైడ్రేషన్ అవ్వడానికా. హత్యలు చేసిన వాళ్లకు మంచినీళ్లు ఇస్తున్నారు. చంద్రబాబుకు డీహైడ్రేషన్ అంటే బాడీలో ఫ్లూయిడ్స్ తగ్గినట్లే. న్యాయం కోసం పోరాడాలి. మేం తప్పకుండా పోరాడుతాం. ప్రజాస్వామ్య బద్ధంగా గతంలో పెద్దలు పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారు. మేం ఎవరి బెదిరింపులకూ లొంగం. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని ప్రమాణం చేసి పదవులు తీసుకున్నాం. పదవులు పట్టుకుని వేలాడటానికి కాదు. కేంద్రమంత్రిగా నేను రాజీనామా చేసినప్పుడు రాష్ట్రానికి చట్ట రీత్యా రావాల్సిన 18 అంశాలు రాలేదని రాజీనామా చేసి దండం పెట్టి బయటకు వచ్చాం. మన దురదృష్టం ప్రకారం ప్రజలకు సీఎంగా సైకో వ్యక్తి తగిలారు. రాష్ట్రం గంజాయితో నిండిపోయింది. ఏం మాట్లాడినా ఈ సైకో జైలు పాలు జేస్తున్నాడు. ఎన్నిసార్లు సుప్రీం మొట్టికాయలు వేసినా ఈ ముఖ్యమంత్రి మారలేదు. రాజధాని అంశాన్ని ఇంకా లాగుతూనే ఉన్నాడు. రాజ్యాంగంలోని అన్ని హక్కులను హరిస్తున్నాడు. అందుకే అందరూ సైకో అని పిలుస్తున్నారన్నారు. జగన్‌పై సిబిఐ విచారణ చేసినప్పుడు ఎన్నోసార్లు పరిశీలించి, మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని నిర్థారించుకున్న తర్వాత రిమాండ్‌కు పంపారు. అదే సిబిఐ ఇప్పుడు మన రాష్ట్రంలో సరిగా పని చేస్తోందా? అవినాష్ రెడ్డిని వివేకా హత్య కేసులో అరెస్టు చేయడానికి కర్నూలు వచ్చినప్పుడు ఆసుపత్రిలో దాచిపెట్టి వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. ఇలాగే ప్రభుత్వాలు నడుస్తాయా. చట్టాలు ఎవరికీ చుట్టాలు కాదు. మన దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడటం అందరి ధర్మం. మొరార్జీ దేశాయ్, వాజ్‌పేయ్ కూడా జైలుకు వెళ్లి వచ్చారు. చంద్రశేఖర్ కూడా జైలుకెళ్లొచ్చాక ప్రధాని అయ్యారు. 16 నెలలు జైల్లో ఉండి బెయిల్‌పై వచ్చిచట్టాన్ని ఎలా చుట్టంగా మార్చుకోవాలో నేర్పిస్తున్నారు. ప్రజాస్వామ్యానికి ఇది మంచిదికాదు. గతంలో అచ్చెన్నాయుడును అరెస్టు చేయించి కరోనా తగిలించి ఫైల్స్ ఆపరేషన్ కూడా చేయించుకోనీయలేదు. ప్రస్తుత ప్రభుత్వాలు ఆఖరి దశకు వచ్చాయి. మళ్లీ మీరు ఉంటారని మేము నమ్మడం లేదు. ఇప్పుడైనా కనీసం రాగద్వేషాలకు అతీతంగా పని చేయాలి. టిడిపిని ఎన్టీఆర్ తెలుగు వారి కోసం స్థాపించారు. తెలుగు ప్రజల కోసం టిడిపి ఎప్పుడూ పోరాడుతూనే ఉంటుందని అశోక్ గజపతి రాజు స్పష్టం చేశారు.

## చంద్రబాబుకు ఇంటి నుంచి భోజనం కల్తీ చేసి పంపుతున్నారా ?: సజ్జల



**విజయవాడ,అక్టోబరు13, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు ఆరోగ్యవంతంగా ఉన్నారని, బరువుకుడా పెరిగారని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామ కృష్ణారెడ్డి వెల్లడించారు. వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఆహారం విషయం లో విషప్ర చారం చేస్తున్నారన్నారు.ఆయనకు రోజు ఇంటి నుంచే భోజనం పంపిస్తున్నారు. టీడీపీ వారి అభియోగాలను ఈ భోజనాన్ని పరీక్షించాల్సిన అవ సరం ఉందన్నారు. ఆయనకు ప్రత్యేకంగా జైలులో వైద్యసేవలు అందుతు న్నాయన్నారు. ఆరోగ్య విషయంలో ఆయన కుమారుడు నారా లోకేష్ అత్యంత నీచంగా వ్యవహరిస్తు న్నారన్నారు. రెండురోజులుగా ఆయన ఢిల్లీలో చేసిన నాటకాలు చూస్తుంటే దిమ్మ దిరిగి పోయిందని వ్యాఖ్యానించారు.ఆయనకు వంత టీడీపీ నాయకులు చేస్తున్న ప్రచారం వింతగా ఉందన్నారు.వీళ్ళ నాటకాలు ఒక్కో సారి పరాకాష్టకు చేరుతుందన్నారు. ఒక్కోసారి బేలగా కిందపడతారని వివరిం చారు.వీళ్ళు ఎలాగైనా మార తారన్నారు. ఒక్కోసారి మీసం మెలేసి తోడ కొట్టి మాట్లాడతారన్నారు. ఒక్కోసారి కాళ్ళు పట్టుకుని పైరవీలు చేస్తుంటారని వివరిం చారు. నిన్న ఢిల్లీలోపల అమిత్‌షాతో ఎం మాట్లాడారోగాని,బయటికొచ్చి చిట్‌చాట్ పేరిట పేర్కొన్న విషయాలు ఆశ్చ ర్యం కలిగిస్తున్నాయన్నారు. అమిత్‌షా ఆయనను పిలిపించుకుని మాట్లాడినట్లు చెప్పారన్నారు.చంద్రబాబు అరెస్ట్ వెనుక బిజెపి ఉందనే అపవాదును తొలిగిం చుకునేందుకు ఆయన తనను పిలిపించుకున్నారనే రీతిలో లోకేష్ మాటలు ఉన్నాయన్నారు.జైలులో చంద్రబాబు అన్ని సదుపాయాలు న్నాయన్నారు. ఆయనకు ఇంటి భోజనం అందుతుందన్నారు. ఆయనకు ఆ భోజనంలో ఏదో కలిపి ఇంటిసభ్యులే పంపుతున్నారా అని అనుమానంగా ఉందన్నారు. చవకబారు ప్రచారాలను టీడీపీ నాయకులు మానుకోవాలన్నారు.

వార్త

మాట మానవత్వానికి ప్రతీక,
నిశ్శబ్దత దైవత్వానికి సంకేతం.

-థామస్ కార్లైల్

# కమ్ముకొస్తున్న కాలుష్యమేఘాలు

కాలుష్యనివారణకై పాలకులు ఆచరణ యోగ్యంకాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ సమస్యను రోజురోజుకు జటిలంచేస్తున్నారు. ఫలితంగా దేశంలో ఎన్నో నగరాలు, పట్టణాల్లో పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. కోట్లాది మంది పౌరులు అనేక వ్యాధులకు గురవుతున్నారు. ఒక నిర్దిష్టమైన విధానం లేకపోవడం,ఉన్న చట్టాలను అమలు చేయలేకపోవడంతో కాలుష్యం అంతకంతకు పెరిగిపోతున్నది.రానురాను మనిషి మనుగడకే ప్రమాదం తీసుకొచ్చే పరిస్థితులు ముంచుకొస్తున్నాయని పర్యావరణ ప్రేమికులు హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా మానవుడు ప్రకృతిపై చేస్తున్న విధ్వంసం అంతకురెట్టింపు స్థాయిలో తిరగబడి ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది. తమలపాకుతో నువ్వట్లంటే తలుపు చెక్కతో నేనట్లంటా అన్నట్లుగా ప్రకృతి వ్యవహరిస్తుండడంతో పరిస్థితి రాను రాను దారుణంగా తయారవుతున్నది. ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా అటు వాయుకాలుష్యం, ఇటు నీటికాలుష్యం అంతకంతకు విజృంభిస్తున్నది. పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడంలో కీలకపాత్ర వహించే అడవులపై మానవుడు చేస్తున్నవిధ్వంసం అంతా ఇంతా కాదు. ప్రపంచవ్యాప్తంగా పరిశీలించినా దాదాపు రెండు వందల కోట్ల మందికిపైగా అటవీ వనరులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. భూతాపాన్ని పెంచే కార్బన ఉద్గారాలను పన్నెండు నుంచి ఇరవైశాతం తగ్గించడంలో అడవుల పాత్ర కీలకం వహిస్తున్నదనేది వాస్తవం. ప్రాణవాయువు అధికశాతం అందించడంతోపాటు ఎన్నో ప్రయోజనాలను చేకూరుస్తున్న అడవుల విస్తీర్ణం నానాటికీ తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. మొత్తం ప్రపంచంలోని అటవీ విస్తీర్ణం దాదాపు ఐదువందల తొంభైకోట్ల హెక్టార్లలో యేటా పది, పదిహేనుకోట్ల హెక్టార్ల అటవీ ప్రాంతం కోతలతోపాటు రకరకాల కారణాలతో తగ్గిపోతున్నది. భారతదేశానికి సంబంధించి 1952 నివేదిక ప్రకారం దేశభూభాగంలో ముప్పైమూడు శాతం విస్తీర్ణంలో అడవులు ఉన్నాయి. ఎత్తైన పీఠభూమి ఉన్న ప్రాంతాల్లో అరవై శాతం మైదానా భూముల్లో ఇరవైశాతం ఖచ్చితంగా ఉండాలనే నిబంధనలు ఘోషిస్తున్నాయి. కానీ ఈశాన్య భారతంలో మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గడ్, అండమాన్ నికోబార్ ప్రాంతాల్లో కొంతమేరకు ఈ లక్ష్యాలకు అనుగుణంగా అడవులు విస్తరించి ఉన్నాయి. కానీ దేశవ్యాప్తంగా చూస్తే 2019 నాటి నివేదిక ప్రకారం దేశంలో అటవీ విస్తీర్ణం 21.67 శాతానికి తగ్గిపోయింది. తెలంగాణలో కేవలం 18.36శాతం కాగా ఆంధ్రప్రదేశ్‌లో 17.78 శాతం మాత్రమే ఉంది.కేరళలో మొత్తం 54.42 శాతం, అరుణాచల్‌ప్రదేశ్‌లో 79.63 శాతం, మేఘాలయలో 76.33శాతంతో ఉన్న ఆయా రాష్ట్రాలు ముందున్నాయి. మొత్తం మీద దేశవ్యాప్తంగా పరిశీలిస్తే అడవుల విస్తీర్ణం రానురాను తగ్గిపోతున్నది. దీంతో భూతాపం పెరిగఅధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇవే పరిస్థితులు కొనసాగితే వాతావరణంలో అతిభయంకరమైన మార్పులు చోటు చేసుకుంటాయని ఒక్క మానవుడికే కాదు మొత్తం ప్రాణకోటి మనుగడకే ప్రమాదం సంభవించే పరిస్థితులు ఏర్పడతాయని వాతావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఈ విపత్తులను దృష్టిలో ఉంచుకొనే ముందు ముందు తీసుకోవాల్సిన చర్యలు చర్చించేందుకే ఐక్యరాజ్యసమితి ఎన్నోసార్లు ప్రపంచస్థాయిలో సదస్సులు నిర్వహిస్తూ వస్తున్నది.2015 పారిస్‌లో జరిగిన వాతావరణ ఒప్పంద సదస్సులో సగటున ఉష్ణోగ్రతల పెరుగుదల, పారిశ్రామికీకరణకు ముందుకంటే రెండు డిగ్రీలు సెంటిగ్రేడ్ తక్కువ ఉండేలా ప్రపంచదేశాలు పట్టుదలతో కృషి చేయాలని నిర్ణయించాయి.ఈ ఒప్పందం ప్రకారం భారత్‌లో 2030 నాటికి మూడువందల కోట్ల టన్నులబొగ్గుపులుసు వాయువుకు సమానమైన ఉద్గారాలను తగ్గించడానికి వీలుగా అటవీ విస్తీర్ణం చేపట్టాలని నిర్ణయించారు.అందుకు దేశంలో అటవీ విస్తీర్ణం ప్రస్తుతం ఉన్న దానికంటే మరో పన్నెండు శాతం పెరిగి ముప్పైమూడు శాతానికి చేరాలి. కానీ ఆ స్థాయిలో చర్యలు లేవు. తగ్గడం లేదు. 2015 నుంచి 2019 నాటికి అటవీ విస్తీర్ణం కేవలం 0.33 శాతమే నమోదైంది.మరొకపక్క అడవుల నరికివేత యధేచ్ఛగానే జరుగుతున్నది. ముప్పైమూడు శాతానికి ఎప్పటికి చేరుకుంటుందో చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఒకపక్క కోట్లాది మొక్కలు నాటుతూ విస్తీర్ణం పెంచేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఆశించిన మేరకు ప్రయోజనం చేకూర్చడం లేదు. ఇక నగరాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా తయారవుతున్నది. ప్రపంచ జనాభాలో దాదాపు సగానికిపైగా నగరాల్లోనే ప్రస్తుతం నివసిస్తున్నది. 2050నాటికి నగరాల జనాభా మరో మూడువందల కోట్లమంది జమపడతారని అంచనా.భూభాగంపై నగరాల వైశాల్యం సుమారు రెండు శాతమే అయినప్పటికీ ఆర్థిక రథానికి కావలసిన చోదకశక్తిని ఆ నగరాలే అందిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా స్థూలదేశీయోత్పత్తిలో దాదాపు అరవై శాతం కేవలం ఆరేడువందల పట్టణ కేంద్రాల్లోనే జరుగుతుందంటే నగరాలు, పట్టణాల ప్రాంతాలు ఎంత ప్రాధాన్యత ఉందో అర్థంచేసుకోవచ్చు. మరొకపక్క అరవై నుంచి డెబ్బైశాతం వరకు ఇంధన వనరులన్నీ వినియోగించుకోవడంతోపాటు కర్బన ఉద్గారాలలో 75శాతం దాకా నగరాలే వెలువరిస్తున్నాయి. అందుకే ఆ నగరాల్లో ఊపిరి అందని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. భారతదేశంలో పట్టణీకరణ ఊహించనివిధంగా విస్తరిస్తున్నది. 2001లో పట్టణాలప్రాంతాల్లో జనాభా 28.61 కోట్లు కాగా ఇప్పుడది దాదాపు నలభై కోట్లకుపైగా చేరుకున్నది. రానురాను పరి స్థితి విషమిస్తున్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఇప్పటికైనా సమస్యతీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణయోగ్యమైన విధానాలు ప్రకటించి అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

మానవత్వం విజయం పొందాలంటే సాత్విక శక్తి అవసరం.



బాబా సాహెబ్

మనిషి బుద్ధిని కోల్పోయి, ఉద్రేకానికి లొంగిపోయినప్పుడు మానవత్వాన్ని కోల్పోతాడు.



ఇలియట్

## ప్రజావాక్కు

### రేషన్ బియ్యం ఇబ్బందులు

**ఆహార** భద్రత కార్డులలో చాలాసంవత్సరాల నుంచి అందులో మరణించిన కుటుంబసభ్యుల పేర్లను రేషన్‌కార్డుల్లో తొలగించకపోవడంవల్ల ప్రతినెల అదనంగా బియ్యం పంపిణీ జరుగుతుంది. దీనికి అడ్డుకట్టవేయడానికి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు ఉన్నవారందరు చౌక ధరలకుదుకాణాల్లో వేలిముద్రలువేసి ఈ-కేవైసీ చేయించుకోవాలని చెప్పడంతో ప్రజలందరూ రేషన్ దుకాణాల వద్ద బారులు తీరుతున్నారు. కొన్ని చోట్ల కుటుంబ సభ్యుల వేలిముద్రలు సరిగా పడడం లేదు.అలాగే ఈ నెలచివరి వరకుమాత్రమే గడువు ఉందని ఈలోగా ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలని లేకపోతే రేషన్ కార్డుల్లో పేరుఉండదని, తద్వారా బియ్యం రావనే ప్రచారం జరుగుతుండడంతో ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారు. ఆధార్ కార్డుల అప్డేట్ కోసం జనాలు మీ-సేవ కేంద్రాలకు వెళ్తున్నారు. దీన్ని అదునుగా చేసుకొని మీ-సేవ నిర్వాహకులు కొంత మంది ఎక్కువ డబ్బులను వసూలు చేస్తున్నారు.

-కొలిపాక శ్రావణ్, కొండాపూర్

### సమాజాన్ని భ్రష్టుపట్టిస్తున్న దురలవాట్లు!

**అతిచిన్న** వయసులోనే మత్తు మందులకు బానిసలూ అవుతూ అటు అనారోగ్యం బారినపడుతూ ఇటు ఇంటిని గుల్ల చేస్తూ తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్న యువతను సరైన దారిలో నడిపించే వారెవరు? క్షణికావేశంలోవిచక్షణజ్ఞానం కోల్పోయిచెడుస్నేహాల బారినపడి ఇటు ధుమపానం అటు మధుపానం(మద్యపానం) చేస్తూ వారి మీద ఎన్నో గంపెడు ఆశలు పెట్టుకున్న వారి తల్లిదండ్రులకు, జననీ జనకులకు పుట్టెడు దుఃఖాన్ని మిగులుస్తూ వారి పాలిట యమ ధర్మరాజులా మారుతున్న నేటి యువత తీరుతెన్నులు తీవ్ర ఆందోళనకరం,ఆవేదన కలిగించే విషయం. ఏదిఏమైనా మద్యపానం, ధూమపానం అనే ఈ అత్యంత ప్రమాదకరమైన విషసర్పాల వంటి దురలవాట్లు యువత ఉజ్వల భవిష్యత్తుకు ఒక శనిలా పట్టిన చీడపురుగులు.

-బి.మధుసూదన రెడ్డి, నంద్యాలజిల్లా

### పెరుగుతున్న నిరుద్యోగం

నిరుద్యోగం అనే పెనుభూతంగా విస్తరిస్తోంది. ప్రజల జీవన విధానం మెరుగుపడిందని కొన్ని ఉదాహరణలు చెప్పి రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. తాను మద్యం సేవించి నలుగురికీ మద్యం ఇవ్వడం అభివృద్ధి అంటా. అలాగే ఖరీదైన వస్తువులు కొని వాడడం కూడా అభివృద్ధి అంటున్నారు. నిరుద్యోగం ఉంటే జీతాలుండవు.

-కె.శశిధర్, విశాఖపట్నం

### ఖరీదైన ప్రజాస్వామ్యం!

ఈ మధ్య ఒక జాతీయ ఆంగ్ల పత్రికలో తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో రెండుప్రధాన పార్టీలు దాదాపు 4,500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు, ఎక్కువ నియోజకవర్గాల్లో 25కోట్ల కంటే ఎక్కువ పెడుతున్నట్లు, ఇదివరకే ఈ డబ్బంతా అంతటా చేరినట్లు వార్త వచ్చింది. నిజంగా ఇది చాలా దురదృష్టకరం. ప్రజాస్వామ్యం ఇంతఖరీదుకు వచ్చిందా? రాష్ట్ర శాసనసభలోకి వెళ్లేందుకు ఇంతడబ్బా? అభ్యర్థులు ఓట్లు కొంటున్నారు. ఎక్కువ మంది ఓటర్లు ఓట్‌ను అమ్ముకుంటున్నారు. ప్రతిసారి ఖర్చు పెరుగుతుందనే కానీ తగ్గడంలేదు.ఈ డబ్బుతో ఎన్నో అభివృద్ధి పథకాలు చేయవచ్చు కదా. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు నవ్వులపాలు కావడం లేదా?ప్రపంచంలో మన అత్యంత గొప్ప ప్రజాస్వామ్యం?ఇంత ఖరీదైనప్రజాస్వామ్యం ఈ భూగోళంమీద ఎక్కడైనా ఉందా? 4500 కోట్ల రూపాయలకు జిఎస్టీ ఎంతవస్తుంది?ప్రభుత్వం కొంతఆదాయం కోల్పోయినట్లే కదా?

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, రామగిరి వీధి, నల్గొండజిల్లా

### డబ్బులున్న వారిదే గెలుపు

డబ్బులున్న ధనవంతులేరాజకీయాలలో ఉండగలుగుతున్నారు. వారే పార్టీలు పెట్టగలుగుతున్నారు. అవినీతిపనులు చేసి అక్రమంగా సంపాదించిన ధనాన్ని పెట్టుబడిగా పెట్టి ఎన్నికలలో గెలవగలుగుతున్నారు. అధికారంలోకి రాగలుగుతున్నారు. ఆ తరువాత వీరికి తిరుగు ఉండడంలేదు. ఎంతో మంది ఏకమైనా ఎన్ని పార్టీలు పోటీ చేస్తున్నా గెలుపు వారినే వరిస్తోంది. ఉప ఎన్నికల్లో కూడా వీరిని ఓడించలేకపోతున్నారు. దీంతో వీరు తమకిక ఓటమే లేదని తమని ఎవరూ కదిలించలేరని కొన్ని దశాబ్దాల పాటు అధికారం మాదేనని మంత్రులుగా మేమే ఉంటామని చెప్పుకుంటున్నారు. అయితే మహానేతలే ఎన్నికల్లో ఓటమిపాలై తెరమరుగు అయిన చరిత్ర మనది. భవిష్యత్తులో వీరికీ అలాంటి పరిస్థితే రాక మానదు. ప్రజలు వీరికి ఓటమి రుచి ఎలా ఉంటుందో చూపించక వదలరు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఇల్లలకగానే పండుగ కాదు

ప్రతిపక్షాల వారు పాలకులపై కన్నెర్ర చేస్తున్నారు. వారిని ఏదో ఒకటి అంటుంటారు. ప్రతిదాంట్లో వంకలు పెడుతుంటారు.అధికారంలోంచి దింపేయాలని చూస్తుంటారు. తెలుగురాష్ట్రాల్లోనే కాక జాతీయస్థాయిలోను ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు చేస్తున్న పనులుఇవే.ఎన్నికల తరువాత ప్రభుత్వాలు మారి ఈ పార్టీలు అధికారంలోకి వస్తే వారూ ఇలాంటి పనులే చేస్తారు.పాలక పక్షాలను విమర్శలతో ఉక్కిరిబిక్కిరి చేస్తారు.అడుగడుగునా అడ్డుపడతారు.

-బి. శివాని, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇంకెంతకాలం ఈ వాచావాత్సల్యం

**రైతులను దగా చేస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్న నకిలీ వ్యాపారాన్ని టాడా వంటి చట్టాలు ప్రయోగించి నిరోధించాలి. రాజకీయాలకు అతీతంగా ఆశ్రితపక్షపాతం లేకుండా కొరడా ఝుళిపించగలిగితేనే వీటికి అడ్డుకట్ట వేయగలుగుతారు. అంతేకానీ తమది రైతుల ప్రభుత్వం, తాము అన్నదాతల పక్షపాతం అంటూ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటూ వాచావాత్సల్యంతో కాలంగడిపితే రైతులకు న్యాయం జరగదు. ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉంటాయి. వ్యవసాయ రంగం సంక్షోభంలోనే కూరుకుపోతూ ఉంటుంది. ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన ఆహారోత్పత్తులు వారి 'చెమట' పుణ్యమేననే విషయాన్ని విస్మరించరాదు. రైతుల సంక్షేమం కోసమే చేశామని చెప్పుకుంటున్న చట్టాలే వారిని సంహారిస్తుంటే చూస్తూ ఉండడం భావ్యంకాదు.**

దామెర్ల సాయిబాబ

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడపదాట లేదంటారు. వ్యవసాయం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు ఇందుకు అద్దంపడుతున్నది. కోట్లాది రూపాయలతో ఎన్నో రాయితీలతోపాటు రైతుల సంక్షేమం కోసం మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల జీవన విధానంలో ఆశించిన మార్పులు రావడంలేదు. ఎవరెన్ని మాట్లాడినా, ఎంత చేశామని చెప్పుకున్నా దేశంలో రైతుల పరిస్థితి నానాటికి దిగజారిపోతున్నది. కారకులు ఎవరైనా, కారణాలు ఏమైనా రైతులు ఎంతోకాలంగా బలైపోతూనే ఉన్నారు. ' నీ చేతన్, నా చేతన్ వరమడిగిన కుంతిచేత, వాసవిచేతన్...అరయంగా కర్ణులీడిగే ఆర్వురి చేతన్..' అన్నట్లు రైతుల ఈ దుస్థితికి ఎంతోమంది, మరెన్నో విభాగాలతోపాటు ప్రకృతిచేస్తున్న విన్యాసాలు కూడా కారణాలవుతున్నాయి. ప్రకృతి ఎందుకోఏమోకానీ రైతులపట్ల పగబట్టి పంతంపూని దెబ్బమీద దెబ్బ కొడుతున్నదేమోననిపిస్తున్నది. అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టితో దేశంలోని రైతాంగం అల్లాడిపోతున్నది. కొన్ని రాష్ట్రాలు అతివృష్టితో వరదల బీభత్సంతో అల్లాడిపోతే మరికొన్ని చుక్కనీటి కోసం ఆర్రులు చాస్తున్నాయి. ఒకే రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలు అతివృష్టి, కుంభవృష్టి వరుణదేవుడు విరుచుకుపడుతుంటే మరికొన్ని ప్రాంతాల్లో సాగునీటి సంగతి దేవుడెరుగు.తాగునీటికి కటకటలాడాల్సిన దురదృష్టపు పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఈసారి దేశవ్యాప్తంగా దాదాపు ఐదువందల జిల్లాల్లో కరవుఛాయలు కన్పిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు కావాల్సింది మాటలు, వాగ్దానాలు కాదు. ఎవరి దయాదాక్షిణ్యాల మీదనో బతకాలని దేశంలో ఏ రైతు కోరుకోవడం లేదు. కోరుకోరు కూడా. వారికి న్యాయబద్ధంగా రావాల్సింది, కావాల్సింది వారికి సకాలంలో అందిస్తేచాలు. కానీ ఆ బాధ్యతను నిర్వహించడంలో పాలకులు విఫలమవుతుండడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఆ వైఫల్యాలే అన్నదాతల ఆత్మహత్యలకు, వ్యవసాయరంగం కుదేలుకావడానికి కారణమవుతున్నాయి. ఆ విషయాలన్నీ విస్మరించి ఏదో చేస్తామని అంటూ ప్రకటించడం ఎంతవరకు న్యాయమో ఆలోచించాలి. మొత్తం వ్యవసాయరంగానికి మూలం విత్తనాలు, ఎరువులు,గిట్టుబాటుధర. అలాగే మొలచిన మొక్కలకు చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహార మందులు.మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ అంశాలు వ్యవసాయరంగంలో అత్యంత ప్రధానమైనవి. నాణ్యమైన విత్తనాలు సరసమైన ధరలకు సకాలంలో రైతులకు అందించాలి. ప్రయత్నం చేస్తున్నట్లు గత రెండు,మూడు దశాబ్దాలుగా పాలకులకు చెప్తూనే ఉన్నారు. కానీ వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. నాసిరకం, నకిలీ విత్తనాలు దేశమంతా సరఫరా అవుతున్నాయి.నాసిరకం విత్తనాల విషయంలో కఠిన చర్యలు తీసుకోకపోవడంపై తాజాగా మంగళవారం తెలంగాణా హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. విత్తనాల కోసం రైతులు ప్రవేటు వ్యాపారులపై ఆధారపడాల్సివస్తుందని,వారిపై ప్రభుత్వ నియంత్రణ లేదంటూ అందిన ఒలేఖను హైకోర్టు ప్రజాప్రయోజన వాజ్యంగా పరిగణనలోకి తీసుకొంది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ ఎన్‌వి శ్రవణ్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. రాష్ట్రంలో రైతులు అధిక దిగుబడులు వస్తాయనే ఆశతో ప్రైవేటు వ్యాపారుల మాటలు నమ్మి విత్తనాలు కొనినష్టపోతున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. ఆ ఉత్తరంలోని అంశా లను పరిశీలించిన ధర్మాసనం ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి, వ్యవసాయరంగ ముఖ్యకార్యదర్శికి,రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ తోపాటు మరికొందరి ఉన్నతాధికారులకు నోటీసులు ఇచ్చింది. వాస్తవానికి నకిలీ,నాసిరకం విత్తనాల సమస్య రాను రాను తీవ్ర రూపం దాల్చుతున్నది. తలతాకట్టుపెట్టి అప్పోసప్పో చేసి మొత్తం పెట్టుబడిపెట్టి శ్రమంతా చేసిన తర్వాత కోతకు వచ్చే సమయంలో అవి నాసిరకానివో, లేక నకిలీవో అని తేలితేరైతులు కుప్పకూలిపోతున్నారు.మళ్లీ పెట్టుబడికి అప్పుతెచ్చే మార్గంలేక మరోతోవలేక ఆత్మాభిమానం చంపుకొని అప్పులవారి ముందు తలవంచుకోలేక, అన్నదాతలు బలవన్మరణాలకు గురవుతున్నారు. ఒకరుకాదు, ఇద్దరు కాదు దేశవ్యాప్తంగా వేలాది మంది నేలతల్లిని నమ్ముకున్న

**ఒక్క మాట**

హాలికులు అదే భూమిలో అర్థాంతరంగా కలిసిపోతున్నారు.ఇదేదో ఇప్పుడు ఈ ప్రభుత్వాలు వచ్చినతర్వాత మొదలు కాలేదు. గత రెండుమూడు దశాబ్దాలుగా జరుగుతూ వస్తుంది తప్ప తగ్గడం లేదు. మొన్న పొగాకు రైతులు,నిన్న పత్తిరైతులు, మిర్చిరైతులు పండ్లతోటల రైతులు ఇలా ఒక్కరేమిటి అన్నిరకాల రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వ్యవసాయాన్ని ఇంతగా సంక్షోభంలోకి నెడుతున్న ప్రధాన కారణాల్లో ఒకటైన ఈ నకిలీ విత్తనాలను నిర్మూలించేందుకు గత రెండు,మూడు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతున్నా,కేసులు పెడుతున్నా అవి ఆగడంలేదు. చట్టంలోనే లోపంఉంది. విత్తన చట్టం అన్నదాతల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉందనే ఆరోపణలను కొట్టి వేయలేం. వాస్తవంగా ఆయా రాష్ట్రాల వ్యవసాయశాఖ అధికారులు దుకాణాల నుంచి నమూనా సేకరించి పరీక్షిస్తే తప్ప విత్తనాల అక్రమ వ్యాపారం బయటపడే అవకాశం లేదు. అవసరం మేరకు ప్రయోగశాలలు లేకపోవడం, అవినీతి చోటుచేసుకోవడంతో క్షేత్ర స్థాయిలో సమస్యలు పీడిస్తున్నాయి.విత్తన నాణ్యత నిర్ధారణ పరీక్షలు మొక్కుబడిగా మారాయి. కేంద్రప్రభుత్వం అనుమతి లేకుండా పర్యావరణానికి విఘాతం కల్పించే 'హెర్బిసైట్ టాల రెంట్' (హెచ్‌టి) పత్తివిత్తనా లను తెలంగాణ, ఎపి, గుజరాత్, కర్ణాటక, తదితర రాష్ట్రాల్లో యధేచ్ఛగా అమ్ముతున్నారు. ఈ విత్తనాలు విత్తిన తర్వాత కలుపు మొక్కలు లేకుండా చేయడానికి 'గ్లైఫోసెట్' అనే విషపూరిత రసాయనాన్ని వాడడంతో ఆ ప్రాంతంలో 'హెచ్‌టి' పత్తిమొక్కలు తప్ప మిగతా అన్నిమొక్కలు నల్లగామారి కనుమరగవుతాయి.ఈ రసాయనాన్నివాడితే పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగిస్తుందనే ఉద్దేశ్యంతో హెచ్‌టి పత్తివిత్తనాలను కేంద్రప్రభుత్వం అనుమతించడం లేదు. అయినా కొన్ని ప్రైవేట్ కంపెనీలు ఏదోఒక పేరుపెట్టి అమ్ముకుంటున్నారు. యేటా లక్షలాది ఎకరాల్లో సాగవుతున్నా పట్టించుకునేవారు లేరు. ఇకపోతే అన్నింటికంటే ముఖ్యమైంది, మూలమైంది గిట్టుబాటుధర. వ్యవసాయరంగంలో పెట్టుబడికి అవసరమైన ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. కేంద్ర పెద్దలు పెంచిన డీజిల్ ధర వ్యవసాయరంగంపై తీవ్రప్రభావం చూపుతున్నది. గతంలోగంటకు ట్రాక్టర్‌కు దుక్కిదున్నేందుకు ఆరేడువందల నుండి ఇప్పుడు పధ్నాలుగు వందల వరకు చేరిపోయింది. కూలీల రేట్లు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. గ్రామీణ ఉపాధి హామీపథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ వ్యవసాయరంగాన్ని కోలుకోలేకుండా చేస్తున్నది. దీంతో ఎంతో కష్టపడి సాగుచేసినా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతుధరకు అమ్మినా ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదు. సాగు చేస్తే నష్టంవస్తుందనే ఆలోచనలతో వ్యవసాయానికి మంగళంపాడుతున్నారు. కాడి కిందపెడుతున్నారు. ఇక నిషేధించిన ఎన్నో క్రిమిసంహారక మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయి. కేసులు పెట్టినా చట్టంలోని లొసుగులను ఆసరా చేసుకొని ఈ కేసుల నుంచి సులభంగా బయటపడుతున్నారు. అందుకే చట్టమన్నా, అధికారులన్నా నకిలీ వ్యాపారుల్లో భయంభక్తి లేకుండాపోతున్నది.ఇందులో కొందరి రాజకీయ నాయకుల హస్తం ఉండడంతో అధికారులు కూడాచర్యలు తీసుకోవడానికి వెనుకా ముందు ఆలోచించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. విత్తన చట్టాన్ని మరింత పటిష్టంచేస్తూ రూపొందించిన ప్రతిపాదనలు ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. దాదాపు అటకెక్కించారనే చెప్పొచ్చు. అది పార్లమెంటు ఆమోదం పొంది చట్టరూపం దాల్చకుండా ఈ నకిలీ వ్యాపారులే అడ్డుపడుతున్నారనే ప్రచారానికి బలం చేకూరేలా పాలకపెద్దల ధోరణులు ఉన్నాయి. ఇప్పటికైనా కేంద్రం ఈ విత్తన చట్టానికి విముక్తి కల్పించాలి. రైతులను దగా చేస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్న నకిలీ వ్యాపారాన్ని టాడా వంటి చట్టాలు ప్రయోగించి నిరోధించాలి. రాజకీయాలకు అతీతంగా ఆశ్రితపక్షపాతం లేకుండా కొరడా ఝుళిపించగలిగితేనే వీటికి అడ్డుకట్ట వేయగలుగుతారు. అంతేకానీ తమది రైతుల ప్రభుత్వం,తాము అన్నదాతల పక్షం అంటూ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటూ వాచావాత్సల్యంతో కాలంగడిపితే రైతులకు న్యాయం జరగదు. ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉంటాయి.వ్యవసాయ రంగం సంక్షోభంలోనే కూరుకుపోతూ ఉంటుంది. ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన ఆహారోత్పత్తులు వారి 'చెమట' పుణ్యమేననేవిషయాన్ని విస్మరించరాదు.రైతుల సంక్షేమం కోసమే చేశామని చెప్పుకుంటున్న చట్టాలే వారిని సంహారిస్తుంటే చూస్తూ ఉండడం భావ్యంకాదు. ●

# ప్రమాణాల అమలుపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

వస్తువులన్నింటికీ నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని నిబంధనలు ఉన్నా సర్వం నాసిరకం అవుతున్న నేటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు ప్రతి వస్తువు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రపంచ లేదా అంతర్జాతీయ ప్రమాణాల దినోత్సవం ప్రతిసంవత్సరం అక్టోబరు 14న నిర్వహించబడుతుంది.ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు తమతమ దేశాలలో ప్రమాణాలను నిర్ణయించిన సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజినీర్స్ (ఎఎస్ఎంఈ) ఇంటర్నేషనల్ ఎలక్ట్రో టెక్నికల్ కమిషన్ (ఐఈసి) ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్ఓ) ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయు),ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్స్ (ఐఈఈఈ), ఇంటర్నెట్ ఇంజినీరింగ్ టాస్క్‌ఫోర్స్ (ఐఈటిఎఫ్) వంటి ప్రమాణాల అభివృద్ధిసంస్థలలో వినియోగదారులు, నియంత్రకాలు,పరిశ్రమలలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రామాణీకరణ ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం ఈ రోజు ఉద్దేశ్యం. వేలాది మంది నిపుణుల కృషిని గుర్తు చేస్తూ జరుపుకుంటారు. 1946 అక్టోబరు 14న లండన్‌లో జరిగిన సమావేశంలో 25దేశాల ప్రతినిధులు పాల్గొని వినియోగదారులకు ప్రామాణికమైన,నాణ్యమైన వస్తు ఉత్పత్తులను అందించేందుకు అంతర్జాతీయ ప్రమాణిక సంస్థను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. దానికి గుర్తుగా అక్టోబరు 14న ప్రపంచ ప్రమాణాల దినోత్సవం జరుపబడుతుంది. ఒకసంవత్సరం తరువాత అంతర్జాతీయ ప్రామాణిక సంస్థ ఏర్పడినప్పటికీ 1970 వరకు మొదటి ప్రపంచ ప్రమాణాల దినోత్సవం జరుపుకోలేదు.




ప్రస్తుతం ఈ సంస్థలో 125 సభ్యదేశాలున్నాయి. ప్రామాణీకరణ ప్రాముఖ్యత గురించి పరిశ్రమలు, వినియోగదారులలో అవగాహన పెంచుతారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలోని జాతీయ సంస్థలు వేర్వేరు రోజుల్లో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. 2014లో యునైటెడ్ స్టేట్స్ 2014 అక్టోబరు 23న ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని నిర్వహించింది. కెనడా దేశపు జాతీయ అక్రెడిటేషన్ బాడీ అయిన స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా (ఎస్.సి.సి) అంతర్జాతీయ సంస్థలతో కలిసి ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంటుంది.2012లో స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అక్టోబరు 12 శుక్రవారం రోజు ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంది.1947లో భారతదేశంలో బ్యూరోఆఫ్ ఇండియాన్ స్టాండర్స్‌చట్టాన్ని ఆమోదించి బ్యూరోను ఒక శాసనబద్ధమైన సంస్థగామార్చారు.అప్పటినుంచే ఐఎస్ఐ ముద్ర ప్రకటితమైనది.ఈముద్రగల వస్తువులు నాణ్యతకలిగినది. 1947లో భారతీయ ప్రమాణాలసంస్థ మొదటి రెండు విభాగాలను ఏర్పాటుచేసింది. ఒకటి బట్టలకు, రెండవది ఇంజినీరింగ్‌కు సంబంధించినది. ఈసంస్థ నిర్ణయించిన తొలి ప్రమాణి ఏమిటో తెలుసా!మన జాతీయ పతాకం ఎంతపొడవు,వెడల్పు ఉండాలన్నది ఈసంస్థ నిర్ణయించింది. 1951లోఆనాటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూసంస్థ కార్యాలయంలో స్వీకరించారు.అంతేకాదు మెట్రిక్ విధానాన్ని దేశంలో1955లో ప్రవేశపెట్టారు.తర్వాత తూనికలు, కొలతల పరిమాణాన్ని, చట్టాన్ని ఆమోదించింది. కాలక్రమంలో టెలికమ్యూనికేషన్స్,టీకాలు, నూనెగింజలు, తాగునీరు,పాడిపరిశ్రమ వంటివి కూడా ఈసంస్థ పరిధిలోకి చేర్చారు. ఐఎస్ఐ మార్కుసంస్థ అనుమతిలేనిదే ఎవరూ వాడకూడదు. అన్ని సాంకేతిక పరీక్షలు, తనిఖీలు నిర్వహించిన దరిమిలా ఒక సంవత్సరానికి ఐఎస్ఐలైసెన్స్ ఇస్తుంది.ప్రతి సంవత్సరం రెన్యువల్‌చేసుకోవాలి.ప్రమాణాలు నిర్ణయించడానికి ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ ప్రమాణసంస్థలు ఈ రోజునే ప్రారంభించాయి. కనుక ఈరోజున స్టాండర్స్‌డేగా జరుపుకుంటారు. ●

# కార్పొరేట్ విషసంస్కృతికి చరమగీతం పలకాలి..

గడీల సుధాకర్ రెడ్డి

మానవ సమాజ పురోగమనానికై, హేతుబద్ధ అభ్యుదయ జీవనానికై సుఖమయ క్రమబద్ధ జీవనానికై మనం అనేక వ్యవస్థలు ఏర్పాటు చేసుకున్నాం. ఆర్థిక వ్యవస్థ, విద్యా వ్యవస్థ, వైద్యవ్యవస్థ,రవాణా వ్యవస్థ, వ్యవసాయ వ్యవస్థ, సాంకేతిక వ్యవస్థ, రాజకీయ వ్యవస్థ మొదలగునవి ముఖ్యమైనవి. ఏర్పాటు చేసుకున్న వ్యవస్థలన్నీ మానవ జాతి పురోగమనానికే అనేది నగ్నసత్యం. వీటన్నింటిని నడిపించేది రాజ్యాంగం. కింగ్ ఆఫ్ ఆల్ సిస్టమ్స్ ఈజ్ పొలిటికల్ సిస్టమ్. పొలిటికల్ సిస్టమ్ సరిగా నడవాలంటే నైతిక విలువలతో కూడిన విద్య అత్యవసరం. నైతికత లేని ఏ వ్యవస్థ అయినా మానవ జాతి అధోగతికి రహదారులు వేస్తుంది. ఇప్పుడునైతికత లోపం అన్నివ్యవస్థలలోపతాక స్థాయికి చేరుకుని అనేక అంతరాలు,అపసవ్య పోకడలు, వక్రమార్గాలు, అవినీతి, అన్యాయం, దుర్మార్గం, అమానుషత్వం చెలరేగి సగటు మనిషి జీవితం కడు దైన్యస్థితిలో కొట్టుమిట్టాడేలా చేస్తున్నాయి.అనవసరమైన ఆడంబరాల వెంపర్లాటలో భాగంగా బహులాంతస్తుల భవన నిర్మాణాలకై, కార్లు, కలర్ టీవీలు, ఖరీదైన కంప్యూటర్ల కొనుగోలుకు ప్రపంచీకరణ సృష్టిస్తున్న ప్రతి చెత్త వస్తువుల కొనుగోలుకై తహతహలాడుతూ వస్తు, ధన వ్యామోహంలో మునిగి తేలుతూ అక్రమార్జనకు ఆజ్యంపోస్తున్నారు. నిరాడంబర సంతృప్తికర జీవనం వెళ్లదీయాల్సిన చోట అధిక ధనసముపార్జన ఆశలసౌధంలో అసంతృప్తితో అతలాకుతలమవుతున్నాడు సగటు మానవుడు. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ ఆర్థిక సరళీకరణ విధానాల వల్ల అన్నిరంగాలలో అధిక లాభార్జనకై మనిషి నిండు స్వార్థపరుడై మంచినీళ్ల వ్యాపారం, గుడులు,బడుల వైద్యశాలల,రవాణా, రాజకీయ వ్యాపారం మితిమీరిపోయి, కార్పొరేట్ విషసంస్కృతి మనిషి జీవితాన్ని అడుగడుగున ప్రభావితం చేస్తూ అతలాకుతలం చేయడం జరుగుతుంది. మనిషి స్వేచ్ఛ కార్పొరేట్ వ్యవస్థల కబంధహస్తాల్లో చిక్కుకుపోయింది. ఒక అమానవీయ సమాజం నెలకొంది. బహుళజాతి కంపెనీలు కార్పొరేట్ వ్యవస్థలను పెంచిపోషించి శాశ్వతీకరణ దిశలోరాజకీయ వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకొని పరిపాలన సాగిస్తోంది. ఇప్పుడు కార్పొరేట్ రాజకీయాలు అనగా పెట్టుబడికి పెద్దపీట వేసే ధనవంతుల రాజకీయాలు నడుస్తున్నాయి. కానీ మనకు కావాల్సినవి గుణవంతుల రాజకీయాలు. గుణవంతులు లేని రాజకీయాల వలన సగటు మనిషి సవాలక్ష సమస్యలతో సతమతమవుతున్నాడు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, వైద్యశాలలు పేరున విద్య, వైద్య వ్యాపారానికి తెరలేపి సగటు మనిషిని ఆర్థికంగా అణగతొక్కుతూ,దివాలా తీయించి ఆత్మహత్యలకు దారులు వేస్తున్నారు. విద్య,వైద్య వ్యాపారాలతోపాటు స్వార్థం తలకెక్కి మంచినీళ్ల వ్యాపారం, రవాణా వ్యాపారం,సేద్య వ్యాపారం, ఆఖరుకు భక్తినీ వ్యాపారంగా మార్చి విచ్చలవిడి దోపిడీ సంస్కృతికి దారితీసి అన్నదాతల, చేనేత కార్మికుల,విద్యార్థుల ఆత్మహత్యలకు బలవన్మరణాలకు రాచబాట వేశారు. నైతిక విలువలు శూన్యస్థితికి చేరి అయ్యోపాపం అనేవాళ్లు కరవై సమాజమంతా నైతిక సంక్షోభానికి గురైంది. ప్రజలనుద్ధరించడానికై ఎన్నుకోబడుతున్న పాలకులు కార్పొరేట్‌ల బానిసలుగా వ్యవహరిస్తూ ప్రజలకే ఎసరుపెట్టే ప్రజావ్యతిరేక సంస్కరణలను నిర్బంధంగా ప్రవేశపెడుతూ పేద, ధనిక అంతరాలను పెంచి పోషిస్తున్నారు. రాజకీయులు జీత భత్యాలు పెంచుకోవడం నూటికి నూరుశాతం వ్యాపార రాజకీయ సంస్కృతే.ఎన్నికల్లో విపరీతంగా పెట్టుబడి పెడుతూ ధన వ్యామోహాలు, ప్రజాపీడకులు రాజకీయరంగ ప్రవేశం చేయడం సర్వసాధారణమైపోయింది. ప్రజలతో మమేకమై తిరగాల్సిన నాయకమణులు వ్యక్తిగత సెక్యూరిటీ లేక తిరగలేని దుర్మార్గ రాజకీయాలు ప్రజల సొమ్ముతో ప్రజలనే వంచిస్తున్నాయి. అడుగడుగున మనిషి మౌలికావసరాలన్ని వ్యాపారమయమై పైలాక్‌ల సంఖ్య అనూహ్యంగా పెరుగుతూ వస్తోంది. మిడాస్ లాగా ధనదాహంతో ఎవరికి వారే జీవనానికి కారకుడవుతున్నాడు. వ్యాపార చదువులు మనిషిని మృగంలా మార్చేస్తున్నాయి. ఆటపాటలు లేని చదువులు అన్ని అనర్థాలకు కారణమవుతున్నాయి. అన్ని రంగాలలో యాంత్రికత చోటు చేసుకుని చివరకు మనిషే యంత్రంలాగా పనిచేస్తున్నాడు. సహజ సిద్ధ భావనలన్నీ శుష్కించిపోయి తోటి మనుషులపై చూపాల్సిన కరుణ, జాలి, ప్రేమ, అనురాగం సహకారం భావన అడుగంటిపోయినాయి. ధనవ్యామోహంలోయాంత్రిక జీవనంలో ఆవిరైపోయినాయి. అనేకానేక అవలక్షణాలతోపైకి నీతులు చెప్తూ గోతులు తవ్వేమేడిపండు చందంగా పైన పటారం, లోన లొటారంగా మనిషి జీవితం తయారైంది. ఎవరేమనుకుంటే మనకేంది అనే ధోరణి మనిషి మెదడును ఆవరించింది. వైద్య వ్యాపారం సగటు అమానుషత్వాన్ని వ్యాపార వైద్యంపెంచి పోషిస్తుంది. శవాలను కూడా వదలకుండా లక్షల రూపాయలను లాగేస్తున్న కార్పొరేట్ వైద్యవిధానం నేడు నెలకొన్నా అడిగే నాథుడే లేడు. పాలకులనే విద్యావైద్య వ్యాపారులు శాసిస్తున్న పాలనలో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. కార్పొరేట్ పన్నాగాలతో ప్రభుత్వ వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయినాయి.పోతూనే ఉన్నాయి. సహజ ఆహారం, సహజ సిద్ధమైన మంచినీళ్లులేని దైన్యస్థితి. అంతా కల్తీ. పండ్లు, ఆకుకూరలు కూరగాయలు, పాలు, ఔషధాలు అన్నీ కల్తే. కల్తీపెరిగిన నుండే కార్పొరేట్ హాస్పిటల్స్ రోగులతో కళకళలాడడం నేటి అభివృద్ధి. పర్యావరణ విధ్వంసం నేటిఅభివృద్ధి. కల్తీ కూడు తిని రోగాలపాలవ్వడమే నేటిఅభివృద్ధి.ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, ఆర్థికసరళీకరణ విధానాల వికృత చేష్టలకు మనిషనే వాడు గల్లంతు కావడమే వాళ్ల నిరంతరం ఊదరకొడుతున్న అభివృద్ధి. ధనకేంద్రీకరణ అభివృద్ధి, రైతుల విద్యార్థుల ఆత్మహత్యలు బలవన్మరణాలు అభివృద్ధి ఇంకా అనేక వికృతరూపం దాల్చిన అభివృద్ధి 99.9 శాతాన్నిదోచి 0.1శాతానికి పెట్టడమే గతమూడున్నర దశాబ్దాలఅభివృద్ధి. అన్ని వ్యవస్థల ప్రక్షాళనకై నేటి యువత ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైంది. రాజకీయ వ్యాపారులను తిరస్కరించి ప్రజాసేవకులకు పెద్దపీట వేసేలా రాబోయే ఎన్నికల్లో ఆలోచించి ఓటువేయాలి ఓటర్లు.నిరాడంబర రాజకీయాలకు పెద్దపీటవేస్తేనే ప్రజల సొమ్ము ప్రజాభివృద్ధికి తోడ్పడుతుంది.అటువైపుగా రాజకీయాలను నడిపించేశక్తి ప్రజలఐకమత్యంతోటే సాధ్యం.●

# ఆలిండియా ఒబిసి చైర్మన్‌తో గిడుగు రుద్రరాజు భేటీ



**విజయవాడ్న,అక్టోబరు 13, ప్రభాతువార్త' :** ఆల్ ఇండియా ఓబిసి చైర్మన్ కెప్టెర్ అజయ్ యాదవ్‌తో పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు గురువారం భేటీ అయ్యారు. బిసి కుల గణనకు కాంగ్రెస్ అధిష్టానం పూర్తి మద్దతు ప్రకటించిన నేపధ్యంలో.. ఢిల్లీలో జరిగి భేటీ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిసి కులాల సంఖ్యాపరమైన అంశాలతో పాటు ఆర్థిక, రాజకీయ స్థితిగతుల మీద ఈ భేటీలో చర్చించినారు. సిడబ్లుసి తీర్మానాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చే విధంగా.. ఏపిలో బిసి కులాల జనగణనకు సంబంధించి అనుసరించాల్సిన వ్యూహాలపైన ఇరువురి భేటీలో చర్చ జరిగింది.

# పాఠశాలల తనిఖీలు తప్పనిసరి

## - డిఇఒ, డివైఇఒలు, ఎంఇఒలకు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆదేశం

**చిత్తూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలను ప్రతి నెలా తనిఖీలు నిర్వహించి నివేదికలు పంపాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావుతో పాటు డివైఇఓలు, మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శుక్రవారం జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, వార్డు సచివాలయాలను తనిఖీ చేశారు. చిత్తూరులో వరదప్పనాయుడు మున్సిపల్ ఉన్నత పాఠశాల, సంతపేటలో నేషనల్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల, సంతపేటలోని 48వ వార్డు సచివాలయంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వరదప్పనాయుడు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆయన 8వ తరగతి విద్యార్థులతో ముఖాముఃః కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థుల నోట్స్‌ను స్వయంగా తనిఖీ చేశారు. తరగతిలో మొత్తం 37 మంది విద్యార్థులుండగా షోషియల్ సబ్జెక్టుకు సంబంధించి 30 మంది విద్యార్థులు పూర్తి అయిన సిలబస్ నోట్స్ రాయకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల నోట్స్‌ను తనిఖీ చేయని పాఠశాల ఉపాధ్యాయుడితో పాటు హెడ్మాస్టర్, డివైఇఓ, డిఇఓలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ మున్సిపల్ పాఠశాలలో ఆయన 4వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఇంగ్లీషు, గణితం, ఇవిఎస్ సబ్జెక్టుల్లో విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి నుండి ఆయన సమాధానాలు రాబట్టారు. ఈ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు బాగా పని చేస్తున్నారని వారిని అభినందించి వారితో ఆయన ఫోటో తీసుకొన్నారు. అలాగే చిత్తూరు రూరల్ మండలం మాపాక్షి హైస్కూల్‌లో 6వ తరగతి విద్యార్థుల విద్యా బుద్దులను ఆయన పరిశీలించారు. 6వ తరగతి విద్యార్థులు సైన్స్ నోట్స్‌లను తెలుగులో రాస్తుండటంతో సంబంధిత టీచర్, హెడ్మాస్టర్లపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఇఓ విజయేంద్రరావు, డివైఇఓ చంద్రశేఖర్, మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ

**గుడిపాల, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని శ్రీరంగంపల్లి, బొమ్మసముద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను శుక్రవారం విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ విద్యార్థులతో ముఖాముఃః నిర్వహించారు. విద్యార్థులో ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసిన ట్యాబులను సరైన పద్దతిలో ఉపయోగించుకోవాలన్నారు. విద్యార్థులు ట్యాబులను ఉపయోగిస్తున్న తీరును ఆయన ఈ సందర్భంగా పరిశీలించారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకురావాలని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ పథకాలు క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేయడానికి హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో జరిగిన నాడు-నేడు పనుల తీరును ఆయన అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ విజయేంద్రరావు, డివైఇఓ చంద్రశేఖర్, ఎంఇఓ రామనాయక్, ఇతర విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కురువ సంఘం ఎలక్షన్స్ కమిటీ చైర్మన్‌గా నెమలి వరం ఈశ్వరయ్య ఎన్నిక

## 15న మదనపల్లిలో సమావేశం



రాష్ట్ర కురువ సంఘం ఎలక్షన్స్ కమిటీ చైర్మన్‌గా నెమలి వరం ఈశ్వరయ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

**అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కురుబ తరపున భవిష్యత్ కార్యాచరణ చేపట్టేందుకు వీలుగా రాష్ట్ర కురువ సంఘం ఎన్నికల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా నెమలి వరం ఈశ్వరయ్యను ఎన్నుకున్నట్లు నిర్వహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో దాదాపు కురుబలు 30 లక్షల జనాభా ఉన్నదని, 2024 సంవత్సరంలో జరిగే ఎన్నికలలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఒక ఎంపి సీటు మూడు ఎమ్మెల్యే సీట్లు ఇ వ్వాని, ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఒక ఎంపి సీటు మూడు ఎమ్మెల్యేల సీట్లు ఇవ్వాలని ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఒక ఎంపి సీటు ఒక ఎమ్మెల్యే సీటు సాధజంచడానికి అన్ని రాజకీయ పార్టీలను అధ్యక్షులను కలసి డిమాండ్ చేయడానికి రాష్ట్ర కురుబల ఎన్నికల కమిటీని ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కురువులపై జరిగే దాడులను ఎదుర్కోవడానికి, తెలంగాణ ప్రభుత్వం తరహాలో 90 శాతం సబ్సిడితో కురుబలకు రుణాలను సాధించడానికి అన్ని రాజకీయ పార్టీల కురుబ రాజకీయ నాయకులను ప్రజాప్రతినిధులను ఒకే వేదిక మీద కలపడానికి రాష్ట్ర కురువ సంఘం ఏర్పాటు చేస్తున్నామని, రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్‌గా ఈశ్వరయ్యను ఏక గ్రీవంగా ఎన్నికున్నట్లుచైర్మన్ ఈశ్వరయ్య కురువ సంఘం సీనియర్ నాయకులు బోరంపల్లి ఆంజినేయులు, ఎలక్షన్ కమిటీ సభ్యులు రిటైర్డ్ లెక్చరర్ నారాయణ, శివానంద, అడ్వకేట్ మురళీ, శ్రీనివాసరావు, కప్పల శ్రీరాములు, వెనుతుర్ల మహేష్, సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర నూతన కమిటీ ఏర్పాటు జీలో జరిగే సమావేశానికి అన్ని జిల్లాల నుంచి ముఖ్య నాయకులు రాజకీయ పార్టీలకు చెందిన రాజకీయ పార్టీలకు చెందిన ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కుల శ్రేయస్సు కోరే వారు హాజరై సలహాలు సూచనలు ఇచ్చి నూతన కమిటీ ఏర్పాటులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ఉత్తరాంధ్ర, సీమ అభివృద్ధికి కమిటీ

≫ సీఎస్ సాధారణ పాలనా కార్యదర్శులతో హైలెవల్ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. నోడల్ ఏజెన్సీగా ప్రణాళిక విభాగాన్ని నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఇందుకు అనుగుణంగా జీవో నెంబరు 2004నను సీఎస్ జవహర్‌రెడ్డి జారీ చేసారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పించాల్సి ఉందని ప్రభుత్వం పేర్కొంది. కర్నూలు జిల్లాలోని ఆదోని అభివృద్ధి కోసం ఆదోని ప్రాంత అభివృద్ధి అథార్టీ ఏర్పాటు చేసారు. మంత్రాలయం, ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు, పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభివృద్ధి కోసం ఈ సంస్థను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, మన్యం, అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు, సీఎం జగన్ వాగ్దానాల అమలును అధికారులు నిరంతరం సమీక్షిస్తారు, తదనుగుణంగా తక్షణ చర్యలు చేపడతారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తారు. సమీక్షలు చేస్తారు. తప్పనిసరిగా రాత్రి బస ఆయా ప్రాంతాల్లో చేస్తారు. ఆయా జిల్లాల్లో ఇందుకు సంబంధించి ట్రాకింగ్ వ్యవస్థ ఏర్పాటు అవుతుంది. దీంతో అధికారులు విధిగా ట్రాన్సిట్ అకామిడేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

# లోకల్, నాన్‌లోకల్ మధ్య యుద్ధం

≫ ప్రాంతం నుంచి అనేకం రాజకీయ పదవులు అనుభవించి , ఈ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమం చేయకపోయినా, కనీసం ఇక్కడ ఉండడానికి కూడా ఇష్టపడటం లేదన్నారు. రామోజీరావుకు ఈ ప్రాంతంతో సంబంధాలు లేవు, రాధాకృష్ణకు ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తికాదు, వీరంతా ఒకప్పుడు సాధారణ జీవనం సాగించే వీరు కోట్లకు పడగలెత్తి ఏపీని దోచుకునేందుకు కుయుక్తులు పన్నుతున్నారన్నారు. అధికారాన్ని దోచుకుని, పంచుకోవడానికి వీరంతా రాజకీయ విన్యాసాలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. 2019 ఎన్నికల్లో విజయం సాధించినప్పటి నుంచి ఈ రాష్ట్ర ంలో 87శాతం కుటుంబాలకు మేలు చేసిందని సీఎం ప్రభుత్వమేనని అన్నారు. ఈ సోకాల్డ్ నాయకులు ప్రతిపక్ష నాయకులు అధికారంలో లేకపోతే భూమి బద్ధలై పోతుందన్నట్లు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. కానీ ప్రజలు వీరి లీలలను ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నారని, వాస్తవాలు తెలుసుకుంటున్నారని మంత్రి చెప్పారు.

టీడీపీకి చెందిన గంటా శ్రీనివాసరావు,వయ్యాపుల కేశవ్ తదితరులు పెద్ద ఎత్తున భూదందాలకు పాల్పడితే అవి ఈ పచ్చ మీడియాకి కనిపించలేదా? అయితే ఇప్పుడు మాత్రం ఏపీలో ఏదో జరిగితోతోందంటూ విషప్రచారం చేస్తున్నారన్నారు. గీతం లో 40 ఎకరాలు కబ్జా జరిగితే ఆ విషయాన్ని మీడియాలో బాహ్య ప్రపంచానికి తెలియలేదని ఆయన అన్నారు. స్టేట్ గెస్టు హౌస్ కడుతుంటే కడుతుంటే , దానిపై అబాండాలు వేస్తున్నారని, సీఎం స్టేట్ గురించి ఆలోచిస్తుంటే, ప్రతిపక్షాలు రియల్‌ఎస్టేట్ గురించి ఆలోచిస్తున్నారని ఆయన ఆరోపించారు. వీరికి అధికారం ఇస్తే స్కాములు చేశారు తప్పా, అభివృద్ధి గురించి ఏమాత్రం ఆలోచించలేదని అన్నారు.

# బాబుపై ఏదో కుట్ర జరుగుతోంది!

## టిడిపి నేత నక్కా ఆనంద్‌బాబు



**అమరావతి, అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా అధ్యక్షుడు చంద్ర బా బు నా యు డు ఆరోగ్యపరిస్థితిపై రాష్ట్ర వ్యాప్తంగా వెల్లడవుతున్న ఆందోళనను కప్పిపుచ్చటం కోసం మనుషులనేవారు బయటకు మాట్లాడని విధంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు,మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలతో 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవతం పెనవేసుకున్న గొప్ప వ్యక్తి జైల్లో పడుతున్న ఇబ్బందులు, నేడు విషమించిన ఆయన ఆరోగ్య పరిస్థితిపై తెలుగుదేశం నేతాలుగా తాము, తమ పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తే సజ్జలకు ఎందుకు మంట అని అన్నారు. చంద్రబాబు హెల్త్‌బులెటిన్‌పై తాము ప్రశ్నిస్తే, దానికి అరగంటకో గంటకో పోయేవాళ్లకే హెల్త్ బులెటిన్ ఇస్తామని సజ్జల అనటం. ఆతని వాచాలతత్వానికి నిదర్శనం కాదా? అని అన్నారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్టు సజ్జల వాఖ్యలున్నాయని అన్నారు..జగన్ సంస్థలో గుమస్తాగా పనిచేసిన వ్యక్తి నేడు ప్రభుత్వ సలహాదారు అయినంత మాత్రాన, దేశం గర్వించే నాయకుడైన చంద్రబాబు గురించి మతిలేకుండా మాట్లాడతారా? అని ప్రశ్నించారు.. చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత, నైతికతో సజ్జల'కు లేవన్నారు.

' సజ్జల' ప్రభుత్వ సలహాదారా? రాజమహేంద్రవరం జైలుకు సలహాదారా? ఇంటినుంచి తెప్పించుకునే భోజనంలో చంద్రబాబే ఏదో కలిపించుకుని ఉంటాడంటున్న సజ్జల గతంలో అలాగే చేయమని జగన్‌కు, అతని కుటుంబ సభ్యులకు చెప్పారా అని అన్నారు. సజ్జల వ్యాఖ్యలు విన్నాక రాజమహే ంద్రవరం జైలు పూర్తిగా ప్రభుత్వ స్వాధీనంలో ఉందని అర్థమైందన్నారు.. జైలులో చంద్రబాబు విషయంలో అధికారులు అనుసరిస్తున్న తీరు, ఆయనకు అందిస్తున్న వైద్యసేవలు చూశాక, సజ్జల వ్యాఖ్యలు విన్నాక ఈ ప్రభుత్వంపై , సిఎంపై అనేక అనుమానాలు కలుగుతున్నాయన్నారు.. ఇటి నుంచి భోజనం తెపి ్పంచుకుంటున్న చంద్రబాబే తనకి ఏదో అవ్వటానికి అనారోగ్యం కలిగేలా చేసుకుంటున్నారన్న సజ్జలకే గతంలో అలా చేసిన అనుభవం మెండుగా ఉన్నటు ందని అన్నారు.. జగన్ జైలులో ఉన్నపుడు అలాగే చేయమని సజ్జల ఖైదీనెం 6093 కుటుంబ సభ్యులకు చెప్పినట్టు ఉన్నారన్నారు. చంద్రబాబుకు ఇంటి నుంచి భోజనం పంపించమని న్యాయస్థానమే చెప్పిందని, సజ్జలో, ఈ సైకో ముఖ్యమంత్రో చెప్పలేదన్నారు.. చంద్రబాబు వచ్చే భోజనాన్ని జైలు అధికారులు పరిశీలించాకే లోపలికి పంపిస్తున్నారని అన్నారు.. అలా తనిఖీ చేసేటపుడు ఈ ప్రభుత్వమే దానిలో ఏదైనా స్లోపాయిజన్ లాంటిది కలుపుతుందేమో అనే అనుమానం కలుగుతోందన్నారు.. అలా చేసి చివరకు చంద్రబాబుని, ప్రజల్లోకి రాకుండా చేయాలనే కుట్రలు చేస్తున్నారేమో అనే సందేహం ఉందన్నారు.. ఎందుకంటే ఎన్నికల కోసం, గెలుపుకోసం జగన్‌రెడ్డి, సజ్జల ఆయన పార్టీ ఇలాంటి దుష్టపన్నాగాలే పన్నుతుందన్నారు.. గతంలో ఇలానే కోడికత్తి , బాబాయ్ హత్యలాంటి ఘటనలు చూశాం కదా అని అన్నారు.

చంద్రబాబుకు సాన్నానానికి వేడినీళ్లు. తాగటానికి మంచినీరు కూడ ఇవ్వరా? చంద్రబాబు విషయంలో ప్రభుత్వం కావాలనే జైల్లో ఆయనకు ఎలాంటి కనీస సౌకర్యాలు కూడ కల్పించటం లేదని ఆనంద్‌బాబు ఆవేద్న వ్యక్తం చేశారు.. అఖరికి స్నానానికి వేడినీళ్లు ఇవ్వటం లేదన్నారు.. తాగటానికి కలుషిత నీరు ఇస్తున్నారని, జైల్లోని ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రంగా ఉంచటం లేదన్నారు.. ఇలాటి కనీస అవసరాలు కూడ ఇవ్వకుండా చంద్రబాబుని వేధిస్తున్నారంటే .. ఏదో కుట్రతో చేస్తున్నట్టు కాదా? అని ప్రశ్నించారు.. జైలు నుంచి బయటకు వచ్చేసరికి చంద్రబాబు పూర్తిగా కృంగి కుశించిపోవాలనే దుష్ట ఆలోచనలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. చంద్రబాబు ప్రజాక్షేత్రంలోకి వస్తే తమకు పుట్టగతులుండవనే భయం జగన్, సజ్జలకు ఉందన్నారు.. జగన్‌రెడ్డి, అతని ప్రభుత ్వం ఎంతగా ఇలాంటి కుట్రలు చేసినా.. చంద్రబాబును టిడిపిని ఏమీ చేయలేరన్నారు.. చంద్రబాబు లక్ష్యంగా జగన్ చేసే కుట్రలన్నీ తిరిగి ఆయనకు అమలవుతాయని అన్నారు. చంద్రబాబును ఆపాలనుకోవటం, అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని అడ్డుకోవటం లాంటిదేనని జగన్‌రెడ్డి, సజ్జల తెలుసుకోవాలన్నారు. జగన్‌రెడ్డి గతంలో చంచల్‌గూడ జైలులో అత్తారింటో మాదిరి సకల భోగాలు అనువించారని, తన బతకుబండారం చంద్రబాబు భయటపెడుతున్నారే అక్కసులో జగన్ ఉన్నారన్నారు. అధికారం కోసం బాబాయ్‌ని దారుణంగా చంపిన జగన్,, దేనికైనా తెగిస్తారని, జగన్ మనస్థత్వం, వ్యక్తిత్వం బాగా తెలుసుకాబట్టే ఆయన తల్లి, చెల్లి వారి దారి వారు చూసుకున్నారన్నారు. జైలు అధికారులను ఎందుకు మారుస్తారని, కేవలం 30 రోజుల్లోనే ఇద్దరు జైలు ఇన్‌చార్జిలను ఎందుకు తప్పించారని ఆనంద్‌బాబు ప్రశ్నించారు. అడ ్డంగా మీడియా ముందుకొచ్చి ఏదిపడిదే అది మాట్లాడటం తప్ప, సజ్జలకు, మంత్రులకు ఏం తెలుసు ? అని ఆనంద్‌బాబు నిలదీశారు.

# కారుపై దాడి చేయించిన మంత్రి రోజా

## - రానున్న రోజుల్లో టిడిపి ఉగ్రరూపం చూస్తారు: గాలి భానుప్రకాష్

**నగరి, అక్టోబరు 13 ప్రభాతవార్త:** నగరి ఏరియా ఆస్పత్రి వద్ద గాలి భానుప్రకాష్ కారుని వైసీపీ కార్యకర్తలు అడ్డుకుని దాడి చేసి కారుపై దాడి కారు అద్దాలు, కారు ధ్వంసం చేశారు. బాబుతో నేను కార్యక్రమం, కార్యకర్తల పరామర్శలు అనంతరం జనసేన కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో జరగనున్న రైతులకు అన్నదాన కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళుతున్న సమయంలో ఈ దాడికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్పడ్డారని నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ వాపోయారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం స్పీడ్ బ్రేకర్ వద్ద కాపు గాచి కారుపై దాడి చేసి వైసీపీ గూండాలుగా ప్రవర్తించారన్నారు. క్షణాల్లో సమాచారం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మంత్రి రోజా ఇంటిపై దాడికి యత్నించిన తెలుగుదేశం శ్రేణులని గాలి భానుప్రకాష్ వారించారు. ఓంశక్తి ఆలయం వద్ద నగరి తెలుగుదేశం శ్రేణులను వెళ్ళనీయకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఒక్క సారిగా వేలాదిగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు దూసుకురావడంతో పోలీసులు చేతులెత్తేశారు. పోలీస్‌స్టేషన్ వద్ద రోడ్డుపై కూర్చుని ధర్నా చేసి దాడి చేసిన వారిపై కేసు పెట్టారు. అనంతరం గాలి భానుప్రకాష్ విలేకరులతో మాట్లాడుతూ సిగ్గు లేని రోజా ఉన్న మాటలు అంటే ఉలికిపాటుతో అభివృద్ధి చేయడం చేతగాక ఈ రోజు నా కారుపై దాడి చేయడం దుర్మార్గం. రోజా ఇంటి నుంచి నా ఇంటికి ఎంత దూరమో... నా ఇంటి నుంచి రోజా ఇల్లు అంతే దూరం.. అది గుర్తించుకునఇ మలుచుకుంటే మంచిది. ఈ రోజు ఒక్క క్షణం కనుసైగ చేసుంటే రోజా ఇల్లు మా తెలుగుదేశం కార్యకర్తలు తగులపెట్టేసుంటారని వ్యాఖ్యనించారు.

చేతనైతే ఈ మూడు నెలల్లో అభివృద్ధి ఏమైనా అభివృద్ధి చేయాలని, అంతే కాని ప్రతిపక్షాలపై దాడులు చేస్తుంటే చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. టీడీపీ శ్రేణులకు అండగా ఉంటానని ఆయన తెలిపారు.

# రాచపాళెం సాహిత్య సభ నేడు

**అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** ఈ నెల 14వ తేది శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్‌లో



రాచపాళెం రచించిన రెండు పుస్తకాలను ప్రముఖులు ఆవిష్కరించనున్నారు. అలాగే ఆయన సాహిత్య జీవతంపై ఇతరులు రాసిన ప్రత్యేక సంచిక విమర్శ పున్నవరం పుస్తకావిష్కరణ సభ ఉంటుంది. మధ్యాహ్నంజరిగే సాహితీ సభకు ముఖ్య అతిథిగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి హాజరవుతారు. ప్రముఖ సాహితీ వేత్తలు డా.జూలూరు గౌరీశంకర్, ప్రొ.కొలకలూరి మధుజ్యోతి, బండి నారాయణస్వామి, డా.శాంతి నారాయణ, అట్టాడ అప్పలనాయుడు తదితరులు హాజరవుతారు.

# భద్రత, సమయపాలనతోనే ప్రయాణికులకు మెరుగైన సేవలు

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రైళ్లను సురక్షితంగా నడిపేందుకు భద్రతా విధానాలను కచ్చితంగా పాటించాలని ద.మ.రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ అన్నారు. భద్రత, సమయపాలతో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. శుక్రవారం భద్రత, సమయపాలన, సరుకు రవాణా పనితీరుపై జీఎం సమీక్ష నిర్వహించారు. అలాగే విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ అంకిత భావంతో విధులు నిర్వర్తించిన 12 మంది ఉద్యోగులకు మ్యాన్ ఆఫ్ ద మంత్ అవార్డులను వర్చువల్‌గా అందజేశారు. ఈ సందర్భంగా

**ద.మ.రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్**

జీఎం మాట్లాడుతూ ఈ అవార్డులు భద్రతా విధానాలను అనుసరించడంలో ఇతర ఉద్యోగులను ప్రేరేపిస్తాయన్నారు. అలాగే రైళ్లను సురక్షితంగా నడిపేందుకు రైల్వేలకు కూడా ఎంతగానో సహాయ పడుతుందని పేర్కొన్నారు.

రైలు భద్రత కార్యకలాపాల్లో నిమగ్న మైన సిబ్బందికి ఎప్పటికప్పుడు కౌన్సెలింగ్ సెషన్‌తో పాటు సురక్షితమైన, సత్వర పని పద్దతులను పాటించాలన్నారు. రైళ్లు సురక్షితంగా నడిపేందుకు అధికారులు తనిఖీలు ముమ్మరం చేయడంపై దృష్టి సారిం చాలని సూచించారు. పని ప్రదేశాల్లో భద్రతా అవసరాలకు అనుగుణంగా ఉండేలా తరచుగా క్షేత్ర స్థాయి తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. సిమెంట్, ఆహార ధాన్యాలు, బొగ్గు ఇతర వస్తువుల లోడింగ్‌పై వివరణాత్మక సమీక్షను నిర్వహించిన జీఎం కాలానుగుణ డిమాండ్‌ల దృష్ట్యా బొగ్గు, ఆహార ధాన్యాలు, ఎరువులకు సంబంధించిన లోడింగ్ కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికా రులను ఆదేశించారు. డివిజన్ల వారీగా రైలు కార్యకలాపాల సమయపాలన, గణాంకాలపై కూడా పరిశీలించిన ఆయన ట్రాఫిక్ బ్లాక్‌లు, సాంకేతిక యంత్రాల వైఫల్యాలు మొదలైన సమయంలో మానవ శక్తిని సరైన రీతిలో వినియోగించడానికి సమయపాలనను మెరుగుపరచాలనీ, అలాగే, క్రియాశీల కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచించారు.

# పూల పండుగకు ముస్తాబైన తెలంగాణ

## నేటి నుంచి తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సంబురం

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** పూల పండుగకు తెలంగాణ ముస్తాబైంది. పూలనే ప్రకృతిగా కొలుస్తూ తొమ్మిది రోజుల పాటు ఆడపడుచులు ఆడంబరంగా జరుపుకునే బతుకమ్మ పండుగ శనివారం ప్రారంభం కానుంది. చిన్నా పెద్దా అంతా కలసి బతుకమ్మను పేర్చి ఆట పాటలతో సందడి చేసే అందమైన పండుగ రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా సాగనుంది. శనివారం మహాలయ అమావాస్య నాడు ఎంగిలి పూలతో ప్రారంభమై...సద్దుల బతుకమ్మతో ముగియనుంది. బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణలోని పల్లెలు మొదలు నగరాల దాకా సంబరాలు అంబరాన్ని అంటుతాయి. అత్తారింటికి వెళ్లిన ఆడపడచులు పుట్టింటికి వచ్చి స్వయానా బతుకమ్మను పేర్చడం తెలంగాణ సంప్రదాయం. పాటలు పాడుతూ చప్పట్లు కొడుతూ అందమైన రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మ చుట్టూ లయబద్ధంగా ఆడతారు. ఈ పాటల సందర్భంగా ఆడపడచులు తమ కష్టసుఖాలు, ప్రేమ, స్నేహం, అన్నదమ్ముల మధ్య ఆప్యాయత వంటి ఎన్నెన్నో అంశాలను వివరిస్తారు. తమ ఇంటి ఆడపడచులు బతుకమ్మను పేర్చేందుకు పురుషులు ఉదయాన్నే గ్రామాల్లోకి వెళ్లి తంగేడు, మందారం, బంతి, సీతాజడలు, తామర పూలతో పాటు ఇంకా ఎన్నో పూలను తెస్తే మహిళలు అందంగా బతుకమ్మలను పేరుస్తారు. తొమ్మిది రోజుల పాటు సాగే సంబురాలలో భాగంగా బతుకమ్మకు ఒక్కో రోజు ఒక్కో నైవేద్యం సమర్పిస్తారు. తొమ్మిది రోజులు మొక్కజొన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసలు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, బెల్లం, పాలతో చేసిన ప్రసాదాలను నైవేద్యంగా సమర్పిస్తారు. బతుకమ్మ సంబురాలలో చివరిదైనన సద్దుల బతుకమ్మ రోజు పెరుగన్నం, పులిహోర, కొబ్బరన్నం, నువ్వులన్నం చేస్తారు. ఇక, బతుకమ్మ పండుగలో భాగంగా ఆరో రోజు ఎలాంటి నైవేద్యాలు ఉండవు. ఆ రోజు బతుకమ్మ అలుగుతుందనీ, అందుకే ఆ రోజు బతుకమ్మను చేయరని పెద్దలు చెబుతుంటారు.



తొమ్మిది రోజుల పాటు అనందోత్సాహాలతో జరుపుకునే బతుకమ్మ పండుగను ఒక్కోరోజు ఒక్కో పేరుతో పిలుస్తారు. తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మ, రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు వాన బయ్యం బతుకమ్మ, ఐదో రోజు అట్లబియ్యం బతుకమ్మగా పూజిస్తారు. ఆరో రోజున అలిగిన బతుకమ్మ, ఏడో రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మగా పిలుస్తారు. ఇక చివరి రోజైన ఆశ్వయుజ అష్టమి నాడు సద్దుల బతుకమ్మగా పూజించి గౌరమ్మను పాటలతో భక్తి శ్రద్ధలతో సాగనంపడంతో తొమ్మిది రోజుల సంబురాలు ముగుస్తాయి.

# విజయవాడ ఎసిబి కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివేకానందపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

## - ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచమల్లు హరినాథ్‌రెడ్డి డిమాండ్

**అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** విజయవాడ ఏసిబి కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివేకానందపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలని, ప్రజాస్వామ్య వాదులందరూ ఈ దాడిని ఖండించాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచమల్లు హరినాథ్‌రెడ్డి డిమాండ్ చేశ్శారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. ఫైబర్ నెట్ కుంభకోణం కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై పిటి వారెంట్ జారీ చేసేందుకు విజయవాడ ఏసిబి కోర్టు అనుమతించింది, కోర్టులో హాజరుపరచాలని కోర్టు వారు ఆదేశిచడంతో, చంద్రబాబు నాయుడు తరపు న్యాయవాదులు అసహానానికి లోనై, సిఐడి న్యాయవాదిగా ఉన్న స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివేకానందపై దాడికి న్యాయమూర్తి సమక్షంలోనే పాల్పడటాన్ని చూస్తే అసలు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా అనే సందేహం కలుగుతుంది. విధి నిర్వహణలో భాగంగా కేసు దర్యాప్తు చేసి, కోర్టుకు ఆధారాలతో చూపిస్తూ చంద్రబాబును అరెస్టు చేసేందుకు పిటి వారెంట్ జారీ చేయమనడం తప్పా.. ఆధారాలు చూపిస్తే దాడులు చేస్తారా దాడులు, దౌర్జన్యాలకు భయపడేది లేదు. పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ అనేది ఒక వ్యవస్థ మీరు వ్యవస్థలపై దాడి చేస్తున్నా రనేది గమనించండి. దాడి చేసిన వారు ఎంతటి వారైనా వెంటనే కేసు నమోదు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ప్రజాస్వామ్య వాదులంతా ఈ దాడిని ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# రేవంత్‌రెడ్డిపై పరువునష్టం కేసు కొట్టివేత

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** టిపిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డిపై మై హోం రామేశ్వరావు వేసిన పరువు నష్ఠం కేసును హైకోర్టు శుక్రవారం కొట్టి వేసింది. 2014లో మైహోం రామేశ్వరావు భూఆక్రమణలపై ఆధారాలతో సహా పత్రిక సమావేశంలో వివరించారు.

మైహోం రామేశ్వర్‌రావు రేవంత్‌రెడ్డిపై రూ .90 కోట్లకు పరువు నష్టం కోరుతూ హైకోర్టులో దావా వేశారు. రేవంత్ కౌంటర్ కేసు నమోదు చేశారు. ఇంతకాలం కేసు పరిశీలించిన హైకోర్టు కేసు నిరాధా రమైనదని కొట్టివేసింది.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి : డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి

**విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి** సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డీజీపీ రాజే ంద్రనాథ్ రెడ్డి అన్నారు. విశాఖపట్నం రాడిసన్ బ్లూ హోటల్‌లో గురువారం



జరిగిన ఇండియన్ సైబర్ క్రైంకి ఆర్డినేషన్ సెంటర్ మినిస్ట్రీ ఆఫ్ హోం ఆఫైర్స్ ఆధ్వర్యంలో 4వ రీజనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ జాయింట్ సైబర్ క్రైంకి ఆర్డినేషన్ టీం ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ రాజేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూదేశ వ్యాప్తంగా జరుగుతున్న సైబర్ నేరాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు సమన్వయంతో పనిచేస్తూ సైబర్ నేరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రతి సంవత్సరం ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా నాలుగవ రీజనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ జాయింట్ సైబర్ క్రైం కో-ఆర్డినేషన్ టీం వర్క్‌షాప్‌ను విశాఖపట్నంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. సైబర్ నేరగాళ్లకు ఎటువంటి అవకాశం ఇవ్వకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతిక అందిపుచ్చుకుంటూ సైబర్ నేరాలను సమర్థవంతంగా ఎదుర్కొనాలన్నారు. ఎంహెచ్ఎ స్పెషల్ సెక్రటరీ శివగామి సుందరీ నందా ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతున్న సైబర్ క్రైం తున్న దీరును తెలిపి వాటిని సమన్వయంతో ఎలా ఎదుర్కొనాలో వివరించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు పూర్తి సమన్వయంతో సైబర్ నేరాలను అదుపు చేయాలని, సైబర్ నేరాలను అదుపు చేయాలని, సైబర్ నేర కేసులు మరింత సమర్థవంతంగా పరిశోధన చేసి సైబర్ నేరగాళ్లకు శిక్షలు పడేలా చేయాలన్నారు. అదే విధంగా పోగొట్టుకున్న నగదు తిరిగి బాధితులకు అందేలా చేయాలని, మహిళలు, పిల్లలు సంబంధజత క్రైంలకు పూర్తి అడ్డుకట్ట వేయాలన్నారు. ఈ వర్క్ షాపులో విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా.ఎ.రవిశంకర్‌లతో పాటు ఏపీ, తమిళనాడు, కేరళ, ఒడిశాతో పాటు యూనియన్ టెరిటరీ లక్షదీప్, అండమాన్ నికోబార్, పుదుచ్చేరి, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## హైకోర్టులో ఉండవల్లి పిటిషన్‌పై విచారణ నాలుగు వారాలు వాయిదా

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి: చంద్రబాబుపై** స్కిల్‌స్కాం కేసును సీబీఐకి అప్పగించాలని మాజీ ఎంపీ,న్యాయవాది ఉండవల్లి అరుణ్‌కుమార్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు నాలుగువారాలు వాయిదా వేసినట్లు సమాచారం.స్కిల్ స్కామ్‌లో సీబీఐ దర్యాప్తుకు ఆదేశించాలని ఉండవల్లి హైకోర్టును తన పిటిషన్‌లో కోరారు.మొత్తం 44 మందిని ప్రతివాదులుగా చేరుస్తూ కేసును సీఐడీ నుంచి సీబీఐ విచారణకు ఇవ్వాలని రిట్‌పిటిషన్‌లో ఉండవల్లి హైకోర్టును కోరారు.జస్టిస్ దుర్గాప్రసాద్, రవీంద్రబాబుల ధర్మాసనంకేసును నాలుగువారాలు వాయిదా వేసింది. ఉండవల్లి పిటిషన్‌పై వాదనలు సీనియర్ కౌన్సిల్ టాగుర్ యాదవ్ వాదించినట్లు సమాచారం.

## చంద్రబాబు ఆరోగ్యంపై టిడిపి శ్రేణుల ఆందోళన

### పార్టీశ్రేణులకు అప్పాయింట్‌మెంట్ ఇవ్వని జైళ్లశాఖ డిజి

### ఇమెయిల్ ద్వారా వినతిపత్రం పంపిన అచ్చెన్నాయుడు

**అమరావతి, అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యంపై పార్టీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు ఆరోగ్యంపై రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్‌ను కలిసి మాట్లాడేందుకు పార్టీ శ్రేణులు సమయం కోరినా డిజి కార్యాలయం నుంచి అప్పాయింట్‌మెంట్ రాలేదు.. దీంతోరాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు జైళ్లశాఖ డిజికి ఇమెయిన్ ద్వారా వినతిపత్రాన్ని పంపారు. చంద్రబాబు ఆరోగ్యం క్షీణిస్తున్న దృష్ట్యా ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని అలాగే ఆయన జైల్లో ఉన్న ప్రాంతాన్ని ఆయన ఆరోగ్యానికి తగ్గట్టుగా ఉంచాలని కోరారు. చంద్రబాబుకు చికిత్స అందించేందుకు ఆయన వ్యక్తిగత వైద్య బృందాన్ని అనుమతించాలని డిజికి పంపిన వినతిపత్రంలో పేర్కొన్నారు.



# తాడేపల్లి ప్యాలెస్ వేదికగా కుట్ర

### - చంద్రబాబుకు ఏదన్నా జరిగితే ఎపి అగ్నిగుండమే

### - రాష్ట్రవ్యాప్తంగా 31వ రోజు నిరసన, ఆందోళనలో టిడిపి శ్రేణుల ఆగ్రహం

**అమరావతి, అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:**చంద్రబాబును ప్రజలనుంచి దూరం చేసేందుకే తాడేపల్లి ప్యాలెస్ వేదికగా కుట్ర జరుగుతోందని తెదేపా నేతలు అన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షలు, ర్యాలీఉల, దేవాలయాల్లో పూజలు నిర్వహిచారు.. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ, 73ఏళ్ల చంద్రబాబు ఆరోగ్యంతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని అన్నారు. స్కిన్ ఎలర్జీతో బాధపడుతున్న ఆయన్ని 34 రోజులుగా జైల్లో కనీస సౌకర్యాలుకల్పించకుండా ఇబ్బంది పెట్టటమే కాకుండా ఆయన్ని అనారోగ్యంపాటు చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని దుయ్యబట్టారు.. డాక్టర్ల పేరుతో జైలు సూపరింటెండెంట్ హెల్త్ రిపోర్టును ఇవ్వటం జగన్‌రెడ్డికుటిల రాజకీయంలో భాగం కాదా అని ప్రశ్నించారు. ఒక తెల్లకాగితంపై మీ ఇష్టమొచ్చినట్టు రాసుకుని సంతకం పెట్టే అథారిటీ జైలు అధికారికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. చంద్రబాబుకు ఏదైనా జరిగితే జగన్‌రెడ్డిదే బాధ్యత అంటూ నేతలు పేర్కొన్నారు. కాగా శుక్రవారం జరిగిన ఆందోళన, నిరసన కార్యక్రమాల వివరాలు ఇలా ఉన్నాయి.. ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి బొలిలనేని వెంకట రామారావు, ఆదేశాల మేరకు రావులకొల్లు సర్పంచ్ పూసాల వెంగపనాయుడు ఆధ్వర్యంలో షిర్డీలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర (నాని) ఆధ్వర్యంలోఎస్వీఎన్ కాలనీ ఆర్ కన్వెన్షన్‌లో విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. కాకినాడు జిల్లా జగ్గంపేటలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ నవీన్ ఆధ్వర్యంలో శ్రీ సర్వకామదాంబ సమేత శ్రీఉమాచంద్రశేఖర స్వామి ఆలయంలో పంచామృతాభిషేకాలు, కుంకుమార్చన చేశారు. రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు ఆధ్వర్యంలో నగరంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి అమరాతి మంగళగిరిలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వరకు చేపట్టిన సైకిల్ యాత్రను పరిటాల సునీత, కాలువ శ్రీని వాసులు ప్రారంభించారు.. కదిరి ఇన్‌చార్జి కందికుట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో జో ్యతిరావు పూలే విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆమంచర్ల గ్రామంలో సంఘీభావ సదస్సు చేపట్టి చంద్రబాబు అక్రమ అరెస్టు ప్రజలకు వివరించారు. మాజీ మంత్రి నారాయణ ఆధ్వర్యంలోనెల్లూరులోని నవాబు పేట శివాలయంలో పూజలు చేశారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు ఆధ్వర్యంలో కళ్యాదుర్గంలో నిరసన, ర్యాలీ చేశారు.. కనిగిరిలో మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టారు. తెనాలిలో మాజీ మంత్రి ఆలపాటి రాజా ఆధ్వర్యంలో చిట్టి ఆంజనేయస్వామి గుడి నాలుగు రోడ్ల కూడలిలో నిరసన చేపట్టారు.. రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ, మణి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలతో పాటు యూనిట్‌స్థాయిలో ప్రతిఇంటికి వెళ్లి చంద్రబాబు ఎలాటి తప్పు చేయలేదని వివరించారు.. జనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడి ఆధ్వర్యలో శ్రీయాగంటి ఉమామహేశ్వరిస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.. చింతలపూడి నియోజకవర్గం చింతలపూడిలో గంటా మురళీ ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన ధర్నానిర్వహించారు.. కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందిర్పి మండలంలోని జామియా మసీదు లో మాజీ కోఆప్షన్ సభ్యుడు తాహీర్ బాషా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించార.



## టిడిపి నేత ఎంఎస్.రాజు సైకిల్ యాత్రను ప్రారంభించిన పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు

**అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి అధినేత మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేపథయంలో ప్రజాస్వామ్య పరిరక్షణకై టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్.రాజు అనంతపురం నుంచి అమరావతి వరకు చేపట్టిన సైకిల్ యాత్రను శుక్రవారం మాజీ మంత్రి పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులుతో కలిసి ప్రారంభించారు. అనంతపురంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలోశింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, టిడిపి జిల్లా నాయకులు శ్రీధర్‌చౌదరి, ఆదినారాణ, రామలింగారెడ్డి, గాండ్ల విశాలాక్షి, రామ్మోహన్‌నాయుడు, లక్ష్మీనరసింహ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు. ఈయాత్రను ప్రారంభించిన అనంతరం మాజీ మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. అనంతపురం నుంచి అమరావతి వరకు సైకిల్ యాత్ర చేపట్టడం మంచి నిర్ణమని, రాజుకి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. మార్గ మధ్యలో మరొకసారి కలిసి ఆయనకు సంఘీభావం తెలుపుతామని చెప్పారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో ఉంచారని రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అన్నదే లేకుండాపోయిందని అన్నారు. చంద్రబాబు అరెస్టుపై రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారని ఆయన క్షేమంగా బయటికి రావాలని ప్రతి గుండె ప్రార్థిస్తోందని అన్నారు. నిన్నటి నుంచి ఆయన ఆరోగ్యం సరిగా లేదని ఇలాంటి పరిస్థితుల్లో సరైన వైద్యం కూడా అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు జైలులో వివిధ రకాల వ్యక్తులు ఉన్నారని వారి నుంచే ఆయన భద్రతలకు ముప్పు పొంచి ఉందని అన్నారు.

# జైలులో చంద్రబాబుకు ఏదైనా జరిగితే సియం జగన్ దే బాధ్యత

### - చంద్రబాబు ఆరోగ్యంపై డాక్టర్లు కాకుండా డిప్యూటీ సూపరింటెండెంట్ ఎలా రిపోర్ట్ ఇస్తారు

### - డాక్టర్లు ఇచ్చిన రిపోర్టు ఎందుకు బయటపెట్టడం లేదు?

### - టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు ఏదైనా జరిగితే సీఎం జగన్ దే బాధ్యత అని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు అన్నారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్లు కాకుండా డిప్యూటీ సూపరింటెండెంట్ ఎలా రిపోర్టు ఇస్తారని ప్రశ్నించారు. రాజమహేంద్రవరంలో విద్యానగర్‌లోని నారా లోకేష్ క్యాంపు సైట్‌లో యనమల రామకృష్ణుడు శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు.




చంద్రబాబు ఆరోగ్యం గురించి జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ అధికారి ఇచ్చిన నివేదికలో ఏముంది. ఏ రిపోర్టులు చూసి ఆరోగ్యం బాగుందని బులిటెన్ బయటకు ఇచ్చారని చేయాల్సిన కనీస పరీక్షలు చేయలేదు. రక్ష పరీక్ష కూడా చేయలేదు. ఆరోగ్యం బాగోలేకనే చర్మంపై దద్దుర్లు, అలర్జీ వచ్చిందని చంద్రబాబు ఆరోగ్యంపై మొదటి నుండి ప్రభుత్వం, అధికారులు తప్పుడు సమాచారం బయటకు ఇస్తున్నారని హెల్త్ బులిటెన్ ఇచ్చినప్పుడు సంబంధిత అధికారులు విడుదల చేయాలి కానీ జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ విడుదల చేస్తున్నాడని డాక్టర్లు పరిశీలించినట్లుగా ఆరోగ్య బులిటెన్‌లో లేదని చంద్రబాబు ముద్దాయి అన్న పదం వాడారు తప్ప డాక్టర్లు పరీక్షలు చేసినట్లు బులిటెన్‌లో లేదని డిప్యూటీ సూపరింటెండెంట్ తన సొంతంగా లేఖ రాసి బయటకు వదిలారని యనమల ఆరోపించారు. డాక్టర్లు పరీక్షలు చేసిన రిపోర్టులు ఎక్కడున్నాయని డాక్టర్ రిలీజ్ చేసిన మెడికల్ రిపోర్టు బయటపెట్టాలి కానీ పెట్టలేదని జైలులో చంద్రబాబు ఉండే రూము, అక్కడి పరిసర ప్రాంతం సరిగా లేకపోవడం వల్ల అనారోగ్య సమస్య వచ్చిందని ఓవర్ హెడ్ ట్యాంకుకు బోరు నీళ్లు వెళ్తాయని ఆ ట్యాంకు శుభ్రం చేస్తున్నారో లేదో తెలీదని అలాంటి నీళ్లతో చంద్రబాబు స్నానం చేయాల్సి వస్తోందని చంద్రబాబు జాతీయ స్థాయి నేత అని ఆయన గురించి ప్రభుత్వం తప్పకుండా ఆలోచించాలని యనమల అన్నారు. తప్పుడు కేసులు తప్పుడు సాక్ష్యాలతో అకారణంగా చంద్రబాబును ఇరికించారని డాక్టర్లపై ఒత్తిడి తెచ్చి చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై ఉన్నది ఉన్నట్లు చెప్పడం లేదని 5 కేజీల బరువు తగ్గారని మరో 2 కేజీలు తగ్గితే కిడ్నీ సమస్య తలెత్తుందని దీనిపై స్పష్టత ఇవ్వాలన్నారు. ఈ వయసులో చంద్రబాబును ఇలాంటి కష్టాలు పెట్టడాన్ని ఖండిస్తున్నామని ఆరోపించారు. చంద్రబాబు వద్దకు వ్యక్తిగత డాక్టర్లును అనుమతించాలని, మెడికల్ రిపోర్టు రాసే అధికారం సూపరింటెండెంట్‌కు ఎవరిచ్చారు. ఆరోగ్య సమస్యపై కోర్టును కూడా ఆశ్రయించి బుద్ధి చెప్తామని చంద్రబాబు ఆరోగ్య పరీక్షలు చేసి డాక్టర్లు ఇచ్చిన రిపోర్టు ఎక్కడుంది. చంద్రబాబు ఆరోగ్యం పాడైనా పర్వాలేదన్న కక్షపూరిత వ్యవహారంలో ప్రభుత్వం ఉందన్నారు. ఏయే మందులు ఇస్తున్నారో కూడా చూపించడం లేదు. రూల్ ప్రకారం లోకల్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ జైలును సందర్శించవచ్చు. కానీ అనుమతించడం లేదని రామకృష్ణుడు వ్యాఖ్యానించారు.

# ప్రజాక్షేత్రం నుండి చంద్రబాబును దూరం చేసేందుకు కుట్ర

### - చంద్రబాబుకు ఎలాంటి హాని కలిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాలి

### - మాజీమంత్రి నెట్టెం రఘురామ్, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త** ప్రతిపక్షనేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై వైఎస్ జగన్మోహనరెడ్డి కుట్రపన్నారని, ప్రజాక్షేత్రం నుండి చంద్రబాబును దూరం చేసేందుకు కుతంత్రాలు, యుక్తులు వేస్తున్నారని, చంద్రబాబు ఆరోగ్యంపై ఆందోళన కలుగుతోందని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆందోళన వ్యక్తంచేశారు. శుక్రవారం వారు వేర్వేరు ప్రకటనల్లో చంద్రబాబును ఇబ్బందిపెట్టేందుకు ఎందుకైనా సాహసిస్తున్నారని, సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రిలో చికిత్స అందించకుండా అక్రమ కేసులు బనాయించి 34 రోజులుగా జైలుకు పరిమితం చేశారని, క్రమశిక్షణతో కూడిన ఆహారపు అలవాట్లు కలిగిన చంద్రబాబును ఆరోగ్యపరంగా దెబ్బకొట్టి ప్రజాక్షేత్రంలోని రానివ్వకుండా ఎత్తులు పన్నుతున్నారని ఆరోపించారు. దీర్ఘకాలంగా చర్మ సంబంధిత సమస్యవున్న కారణంగా ఆయనకు వేడి నీళ్ళు అందించమని కోరారని, వైసిపి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా అవహేళనచేస్తూ జైలులో విలాసాలు కావాలా అంటూ వైఎస్ఆర్‌సిపి నాయకులు దుర్మార్గంగా వ్యాఖ్యానాలు చేస్తున్నారని ఆరోపించారు. డీహైడ్రేషన్ వల్ల అస్వస్థతకు గురయ్యేవరకు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు.



తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లో ఇదంతా కావాలని చేస్తున్నట్లు జరుగుతున్న పరిణామాలను బట్టి సుస్పష్టం అవుతుందన్నారు. చంద్రబాబుకు చేసిన వైద్య పరీక్షల నివేదికను డాక్టర్లు కాకుండా జైలు సూపరింటెండెంట్ ఇవ్వటం దేనికి సంకేతమని ప్రశ్నించారు. 73 ఏండ్ల వయసుగల చంద్రబాబుకు హానీ చెయ్యాలనే పాలకులు కుట్రలు చేస్తున్నారని, ప్రజాక్షేత్రంలో ఎదుర్కొనే దమ్ములేక ఇలాంటి దుర్మార్గాలకు ఒడిగడుతున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబుకు తక్షణమే సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రిలో చేర్చాలని, ఆయన కోలుకునే వరకు ఆసుపత్రిలోనే ఉంచాలని, నిపుణుల బృందంతో నిత్యం పర్యవేక్షణ ఏర్పాట్లు చెయ్యాలని వారు డిమాండ్‌చేశారు.

# కీచక ఉపాధ్యాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలి

### లైంగిక దాడికి పాల్పడిన టీచర్‌పై తల్లిదండ్రుల ఆగ్రహం

**ముత్తుకూరు(నెల్లూరు), అక్టోబర్ 13,ప్రభాతవార్త** సభ్యసమాజం తలదించుకునేలా పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడే అభంశుభం తెలియని చిన్న పిల్లలపై లైంగిక దాడులకు పాల్పడిన సంఘటన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మండలంలోని పిడతాపోలూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనపై గ్రామస్తులు మాట్లాడుతూ తెలుగు పండిట్‌గా పనిచేస్తున్న సిహెచ్.కరుణాకర్ పిల్లల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ లైగింక దాడులకు పాల్పడుతున్నారని ఈ విషయాన్ని పిల్లలు ఆలస్యంగా చెప్పడంతో నిలదీసేందుకు స్కూల్‌కి వెళ్లిన తల్లిదండ్రులకు ఆయన సెలవులో ఉన్నారని ప్రధానోపాధ్యాయులు సమాధానమివ్వడంతో పిల్లల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయం తెలుసుకున్న ఎంఈవో-2 హేమసుందర్ రావు సంఘటనా స్థలానికి చేరుకుని పిల్లల తల్లిదండ్రులతో,విద్యార్థినులతో మాట్లాడుతూ మీ బిడ్డలపై లైగింక దాడులకు పాల్పడుతున్నారని మీరు చెబుతున్నారని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు లిఖిత పూర్వకంగా అందజేస్తామని మీడియా ముఖంగా ఆయన తెలిపారు.అయినప్పటికీ తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో ముత్తుకూరు ఎస్సై శివకృష్ణారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులతో మాట్లాడారు.



గ్రామస్తుల నుంచి సమాచారం తెలుసుకుంటున్న ఎస్సై

పిల్లలు ధైర్యంగా తమను ఇబ్బంది పెడుతున్నారని ఎస్సై ముందుకు వచ్చారు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ పిల్లలపై ఇలాంటి ఆహత్యాలకు పాల్పడితే ఎవ్వరినైనా ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు.తల్లిదండ్రులు అతనిపై పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని తెలిపారు.తల్లిదండ్రులు వెంటనే పోలీస్‌స్టేషన్‌కు అతనిపై ఫిర్యాదు చేశారు.



## అందరికీ సాయం చేయాలనే వ్యక్తి ముఖ్యమంత్రి జగనన్న

### స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అడ్డంగా దొరికిపోయారు

### - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలమూ ప్రజలకు కష్టాల కన్నీళ్లు లేకుండా చూస్తారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలంలో జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా మండల వైద్యాధికారులతోపాటు ప్రత్యేక వైద్య నిపుణులు ప్రతి గ్రామానికి వెళ్లి శిబిరాలు ఏర్పాటు చేసిన ప్రజలకు వైద్య పరీక్షలునిర్వహిస్తారు. తగిన మందులు, మాత్రలు అందజేస్తారు. అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం సిఫార్సు చేస్తారు. ప్రతి నెలా సచివాలయానికి వచ్చి వైద్యులు పరీక్షలు చేస్తారు. ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి నెలా ఏదో ఒక పథకం ద్వారా పేదల ఖాతాల్లో డబ్బులు జమా చేస్తున్నారు అని ఎమ్మెల్యే తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో 370 కోట్లు ప్రజాధనాన్ని దోచుకున్నారు అని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఆరోపణ చేశారు. ఈ కేసులో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబును జైలుకు పంపారు. దీనిపై పరిటాల సునీత రాద్ధాంతం చేస్తోంది ఎమ్మెల్యే విమర్శించారు. ఆమె భర్తజైల్లో ఉన్నప్పుడు ఏ రోజు ధర్నా చేయలేదు. చంద్రబాబును అరెస్టు చేస్తే బెయిల్‌కు అప్పీలు చేసుకుని బయటకు రావచ్చు.

# టిడిపివి ప్రయోజనం లేని వ్యూహాలు

### - ఎంపి విజయసాయిరెడ్డి

**నెల్లూరు సిటీ, అక్టోబర్ 13,ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు విడుదల కోసం టీడీపీ ప్రయోజనం లేని వ్యూహాలను పన్నుతోందని వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రీజనల్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి విమర్శించారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలో వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్లో రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రజాప్రతినిధుల సమన్వయకర్తల పరిశీలకుల సమీక్ష సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వినూత్న రీతిలో నియోజకవర్గాల వారీగా స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సామాన్యులకు మరింత చేరువ చేసేందుకు ఈ తరహా సమీక్ష సమావేశాలు దోహదపడతాయని అన్నారు. తమ ప్రభుత్వ పరిధిలోని సీఐటీ అవినీతిపరుడైన చంద్రబాబును అరెస్టు చేసిందని తెలిపారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ అరెస్టు అయిన చంద్రబాబు ఆరోగ్యం బాగోలేదని రాష్ట్రాన్ని నవయువకుడిలా అభివృద్ధి చేస్తాడని చెప్పిన నోటితోనే వయసు పైబడిందని పలు వ్యూహాలను ప్రచారం చేస్తున్నారన్నారు. నారా లోకేష్‌ను అమిత్‌షానే పిలిపించుకున్నారని ట్విట్ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టీడీపీ గూండాలు న్యాయస్థానాలను, న్యాయమూర్తులను సైతం వదలడం లేదని ఆరోపించారు. చంద్రబాబుకు మద్దతుగా కేంద్రానికి లేఖ రాసిన పురందేశ్వరి 2024 వరకు బీజేపీలోనే కొనసాగుతారని చెప్పగలరా అని ప్రశ్నించారు. చంద్రబాబు అవినీతిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీజేపీలో కొనసాగుతున్న పురందేశ్వరి చంద్రబాబు అవినీతిలో ఎంత వాటా పొందారో చెప్పాలన్నారు. చంద్రబాబుకు తిరుగులేని ఎలర్జీ వచ్చిందని ఎద్దేవ చేశారు. వ్యవస్థలను మేనేజ్ చేయడంలో ఎవరు సమర్థులో ప్రజలకు అర్థమవుతుందన్నారు. 14 ఏళ్లు సీఎంగా పనిచేసిన వ్యక్తి అవినీతిపరుడుగా నిలబడ్డాడని తప్పక శిక్ష పడుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ అన్ని సీట్లు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధిపై దృష్టి పెడుతుందన్నారు.



## మహ్మద్ రఫీ హత్య కక్ష సాధింపు చర్యే!

### -మాజీ శాసన మండలి చైర్మన్ మహ్మద్ షరీఫ్

రాచంద్రాపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త: బొప్పరాజుపల్లిలో జరిగిన మహ్మద్ రఫీ హత్య కక్ష సాధింపు చర్యలో భాగమేనని మాజీ శాసన మండలి చైర్మన్ మహ్మద్ షరీఫ్ అన్నారు. శుక్రవారం బొప్పరాజుపల్లిలో రఫీ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. టిడిపి అధికారం చేపట్టాక రఫీ భార్యకు ప్రభుత్వ ఉద్యోగ ం కల్పించేందుకు బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామ న్నారు. అదే విధంగా రఫీ పిల్లలను ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చదివిస్తామన్నారు. రఫీ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడుగా, కో అప్షన్ సభ్యుడుగానూ పార్టీకి ఎనలేని సేవలందించారని గుర్తు చేశారు. రఫీ సేవలను గుర్తించిన టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎంఎల్ఏ అభ్యర్థి పులివర్తి నాని సిఫార్సుల మేరకు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రఫీ కుటుంబానికి అండగా నిలవాలని తనను పంపడం జరిగిందన్నారు. గ్రామానికి చెందిన సిద్ధిక్, ఎర్ర సాహెబ్, ఖాదర్ వల్లీ పాత కక్షలతో కుట్రపూరితంగానే రఫీని మట్టుబెట్టారని ఆరోపించారు. రఫీ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నట్లు దుయ్యబట్టారు. వందకు వందకు శాతం 2024 ఎన్నికలలో టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ముస్లీమ్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మస్తాఖ్ మౌలాలీ, మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు ఖాజా పీర్, టిడిపి మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి, మాజీ ఎంపిపి బింధుమాదవి, నాయకులు చినబాబు, ఉమాపతి నాయుడు, సోము రాయల్, ప్రకాష్ యాదవ్, జనార్ధన్ చౌదరి, మునిరత్నం నాయుడు, తతదితరులు పాల్గొన్నారు.

# పోలీసు శునకం ఇందుకు గోల్డ్‌మెడల్

### - హోంమంత్రి తానేటి వనిత చేతుల మీదుగా ప్రదానం

**చిత్తూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పోలీస్ డాగ్ ఇందు' స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించింది. రాష్ట్ర హోమ్‌మంత్రి తానేటి వనిత చేతుల మీదుగా పోలీసు శునకం ఇందు, దాని హ్యాండ్లర్ పిడి అఫ్సర్‌భాషలు ఈ గోల్డ్‌మెడల్‌ను అందుకొన్నారు. ఈ మేరకు మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం నుండి పోలీసు జాగిలాలు ఇందు, రోసిలు జిల్లాకు చేరాయి. జిల్లా పోలీసు జాగిలం రాష్ట్ర స్థాయి గోల్డ్‌మెడల్ సాధించడంతో ఎస్పీ రిశాంత్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. విజయవాడలోని 21వ ఎపి ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ మంగళగిరిలోని సిటిసిలో బేసిక్ కానైన్ అండ్ కెనైన్ శిక్షణ పొందిన ట్రైనింగ్ పోలీసు జాగిలాలు, వాటి హ్యాండ్లర్లకు మిడ్ టర్మ్ పరీక్షలు నిర్వహించింది. ఈ పరీక్షల్లో చిత్తూరు జిల్లాకు చెందిన పోలీస్ లేబ్రడార్ జాతి డాగ్ ఇందు' గోల్డ్ మెడల్ సాధించింది. ఈ పరీల్లో డాగ్ విధేయత, ట్రైనింగ్‌లోని అన్ని విభాగాల్లో ఇందు మొదటి స్థానం కైవసం చేసుకొంది. అలాగే ఎక్స్‌ప్లోజివ్ విభాగంలో చిత్తూరు జిల్లా నుండి వెళ్ళిన మరో పోలీస్ డాగ్ రోసి లాబ్రాడార్ రిట్రీవర్‌తో పాటు దాని హ్యాండ్లర్ టి.దినేష్ కానైన్ అండ్ కెనైన్ హ్యాండ్లర్ ట్రైనింగ్ విజయవంతంగా పూర్తి చేసుకొంది. ఈ సందర్భంగా ఎస్పీ రిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా హత్య, దొంగతనం, బాబు పేలుళ్ళు,



టెంపుల్ డ్యూటీలు, విఐపి బందోస్తు తదితరాలు జరిగినప్పుడు జిల్లాకు శిక్షణ పొందిన డాగ్‌లను డిజిపి కెవి రాజేంద్రనాధరెడ్డి ఆదేశాల మేరకు ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ ఎస్పీ సుమిత్ సునీల్ గరుడ్ శిక్షణ పొందడానికి పోలీసు డాగ్స్‌ను కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో అత్యంత ప్రతిభ కనబరచి గోల్డ్‌మెడల్ సాధించి చిత్తూరుకు వచ్చిన ఇందు' దాని హ్యాండ్లర్ అఫ్సర్‌భాషా, ఎక్స్‌ప్లోజివ్ విభాగంలో డాగ్ రోసి' లాబ్రడార్ రిట్రీవర్, దాని హ్యాండ్లర్ టి.దినేష్‌లను ఎస్పీ అభినందించారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

వార్త

శనివారం, 14 అక్టోబర్, 2023


## అమర్నాథ్‌ని కలిసిన విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు


11లో

స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని నిరోధించాలని విజ్ఞప్తి -గర్భాం సారిపల్లి గనులు ప్లాంట్‌కు కేటాయించాలని విజ్ఞప్తి

## మాజీ సీఎంలు చాలా మంది జైలుకు వెళ్లారు

### ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

మాజీ సీఎంలు, మంత్రులు చాలా మంది జైలుకు వెళ్లారని, అచ్చన్నలా ఏ పార్టీ వాళ్లూ ఇలా దిగజారుడు ఆరోపణలు చేయలేదని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి దుయ్యబట్టారు. కారాగారంలో చంద్రబాబుకు ప్రాణహాని ఉందా? లోపల ఆయన హాయిగా, ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్లు చెప్పారన్నారు. మెప్పు కోసం మీరు ఏదో ఒకటి చెప్పి మానసిక క్షోభకు గురిచేయవద్దని, ఇంటి భోజనంతో కూడా వెయిట్ లాస్ ఎలా అయ్యారో మీరే చెప్పాలని ట్విటర్ వేదికగా ఆయన ప్రశ్నించారు.

## అగనంపూడి టోల్ గేట్ విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తాం

దాన్ని తొలగించే అంశాన్ని అవసరమైతే గడ్కరితో చర్చిస్తాం -విశాఖ ట్రాఫిక్ నియంత్రణపై రౌండ్ టేబుల్ సమావేశం -వైసీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి వెల్లడి



11లో

# ఉత్తరాంధ్ర మంత్రుల సామాజిక బస్సుయాత్ర



విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి

ఉత్తరాంధ్రలో తొలివిడత బస్సుయాత్ర అక్టోబర్ 26 నుంచి 9వరకు ఉత్తరాంధ్రలో ఇచ్ఛాపురం నుంచి మొదలవుతుందని విజయనగరం జిల్లా గజపతినగరంలో 27న, 28న భీమిలి, 30న పాడేరులో, 31న శ్రీకాకుళం జిల్లా ఆముదాల వలసలో బస్సుయాత్ర సమావేశం జరుగుతుందని వైసీపీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి తెలిపారు. రాజ్యాధికారం అన్ని వర్గాలకు అందించాలన్న ధ్యేయంతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని అన్ని ప్రధాన పదవులు వెనుకబడిన వర్గాలకు కేటాయించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, చంద్రబాబు ఆరోగ్యం గురించి ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని బాబు కుటుంబ సభ్యుల సూచనలు కోర్టు పరిగణలోకి తీసుకుంటే ఆచరిస్తాం అని ఆయన మిగతా 11లో

ఇచ్ఛాపురం నుంచి ప్రారంభం -అక్టోబర్ 26 నుంచి 9 వరకు బస్సుయాత్ర

## పురందేశ్వరి, పవన్ కళ్యాణ్‌లంతా ఎన్ఆర్ఏలే

ఈ రాష్ట్రంపై విషం చిమ్ముతున్నారు -లోకల్-నాన్‌లోకల్‌కి మధ్య యుద్ధం జరుగుతోంది -చంద్రబాబు ఇంట్లో కంటే జైల్లలోనే ఆరోగ్యంగా ఉన్నారు : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్



విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, జననేత నేత పవన్ కళ్యాణ్, ఈనాడు రామోజీరావు, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ, టీవీ 5 యాజమాన్యాలు నాన్ రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ (ఎన్ఆర్ఏ) అని, వీరంతా పక్క రాష్ట్రాల్లో ఉంటూ, ఈ రాష్ట్రం పై అనుక్షణం విషం చిమ్ముతున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్‌లు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. విశాఖను పరిపాలన రాజధానిగా చేసే క్రమంలో సీఎంతో సహా పలువురు అధికార్లుకు అవసరమైన నివాసగృహాలు సమకూర్చేందుకు ప్రభుత్వం కమిటీని నియమించిందని, అప్పటినుంచి కొన్ని పత్రికలు, చంద్రబాబునాయుడు మీడియా ఛానల్స్ ఉత్తరాంధ్రపై విషం చిమ్ముతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇవి ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు. ఈనాడు పుట్టింది విశాఖలోని వ్యాపార కార్యకలాపాలను విస్తరించింది ఈ ప్రాంతంలోనే, తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే విధంగా రామోజీరావు వ్యవహరిస్తున్నారని, అమరావతిలో ఆయన పెట్టిన పెట్టుబడులు ఎక్కడ దెబ్బ తింటాయో అన్న బాధతో ఈ ప్రాంతాన్ని అన్ని రకాలుగా దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారని ఆరోపించారు. అధికార వికేంద్రీకరణతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని సీఎం భావిస్తుంటే, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఈ రాష్ట్రంలో లోకల్, నాన్‌లోకల్ మధ్య యుద్ధం జరుగుతోందన్నారు. నాలుగున్నరేళ్లుగా మిగతా 11లో

## థీమ్ పార్కులను త్వరితగతిన పూర్తి చేయండి

జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ


11లో

## 2వ రోజు 10వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం..

గడపగడపకు హారతులు పడుతున్నారు... సంక్షేమం పరిపాలన -అభివృద్ధి దిశగా జగనన్న ప్రభుత్వం -తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త, ఎంపీ ఎంవివి


11లో

## యువతల్లో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు సీఎం జగన్మోహన్‌రెడ్డి చర్యలు

9లో

క్రికెటర్ భరత్ సన్మాన సభలో రీజనల్ కో-ఆర్డినేటర్ సుబ్బారెడ్డి వెల్లడి

## వైసిపిని ఇంటికి పంపడమే తమ లక్ష్యం

టిడిపి, జనసేన, సిపిఐతో పొత్తు -బిజెపితో కూడా సంప్రదిస్తాం : మాజీ మంత్రి గంటాశ్రీనివాసరావు



జగదాంబ, అక్టోబర్ 13, ప్రభాతవార్త

వైసిపిని ఇంటికి పంపడమే తమ లక్ష్య అనిమాజీ మంత్రి గంటాశ్రీనివాసరావు పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు జైల్లో రెస్ట్‌లో ఉన్నారన్నారు. చరిత్రలో లేనివిధంగా 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబుకే ఇటువంటి పరిస్థితి వచ్చిందంటే రాష్ట్రంలో మరి సాధారణ వ్యక్తుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. టిడిపి, జనసేన, సిపిఐతో ఐక్య కార్యాచరణతో పని చేస్తామన్నారు. మా అందరి ముఖ్యోద్దేశ్యం వైసిపిని ఇంటికి పంపడమేనన్నారు. అంతేకాకుండా బిజెపితో కూడా కలిసి పనిచేయాలనుకున్నాము, వారి నిర్ణయం త్వరలో తెలుస్తుందన్నారు. ఏది ఏమైనా టిడిపి, జనసేన, సిపిఐలతో కలిసి పనిచేస్తామన్నారు. వైసిపిని దింపడానికి కమ్యూనిస్టుపార్టీలు మిగతా 11లో

## ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడం నిరంతర ప్రక్రియ

డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు


10లో

# ప్రజాజీవనం మెరుగుపడింది

చేతులు ఊపి మాటలు చెప్పి వెళ్లిపోవడానికి రాలేదు -విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి


11లో

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదల పాలిట సుభిక్ష

మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్


11లో

## పాపం... టిడ్కో లబ్ధిదారులు

నెలల తరబడి నిరీక్షణ -ఉదాసీనంగా కార్యాచరణ -లక్షలు కట్టి ఒత్తిడికి లోనవుతున్న వైనం


11లో

సొంతింటి కల సాక్షాత్కారం కోసం వారంతా అర్రులు చాస్తున్నారు... ఏళ్ళ తరబడి నిరీక్షిస్తూ నీరసించిపోతున్నారు... అప్పు చేసి కట్టిన లక్షల రూపాయలకు వడ్డీలు కట్టలేకపోతున్నారు... మరోపక్క అద్దెలు కట్టలేక అవస్థలు పడుతున్నారు... టిడ్కో ఇళ్ళుల కేటాయింపు కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు...

## ఆవసోవారం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభం

యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు


9లో

## ప్రోటోకాల్ పాటించండి...

మహిళ ఎంపీపీ అనే చులకన... సభలో నిలదీసిన వైకాపా రాష్ట్ర నేత వీసం


10లో

## జగనన్న ఆరోగ్య సురక్షలో మెరుగైన వైద్యసేవలు

**సర్పంచ్ సూరిబాబు**



రాజవొమ్మంగి, అక్టోబరు 13, ప్రభాతవార్త

ప్రభుత్వ వైద్యం పట్ల చిన్నచూపు తగదని అల్లూరి జిల్లా రాజవొమ్మంగిమండలం చికిలింత సర్పంచ్ కొండ్ల సూరిబాబు అన్నారు. శుక్రవారం చికిలింత యంపిపి పాఠశాల ఆవరణలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సభలో సర్పంచ్ సూరి బాబు మాట్లాడుతూ వైద్యశిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వలంటీర్లు, ఆశవర్కర్లు, వైద్య, సచివాలయ ఉద్యోగులు ఇంటింటా సర్వే చేసారన్నారు. వైసిపి నేత మాదాను అబ్బు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు, జిల్లా వైసిపి బిసి సెల్ అధ్యక్షులు అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ పేదవాడి ఆరోగ్య భద్రతను కోరుకునే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. వైసిపినేత రత్నరాజు మాట్లాడుతూ అన్ని రకాల వ్యాధులకు వైద్యసేవలను అందించడానికే వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మండల సర్పంచుల సమైఖ్య అధ్యక్షులు కొంగర మురళీకృష్ణ మాట్లాడుతూ అనారోగ్యాన్ని మొదటిదశలోనే నిర్మూలించడానికి జగనన్న సురక్ష దోహదపడుతుందన్నారు. ఐసిడిఎస్ సిడిపిఓ యల్.దేవమణి అధ్వర్యంలో సూపర్‌వైజర్లు అమ్మిరాజు, నాగజయలక్ష్మి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్‌ను ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు పరిశీలించారు. అంగన్‌వాడీ వర్కర్లు తయారు చేసి తెచ్చిన వంటకాలను రుచి చూసారు. డా.యామిని ప్రియ, డా.రవీంద్ర, చిన్నపిల్లల వైద్యనిపుణులు డా. ఆది లక్ష్మి, జనరల్ స్పెషలిస్టు డా.జెజయరాణులు 326 మందికి వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. 85 మందికి కంటి పరీక్షలను నానాజీ చేసారు. వైద్యశిబిరానికి వచ్చిన 326 మందికి పోషక విలువలతో కూడిన భోజనం, త్రాగునీటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ్ల సూరి బాబు, ఉపసర్పంచ్ సుమ్మర్ల సోమరాజు, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, జిల్లా వైసిపి బిసి సెల్ అధ్యక్షులు అధికారి సత్యనారాయణ, కొంగర మురళీకృష్ణ, వైసిపి నేతలు మాదాను అబ్బు, దూలిపల్లి రత్నరాజు, దబ్బా రాజమోహన్, దబ్బా సునీత, కాకర చంద్రుదు, కొవ్వా వీరాజు, పాండవుల అర్జునరావు, దూలిపల్లి దొరబాబు, నెల్లూరి మాణిక్యాలరావు, పంచాయతీ కార్యదర్శి కె.రాంబాబు, విఆర్వో వదల వెంకటరెడ్డి, సిడిపిఓ యల్.దేవమణి, సూపర్‌వైజర్లు అమ్మిరాజు, నాగజయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, యంపిహెచ్ఇఒ లక్ష్మణరావు, హెల్త్ వి. వెంకటరమణ, యం.యల్.హెచ్‌పిలు సరస్వతి, మురళి, రమ్య, కుమారి, భవాని, ఎఎన్ఎ నాగేశ్వరరెడ్డి, 104 డిఇఒ శ్రీనివాస్, శివనరసరాజు, ఎఎస్‌ఎమ్ సింహాద్రి, నూకాలమ్మ, రాజులమ్మ, ఆశవర్కర్లు పద్మ, లక్ష్మి, విజయలక్ష్మి, పార్వతి, అంగన్వాడీ వర్కర్లు లక్ష్మి, సత్యవేణి, అనసూయ, రత్నకుమారి, జ్యోతిబాయి, మార్తమ్మ, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొని సేవలను అందించారు.

## ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్‌పై ఆన్‌లైన్ సర్వే వేగంగా పూర్తి చేయండి

**: యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు**

రాజవొమ్మంగి, అక్టోబరు 13, ప్రభాతవార్త



కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కార్డులను ఇవ్వడానికి ఆన్‌లైన్ సర్వేని ఈనెల 25 తేదీ లోపు పూర్తి చేయాలని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు వలంటీర్లు, ఎఎన్‌ఎమ్‌లకు సూచించారు. శుక్రవారం మండలపరిషత్ మీటింగ్ హాలులో పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లు, ఎఎన్ఎమ్‌లతో సమావేశం జరిగింది. ప్రతీ వలంటీరు 50 గృహాలు, సచివాలయ పరిధిలో 750 గృహాలలో ఆయుష్మాన్ భారత్ పై సర్వే చేసి వలంటీరు లాగిన్ పూర్తి చేసి ఎఎన్ఎమ్ పంపాలన్నారు. సర్వే చేసినందుకు ఒక్క వ్యక్తికి రూ.5లు, హెల్త్‌కార్డులు వచ్చిన తరువాత ఒక్కో కార్డు లబ్ధిదారునికి ఇవ్వడానికి రూ.3లు వలంటీరుకి ప్రోత్సాహాన్ని ఇవ్వడం జరుగుతుందని యంపిడిఓ అన్నారు. ఈనెల 16 తేదీ నుండి 25 తేదీ లోపు సర్వే పూర్తి కావాలన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, ఇఒపిఆర్డి బి.విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఎఎన్‌ఎమ్‌లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## అమీనాబాద్ సచివాలయంలో ఉపాధిహామీ గ్రామసభ



రాజవొమ్మంగి, అక్టోబరు 13, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ సచివాలయం వద్ద సర్పంచ్ కించు వెంకటలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం ఉపాధిహామీ గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా జెఇ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటివరకూ ఉపాధిహామీలో జరిగిన పనులు, లబ్ధిదారులకు చేసినచెల్లింపులు, మొత్తం వివరాలను సభలో వివరించారు. 2024..25సం.లో సీజనల్ వారీగా చేయాల్సిన పనులు, అన్ని జాబ్‌కార్డుల బడ్జెట్, ఆర్వో ఎఫ్ఆర్ పట్టాలు కలిగిన రైతులకు ఉపాధిహామీ పొలాల అభివృద్ధికి పనుల కల్పన వంటి పలు అంశాలను రెండో విడత గ్రామసభ నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కించు వెంకటలక్ష్మి, జెఇ శ్రీనివాసరావు, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ సుబ్బారెడ్డి, ఫీల్డ్అసిస్టెంట్ జగదీష్, పంచాయతీ కార్యదర్శి కొవ్వా రాంబాబు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ చెక్కా రమేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బీరబోయిన గణపతి, ప్రజలు, మేట్లు పాల్గొన్నారు.

## సత్యదేవుని ముత్తంగి సేవ ఆభరణాలను పరిశీలించిన పీఠాధిపతులు

అన్నవరం, అక్టోబర్ 13, ప్రభాతవార్త



అన్నవరం సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో త్వరలో ప్రారంభించనున్న ముత్యాల సేవకోసం ఆభరణాలు సిద్ధమయ్యాయి శుక్రవారం సాయంత్రం వీటిని విశాఖలో శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూప నందేంద్ర స్వాత్మానందేంద్ర స్వామికి చూపించారు. ముత్యాల ఆభరణాలను అలంకరించి ఈ సేవను ప్రారంభించనున్నారు. ఈమేరకు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సాత్మానందేంద్ర స్వాములను ఆలయ వర్గాలు ఆహ్వానించాయి.వ్రత పురోహితుల సంఘం అధ్వర్యంలో ఈ ఆభరణాలను హైదరాబాదుకు చెందిన సుధీర్‌శర్మ తయారు చేశారు. సుమారు మూడు కిలోల బరువైన ముత్యాల మణులు నవరత్నాలను ఆభరణాల కోసం వినియోగించినట్లు వ్రత పురోహితుల సంఘం మాజీ అధ్యక్షులు నాగాభట్ల రవిశర్మ పీఠాధిపతులకు వివరించారు. సేవ కోసం ప్రత్యేకంగా ముత్యాల గొడుగును కూడా తయారు చేయించామని అన్నారు. ఇకపై ప్రతి సోమవారం ముత్యాల ఆభరణాలను అలంకరించి ముత్తంగిసేవను నిర్వహిస్తామని ఆలయ ఏసీ రమేష్‌బాబు తెలిపారు. సత్యనారాయణ స్వామి అనంతలక్ష్మీ సత్యవతీదేవి ఈశ్వరులకు అలంకరించేందుకు ఆభరణాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. విశాఖ శారదా పీఠాధిపతులను కలిసిన వారిలో సూపరిటెండెంట్ మూర్తి వేద పండితులు పురుషోత్తమ శర్మ కొంపెల్ల మూర్తి పాల్గొన్నారు.

## ఉడాన్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన నగర మేయర్

విశాఖపట్నం అక్టోబర్ 13, ప్రభాతవార్త



మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె ఎంఆర్‌డి ఏ చిల్డ్రన్స్ థియేటర్ ఏర్పాటు చేసిన ఉడాన్ సోరా ది సిల్క్ ఎగ్జిబిషన్ను ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ విశాఖ మహిళా విభాగం సేవ అనే సంకల్పంతోపాటు చేస్తున్నారని గతములో అనేకం రన్ ను బీచ్ రోడ్‌లో నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. మొత్తం 60 కౌంటర్ల తో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉడాన్ సొరా ది సిల్క్ ఎగ్జిబిషన్లో మహిళలకు సంబంధించిన వస్త్రములు వివిధ రకాల జువెల్లరీ, గృహ పకరణాలు సంబంధించిన వస్తువులను ప్రదర్శించడం జరుగుతుందని దీని ద్వారా తయారీదారులకు కొనుగోలు దారులకు సత్సంబంధాలు మెరుగుపడతాయని తెలిపారు.

## పేట టికెట్‌కోసం జనసేన.. టిడిపి పోరుబాట

**పవన్‌కళ్యాణ్ ఊ అంటారా.. ఊఊ అంటారా!!**

**జనసేన నాయకుడు గెడ్డంబుజ్జి ప్రయత్నం ఫలించేనా!!**

**టిడిపి టికెట్ అనితకు ఇస్తే వైసిపి గూటికి గెడ్డంబుజ్జి..?**

**మాజీ ఎమ్మెల్యే అనితతో కలిసి పనిచేసేందుకు ససేమిరా అంటున్న బుజ్జి!!**



పాయకరావుపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త

పాయకరావుపేట టికెట్ జనసేనకు కేటాయించేవిధంగా జనసేన రాష్ట్రనాయకులు గెడ్డంబుజ్జి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల టిడిపి జనసేన పొత్తు కుదిరినవిషయం తెలిసిందే. ఈపొత్తులో భాగంగా పాయక రావుపేట టికెట్ జనసేనకే ఇవ్వాలని గెడ్డంబుజ్జి భీష్మించుకుని కూర్చున్నారు. 2009లో ప్రజారాజ్యం పార్టీకేవలం 1000ఓట్లు లోపు తేడాతో ఓడిపోయిన విషయం 2019లో జనసేనకు పాయకరావుపేటలో వచ్చిన ఓట్లశాతం పవన్‌కళ్యాణ్‌కి వివరించి ఎలాగైనా టికెట్‌సాధించి మంచిఅభ్యర్థిని జనసేన తరుపున పోటీలోనికి దించాలని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా పాయకరావుపేట టికెట్ తెలుగుదేశంపార్టీకే కేటాయించడం జరుగుతుందని ప్రస్తుత ఇంచార్జ్ వంగలపూడిఅనితకే టికెట్ ఇస్థారని విస్తృతప్రచారం జరుగుతుంది. దీనికి తోడు ఇటీవల పాయకరావుపేట నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుగా వచ్చిన యనమలకృష్ణుడు ఎంతమంది ఎన్ని అడ్డంకులు సృష్టించినా పాయకరావుపేట టికెట్ రాష్ట్రమహిళాఅధ్యక్షురాలు వంగలపూడి అనితకు కేటాయించడం జరుగుతుందని, టిడిపి అధికారంలోనికి వస్తే ఆమెకు మంత్రిపదవి కూడా ఖాయం అని అనిత భవిష్యత్ అంతా కూలంకుశంగా చెప్పేసారు. అంతేకాక అనిత బాలయోగి లాంటి మహావ్యక్తి అని ఆస్థాయికి ఎదగడం ఖాయమని యనమల అనితను పొగడ్తలతో ముంచెత్తారు. అనిత పట్ల సానుకూలంగా మాట్లాడిన యనమలకృష్ణుడు వాఖ్యలపై గెడ్డంబుజ్జి తీవ్రంగా మండిపడు తున్నారు. జనసేన, టిడిపి పొత్తులో భాగంగా పాయకరావుపేట టికెట్ తేల్చవలసింది రెండుపార్టీల అధినేతలని అయితే యనమలకృష్ణుడు ఏవిధంగా అనితకు టికెట్ ఖాయమని చెప్పేస్తున్నారని కృష్ణుడు మాటలను తప్పుపట్టారు. పవన్‌కళ్యాణ్‌తో మాట్లాడి జనసేన పార్టీకి పేట టికెట్ ఇచ్చేవిధంగా ప్రయత్నిస్తామని ఈప్రయత్నంలో టిడిపికి టికెట్ ఇవ్వవలసి వస్తే మాజీ ఎమ్మెల్యే అనితకు తప్ప మరి ఎవరికి టికెట్ ఇచ్చినా టిడిపికి సపోర్టు చేస్తామని గెడ్డంబుజ్జి పలువురు దగ్గర తన అభిప్రాయాన్ని వ్యక్తంచేసినట్లు తెలిసింది. అయితే అనితకు టికెట్ ఇస్తే మాత్రం గెడ్డంబుజ్జి జనసేన పార్టీకి సైతం దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆయన జనసేన పార్టీని వదల వలసివస్తే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతారని విస్తృతస్థాయిలో ప్రచారం జరుగుతోంది. ఈతతం గాన్ని గమనిస్తున్న వైసీపీనేతలు గెడ్డంబుజ్జికి గేలంవేసే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. జనసేన పార్టీలో గెడ్డంబుజ్జి ఒకఫవర్‌ఫుల్ లీడర్ ఆయన పార్టీకి దూరమైతే జనసేనలో చాలామంది ఆయ నవైపు వెళ్ళే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనివల్ల టిడిపిపార్టీకి జనసేన దెబ్బతో కోలుకోలేని పరిస్థితి తలెత్తే అవకాశాలు ఉన్నాయని కొంతమంది అభిప్రాయం. నిజంగా తెలుగుదేశంపార్టీకి దూరంగా ఉంటే జనసేన వీరాభిమానులంతా ఆయన వైపే ఉండే అవకాశాలులేవని పవన్‌కళ్యాణ్ పొత్తు ధర్మాన్ని పాటించి టిడిపికూడా మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని టిడిపి వర్గాలు భావిస్తున్నాయి. ఇదేవిషయం అనిత వర్గీయులు టిడిపి, జనసేన పార్టీఅధినాయకుల దృష్టికి తీసుకువెళ్ళనున న్నట్లు తెలిసింది. పేట టికెట్‌పోరుబాటలో ఫైనల్‌గా ఎవరు విజయం సాధిస్థారో వేచిచూద్దాం.

## గిరిజన ప్రాంతాభివృద్ధికి వైసిపి చేసింది శూన్యం!

**జనసేన జనచైతన్య యాత్రలో మండల జన సైనికులు ధ్వజం**

కొయ్యూరు, అక్టోబర్13, ప్రభాతవార్త



గిరిజన ప్రాంతాభివృద్ధికి నాలుగు నరేళ్లుగా వైసిపిప్రభుత్వం చేసిందిశూన్య మని మండలజనసైనికులు ధ్వ జమెత్తారు. శుక్రవారం మండలంలోని బకులూరు, నెల్లిపూడి, అంకంపాలెం తదితర గ్రామాల్లో జనసేన జనచైతన్యయాత్ర నిర్వహించారు. ఈ సంధర్భంగా జనసేననేతలు మాట్లాడుతూ- వైసిపిప్రభుత్వం అవలంభిస్తున్న ప్రాజవ్యతిరేక విధానాలను ఎండగట్టారు. పంచాయితీనిధులు, ఎన్‌ఆర్ఇజిఎస్ నిధులు ఏవిధంగా దారిమళ్లించారో ప్రజలకు వివరించారు. సంపూర్ణమద్యపాన నిషేధం అనిచెప్పి ప్రజలను మోసంచేసిన సిఎంజగన్ అధికారంలోనికి వచ్చాక, కొత్తకొత్త బ్రాండ్ల మద్యంతో ప్రజలప్రాణాలతో చెలగాటమాడుకుంటున్నారన్నారు. జగన్‌మద్యం తాగిన ప్రజలకు శరీరంలోని ముఖ్యమైన భాగాలన్నీ పాడైపోయి మంచానపడ్డారని ఆరోపించారు. జగన్ మద్యం కారణంగా ఎన్నో కుటుంబాలు వీధినపడ్డాయని విమర్శించారు. కాని పాలకులుమాత్రం రూ.కోట్లు ఆర్జిస్తున్నారన్నారు. ఏజన్సీ అభివృద్ధికి రూ.వందలకోట్లు ఖర్చుచేస్తున్నామని చెబుతున్న పాడేరుఎమ్మెల్యేభాగ్యలక్ష్మి, మరి నెల్లిపూడిలో ఇంటింటికీకుళాయిలు ఎందుకు ఇవ్వలేకపోయారో? చెప్పాలన్నారు. ఇదేనా అభివృద్ధి అంటూ వ్యంగ్యాస్త్రం విసిరారు. ఇంకా ఎన్నాళ్లు ప్రజలను మాయమాటలతో మోసంచేస్తారని? ప్రశ్నించారు. అటుపై క్రియాపార్టీసభ్యుత్వంపై ప్రజలకు వివరించి, సభ్యత్వం తీసుకోవాలని కోరారు. అలాగే జనసేనయొక్క మేనిఫెస్టోను, విధివిధానాలను ప్రజలకు వివరించారు. పార్టీసభ్యత్వం తీసుకుంటే కలిగే బీమాయొక్క ప్రాముఖ్యతను వివరించారు. క్రియాశీలసభ్యత్వ కిట్లను త్వరలో పాడేరుపార్టీ ఇన్‌ఛార్జి వంపూరుగంగులయ్య చేతులమీదుగా ఇవ్వనున్నట్టు వివరించారు. అటుపై బకులూరు,బాలారం గ్రామాల్లో పార్టీ బూత్‌ఏజంట్లను నియమించారు. కార్యక్రమంలో పార్టీమండలాధ్యక్షుడు గూడెంలక్ష్మణ్, మండలబూత్‌కన్వీనర్ సాగినబుజ్జిబాబు, రాజేంద్రపాలెం కోకన్వీనర్ పీటాసుధీర్, కాకరకుమార్, నెల్లిపూడి, బకులూరు కోకన్వీనరు పొట్టికరాంప్రసాద్, క్రియాశీలసభ్యుడు కూడాదేవుడు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## అరోగ్యసురక్ష ద్వారా అందరికి మెరుగైన వైధ్యం

మాకవరపాలెం అక్టోబరు 13 ప్రభాతవార్త ః



అరోగ్యసురక్షా కార్యక్రమంలో ప్రజలకు అందుబాటులోనే మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ అన్నారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని పైడిపాల సచివాలయ పరిదిలో జగనన్నఅరోగ్య సురక్షా కార్యక్రమం జరిగింది. పైడిపాల గ్రామాభివృద్ధి కమిటి చైర్మన్ రుత్తలశ్రీను(గాడ్డుశ్రీను) అధ్వర్యంలో ఎంపిడిఓ అరుణశ్రీ సారధ్యంలో జరిగిన అరోగ్యసురక్షా కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గోని వైద్యపరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు అందుకున్నారు.ఈసందర్భంగా హాజరయిన ఎంపిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగనో మ్హన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రతీ కుటుంబలో సభ్యులు అందరూ సంపూర్ణ అరోగ్యవంతులుగా ఉండాల్నదే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.దీనిలో భాగంగా ముందుగా ప్రతీ ఇంటికి వెళ్లి ప్రతీఒక్కరిని అరోగ్యపరిస్థితిపై సర్వేచేయడం జరిగిందన్నారు. వారిలో వివిద వ్యాదులను గుర్తించి వారికి కార్యక్రమంలో ప్రత్యేక వైద్యనిఫుణలతో వైద్యపరీక్షలు నిర్వహించడం జరుగుందన్నారు. కార్యక్రమంలో భాగంగా అరోగ్యసురక్షా కార్యక్రమానికి వచ్చిన వారికి ఎంపిపి చేతులమీదగా మెడికల్ కిట్ సంచులు పంపిణి చేసారు.అరోగ్యసురక్ష కార్యక్రమంలో మావరపాలె ం వైద్యాధికారి శ్రీవిద్యతోపాటు విశాఖపట్నం నుంచి మరో ఇద్దరు ప్రత్యేక వైద్యనిఫుణులు కార్యక్రమంలో పాల్గోని ప్రజలు వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ అధ్వర్యంలో అంగనవాడి కార్యకర్తలు ఏర్పాటుచేసిన ఫౌష్టికాహార స్టాల్ ప్రత్యేక అకర్షణగా నిలిచింది. మండల విధ్యాశాఖ అధికారి మూర్తి అధ్వర్యంలో జగనన్న గోరుముద్ద కార్యక్రమం ఏర్పాటుచేసి ప్రభుత్వ పరంగా గోరుముద్ద ఏవిదంగా అమలు జరుగుతుంది కార్యక్రమంలో వచ్చిన ప్రజలకు తెలియజేసారు. కార్యక్రమంలో వైస్.ఎంపిపి కె.రాజారావు మండల వైసిపి అధ్యక్షులు రుత్తలశ్రీనువాసు పైడిపాల సర ్పంచ్ రుత్తలజ్యోతి చామంతిపురం సర్పంచ్ బొడ్డుగోవింద వైసిపి నాయకులు పెట్లబద్రాచలం పోతలవెంకునాయుడు చిటికిలబాబు రుత్తలగోవింద ఊడిరమణ బేతాఅప్పలరాజు తదితరులు పాల్గోన్నారు.

## పిసిసి కార్యదర్శిగా జగతా శ్రీనివాసరావు నియామకం

పాయకరావుపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకాంగ్రెస్‌కమిటీ జనరల్ సెక్రటరీగా అనకాపల్లిజిల్లా పాయకరావుపేట పట్టణంనకు చెందిన ఆపార్టీ పిసిసి డెలిగేట్, సీనియర్‌నా యకులు జగతాశ్రీనివాసరావును నియమిస్తూ ఎపిసిసి పార్టీకార్యాలయం నుండి ఉత్తర్వులు జారీఅయ్యాయి. రాష్ట్రకాంగ్రెస్ కమిటీఅధ్య క్షుడు గిడుగురు ద్రరాజు సిఫారసుల మేరకు ఏపీకాంగ్రెస్‌కమిటీ రాష్ట్రజనరల్ సెక్రటరీగా తనను నియమించినట్లు జగతాశ్రీనివాసరావు స్థానిక విలేఖరులకు తెలియచేసారు. తన నియామకానికి అన్నివిధాలుగా కృషిచేసిన పిసిసిఅధ్యక్షులు గిడుగురుద్రరాజుకు జగతాశ్రీనివాస్ ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియచేసారు.

## యువత ప్రత్యామ్నాయ అవకాశాలపై దృష్టి సారించాలి

**-వివిధ పోర్టల్ ప్రారంభోత్సవంలో గీతం విసి**

విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త



వృత్తి విద్యా కోర్సులు అభ్యసించే యువతరం కేవలం ప్రాంగణ నియామకాలపై మాత్రమే నమ్ముకోకుండా స్టార్టప్ ల ఏర్పాటు ఉన్నత విద్య సివిల్ సర్వీసెస్ లో ప్రవేశించడం వంటి ప్రత్యామ్నాయ అవకాశాలపై సహితం దృష్టి సారించాలన్నారు గీతం కేరీర్ గైడెన్స్ సెంటర్ విద్యార్థులకు వివిధ అవకాశాలపై సమాచారం ఇచ్చేందుకు రూపొందించిన వివిధ పోర్టల్ ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి గీతం వెంచర్ డవలప్ అవగాహన కలిగిస్తున్నామన్నారు. విద్యార్థులు వివిధ అంశాలపై పట్టు సాధించడానికి కురసిరా మాధ్యమం ద్వారా ఆన్‌లైన్ సర్టిఫికేట్ కోర్సులు అందుబాటులోకి తెచ్చామన్నారు. కోత్తగా ప్రారంభించన వివిధ పోర్టల్ విద్యార్థులకు మార్గదర్శకం కాగలదన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ గీతం కేరీర్ గైడెన్స్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ బి వికాష్ స్టూడెంట్ లైఫ్ డిప్యూటీ డైరెక్టర్ శృతి తదితరులు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులను సర్టిఫికేట్లను అందజేశారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా..!

**జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ నేతృత్వంలో కరపత్రాల పంపిణీ**

కొయ్యూరు, అక్టోబర్13, ప్రభాతవార్త



టిడిపిఅధినేత చంద్రబాబు అక్రమఅరెస్టుకు నిరశనగా శుక్రవారం మండలంలోని డౌనూరు వారపుసంతలో జిసిసిమాజీచైర్మన్ ఎంవివి ప్రసాద్ నేతృత్వంలో తెలుగుతమ్ముళ్ల 'బాబుతో నేను' కరపత్రాలను పంపిణీచేసారు. ఈ సంధర్భంగా ఎంవివిప్రసాద్ మాట్లాడుతూ-రాజకీయంగా ఎదుర్కోలేకనే చంద్రబాబుపై అధికారపార్టీ అక్రమఅరెస్టుకు పాల్పడి నిర్భంధించిందన్నారు. నిజాన్ని నాలుగుగోడల మద్య ఎన్నాళ్లు బంధించగలరని? ఆయన ప్రశ్నించారు. వైసిపిపాలనలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా?అనే అనుమానం కలుగుతోందన్నారు. ఈ సంధర్భంగా బాబుకు మద్దతుగానూ, వైసిపికి వ్యతిరేకంగానూ పెద్దఎత్తున నినాదాలు చేసారు. కార్యక్రమంలో టిడిపినేతలు అనిశెట్టిచిరంజీవి, బి.శివరామరాజు, గోమంగరామకృష్ణంరాజు, ఉండానాగేశ్వర్రావు, కిముడుశ్రీరాములు, ఎ.చలపతి, జె.రాజు, బి.కృష్ణ, కె.రమణబాబు,కె.నాగరాజు, పి.ఎర్రాయమ్మ, బి.కృష్ణవేణి, పి.నూకరాజు తదితర నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసిన క్రైస్తవ సంఘాలు

విశాఖపట్నం అక్టోబర్ 13, ప్రభాతవార్త



తాడేపల్లి లో ముఖ్యమంత్రి క్యాంప్ కారా ్యలయంలో శుక్రవారం క్రైస్తవ ప్రతినిధులు , క్రైస్తవ సంఘాల నాయకులతో ముఖ్యమంత్రి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశంలో పలు క్రైస్తవ సమస్యలపై ముఖ్యమంత్రి స్పందించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి ఆంజాద్ బాషా ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్‌కార్పొరేషన్ చైర్మన్‌డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ అడ్వైజర్ టు ఏపీ గవర్నమెంట్ ఫాదర్ బాలస్వామి క్రిస్టియన్ మైనారిటీ కమిషన్ వైస్ చైర్మన్ జాషువా డానియల్ ఆర్టిఐ కమిషనర్ సామెల్ జానాథన్ ఏపీపీఎస్సీ మెంబర్ సోనీ వుడ్ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మేడిది జాన్సన్ క్రైస్తవ సంఘాల నాయకులు మత పెద్దలు పాల్గొని పలు అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి తో చర్చించడం జరిగింది.



## విద్యుత్ సరఫరా వైర్లు రూటుమార్చండి

నక్కపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త



గ్రామపం చాయితీద్వారా నిర్వహిం చబడుతున్న మంచినీటిఫదకంనకు విద్యుత్‌సరఫరా అంతరాయం ఏర్పడుచు న్నందున విద్యుత్‌స రఫరావైర్లు రూటుమార్చాలంటూ ఉపమాక సబ్‌స్టేషన్ ఏఈకృష్ణకు దోనివానిలక్ష్మీపురం సర్పంచ్ కిల్లాడరామకృష్ణ, ఎంపిటిసి కొండ్రకనకారావు ఇచ్చిన వినతిపత్రంద్వారా విజ్ఞప్తిచేసారు. దోనివానిలక్ష్మీపురం గ్రామనందు సుమారు 4వేలమంది జనాభాతో విస్తరించి దినదినాభివృద్ధి చెందుతుందని తెలిపారు. గ్రామంలో మత్స్యకారులకాలనీనందు మంచినీటి సరఫరా చేసేందుకు 60వేలలీటర్లు ట్యాంకు ఒకటి, 1000లీటర్లు రెండుఉన్నట్లు తెలిపారు. ఇందుకు సంభందించి గ్రామంలో 3హెచ్‌పి మోటార్లు మూడు, 5హెచ్‌పిమోటార్లు రెండు ఉన్నట్లు తెలిపారు. మోటార్లకు విద్యుత్ సరఫరాచేయు విద్యుత్‌తీగలు గునుపూడి గ్రామంనుండి జీడిమామిడి అలాగే కొబ్బరితోటలు మద్యగా వచ్చుటవలన వర్షాలుకురిసే సమయంలో గాలులు వీచు సమయంలో విద్యుత్‌తీగలు తెగుట అలాగే ఓవర్‌లోడ్ వలన విద్యుత్‌సరఫరా నిత్యం ఆగిపోవడంవలన ప్రజలకు మంచినీటి సరఫరా చేయడం కష్టంగా ఉన్నట్లు తెలిపారు. ఉన్న మోటార్లుకూడా తరచూ మరమ్మత్తులకు గురవ్వడం వలన పలుఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈవిషయంపై మండలఎలక్ట్రికల్ ఎఈ వారినిస్పందనలో పిర్యాదులు చేసినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. దీంతో విద్యుత్‌తీగలను గునుపూడినుండి కాకుండా డిఎల్‌పురం గుల్ల బట్టీలు మీదుగా గ్రావెల్ రోడ్డుద్వారా వేయాల్సిందిగా వినతిపత్రంద్వారా కోరారు.

## జైల్లో చంద్రబాబు ప్రాణాలకు ముప్పు ఉంది

**-బుద్ధ నాగజగదీష్**

అనకాపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 34రోజులుగా జైల్లో పెట్టి హింసిస్తూ అనారోగ్యంతో ఉన్నప్పటికి సరియైన వైద్యం ప్రభుత్వం అందించడలేకపోవడం ఆరోగ్యం రోజురోజుకి క్షీణిస్తున్నప్పటికి వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో ఉన్నందున ఆరోగ్య ప్రదాయని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి సత్యనారాయణపురంలో వెలసి ఉన్న అమ్మవారికి 101 కొబ్బరికాయలు కోట్టి మెట్లు ద్వారా అమ్మవారిసన్నిదికి చేరుకొని అర్చక స్వాములు చేత ప్రత్యేకమైన పూజలు నిర్వహించి చంద్రబాబునాయుడు క్షేమంగా బయటికి రావాలని ఈ రోజు టీడీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్‌రావు అక్కడ ప్రజలతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి ప్రభుత్వం చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాధరణ రావడంతో ఓర్వలేక అక్రమ కేసులు పెట్టి సభలు సమావేశాలు జరగకుండా పోలీసులను అడ్డం పెట్టుకొని తెలుగుదేశం పార్టీ ని జనసేన పార్టీని నియంత్రిస్తూ క్యాడర్ పై దౌర్జన్యాలు చేస్తూ పోలీస్ యంత్రాంగని ఉపయోగించుకుని కేసులు పెట్టి జైలుకు తరలిస్తున్నారని ఇటువంటి దురా ్మర్గాలకు తెలుగుదేశం జనసేన క్యాడర్ భయబడదని ఎన్ని కేసులు పెట్టిన ఎదిరించి పోరాటం చేస్తామని తెలుగుదేశం పార్టీ జనసేన పొత్తు పెట్టుకున్నప్పుడు నుంచి జగన్‌రెడ్డి గుండెల్లో రైలు పరిగెడుతున్నాయని ఈ కలయికను ఏ విధంగా విడగొట్టే ప్రయత్నాలు చేస్తూ రెచ్చగట్లే ప్రసంగాలు చేస్తూ జగన్‌రెడ్డి ఎకసక్కెం చేస్తున్నారని మండిపడ్డారు. సా ్కములు చేయడంలో జగన్‌రెడ్డి దిట్టని 11సిబిఐ 7ఈడి కేసులు 32క్రిమినల్ కేసుల్లో ముద్దాయిగా ఉంటూ ఎదుటివారిపై స్కామ్ లు చేశారంటూ ప్రభుత్వం కార్యక్రమాల్లో రాజకీయ ప్రసంగాలు చేస్తూ జగన్‌రెడ్డి పబ్బ గుడపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కె కె వి ఏ నారాయణరావు కడిమిశెట్టి నరసింహరావు, కుప్పిలి జగన్ బోడి వెంకటరావు, సూరే సతీష్, గుడాల సత్యనారాయణ ఎర్రం శెట్టి వెంకట్ కాయల ప్రసన్నలక్ష్మి వేదుల సూర్యప్రభ కూరాలకుల భారతి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్కేటింగ్‌లో
# సత్తాచాటిన చిన్నారి సింధు

**రెండు బంగారు పతకాలు కైవసం -అభినందించిన మేయర్ దంపతులు**



ఆరిలోవ, అక్టోబర్ 13, ప్రభాతవార్త: నేపాల్‌లో ఈ నెల 5వ తేదీ నుంచి 9 వరకు జరిగిన ఐదు సంవత్సరాల లోపు అంతర్జాతీయ స్కేటింగ్ పోటీల్లో విశాఖ నగరం పెదగదిలి ప్రాంతానికి చెందిన చిన్నారి అరసాడ సింధు ఇన్లైడ్ స్పీడ్ లాంగ్‌రేస్, షార్ట్ రేసులో రెండు బంగారు పతకాలు సాధించి సత్తా చాటింది. ఈ సందర్భంగా శుక్రవారం మేయర్ క్యాంపు ఆఫీసు వద్ద చిన్నారి సింధుని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో చిన్న వయసులోనే సింధు రెండు బంగారు పతకాలు సాధించడం విశాఖ నగరానికి గర్వకారణమని, నగరానికి చెందిన క్రీడాకారుల నుంచి ప్రతిభ కనబరిచి విశాఖను ప్రపంచ స్థాయిలో గుర్తించే విధంగా పతకాలు తేవాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## చంద్రబాబు విడుదలవ్వాలని దుర్గాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



ఆరిలోవ, అక్టోబర్ 13, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నుంచి త్వరగా విడుదలవ్వాలని స్థానిక 13వ వార్డు ఆరిలోవ దుర్గబజార్‌లో తేదేపా శ్రేణులు దుర్గలమ్మ ఆలయంలో అమ్మవారికి పసుపు, కుంకుమలు, పండ్లు, కొబ్బరికాయులు ఆర్పించి ప్రత్యేక పూజలు జరిపారు. మా నాయకుడిని త్వరగా విడుదల చేయాలని, ముత్యంల బయటికి రావాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఆయనకు ఎల్లప్పుడు ఉండాలని వార్డు అధ్యక్షులు పాత్రకొండ ధర్మరావు, వార్డు క్లస్టర్ ఇంచార్జు తురకపూడి బాలస్వామి ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో తేదేపా నాయకులు వడిసేలు శ్రీను, ఓశెట్టి పైడిరాజు, తాసుపల్లి శ్రీనివాస్, సిరిపురపు జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణరావుకు ఘన సన్మానం



జ్ఞానాపురం , అక్టోబరు 13, ప్రభాతవార్త: నేవల్‌డాక్‌యార్డు కేంటిన్ కమిటీ ఎన్నికల్లో టిఎన్‌టియుసి అభ్యర్థిగా నిలబడిన కె. లక్ష్మణరావు విజయం సాధించడంపై టిఎన్‌టియుసి కార్మిక సంఘం శుక్రవారం అతన్ని ఘనంగా సన్మానించింది. యార్డులో నిర్వహించిన అబినందన కార్యక్రమంలో టియన్‌టియుసి అధ్యక్షులు రమణ మాట్లాడుతూ ఇటీవల డాక్‌యార్డులో జరిగిన కేంటిన్ కమిటీ ఎన్నికల్లో లక్ష్మణరావు గెలుపొందడం ద్వారా డాక్‌యార్డులో టియన్‌టియుసి బలోపేతం కానుందన్నారు. ప్రధాన కార్యదర్శి ఐ.వి. శంకరరావు మాట్లాడుతూ ప్రతి ఎన్నికల్లో టియన్‌టియుసి విజయం సాధిస్తూ వస్తుందన్నారు. ఈఎన్‌సిఐయుతో సంయుక్తంగా పనిచేస్తూ కార్మికుల సంక్షేమం కోసం టియున్‌టి యుసి అహర్నిశలు పాటుపడుతుందన్నారు. ఈస్టన్ నేవల్ కమాండ్ టియన్‌టి యుసి యూనిట్ నుంచి కేంటిన్ కమిటీ ఎన్నికల్లో కార్మికులు తనను గెలిపించి నందుకు విజేత లక్ష్మణరావు కార్మికులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వర్క్స్ కమిటీ నాయకులు ముర్రు నరేష్, యూని యన్ నాయకులు వీర్రాజు, యర్రబోలు శేఖర్, సంయుక్త కార్యదర్శి రాజగోపాల్, షాపు కమిటీ నాయకులు యర్రబోలు రమణ, యూనియన్ నేత రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆవసోవారం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష

**-యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు**



విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గం అచ్చుతాపురం మండలం ఆవసోవారం సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని యలమంచిలి శాసనసభ్యులు యు వి రమణమూర్తి రాజు (కన్నబాబు) , మాజీ డిసిసిబి ఛైర్మన్ యు సుకుమార్‌వర్మ (తేజ) ప్రారంభించారు. ఈసమావేశంలో ఎమె ్మల్యే కన్నబాబురాజు మాట్లాడుతూ జగనన్న ఆరోగ ్య సురక్ష కార్యక్రమానికి సీఎం జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు ప్రతి ఇంటికి వెళ్లి ప్రాథమిక వైద్యపరీక్షల ద్వారా అనారోగ్య సమస్యల్ని గుర్తించి వారికి ఉచితంగా వైద్యం మందులు అందించడంతో పాటు రోగులకు సలహాలు సూచనలు ఇస్తారు కావున ప్రజలు అందరూ ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

విశాఖపట్నం జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు
భీమిలి, ఆనందపురం, తగరపువలస, పద్మనాభం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 16-10-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9052142215


## 15 నుంచి దసరా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు

విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త : ఏపీఎస్ఈబి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సీతమ్మధార ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా ఈనెల 15వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కె వెంకటేశ్వరరావు కె సత్తిరాజులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం సీతమ్మధారలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం ఏడు గంటల నుంచి స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ అంతర్జాతీయ స్థాయి బాల నృత్యకళాకారులతో బహుభాషా నృత్యాలను ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదేవిధంగా 16వ తేదీ సాయంత్రం వెంకటదుర్గా అననమాచార్య సంస్థ వారిచే కోలాటం 17వ తేదీన సాయంత్రం విహాన్ సంజయ్ అనన్యలతో అన్నమయ్య సంకీర్తన 18వ తేదీన సాయంత్రం బాలత్రిపుర సుందరి పూజ, 18న వెంకట రమణ బృందంతో సంగీత, నృత్యప్రదర్శన, 20వ తేదీన సాయంత్రం సామూహిక కుంకుమ పూజ 21వ తేదీ సాయంత్రం ప్రొఫెసర్ మలయవాసిని వారిచే మహాశక్తి దుర్గ ప్రవచనాలు 22వ తేదీ సాయంత్రం చైతన్య బ్రదర్స్ వర్షిని బృందంతో అన్నమాచార్య కీర్తనలు 23వ తేదీ సాయంత్రం ప్రముఖ న్యాయవాది గాయకులు కె.రంగనాథ్, కె.రామారావుచే ప్రత్యేక సంగీత విభావరి, 24వ తేదీ సాయంత్రం సమీపూజ 25వ తేదీ సాయంత్రం అత్యంత వైభవంగా నిమజ్జనోత్సవం వంటి ప్రత్యేక కార్యక్రమాలు భక్తుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చైర్మన్ ఎం.సింహాద్రిరాజు, కమిటీ సారథులు పి. ప్రభాకర్‌రావు సుజన, సావిత్ర, కె. రంగనాథ్, కె రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## బృందావనంలో.. బాబుతో నేను

పాయకరావుపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త

పాయకరావుపేట పట్టణ బృందావనంలో శుక్రవారం టిడిపి నాయకులు బాబుతోనేను కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేసారు. మండలపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు ఆధ్వర్యంలో పట్టణ పార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో చంద్రబాబు అరెస్టుపట్ల ప్రజలకు వివరించారు. టిడిపి నాయకులు యాళ్ళ సన్నబాబు, పల్లావిలియంకేరి, బత్తినఅచ్చిరాజు, గుల్లానాగరాజు, వేములపూడిఅప్పారావు, చిరుకూరిపేర్రాజు, పెదిరెడ్డిపండు, లెక్కల గోవిందు, దేవువినోద్, రాజాన ఆది, బోడపాటిశ్రీను, మలిపెద్దివెం కటరమణ, ఏడిదసురేష్, పిన్నింటిసూరిబాబు, కట్టాశ్రీను, గంపలచిన రాజు, ముంజులూరిదుర్గాప్రసాద్, వేమిలిదుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## శ్రీకనకమహా లక్ష్మీ కోఆపరేటివ్ బ్యాంకుకు ఉత్తమ ఎన్‌పీఏ మేనేజ్మెంట్ అవార్డు



విశాఖపట్నం అక్టోబర్ 13, ప్రభాతవార్త: శ్రీ కనకమహాలక్ష్మీ కోఆపరేటివ్ బ్యాంకు జాతీయస్థాయిలో మధ్య తరహా అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకింగ్ రంగంలో ఉత్తమ ఎన్పఈఏ మేనేజ్మెంట్ (నిరర్థక ఆస్తుల నిర్వహణ) అవార్డు లభించింది. బ్యాంకింగ్ ఫ్రంటియర్స్ నిర్వహించిన ఎన్‌సీబీఎస్ -2023లో ఈ ఆవార్డును దక్కించుకుంది. ఇటీవల గోవాలో జరిగిన ఎన్‌సీబీఎస్ ఎఫ్‌సీబీఏ-2023 అవార్డుల కార్యక్రమంలో బ్యాంకు అధ్యక్షులు కొమ్మారెడ్డి రాంబాబు, ముఖ్య కార్యనిర్వహణాధికారి కె.శ్యామ్‌కిషోర్ ఏజీఎం (రుణాలు) పి.వీరభద్రరావు బ్యాంకింగ్ ఫ్రంటియర్స్ గ్రూప్ అధ్యక్షులు బాబునాయక్ గోవా సహకార శాఖ మంత్రి సుభాష్ శిరోద్కర్ చేతుల మీదుగా అందుకున్నారు. బ్యాంకుకు అవార్డు లభించేందుకు కృషి చేసిన బ్యాంకు సిబ్బందికి పాలకవర్గం అభినందనలు తెలియజేశారు. బ్యాంకు రజతోత్సవాల సందర్భంగా ఈ ఆవార్డు పొందటం సంతోషంగా ఉందని బ్యాంకు అధ్యక్షులు కె. రాంబాబు పేర్కొన్నారు.

## ఉన్నత పాఠశాలను సందర్శించి ఆలిండియా రేడియో నిర్వాహకులు

చోడవరం, అక్టోబరు 13, ప్రభాతవార్త

ఆలిండియా రేడియో ప్రసాద కార్యక్రమ నిర్వాహకులు రామ్ సూర్య ప్రకాశరావు, దిలీప్ కామార్ రెడ్డి చోడవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. రోజువారి నిర్వహించే కదంబ కార్యక్రమంలో భాగంగా దేశభక్తి గేయాలు, నాటికలు మరియు భగద్గీత శ్లోకాలను రికార్డు చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఐవీరామిరెడ్డి, సంగీతం ఉపాధ్యాయులు సోమేశ్వరి, ఆంగ్ల ఉపాధ్యాయులు ఉమామహేశ్వరి, సీఆర్‌పీ కేవీఎంనాయుడు పాల్గొన్నారు.

### అరకొర....వినాయక నిమజ్జనం...
## నిర్వాహకులపై కెఎన్ఆర్ ఆగ్రహం

**-పూర్తిగా నిమజ్జనం చేయకపోతే పోలీసులకు ఫిర్యాదు చేస్తాం**

**-గాజువాక బిజేపినేత కెఎన్ఆర్**



గాజువాక అక్టోబర్13,ప్రభాతవార్త

అనంత పంచముఖ మహాగణపతి అర కొర నిమజ్జనంపై గాజువాక బిజేపి సమన్వయకర్త కర్ణంరెడ్డి నర్సింగరావు ఆగ్రహం వ్యక్తం చేసారు. లంకా మైదానంలో వినాయక ఉత్సవాలలో భాగంగా సెప్టెంబర్ నెల 18వ తేదీన 117అడుగుల అనంత పంచముఖ మహాగణపతి విగ్రహం ఏర్పాటు చేసి, అనంతరం అక్టోబర్ 8వ తేదీన అర..కొర....నిమజ్జనం చేసి, స్వామివారిని అవమానం చేసిన ఉత్సవ కమిటీ చైర్మన్ కొసిరెడ్డి గణేష్ పై గాజువాక బిజేపి సమన్వయకర్త కర్ణంరెడ్డి నర్సింగరావు మండిపడ్డారు. 'వార్త' జాతీయ దిన పత్రికలో అనంత పంచముఖ మహాగణపతి అర..కొర...నిమజ్జనం పై వచ్చిన కథనానికి ఆయన స్పందించారు. నిర్వాహాకులకు తనకు ఎటువంటి సంబంధం లేదని, దేవుని సొమ్ము తిన్నవారు ఎటువంటి వారైన నాశనం అయిపోతారని అన్నారు. తాను గాజువాక బిజేపిలో కీలక నేతగా కొనసాగుతున్నాని, తనను అహ్వానించిన ప్రతీ కార్యక్రమానికి వెళ్ళడం తన బాధ్యత అని అన్నారు. పిలిచినవారు ఎవరైన తాను వెళతానని, పార్టీలకు, కులమతాలకు అతీతంగా అన్ని కార్యక్రమాలకు హాజరవుతానని, తాను అందరి వాడినని అన్నారు. అందులో భాగంగానే తాను అనంత పంచముఖ మహాగణపతి విగ్రహం ఏర్పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెళ్ళానని,తనకు నిర్వాహకులకు ఎటువంటి సంబంధంలేదని, అయితే పత్రికలో వచ్చిన కథనం తనను భాదించిందని అన్నారు.

తన రాజకీయ ఎదుగుదల ఓర్వలేక తనపై బురద జల్లే కార్యక్రమాన్ని చేస్తున్నారని ఆవేదనలను వ్యక్తం చేసారు. తాను సొంత నిధులను అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, సేవా కార్యక్రమాలకు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి వెచ్చిస్తుంటానని, అటువంటిది దేవుని సొమ్ము తిన వలసిన అవసరం లేదని అన్నారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు తప్పిదాలను తమ పై రుద్దడం సమంజసం కాదని అన్నారు.బిజేపి తరుపున ఇప్పటికే నిర్వాహకుడు గణేష్ ను హెచ్చరించామని, ఆదివారం లోపు మహా గణపతిని పూర్తిగా నిమజ్జనం చేయాలని, లేని యెడల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు, నిర్వాహకులపై చర్యలు తీసుకునే వరకు బిజేపి తరపునుంచి నిరసన, దర్నా కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**- డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి**



విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి

సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. విశాఖపట్నం రాడిసన్ బ్లూ హోటల్‌లో గురువారం జరిగిన ఇండియన్ సైబర్ క్రైంకి ఆర్డినేషన్ సెంటర్ మినిస్ట్రీ ఆఫ్ హోం ఆఫైర్స్ ఆధ్వర్యంలో 4వ రీజనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ జాయింట్ సైబర్ క్రైంకి ఆర్డినేషన్ టీం ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జరుగుతున్న సైబర్ నేరాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు సమన్వయంతో పనిచేస్తూ సైబర్ నేరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రతి సంవత్సరం ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా నాలుగవ రీజనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ జాయింట్ సైబర్ క్రైం కో-ఆర్డినేషన్ టీం వర్క్‌షాప్‌ను విశాఖపట్నంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. సైబర్ నేరగాళ్లకు ఎటువంటి అవకాశం ఇవ్వకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతిక అందిపుచ్చుకుంటూ సైబర్ నేరాలను సమర్థవంతంగా ఎదుర్కొనాలన్నారు. ఎంహెచ్ఏ స్పెషల్ సెక్రటరీ శివగామి సుందరి నందా ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతున్న సైబర్ క్రైం దీరును తెలిపి వాటిని సమన్వయంతో ఎలా ఎదుర్కొనాలో వివరించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు పూర్తి సమన్వయంతో సైబర్ నేరాలను అదుపు చేయాలని, సైబర్ నేరాలను అదుపు చేయాలని, సైబర్ నేర కేసులు మరింత సమర్థవంతంగా పరిశోధన చేసి సైబర్ నేరగాళ్లకు శిక్షలు పడేలా చేయాలన్నారు. అదే విధంగా పోగొట్టుకున్న నగదు తిరిగి బాధితులకు అందేలా చేయాలని, మహిళలు, పిల్లలు సంబంధజత క్రైంలకు పూర్తి అడ్డుకట్ట వేయాలన్నారు. ఈ వర్క్ షాపులో విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా.ఎ.రవిశంకర్‌లతో పాటు ఏపీ, తమిళనాడు, కేరళ, ఒడిశాతో పాటు యూనియన్ టెరిటరీ లక్షదీప్, అండమాన్ నికోబార్, పుదుచ్చేరి, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో పాఠశాలలు తెరిస్తే కఠిన చర్యలు

**ఎపిఎస్సీపిసిఆర్ సభ్యులు సీతారాం**



జగదాంబ, అక్టోబర్ 13, ప్రభాతవార్త

దసరా శెలవుల్లో రాష్ట్రంలో అన్ని యాజమాన్యాల పాఠశాలలు ఎట్టిపరిస్థితుల్లోను రారష్ట ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తెరవడానికి వీలు లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సీతారాం మాట్లాడుతూ పిల్లల కు వర్క్‌షాపులు, సిలబస్ పూర్తికాలేదన్న నెపాలుతో ప్రత్యేక తరగతులు వంటివి నిర్వహిస్తున్నట్టు కమిషన్ దృష్టికొస్తే అటువంటి పాఠశాలల గుర్తింపును రద్దుచేయడమే కాకుండి క్రిమినల్ చర్యలు తీసుకుంటా మన్నారు.ఎవరికి ప్రత్యేక మిన హాయింపులు లేవని విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదుచేయాలంటే 1098చైల్డ్‌ఐన్‌కు, 1092కు కాల్‌సెంటర్‌కు గాని, ఎపిఎస్‌సిపిసిఆర్ 2018 అట్‌ది రేటాఫ్ జిమెయిల్ .కామ్‌కు ఫిర్యాదులు అందించాలని కోరారు.

## నేడు టిడిపి విస్తృతస్థాయి సమావేశం

**నేతలు విధిగా హాజరుకావాలి-పార్టీ మండల అధ్యక్షుడు గొలిసింగి**

కొయ్యూరు, అక్టోబర్13, ప్రభాతవార్త

ఈనెల14న శనివారం పాడేరులో నియోజకవర్గ టిడిపి విస్తృతస్థాయి సమావేశానికి మండల పార్టీ నేతలు విధిగా హాజరుకావాలని మండల టిడిపిఅధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. మాజీ ఎమ్మెల్యే, టిడిపినియోజకవర్గ ఇన్‌ఛార్జి గిడ్డిఈశ్వరి నేతృత్వంలో జరగనున్న సమావేశానికి మండలంలోని ముఖ్యనేతలు, క్లస్టర్లు, యూనిట్లు, బూత్‌కమిటీలు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు. పాడేరు కుమ్మరిపుట్టులోని గిడ్డిఈశ్వరి స్వగృహంలో నిర్వహించనున్న ఈ సమావేశంలో నియోజకవర్గంలో పార్టీబలోపేతానికి చేపట్టాల్సిన మరిన్ని కార్యక్రమాలగూర్చి చర్చించనున్నట్టు తెలిపారు.

**BEFORE THE HONOURABLE DEBT RECOVERY TRIBUNAL VISAKHAPATNAM**

**M.A. No.92/2023 in O.A. No.327/2020**

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.**

**Indian Bank, Anakapalli Branch, Visakhapatnam District,**
**Vs**
**Siripurapu Suresh & Siripurapu Lakshmi**

To:
1. **Siripurapu Suresh, S/o. Chinnarao,** Residing at Door No.7-34, Bangaramma Gudi Street, Chinagadili, Prahalladapuram, Gopalapatnam Rural, Simhachalam, Visakhapatnam - 530027.
2. **Siripurapu Lakshmi, W/o. Siripurapu Suresh,** Residing at Door No. 7-34, Bangaramma Gudi Street, Chinagadili, Prahalladapuram, Gopalapatnam Rural, Simhachalam, Visakhapatnam - 530027.

**SUMMONS TO DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION**

WHEREAS, **MA/92/2023, in OA.No.327/2020** was listed before Hon'ble Presiding Officer/Registrar Dated: **20.12.2023.**

WHEREAS this Hon'bleTribunal is pleased to issue summons / notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for the recovery of debts of **Rs.22,08,902/-** (Application along with copies of documents etc., Annexed)

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without prior approval of the Tribunal;

(v) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account, maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **20/12/2023** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this 06th day of October, 2023**

**Sd/- Signature of the Officer**
**Authorized to issue summons**

## యువతలో క్రీడా స్ఫూర్తి పెంచేందుకు సీఎం చర్యలు

**క్రికెటర్ శ్రీభరత్ సన్మాన సభలో వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి**



విశాఖపట్నం అక్టోబర్ 13, ప్రభాతవార్త

యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి చెప్పారు. భారత క్రికెట్ జట్టులో వికెట్ కీపర్‌గా అత్యంత ప్రతిభాపాటవాలు చూపిన కోన శ్రీకర్ భరత్ సన్మాన సభ శుక్రవారం విశాఖ నగరంలోని ఒక హోటల్లో జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యమంత్రిగా హాజరైన సుబ్బారెడ్డి మాట్లాడుతూ భరత్ క్రీడా స్ఫూర్తిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు అలాగే యువ క్రీడాకారుడిని భారత యువ క్రీడాకారుడిని భారత్ జట్టు కు అందించిన భరత్ తల్లిదండ్రులను ఆయన అభినందించారు. రాష్ట్రంలో క్రీడాస్ఫూర్తిని పెంచేందుకు త్వరలోనే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టనున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ దేశంలోని 142కోట్ల జనాభాలో క్రికెట్ క్రీడలో 14మంది భారత్ జట్టులో భారత్ ఒకడిగా నిలిచాడని అన్నారు దేశంలోని 10కోట్ల మంది లో ఒక్కరికి ఇటువంటి అవకాశాలు లభిస్తుందని అందులో ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన భరత్కు ఈ సదవకాశం లభించడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. రాష్ట్రంలోని క్రీడాకారులందరూ భరత్‌ను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. భరత్ క్రీడా స్ఫూర్తిని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభినందిస్తూ ఆయనకు గ్రూప్ వన్ ఆఫీసర్గా ఉద్యోగం ఇవ్వటంతో పాటు విశాకలో వేయి గజాల స్థలం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. భరత్ క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేయటానికి ముందుకు వస్తే ప్రభుత్వం అందుకు సహకరిస్తుందని అమర్నాథ్ చెప్పారు. ఎంతో కష్టపడి వికెట్ కీపర్‌గా ఎదిగి క్రికెట్ లో అత్యుత్తమ క్రీడాకారులుగా గుర్తింపు పొందిన ధోని స్థాయికి భరత్ చేరుకోవాలన్న ఆశాభావాన్ని మంత్రి అమర్నాథ్ వ్యక్తం చేశారు. రాష్ట్రం దేశ నీ వెంట ఉంటుంది. క్రికెట్ లో నువ్వు మరిన్ని శిఖరాలు చేరుకోవాలి అని మంత్రి అమర్నాథ్ భరత్‌లో మరింత స్ఫూర్తిని నింపారు ఇదిలా ఉండగా ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ సూచనలు మేరకు అత్యాధునికమైన క్రికెట్ స్టేడియం ను నిర్మించేందుకు బీసీసీఐ ఆమోదించిందని దీనికి అవసరమైన స్థలాన్ని సూచిస్తే దానిని మంజూరు చేయడడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారునికి చిత్తశుద్ధి మంచి నడవడిక ఉంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో క్రికెట్ క్రీడలు ప్రోత్సహించేందుకు తమ అసోసియేషన్ చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ కులమతాలకు తావులేనిది క్రీడారంగమేనని అపజయాన్ని జయాన్ని సమానంగా తీసుకునేది క్రీడాకారులేనని అన్నారు. సన్మాన గ్రహీత భరత్ మాట్లాడుతూ తన ఇంతటి విజయాన్ని సాధించడానికి తోటి క్రీడాకారుల మద్దతే కారణమని అన్నారు. అంతర్జాతీయ క్రికెట్లో మరింతగా రాణించేందుకు కష్టపడతానని భారతదేశానికే మంచి పేరు తీసుకువస్తానని చెప్పారు. ప్రతి సంవత్సరం క్రికెట్ విభాగంలో ఆంధ్ర క్రీడాకారుల సంఖ్య పెరుగుతూ రావాలని భరత్ ఆకాంక్షించారు.


**इंडियन बैंक ఇండియన్ బ్యాంక్**

**మాధవధార బ్రాంచ్**
హెచ్ఐజి-45, డోర్ నెం.39-33-104/1/13, ఈస్ట్ పార్క్ దగ్గర, బిఎస్ఎన్ఎల్ ఎక్ఛేంజ్ ఎదురుగా, మాధవధార వుడా కాలనీ, మాధవధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 18. ఫోన్. 0891-2794044

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**

"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, మాధవధార శాఖ, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.30-10-2023న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, మాధవధార శాఖ, విశాఖపట్నంకు బకాయి మొత్తం ది.11-10-2023 నాటికి రూ.14,64,137/- (అక్షరాల పద్నాలుగు లక్షల అరవై నాలుగు వేల నూట ముప్పై ఏడు రూపాయలు మాత్రము) మరియు తేది.12.10.2023 నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు అదనం. ఋణగ్రహీత : మెస్సర్స్ భువన్ ఇంజినీరింగ్ వర్క్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ మొదలవలస నరసింహా మూర్తి, డి.నెం.6-77, లక్ష్మీపురం, వార్డు నెం.70, వేపగుంట, విశాఖపట్నం - 530047. శ్రీమతి సలారి రమణమ్మ (హామీదారు), డి.నెం.36-18-27/1, మాధవధార, విశాఖపట్నం.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
| --- | --- | --- | --- | --- |
| **ఆస్తి -1 :** విశాఖపట్నం జిల్లా, సబ్బవరం ఎస్ఆర్ఓ, సబ్బవరం మండలం, అసకపల్లి గ్రామం & గ్రామ పంచాయితీ, సర్వే నెం.31/7బి-ఎ.0.21 సెంట్లు / 0.082 హెక్టార్లు, సర్వే నెం.31/8బి-ఎ.0.09 సెంట్లు/0.036 హెక్టార్లు, సర్వే నెం.31/9బి-ఎ.0.11 సెంట్లు/0.044 హెక్టార్లు కలిపి ఎ.0.41 సెంట్లలో భాగమైన పాస్‌బుక్ నెం.117481, పట్టా నెం.29 వద్ద 146.66 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** మొదలవలస సత్యనారాయణ గారికి చెందిన భూమి, **పడమర:** మొదలవలస శ్రీదేవి గారి ఆస్తి, **ఉత్తరం :** రోడ్డు, **దక్షిణం :** లాగిశెట్టి నారాయణ & నూకాలు గార్లకు చెందిన భూమి. | రూ. 6,16,000/- (అక్షరాల ఆరు లక్షల పదహారు వేల రూపాయలు మాత్రమే) | రూ. 61,600/- (అక్షరాల అరవై ఒక్క వేల ఆరు వందల రూపాయలు మాత్రమే) | **30-10-2023** సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| **ఆస్తి ఐడి నెం.: IDIBBE01** | | | | |
| **ఆస్తి -2 :** విశాఖపట్నం జిల్లా, సబ్బవరం ఎస్ఆర్ఓ, సబ్బవరం మండలం, అసకపల్లి గ్రామం & గ్రామ పంచాయితీ, సర్వే నెం.31/7బి,8బి,9బి లోని 135.10 చ॥గ॥లు లేదా 112.95 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** అక్కిరెడ్డి పైడిరాజు గారికి చెందిన స్థలం, **పడమర:** కూటికుప్పల కూర్మయ్య గారికి చెందిన స్థలం, **ఉత్తరం :** దట్ల వీర వెంకట సత్య సూర్యనారాయణ గారికి చెందిన స్థలం, **దక్షిణం :** రోడ్డు. | రూ. 5,52,000/- (అక్షరాల ఐదు లక్షల యాభై రెండు వేల రూపాయలు మాత్రమే) | రూ. 55,200/- (అక్షరాల యాభై ఐదు వేల రెండు వందల రూపాయలు మాత్రమే) | | |
| **ఆస్తి ఐడి నెం.: IDIBBE02** | | | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.29.10.2023 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC LTD. వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com/auction/home/ibapi) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహాయియటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు MSTC హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి ibapifin@mstcecommerce.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.comలో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 11-10-2023

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం

## నగరంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా పరిష్కార చర్యలు తీసుకుంటాం

### రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడులు, ప్రాథమిక వసతులు, వాణిజ్యం, ఐటి శాఖ మాత్యులు గుడివాడ అమర్ నాథ్



విశాఖపట్నం ఆక్టోబరు 13, ప్రభాతవార్త

నగరంలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు అనేక చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడులు, ప్రాథమిక వసతులు, వాణిజ్యం, ఐటి శాఖ మాత్యులు గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక హోటల్ నందు నిర్వహించిన స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీటింగ్ ఫర్ ఈజింగ్ ట్రాఫిక్ అండ్ ఇంప్రూవింగ్ రోడ్ కన్టెక్టవిటి సమావేశంలో తితిదే మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డితో కలసి పాల్గోన్నారు. ఈ సందర్భంగా మంత్రి అమర్ నాథ్ మాట్లాడుతూ విశాఖపట్నం పోర్టు చుట్టూ నగరం ఎంతో అభివృద్ధి చెందిందని, దీనితో పాటు స్టీల్‌ప్లాంట్, హెచ్ పిసిఎల్, డాక్ యార్డ్, బీహెచ్ ఈఎల్, ఫార్మా రంగం సీటిలో ఉన్నాయన్నారు. దీని వల్ల విశాఖలో విపరీతమైన ట్రాఫిక్ సమస్య పెరగడంతో పాటు విశాఖ పోర్టుతో పాటు పలు సంస్థలకు కార్గో రవాణా వల్ల కూడా ట్రాఫిక్ సమస్య పెరిగిందన్నారు. ఇందుకు ప్రత్యాన్మాయ మార్గాలను ఏర్పాటు చేయడంతో పాటు కార్గో మూమెంట్ కు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రముఖంగా షీలానగర్ నుండి అనకాపల్లి వరకు అధిక రద్దిని దృష్టిలో ఉంచుకోని ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు చేపట్టామన్నారు. గడిచిన 2 సంవత్సారాల కంటే 50% రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలిపారు. ఎపి కామర్స్, వివిధ పారిశ్రామిక వేత్తలు సూచించిన సలహాలను సూచనలను పరిగణలోకి తీసుకోని ట్రాఫిక్ సమస్యలు తీర్చేందుకు చర్యలు చేపడతామన్నారు. తితిదే మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ విశాఖ నగరం పారిశ్రామికంగా, పర్యాటక పరంగా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. అందుకు తగ్గట్టుగా ట్రాఫిక్ సమస్య లేకుండా సాధరణ పౌరుల జీవనశైలికి ఇబ్బంది లేకుండా, అదే సమయంలో కార్గో రవాణాకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామన్నారు. విశాఖ జిల్లాకు సంబంధించి 12 పై ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాలకై ప్రతిపాధనలపై కేంద్ర ప్రభుత్వంతో చర్చంచడం జరిగిందన్నారు. అప్పటి వరకు 12 జంక్షన్ లలో ట్రాఫిక్ సమస్య నివారణకై ఇతర మార్గాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా కార్గో ట్రక్ పార్కింగ్, ప్రవేట్ బస్సు పార్కింగ్ టెర్మినల్స్ కోసం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విశాఖ జిల్లా కలెక్టరు డా.ఎ.మల్లిఖార్జున, అనకాపల్లి జిల్లా కలెక్టరు పి.రవి శుభాస్, విశాఖ నగర పోలీస్ కమిషనరు ఎ.రవిశంకర్, మున్సిపల్ కమిషనరు సియం.సాయికాంత్ వర్మ, అనకాపల్లి ఎస్.పి. మురళి కృష్ణ, పోర్టు వైస్ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబే, సిఐఐ చైర్మన్ పి.లాల్ కృష్ణ, సిఐఐ వైస్ చైర్మన్ గ్రంది రాజేష్, సిఐఐ కన్వీనర్ సాంబ శివ రావు, పలువురు పారిశ్రామిక వేత్తలు పాలొన్నారు.

## ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడం నిరంతర ప్రక్రియ : డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

మాడుగుల, అక్టోబర్13, ప్రభాతవార్త

ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని నిరంతరం అందించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. దానిలో భాగమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అని శుక్రవారం మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల దేవరపల్లి మండలం తారువ, కె కోటపాడు మండలం సంతపాలెం సచివాలయం పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని పరిశీలించి, అక్కడికి వచ్చిన రోగులతోనూ వైద్యులతోనూ మాట్లాడారు. అడగకుండానే అమరావతి నుండి ప్రతి నెల తెల్లవారుజామునే వేల రూపాయల పింఛను అందిస్తూ పేదలకు పెద్ద కొడుకుగా సీఎం జగన్ నిలిచారన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం కె.కోటపాడులో 30 పడకల ఆసుపత్రిని సుమారు 5 కోట్ల రుపాయలతో 50 పడకల వైద్య ఆసుపత్రిగా ఆధునీకరించి పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటలోకి తీసుకునిరావడం జరిగిందని ఆయన అన్నారు. వైద్య సేవలు కోసం వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. తారువలోని ఆరోగ్య శిబిరంలో ఉప ముఖ్యమంత్రి, స్థానిక జెడ్పీటీసీ అరోగ్య పరీక్షలను చేయించుకున్నారు. జెడ్పీటీసీలు కర్రీ సత్యం, ఎంపీపీ రెడ్డి జగన్ మోహన్, మండలాధికారులు, వైద్యాధికారులు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేవరాపల్లిలో వైభవంగా వినాయక నిమజ్జనోత్సవం.. పాల్గొన్న డిప్యూటీ సీఎం

మాడుగుల, అక్టోబరు 12, ప్రభాతవార్త



దేవరపల్లి వినాయక కమిటీ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన మహోత్సవాన్ని శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి ముత్యాల నాయుడు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం స్థానిక కమిటీ వారు మంత్రిని సత్కరించారు. మహోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను మంత్రి ఆసక్తిగా తిలకించారు. వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కిలపార్తి భాస్కర్, పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఎల్.పొన్నవోలులో జగనన్న సురక్ష



మాడుగుల, అక్టోబర్ 13, ప్రభాతవార్త

మాడుగుల మండలం వేల్పనూరు సచివాలయంలో శుక్రవారం జగన్ అన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ప్రభాకర్ రాజు ఆధ్వర్యంలో వైద్యాధికారులు డాక్టర్ ప్రసాద్ పాత్రుడు, లీలా ప్రసాద్, సంతోష్ కుమార్, వరి సిబ్బంది వచ్చిన రోగులను తనిఖీ చేసి కావలసిన మందులను అందజేశారు ఎంపీపీ రామధర్మజ, మండల ఉపాధ్యక్షుడు టీవీ రాజారామ్ పలువురు నాయకులు పాల్గొన్నారు. మొత్తం 250 మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఎంపీపీ వైస్ ఎంపీపీ మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రజలందరికీ అందజేసేందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలని కోరారు.

## పోలీపిల్లమ్మ గుడిలో దసరా ఉత్సవాలు



మాడుగుల, అక్టోబర్ 13, ప్రభాతవార్త

మాడుగుల నవరవీదిలో నెలకొల్పిన శ్రీ కనకదుర్గమ్మ ప్రతి రూపం అయినటువంటి శ్రీ దుర్గా పోలిపిల్లమ్మ అమ్మవారికి ఈనెల 15 నుంచి 24 వరకు దసరా ఉత్సవాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ శుక్రవారం తెలిపింది. ఈ 9 రోజులు అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమ పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే ప్రతిరోజు కూడా ఆలయం వద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. కాబట్టి పురప్రజలు తగు సహకారం అందించి ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

## చోడవరం పాఠశాల సందర్శించిన రేడియో ప్రసార నిర్వాహకులు

చోడవరం, అక్టోబరు13, ప్రభాతవార్త



ఆల్ ఇండియా రేడియో ప్రసార కార్యక్రమ నిర్వాహకులు రామ్ నుర్స్ ప్రకాశరావు, దలీప్ కుమార్ రెడ్డి శుక్రవారం చోడవరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను సందర్శించారు. రోజువారి నిర్వహించే కదంబ కార్యక్రమం లో భాగంగా దేశభక్తి గేయాలు, నాటికలు భుర్రకథ శ్లోకాలను రికార్డు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.వి.రామిరెడ్డి, సంగీతం ఉపాధ్యాయులు సోమేశ్వరి, ఆంగ్ల ఉపాధ్యాయులు ఉమా మహేశ్వరి సి.ఆర్.పి కె.వి.ఎం.నాయుడు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు ఏమి జరిగినా వైకాపాదే బాధ్యత

గాజువాక, అక్టోబర్ 13, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబు నాయుడుకు ఏం జరిగినా రాష్ట్ర అగ్నిగుండం అయిపోతుందని దాంట్లో వైసిపి నాయకులు మాడి మసి అయిపోతారని జీవీఎంసీ కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు బోండా జగన్నాథం, ముచ్చులయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఆరోగ్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడును భౌతికంగా ఎదుర్కోలేక వ్యవస్థలు అడ్డుపెట్టుకొని జగన్మోహన్ రెడ్డి దుర్మార్గాలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర గవర్నర్ జోక్యం చేసుకొని ఆయనకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విశాఖను పరిపాలన రాజధాని పేరుతో భూ కబ్జాలకు పాల్పడుతూ నగర పేరు ప్రతిష్టలు భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సతీమణి భువనేశ్వరికు మద్దతుగా తెలుగు తమ్ముళ్లు

గాజువాక, అక్టోబర్ 13, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీ మణి నారా భువనేశ్వరికి విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు పులి రమణా రెడ్డి, విశాఖ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి మొల్లి పెంటిరాజు ఆధ్వర్యంలో రాజ మండ్రి దీక్ష శిబిరం వద్ద శుక్రవారం కలిసి సంఘీభావం తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారికి గుర్తింపు తెచ్చి, యువతకు ఆదర్శంగా నిలిచి, తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం కష్టపడి పనిచేసిన నాయకుడిని తప్పుడు కేసులతో అన్యాయంగా అరెస్టు చేశారని బాధాకరం అని అన్నారు. నారా భువనేశ్వరి మాట్లాడుతూ త్వరలోనే చంద్రబాబు నాయుడు విడుదలవుతారని రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి అయి అసెంబ్లీలో అడుగు పెడతారని అన్నారు. నేను ధైర్యంగా ఉన్నాను, మీరు కూడా ధైర్యంగా ఉండి జరిగిన అన్యాయంపై గ్రామ గ్రామాన ప్రజలందరికీ వివరించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో 75వ వార్డు అధ్యక్షులు నమ్మి అప్పారావు, ప్రధాన కార్యదర్శి దొమ్మేటి పెరుమాళ్ళు, ప్రధాన కార్యదర్శి ... సెల్ నాయకులు పెద్దాడ సోమి నాయుడు, ముఠకపల్లి పెంటయ్య, ఓబీసీ సెల్ ప్రధానకార్యదర్శి శ్రీమురిసిరి శ్రీను, మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ అంథిబోయిన రామ నాయుడు, ఓబీసీ నాయకులు ఎల్లంకి రమణ, కడవల రమణ, దొమ్మేటి నాగరాజు, కాకినాడ అప్పలరాజు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష : అరకు శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ



అరకులోయ, అక్టోబర్ 13, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద ప్రజలకు రక్ష అని అరకులోయ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. శుక్రవారం అరుకులోయ మండలం మాదల గ్రామ సచివాలయం ఆవరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంను ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అరకు నియోజకవర్గ వ్యాప్తంగా స్పెషలిస్టు డాక్టర్ల పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజుయవంతంగా కొనసాగుతోందన్నారు. పేద ప్రజలకు రక్ష జగనన్న సురక్ష అని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా స్పెషలిస్ట్ వైద్యుల సేవలను పొందుతున్నారని చెప్పారు. వైద్యాధికారులు సూచించిన మందులను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తోందన్నారు. గ్రామాలలో ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ప్రజల ఆరోగ్య సమస్యలు, అవసరాలను గుర్తించి పరిష్కరించేలా వైసిపి రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వైద్యుల సూచనల మేరకు మందులు వేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కాగా వైద్య శిబిరంకు తరలివచ్చిన వృద్ధులతో అరకు ఎమ్మెల్యే వారికి అర్ధమయ్యే రీతిలో మాట్లాడుతూ వివరిస్తూ, కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు



గాజువాక, అక్టోబర్ 13, ప్రభాతవార్త

విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు, అక్రమ అరెస్టుకు నిరసనగా పాత గాజువాక కూడలిలో గత 34 రోజులుగా కొనసాగుతున్నటువంటి నిరసన దీక్ష, నిరాహార దీక్ష శిబిరం వద్ద నేను సైతం బాబు కోసం అంటూ గాజువాక క్షత్రియలు సోదరులు 12 గంటల నిరాహార దీక్షకు సంకల్పించారు. దీక్ష శిబిరం వద్ద ఏర్పాటుచేసిన అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలను వేసి ఘన నివాళులు అర్పించారు. అల్లూరి సీతారామరాజు ఉద్యమ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని నారా చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులు రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకునే వరకు ఈ రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తామని అన్నారు. నిరాహార దీక్ష చేసిన వారిలో బెల్లంకొండ రాజన్న రాజు, కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ, దాట్ల శ్రీనివాస్‌రాజు, పేరిచర్ల శ్రీనివాసరాజు వర్మ, తిరుమలరాజు సీతారామ రాజు, సరిపల్లి వర్మ, సాగి విజయరామరాజు, ఎంఎస్ఎన్ రాజు, దంతులూరి సుబ్బరాజు, నాగరాజు విజయ్ కుమార్ రాజు, ఈ సందర్భంగా క్షత్రియుల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్లు బోండా జగన్నాథం పల్లా శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం కార్మికుల ఆరోగ్య భరోసా ఖర్చుల నిధులు విడుదల చేయాలి

గాజువాక,అక్టోబర్ 13,ప్రభాతవార్త



జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గాజువాక జోన్ కమిటీ ఆధ్వర్యంలో 69వ వార్డు తుంగ్లాం, షీలానగర్ ఏరియాలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల మస్తర్ పాయింటు వద్ద శుక్రవారం జనరల్ బాడీ సమావేశం జరిగింది. జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గాజువాక జోన్ కమిటీ, ప్రధాన కార్యదర్శి, జోన్ బాధ్యులు గొలగాని అప్పారావు పాల్గొని వార్డులో నిరసన కార్యక్రమం చేశారు. జివిఎంసిలొ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు గత ఏడు నెలల బకాయి హెల్త్ అలవెన్సు చెల్లించాలని, ఆప్కాస్ ద్వారా ప్రతినెల మిస్సింగ్ అవుతున్న జీతాలు చెల్లించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. జగనన్న సంరక్షణలో ప్రజల ఆరోగ్యం కాపాడడంలో మా ఆరోగ్యాన్ని త్యాగం చేయడం వల్ల మేము రోడ్డున పడుతున్నాం. మా ఆరోగ్యము క్షీణిస్తుంది. గత నెల 16న జరిగే సమ్మె ఒప్పందాల మినిట్స్ వెంటనే అమలు చేయాలని అన్నారు. ఆప్కోస్లో విలినం కాక ముందు బకాయి పెండింగ్ జీతాలు చెల్లించాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రామ్మూర్తి, సత్యవతి, రవణమ్మ, విజయ్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు త్వరగా బయటికి రావాలి...చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు...

నక్కపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త



టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ త్వరగా జైలు నుంచి బెయిల్ వచ్చి విడుదల కావాలని కోరుతూ మండలంలోని చిన్న తీనార్ల గ్రామంలో శుక్రవారం ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సుప్రీంకోర్టులో వేసిన క్వాష్ పిటిషన్ని పరిగణలో తీసుకుని చంద్రబాబు మీద పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలని దేవదేవునికి ప్రార్థన చేశారు. చంద్రబాబు నాయుడు అప్పటి ఉమ్మడి రాష్ట్రాన్ని ఇప్పటి కొత్త రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని అభివృద్ధిలో కానీ సంక్షేమ పథకాల్లో కానీ చంద్రబాబు నాయుడు ఎవరు సాటి రారని హుదుదు తుఫాన్‌లో ఆయన చేసిన సేవ ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. చంద్రబాబు నాయుడు అంటే రాబోయే కాలానికి అనుగుణంగా ఆలోచన చేసే మహా నాయకుడని కొప్పిశెట్టిబుజ్జి అన్నారు. కురందాసు నూకరాజు మాట్లాడుతూ అన్యాయంగా చంద్రబాబు నాయుడు మీద కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరికీ ఇది అన్యాయమని తెలుసునని మీ అందరి ప్రార్ధన వల్ల చంద్రబాబు నాయుడు బయటికి వస్తారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు గింజ లక్ష్మణరావు, పార్టీ నాయకులు వైబోయిన రమణ, ఆకేటి శాంతి, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు గరికన నూకరాజు, చర్చి ప్రధాన పాస్టర్, దైవజ్ఞులు, పిక్కి గంగరాజు, వాసపల్లి సత్యమ్, దేవుడు, కొర్లయ్య, బాబురావు, శివాజీ, ఎంపిటిసి కొంద్ర కనకరావు, పాల్గొన్నారు.

## పరిచయ వేదికలో లక్ష్మీ శివకుమారి...

నక్కపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త



జనసేన పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి సూచన మేరకు జనసేన పరిచయ వేదిక కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ఉన్న జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులను మాజీ ఎమ్మెల్సీ, జనసేన పార్టీ నాయకురాలు అంగూరి లక్ష్మీ శివకుమారి పలువురిని కలుస్తున్నారు. ఈ మేరకు గురువారం రాత్రి నక్కపల్లి మండలంలోని వేంపాడు, కోటవురట్ల మండలం పాములవాకగ్రామంలో డాక్టర్ సత్యనారాయణ లతో పాటు పాల్గొని కలిసి జనసేన పార్టీ అభివృద్ధి కృషి చేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బలోపేతానికి సహకరించాలని కోరారు.

## విద్యార్థుల చేతికి ప్రగతి పత్రాలు



నక్కపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త

ఇటీవల నిర్వహించిన ఫార్మేటీవ్-2 పరీక్షలలో చిన్నారులు సాధించిన ప్రగతిని తెలియజేస్తూ పెదబోదు గల్లం హైస్కూలలో విద్యార్థులు చేతికి ప్రగతిపత్రాలను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు సి.హెచ్. సత్య నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ విద్యాసంవత్సరంలో పదవతరగతి పరీక్షలలో ప్రగతిని విశ్లేషణ చేయగా మంచి ఫలితాలను సాధించారన్నారు. ఇదే స్ఫూర్తితో చదివి పాఠశాలకు మంచిపేరు తీసుకుని రావాలన్నారు. వచ్చేనెలలో జరిగే సమ్మేటీవ్ పరీక్షలును ప్రణాళికాయుతంగా ఇదే స్ఫూర్తితో చదవాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన పరీక్షలలో అత్యధికంగా ఏ గ్రేడు సాధించడం ఒక శుభపరిణామం అని హెచ్.ఎమ్.సత్యనారాయణ అన్నారు. ప్రతీ నెలా తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులు ప్రగతిపై చర్చించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్. ఆచార్యులు, ఎస్.ఫల్గుణరావు, ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, చిన్నారావు, రమేష్ బాబు, శ్రీదేవి పాల్గొన్నారు.

## బాలల హక్కులు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : మండల విద్యాశాఖాధికారి మూర్తి

ఎస్.రాయవరం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

చైల్డ్ రైట్స్ కమిషనర్ ఆదేశాల ప్రకారం దసరా సెలవులు ఇతర ప్రభుత్వ సెలవు దినాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు సెలవులు పాటించకుండా ప్రైవేట్ తరగతులు, శిక్షణా తరగతుల పేరుతొ పాఠశాలలు తెరిస్తే కఠిన చర్యలు తప్పవని మండల విద్యాశాఖాధికారి ఏ.ఎస్. ఎన్. మూర్తి తెలిపారు. శుక్రవారం నాడు ఆయన స్థానిక విలేఖరులకు ఇచ్చిన సమాచారం ప్రకారం పాఠశాల యాజమాన్యాలు సెలవు దినాల్లో ప్రత్యేక తరగతుల పేరుతో విద్యార్థిని విద్యార్థులను పాఠశాలలకు రప్పించకూడదని, రెండవ శనివారం, ఆదివారం సెలవు దినాలు, అలాగే పండుగ సెలవుల్లో పాఠశాలలను తెరవకూడదని, పదవతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల పేరిట తరగతులు నిర్వహించకూడదని, సెలవు దినాల్లో పాఠశాలను తెరిస్తే బాలల హక్కుల ఉల్లంఘనగా పరిగణించి చర్యలు తప్పవని హెచ్చరించారు.

## దుర్గాదేవి ఆలయ ప్రారంభానికి చురుగ్గా ఏర్పాట్లు

నక్కపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త

మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామంలో కొత్తగా నిర్మించిన దుర్గాదేవి ఆలయ ప్రారంభానికి చురుగ్గా ఏర్పాట్లు చేపడుతున్నారు. గ్రామస్తులు, దాతల సహకారంతో రూ.లక్షలాది వ్యయంతో కొండ దిగువన అద్భుత ఆలయాన్ని నిర్మించారు. ఆలయ నిర్మాణ పనులు కూడా దాదాపుగా పూర్తయ్యాయి. ఈ నెల 15 నుంచి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు మొదలవుతాయని, 16న హోమం, అమ్మవారి విగ్రహావిష్కరణ, అన్నదానం వంటి కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు చెప్పారు.

## నాదెండ్ల మనోహర్‌ను కలిసిన లక్ష్మీ శివకుమారి...



నక్కపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త

జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి మర్యాదపూర్వకంగా శుక్రవారం విజయవాడ పార్టీ కార్యాలయంలో కలిశారు. ఆ సందర్భంలో పలు రాజకీయ విషయాలను ఆయనతో మాట్లాడారు పాయకరావుపేట నియోజకవర్గం సంబంధించి పార్టీ కార్యకర్తలతో కలసి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.

## ఆజాద్ కా అమృత్ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు

నక్కపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ఆజాద్ కా అమృత్ కార్యక్రమంలో భాగంగా నా భూమి నా దేశం కార్యక్రమాన్ని గ్రామాల వారీగా నిర్వహించిన నేపథ్యంలో సేకరించిన మట్టి బియ్యం మండల పరిషత్ కార్యాలయానికి చేర్చారు. ఆ చేర్చిన మట్టి, బియ్యం మండల ప్రజా ప్రతినిధుల సందర్శనార్థం ఎండిఓ శ్రీనివాసరావు, దెందుకూరి సీతారామరాజుల ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. తహశీల్దార్ అంబేద్కర్, పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగ ఈశ్వరరావు, ఎంపీటీసీలు గంట తిరుపతిరావు, మెరుగు నాగేశ్వరరావు, కొంద్రకాసులు, పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగార్రాజు, పొడగట్ల పాపారావు, పలువురు సర్పంచులు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొని రాజధాని ఢిల్లీకి పంపించే కుండలో బియ్యం మట్టి వేశారు.

## నక్కపల్లి కరువు మండలం ప్రకటనపై మండల పరిషత్ తీర్మానం

### సమస్యలపై గళమెత్తిన సభ్యులు -పరిష్కారానికి కృషి చేస్తాం : ఎంపీపీ రత్నం

నక్కపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త



సకాలంలో వర్షాలు పడకపోవడం వలన నక్కపల్లి మండలం పూర్తిగా ఏడాది వరి పంట దెబ్బతిన్నదని దానితోపాటు ఉద్యానవనం పంటలు కూడా దెబ్బతిన్నాయని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆలోచించి కరువు మండలంగా ప్రకటించాలని మండల పరిషత్ సమావేశంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీర్మానం చేశారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ సమావేశంలో శాఖల వారిగా చర్చ ప్రారంభమైంది. ఒకసారిగా సమావేశానికి మండల స్థాయిలో ఉన్న అధికారులు వస్తున్నారా లేదా అనేది హాజరు చూడాలని గత సమావేశంలో సమస్యలు పరిష్కారం అయ్యాలేదా అనేది చెప్పాలని ఎంపీటీసీ సభ్యులు ఆకేటి గోవిందరావు కుంచె మధులు పట్టుబట్టారు. దీనిపై స్పందించిన తహశీల్దార్ అంబేద్కర్ తాసిల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ సర్వేలు ఎవరు లేరని ప్రభుత్వం నియమించిన సర్వేయర్లే పనిచేస్తున్నారని సిఎస్‌డిటి నాలుగు మండలాలకు ఒక్కరే కావడం వలన పని ఇబ్బంది వస్తుందని తన టూర్ డైరీ అందజేస్తానని చెప్పడంతో సభ్యులు శాంతించారు. సమావేశానికి రాని అధికారులపై చర్యలు తీసుకోమని జిల్లా అధికారులకు లేఖ రాయమని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఎంపీటీసీ సభ్యులు ఆకేటి గోవిందరావు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ అధికారి ఉమా ప్రసాద్ ఈ ఏడాది వర్షాభావం సక్రమంగా లేకపోవడం వలన సకాలంలో పంటలు వేయలేకపోయారని, దానివల్ల పూర్తి స్థాయిలో నష్టం జరిగిందని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కు తెలియజేశామని చెప్పారు. గుడి చర్ల పిఎసిఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు మాట్లాడుతూ అందరికీ క్రాప్ ఇన్సూరెన్స్ వర్తించినట్లు కృషి చేయాలని జల జీవన్ మిషన్ రెండో విడత పనులు 41 వచ్చాయని వాటిని త్వరలో ప్రారంభిస్తామని జేఈ నాగభూషణం చెప్పడంతో ఎంపిటిసి కుంచె మధు పూర్తిస్థాయిలో పనులు అయితే చెప్పడం మంచిదని ప్రజలకు జవాబుదారుతనంగా ఉన్నాం మనం ఆలస్యమైతే చెప్పలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వేంపాడు పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగార్రాజు మాట్లాడుతూ మంచినీటి కొరత లేకుండా చూడాలని కోరారు. సభలో మండల పరిషత్ అధ్యక్షులు వీసం నానాజీ మాట్లాడుతూ గ్రామాల వారీగా సర్పంచ్ ఎంపీటీసీలకు కేటాయించిన నిధులు విషయంలో ఇబ్బందులు ఉంటాయని ఆ పనులు ఎవరు చేయాలో స్పష్టం చేయాలని పంచాయతీరాజ్ జేఈనీ నిలదీశారు. అనంతరం ఎండిఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శాఖల వారీగా చర్చ జరిగింది మండలానికి సంబంధించి పలు గ్రామాల సమస్యలపై చర్చించి పరిష్కారానికి తీర్మానం చేశారు. ఉపమాక సర్పంచ్ ప్రగడ వీరబాబు గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను మంచినీటి సమస్యను గ్రామకంఠం భూములు విషయమై సభ దృష్టికి తీసుకువచ్చారు. మండల పరిషత్ అధ్యక్షురాలు లేకుండా మత్స్య శాఖ జనరల్ బాడీ సమావేశం ఎలా నిర్వహించారని నానాజీ మత్స్యశాఖ అధికారులను సభలో నిలదీశారు. ఆమె లేకుండా సమావేశ మందిరం ఎవరు మీకు ఇచ్చారు ప్రశ్నించారు. దీనిపై తక్షణమే సమాధానం చెప్పాలని కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, మండల కోఆప్షన్ సభ్యులు లొడగల చంద్రబాబు, ఎంపీటీసీ సభ్యులు గంటా తిరుపతిరావు, మెరుగు నాగేశ్వరరావు, వీసం దేవి, సర్పంచులు రెడ్డి వరహాలు బాబు, కొలుకులూరు సురేష్ వర్మ, ఏడిద నూక రత్నం, పోతంశెట్టి రాజేష్, లతోపాటు ఎంఈఓ నరేష్, ఎస్సై శిరీష తోపాటు పలువురు శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రొటోకాల్ పాటించండి...


### దళిత మహిళ ఎంపీపీ అనే చులకన.... సభలో నిలదీసిన వైకాపా రాష్ట్ర నేత వీసం

నక్కపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం ఎంపీపీ అధ్యక్షతన సచివాలయాల వారీగా జరగాల్సింది పోయి ప్రోటో కాల్ పాటించకుండా ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని, దళిత మహిళ ఎంపీపీ అనే చులకనా మీకు అని పట్టణ మున్సిపల్ అడ్మిని స్ట్రేటివ్ రాష్ట్ర ప్రభుత్వం డైరెక్టర్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మీసం రామకృష్ణ సభలో నిలదీశారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ సమస్యను ఆయన లేవనెత్తారు. మండలంలోని గుడిచర్ల పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ ఎందుకు నియమించలేదని ఆ కమిటీలో ఎంపీపీ చైర్మన్ కదా ఎందుకు రెండు సంవత్సరాలు అవుతున్న పట్టించుకోలేదని ప్రశ్నించారు. నాడు నేడు ద్వారా 63 లక్షలు వస్తే ఆ నిధులు ఏ విధంగా ఖర్చు చేశారు. ఎంపీపీకి చెప్పాల్సిన అవసరం లేదా అని రామకృష్ణ వైద్య శాఖ అధికారులను నిలదీశారు. జగనన్న సురక్ష విషయంలో చాలా నిర్లక్ష్యంగా ఉన్నారని దీనిపై ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. తన ప్రోటోకాల్ ప్రకారం మండలంలోని 27 శాఖల అధికారులు ప్రభుత్వ కార్యక్రమాల్లో సమాచారం అందజేసి భాగస్వాములు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సభలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన అధికారులు జిల్లా వైద్యశాఖ అధికారులు దృష్టికి తీసుకెళ్లి సురక్ష విషయంలో కమిటీ నియామక విషయంలో వేగవంతంగా పూర్తి చేస్తామని బాధ్యులు ఉపమాక శ్రీనివాసరావు చెప్పారు. ప్రోటోకాల్ పాటించకపోతే చర్యలు తప్పు అని జగనన్న సురక్ష ఎంపీపీ అధ్యక్షతన జరగాలే తప్ప ప్రోటోకాల్ దాటితే తేల్చుకున్న దగ్గర తేల్చుకుంటామని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని వీసం చెప్పారు.

## ప్రొటోకాల్ వర్తింప చేద్దాం.... ఎవరి మీద మాకు ద్వేషం లేదు : ఎంపీపీ, వైస్ ఎంపీపీ

నక్కపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త



మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన శుక్రవారం ప్రారంభమైంది. సమావేశం ప్రారంభమైన సమయంలో రమణయ్యపేట సర్పంచ్ కర్రీ లక్ష్మికు బదులు తన భర్త ఉపసర్పంచ్ అయిన శ్రీను సభలో కూర్చుండడంతో గమనించిన ఎంపీపీ తను బయటికి ప్రోటోకాల్ ప్రకారం వెళ్లిపోవాలని చెప్పడంతో శ్రీను సభలో మన వైకాపా ప్రభుత్వంలో కూడా ఇదేనా అంటూ ప్రశ్నించారు. ఇక్కడ ఎవరి అనేది కాదు ప్రోటోకాల్ ప్రోటోకాలే అందరం పద్ధతులు పాటిద్దాం.. సభను సక్రమంగా నడుపుకుందామని ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ లతోపాటు ఎండిఓ శ్రీనివాసరావులు తెలిపారు. మాకు ఎవరి మీద ద్వేషం లేదని పద్ధతి ప్రకారం సభ నిర్వహించాలనుకున్నామే తప్ప మరొకటి కాదని నానాజీ చెప్పారు. అప్పటికి వినకపోవడంతో మండల కో-ఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావు కలుగజేసుకుని ప్రోటోకాల్ పాటిద్దాం అని, మన సభలో మనకెందుకు ఇబ్బంది అంటూ చెప్పడంతో శ్రీను బయటికి వెళ్లిపోయారు. అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామాలు వారిగా ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను గౌరవిద్దామని, ఏమాత్రం అగౌరపరచాలని ఆలోచన లేదని ఎంపీపీ ఎన్నికలు రత్నం చెప్పారు.

## పాడిరైతుల సంక్షేమమే జగనన్న పాలవెల్లువ లక్ష్యం

ఎస్.రాయవరం, అక్టోబర్ 13, ప్రభాతవార్త



పాడిరైతుల సంక్షేమమే జగనన్న పాలవెల్లువ లక్ష్యమని పిఏసిఎస్ అధ్యక్షుడు చేకూరి శ్రీరామ చంద్రరాజు అన్నారు. శుక్రవారం గ్రామ సచివాలయంలో జరిగిన జగనన్న పాలవెల్లువ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న పాల వెల్లువలో భాగంగా కొరుప్రోలు అమూల్ డెయిరీని రైతుభరోసా కేంద్రంలో ప్రారంభించామన్నారు. రైతుల ఆర్థికాభివృద్ధిలో అమూల్ డెయిరీ కీలకపాత్ర వహిస్తుందన్నారు. గ్రామంలోని పాడిరైతులందరిని కలసి డెయిరీ ద్వారా వచ్చే లాభాలను వివరించే బాధ్యత వాలంటీర్లు తీసుకోవాలన్నారు. మిగిలిన డెయిరీల కంటె అధిక ధర ఇవ్వడమే కాక ఇన్సూరెన్స్ మరియు పాడిపశువుల సంరక్షణకు ప్రభుత్వ పశువైద్యాధికారులు అందుబాటులో ఉంటారన్నారు. డ్వాక్రా గ్రూపు సభ్యులకు అడ్డురోడ్డులో డ్వాక్రా మాల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. మాల్ లో అత్యంత నాణ్యమైన సరుకులు బయట మార్కెట్ కంటె తక్కువకు లభ్యమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రి సూరివేణి, యంపిటిసి కె వెంకటలక్ష్మి, పశువైద్యాధికారి యమ్ అనూష, వెలుగు ఏపిఎమ్ శివప్రసాద్, కార్యదర్శి రామలక్ష్మి,డెయిరీ సూపర్ వైజర్ మణికంఠ, సిసి నాయ్డు, పాల సెంటర్ కార్యదర్శి పి నాగరత్నం, పాడిరైతులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## అమర్నాథ్‌ని కలిసిన విశాఖ ఉక్కు....

విశాఖపట్నం అక్టోబర్ 13, ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకాన్ని నిరోధించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కు విజ్ఞప్తి చేశారు. మిందిలోని మంత్రి అమర్నాథ్ క్యాంపు కార్యాలయంలో స్టీల్‌ప్లాంట్ నాయకులు ఆయనను కలిసి ఒక వినతిపత్రం అందజేశారు. అనంతరం పోరాట కమిటీ నాయకులు ఆదినారాయణ, అయోధ్యరామ్ తదితరులు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ వరం కాకుండా చూడాలని కోరారు. ఈ విషయమై ముఖ్యమంత్రితో సంప్రదించి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని వారు విజ్ఞప్తి చేవారు అలాగే విజయనగరం జిల్లా గర్భాం సారిపల్లిలోని మాంగనీస్ సారిపల్లిలోని మాంగనీస్ సాండ్‌మైన్స్‌ని స్టీల్ ప్లాంట్ కేటాయించాలని కోరారు. అలాగే కాలనీలకు అవసరమైన విశాఖ స్టీల్‌ని కొనుగోలు చేసే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తో మాట్లాడాలని వీరు మంత్రి అమర్నాథ్‌ను కోరారు. ఇందుకోసం ప్రభత్వం రెండు వేల కోట్ల రూపాయలను నాలుగు విడతల్లో స్టీల్ ప్లాంట్ కి చెల్లించే విధంగా చూడాలని పోరాట కమిటీ నాయకులు అమర్నాథుని కోరారు అలాగే ఈనెల 16వ తేదీన విశాఖ రానున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని విశాఖ ఉక్కుపరిరక్షణ పోరాట కమిటీ నాయకులు కలిసేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వీటిపై మంత్రి అమర్నాథ్ స్పందిస్తూ విశాఖ స్టీల్ ప్లాంట్ అంశాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సానుకూల ఫలితాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## ఉత్తరాంధ్ర మంత్రుల సామాజిక బస్సుయాత్ర

7వ పేజీ తరువాయి..

అన్నారు. ఉత్తరా ంధ్ర మంత్రుల సామాజిక బస్సు యాత్ర 26న ఇచ్ఛాపురం, 27 గజపతినగరం, 28 భీమిలి, 30న పాడేరు, 31న ఆముదాలవలస, నవంబర్ 1 పార్వతీపురం, నవంబర్ 2 మాడుగుల, నవంబర్ 3 నరసన్నపేట, నవంబర్ 4 ఎస్.కోట, నవంబర్ 6న గాజువాక, నవంబర్ 7న రాజాం, నవంబర్ 8 సాలూరు, నవంబర్ 9 అనకాపల్లిలో జరుగునని తెలిపారు. చివరి నాలుగు నెలలు టీడీపీకి... రానున్న ఎన్నికల్లో గెలిచే పార్టీ వైఎస్సార్ సీపీదేనని ఈ రోజు నుంచే జగన్మోహన్ రెడ్డి విశాఖ కేంద్రంగా పాలన చేయాలన్న కోరిక మాలో ఉందని, ఇక్కడ పుట్టి పెరిగిన మాకు సెంటిమెంట్ ఉంటుందని, విశాఖ కేంద్రంగా పాలనను ఉత్తరాంధ్ర ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాని, జగన్మోహన్ రెడ్డి వాస్తవాలే మాట్లాడారని, వ్యక్తి గత దూషణలు చేయలేదని, లోకేష్ అమిత్‌షాను కాదు అమితాబ్‌ను కలిసినా మాకు అభ్యంతరం లేదని చట్టప్రకారం చంద్రబాబుపై చర్యలు తీసుకున్నారని వ్యక్తిగతంగా కాదని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్‌నాథ్, సీదరి అప్పలరాజు, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, ధర్మాన కృష్ణదాస్, పార్టీ అధ్యక్షులు కోలా గురువులు, ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు, జెడ్పీ చైర్మెన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, పేడాడ రమణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## పురంధేశ్వరీ, పవన్ కళ్యాణ్‌లంతా ఎన్‌ఆర్‌ఏలే ....

7వ పేజీ తరువాయి..

చంద్రబాబు ఎప్పుడైనా ఈ రాష్ట్రంలో ఉన్నారా? ప్రతిపక్ష నాయకుడిగా ఈ రాష్ట్రంలో ఉండాల్సిన బాధ్యత ఆయనకు లేదా? మంత్రి ప్రశ్నించారు. పోనీ 2014 ఆయన సీఎంగా ఉన్నప్పుడు కూడా రాష్ట్రంలో లేరని 300 కోట్ల రూపాయలతో జూబ్లీహిల్స్‌లో లో నిర్మించిన ప్యాలెస్‌లోనే కాలం గడిపారన్నారు. రాష్ట్రానికి చెందినవారైతే కుప్పంలోనే అయినా ఆయన ఇల్లు కట్టుకునే వారు కదా? ని ఆయన అన్నారు. దీన్ని బట్టి ఆయన నాన్ రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ (ఎన్‌ఆర్‌ఏ) అని చెప్పడానికి ఇంకేం కావాలని మంత్రి ప్రశ్నించారు. నాలుగు సంవత్సరాల నుంచి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో నివాసం ఉన్నారా? చంద్రబాబుకు అవసరం వచ్చినపుడు ఏపీకి వస్తారని, ఆయనకు రాజకీయంగా ఉపయోగ పడేందుకు అప్పుడప్పుడు చుట్టపుగా ఏపీకి వచ్చి తిరిగి వెళ్లిపోతున్నారన్నారు. గాజువాక నుంచి పోటీ చేసినపుడు తాను గెలిచినా ఓడినా గాజువాక ప్రజలతో ఉంటానని చెప్పిన పవన్ కళ్యాణ్ ఓడిపోయాక ఎన్నిసార్లు గాజువాక వచ్చారని ఆయన ప్రశ్నించారు. పురంధేశ్వరీ ఈ ప్రాంతం నుంచి అనేకం రాజకీయ పదవులు అనుభవించి, ఈ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమం చేయకపోయినా, కనీసం ఇక్కడ ఉండడానికి కూడా ఇష్టపడటం లేదన్నారు. రామోజీరావుకు ఈ ప్రాంతంతో సంబంధాలు లేవు, రాధాకృష్ణకు ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తికాదు, వీరంతా ఒకప్పుడు సాధారణ జీవనం సాగించే వీరు కోట్లకు పడగలెత్తి ఏపీని దోచుకునేందుకు కుయుక్తులు పన్నుతున్నారన్నారు. అధికారాన్ని దోచుకుని, పంచుకోవడానికి వీరంతా రాజకీయ విన్యాసాలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. 2019 ఎన్నికల్లో విజయం సాధించినప్పటి నుంచి ఈ రాష్ట్ర ంలో 87శాతం కుటుంబాలకు మేలు చేసిందని సీఎం ప్రభుత్వమేనని అన్నారు. ఈ సోకాల్డ్ నాయకులు ప్రతిపక్ష నాయకులు అధికారంలో లేకపోతే భూమి బద్ధలై పోతుందన్నట్లు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. కానీ ప్రజలు వీరి లీలలను ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నారని, వాస్తవాలు తెలుసుకుంటున్నారని మంత్రి చెప్పారు. టీడీపీకి చెందిన గంటా శ్రీనివాసరావు, వయ్యాపుల కేశవ్ తదితరులు పెద్ద ఎత్తున భూదందాలకు పాల్పడితే అవి ఈ పచ్చ మీడియాకి కనిపించలేదా? అయితే ఇప్పుడు మాత్రం ఏపీలో ఏదో జరిగితోతోందంటూ విషప్రచారం చేస్తున్నారన్నారు. గీతంలో 40 ఎకరాలు కబ్జా జరిగితే ఆ విషయాన్ని మీడియాలో బాహ్య ప్రపంచానికి తెలియలేదని ఆయన అన్నారు. స్టేట్ గెస్టు హౌస్ కడుతుంటే కడుతుంటే, దానిపై అబాండాలు వేస్తున్నారని, సీఎం స్టేట్ గురించి ఆలోచిస్తుంటే, ప్రతిపక్షాలు రియల్‌ఎస్టేట్ గురించి ఆలోచిస్తున్నారని ఆయన ఆరోపించారు. వీరికి అధికారం ఇస్తే స్కాములు చేశారు తప్పా, అభివృద్ధి గురించి ఏమాత్రం ఆలోచించలేదని అన్నారు. చంద్రబాబుకి స్కిన్ ఎలర్జీ ఉందంటూ ఆయన కుటుంబసభ్యులు ఎక్కడలేని ఆందోళన చేస్తున్నారని, ఆయనకు మొట్టమొదటి నుంచి స్కిన్ ఎలర్జీ ఉందని మంత్రి చెప్పారు. చంద్రబాబుకు ప్రాణహాని ఉందని చేస్తున్న ప్రచారం నిజంకాదని అమర్నాథ్ స్పష్టంచేశారు. ఆ మాటకు వస్తే చంద్రబాబు కుటుంబ సభ్యులపై అనుమానం ఉందని ఆరోపించారు. అందువల్ల ఇంటి నుంచి చంద్రబాబుకుకి పంపించే ఆహారం ముందుగా లోకేష్ తిని ఆ తర్వాత చంద్రబాబుకి పంపిస్తే బాగుంటుందన్నారు. ఇదీ నావ్యక్తిగత అభిప్రాయమన్నారు. శారీరక రుగ్మతలతో ఉన్నవారు తప్పు చేయకుండా ఇంటో ఉంటేనే మంచిదని ఆయన సలహా ఇచ్చారు. చంద్రబాబుకు ఇంటి ఫుడ్ కంటే జైల్లో ఫుడ్ బాగుంటుందని ఆయన అన్నారు. జైల్లోకి వెళ్లే ముందు చంద్రబాబు 66 కేజీలు బరువు ఉంటే , ఇప్పుడు 67 కేజీలకు పెరిగారన్నారు.

## 2వ రోజు 10వ వార్డులో ....

విశాఖపట్నం అక్టోబర్ 13, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక జీవీఎంసీ 10వ వార్డు ఆదర్శనగర్ సాయిబాబా గుడి ముఖ ద్వారం నుంచి వైస్సు వైసీపీ ఇంఛార్జి మాజీ కార్పొరేటర్ జగుపల్లి అప్పలరాజు తో కలిసి విశాఖ ఎంపీ తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎం వి వి సత్యనారాయణ, 2వ రోజు శుక్రవారం పర్యటించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇప్ప టివరకు ప్రభుత్వ చేపట్టిన పథకాల ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈసందర్భంగా ఎంపీ ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ల లా ముందుకు సాగుతున్నారని ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. సంక్షేమ పథకాలు దిశగా ప్రతి ఒక్కరికి చేరాలని పాలనలో ఆనందంగా ఉన్నారని తెలిపారు. అదే విధంగా రానున్న ఎన్నికల్లో మరల ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసుకోవాలంటు ప్రతి ఒక్కరూ వైసీపీ పార్టీని గెలిపించే దిశగా అందరూ ఉండాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పద్మావతి కనకరాజు, ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ డైరెక్టర్ పద్మావతి వెంకటలక్ష్మి, ఏపీ టీఎస్ కార్పొరేషన్ డైరెక్టర్ కె ఆర్ పాత్రుడు, విశాఖ పార్లమెంట్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బొండా శ్రీనివాసరావు, నగర మహిళా అధ్యక్షురాలు కృపా జ్యోతి నగర కార్యదర్శి చొక్కర శేఖరరావు మూడు జిల్లాల ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు అల్లంపల్లి రాజబాబు, జోనల్ గురువులు సమంతి కనకమహాలక్ష్మి జయసుధ, మిల్లి వెంకటరమణ, చింతా శ్రీను, గంగుల ఆనంద్ ముద్దాడ కృష్ణ గౌరి రామకృష్ణ అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## అగనంపూడి టోల్ గేట్ విషయంలో ...

విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

అగనంపూడి టోల్ గేట్ అంశంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని దీనిపై అవసరమైతే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరితో కూడా మాట్లాడుతామని వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి చెప్పారు. విశాఖ నగరంలో ట్రాఫిక్ నియంత్రణ అంశంపై సీపీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నోవాటెల్ హోటల్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని దీనివలన ట్రాఫిక్ సమస్యలు కూడా పెరుగుతున్నాయని అన్నారు నగరంలో విపరీతంగా పెరిగిన ట్రాఫిక్, వాహనాలను అదే విధంగా ప్రజా రవాణా వాహనాలను క్రమబద్దీకరించేందుకు దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించాలని ఆయన అధికారులను సూచించారు విశాఖపట్నం భోగాపురం సిక్స్‌లైన్స్ రోడ్డు నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే నగరంపై కొంతవరకు ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుందని చెప్పారు. కాగా ఆనందపురం అనకాపల్లి రోడ్డు అందుబాటులోకి వచ్చినప్పటికీ విశాఖ నగరంలో ట్రాఫిక్ సమస్య తగ్గలేదని ఆయన అభిప్రాయపడ్డారు పీఎంపాలెం రోడ్డు పూర్తి అయితేనే నగరంపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుందని ఆయన చెప్పారు. విశాఖ నగరం మీదుగా వెళ్లే హైవే-16 మీద 12 పై ఓవర్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని ఇవి అందుబాటులోకి రావడానికి చాలాకాలం పడుతుంది. కాబట్టి నగరంలోని ప్రధాన కూడళ్ళ అభివృద్ధి గురుతున్నాయని అధికారులు వివరించారు ఆయా ప్రాంతాలలో వ్యాపారాలు చేసుకునే వారికి ప్రత్యామ్నాయ స్థలాలు చూపి కూడళ్లను అభివృద్ధి చేయాలని సూచించారు. అలాగే ఎన్ ఏడి హనుమంతువాక జంక్షన్ విస్తృత పరిచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సుబ్బారెడ్డి కోరారు. కాగా ఈ ఏడది విశాఖనగరంలో ప్రమాదాల సంఖ్య తగ్గిందని సుబ్బారెడ్డి చెప్పారు. ట్రక్ పార్కింగ్ తో పాటు బస్ పార్కింగ్ కూడా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ విశాఖపట్నం నగర శివారులో ఉండేదని ఇప్పుడు దాని చుట్టూ నగరం విస్తరిస్తుందని చెప్పారు అచ్యుతాపురంలో సుమారు 95వేల మంది స్టీల్ ప్లాంట్ లో లక్షమంది పోర్టులో 30వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని దీనివలన గుర్రు ప్పాలెంజంక్షన్ వాహనాల సంఖ్య పెరిగిపోయిందని ఆయన చెప్పారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి రింగ్ రోడ్డు నిర్మించే అవకాశాలను పరిశీలిస్తున్నామని తెలియజేశారు. ఆదేవిధంగా నరసింహనగర్ లో కొండ చేటిలి అక్కడ నుంచి హెల్త్‌సిటీలో ఉన్న బీఎస్సార్ బి ఆర్ టి ఎస్ కు లెస్పెన్ నిర్మించే అంశం కూడా పరిశీలనలో ఉందని ఆయన చెప్పారు. పీలా నగర్ సబ్బవరం రోడ్డు పూర్తి చేస్తేనే నగరంపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుందన్నారు. నగరంలో రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను నియంత్రించేందుకు రెవెన్యూ పోలీస్ అధికారులు సమావేశమై అమ్మ స్వల్పకాలిక ప్రణాళిక తయారు చేయాలని ఆయన కోరారు కొన్ని జంక్షన్‌లను మెరుగుపరచాలని మంత్రి కోరారు. రోడ్డు సేఫ్టీ విషయంలో అధికారులు తీసుకునే చర్యలకు ప్రభుత్వం సహకరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. నగరంలో ట్రాఫిక్ టెర్మినల్స్ ఏర్పాటు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున, అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిపటాన్‌శెట్టి నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్, జిల్లా ఎస్పీలు జీవీఎంసీ కమిషనర్ పలు శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రజాజీవనం మెరుగుపడింది...

విశాఖపట్నం అక్టోబర్ 13, ప్రభాతవార్త

ములగాడ-2 58వ వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య ఆధ్వర్యంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 400మంది లబ్దిదారులకు జగనన్న బ్రోచర్ ను అందజేసే వివిధ సమస్యలపై వనితలను ప్రజల నుంచి స్వీకరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలు జీవన ప్రమాణం మెరుగుపడిందని అన్నారు. వార్డుల్లో మౌలిక సదుపాయలు కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఈసందర్భంగా ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో రాష్ట్రంతో పాటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ని నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. మీరు ఓట్లు వేసి గెలిపించిన వ్యక్తి ఇంటిలో పడుకుంటే ఓట్లు వేయని నేను మీ సమస్యలు తెలుసుకోవడానికి మీ గడపకు వచ్చానని ప్రజలకు తెలియజేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని దానికి అనుగుణంగా నియోజకవర్గంలో అభివృద్ధి కి కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. వార్డులో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావచ్చు అని అన్నారు. ఈకార్యక్రమంలో 58వ వార్డు అధ్యక్షులు గులిగిందల కృష్ణారావు మండల క్లస్టర్ అధ్యక్షులు అంగా రాంప్రసాద్ జేసీఎస్ కన్వీనర్ పిల్లా కన్నబాబు సచివాలయం కన్వీనర్లు పిలక సూర్యప్రసాద్‌రెడ్డి పిట్ట అప్పలరెడ్డి సిరిపురం సత్యవతి స్థానిక మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చుక్క వరలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాసరాజు, సత్యనారాయణరెడ్డి, చిన్న సత్యనారాయణరెడ్డి, పిలకా వెంకటరమణ వేణుగోపాల్‌రెడ్డి, కోట సుబ్బలక్ష్మి, మహేష్ రెడ్డి, కృష్ణమూర్తి రామారావు, గిన్ని శ్రీను, అప్పలరెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి బర్రె సంతోష్, చిప్పల సంతోష్, కన్నబాబు రాంబాబు, సత్యానందం సాల్మన్‌రాజు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు గృహసారథులు, అభిమానులు కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ....

విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముఖ్య అతిథిగా కుసులువాడ బాందేవపురం అమనాం పంచాయితీ లలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఆశా వర్కర్లు ఏర్పాటు చేసిన వివిధ రకాలైన స్టాల్స్ లను వైద్య శిబిరాలను ముత్తంశెట్టి శ్రీనివాసరావు పర్యవేక్షించడం జరిగింది. ఈకార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం లోనే 3లక్షలు కు పైగా ఓట్లు కలిగిన అతిపెద్ద నియోజకవర్గం అయిన భీమిలి లో సంక్షేమం అభివృద్ధి క్రింద వేయి కోట్లు ఖర్చు చేయడం జరిగిందని పరిపాలనా రాజధానిగా విశాఖ వస్తున్న తరుణంలో అన్ని రకాల వనరులు ఉన్న భీమిలిలో ఉండి పాలన అందించడానికి భీమిలి ఎంపిక చేసుకోవడం సంతోషించ దగ్గ విషయం అని అన్నారు. అలాగే ఇదే ఆనందపురంలో గత ప్రభుత్వాలు వేములవలస లో పేదవారికి ఇళ్ళు ఇవ్వకపోగా కోర్టులో కేసు వేస్తే కోర్టులో జయించి పేదలు అందరికీ నా పాలనలో అందించడం జరిగింది. అని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పర్యటనలో గుర్తించి సమస్యలు పరిష్కారం చేయడం జరిగిందని అంచెలంచెలుగా భీమిలి అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని జగనన్న ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా పైసా లంచం లేకుండా వాలంటీర్లు ద్వారా పాలన అందిస్తూ నూతన పాలనకు శ్రీకారం చుట్టి పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం అనుసరించేలా పాలనకు శ్రీకారం చుట్టి పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం అనుసరించేలా పాలన చేసి పేదల మనస్సుల్లో ఉన్నారని పేదల కళ్ళల్లో ఆనందమే చూడటమే జగనన్న లక్ష్యం అని పేదలకు సేవలు అందించడంలో తండ్రి ఒక అడుగు వస్తే ఆయన కుమారుడైన జగనన్న పది అడుగులు వేసి రాజన్న రాజ్యం జగనన్నతోనే సాధ్యం అనేలా పాలన అందించారని నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని జగనన్న ఆరోగ్య సుకక్ష కార్యక్రమం ప్రతీ పేదవాడి మెరుగువైన ఆరోగ్య సంజీవిని కనుక ఉచిత వైద్యం అందించే దీనిని ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు ఆశా వర్కర్లు ప్రచారం చేసి వైద్య శిబిరంకి వచ్చేలా చేయాలని అన్నారు. అనంతరం శిబిరంలో పలు వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను వైద్య సిబ్బంది ని ఆశా వర్కర్లు ను ముత్తంశెట్టి చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు అధికారులు వైద్యలు వైద్య సిబ్బంది, మండలం వైసీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు, ఆశా వర్కర్లు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## పాపం... టిడ్కో లబ్ధిదారులు...

గోపాలపట్నం, అక్టోబరు 13, ప్రభాతవార్త

కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలన్నట్టు టిడ్కో లబ్ధిదారుల కష్టాలకు అంతే లేకుండా పోతుంది. లక్షలాది రూపాయలు చెల్లించి నెలల తరబడి నిరీక్షించాల్సి వస్తుంది. ఆచరణ అంతా అయిపోయింది ఇక గృహప్రవేశమే తరువాయి అన్న దశలో రకరకాల కారణాలు వారి ఆశల సౌధాలకు అడ్డుకట్టగా మారుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో పట్టణ పరిదిలోని పేదలకు ఆంధ్రప్రదేశ్ టౌన్‌షిప్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపిటిడ్కో) పథకం కింద గృహాలను మంజూరు చేసిన సంగతి విదితమె. గ్రౌండ్+3 ప్రాతిపదికన గృహాలను నిర్మించి కొంత లబ్ధిదారుల వాటాగా గుర్తించారు. అయితే ఎన్నికలు వచ్చి ప్రభుత్వం మారిన తరువాత వారిలో కొందరిని ప్రస్తుత ప్రభుత్వం అనర్హులుగా గుర్తించి జాబితా నుంచి తొలగించారు. మరి కొందరికి ఇళ్ళ స్థలాలు మంజూరు చేసి కేటాయింపులు కూడా చేసారు. కాగా మిగిలిన లబ్ధిదారుల నుంచి వారి వాటాగా ఒక్కొక్కరి వద్ద నుంచి 4.15 లక్షల రూపాయలు వంతున వసూలు చేసారు. దాదాపుగా లబ్ధిదారులలో అధిక శాతం మంది తమ వాటా సొమ్ము కోసం బ్యాంకుల మీద ఆధారపడ్డారు. ఇది కాక మిగిలినదంతా ప్రభుత్వమే సబ్సిడీ రూపంలో భరించి గృహనిర్మాణాలను దాదాపుగా పూర్తి చేసారు. అయితే ముగింపు దశకు చేరుకున్న కార్యాచరణ వివిద కారణాల వల్ల కొంత ఆలస్యమవుతుండడం ఇప్పుడు లబ్ధిదారులకు అసహనం కలిగిస్తుంది. ప్రక్రియ అంతా పూర్తయి రిజిస్ట్రేషన్‌ల దశకు వచ్చే సరికి నెలల తరబడి నిరీక్షించాల్సి వస్తుంది. ఆయా జివిఎంసి జోనల్ కార్యాలయాలలో సంబంధిత ఫైళ్ళు వివిద దశలలోని సంతకాల కోసం పడిగాపులు పడాల్సివస్తుందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గుత్త మొత్తంగా లబ్ధిదారుల జాబితా తయారయితేనే గాని సంబంధిత ఎపిడిఓ, జోనల్ కమీషనర్లు సంతకాలు చేయటం లేదన్న సమాచారం. ఇలా వందల సంఖ్యలో లబ్ధిదారుల జాబితా సిద్ధమయితేనె గాని వాటికి మోక్షం కలగటం లేదన్న విమర్శలు వినవస్తున్నాయి.

### లబ్ధి కోణంలో అలక్ష్యం....

కాగా లబ్ధిదారులే కదా ఎంత కాలమైనా వేచి వుంటారులే అన్న అధికారుల అలసత్వమె ఆలస్యానికి ప్రధాన కారణంగా కనబడుతుంది. ప్రభుత్వం సబ్సిడీ రూపంలో అందిస్తున్నప్పటికి లక్షలాది రూపాయలు లబ్ధిదారులు కూడా భరిస్తున్న విషయాన్ని అధికారులు అంతగా పరిగణలోకి తీసుకోవటం లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ఆయా అధికారులకు పని ఒత్తిడి కారణంగా ఫ్రీగా ఇచ్చే ఇళ్ళే కదా వాళ్ళే వేచి వుంటారన్న ఉదాసీనతతో వ్యవహరిస్తున్నట్టు సమాచారం.

### రిజిస్ట్రార్ కార్యాలయంలో మరింత ఆలస్యం...

ఇది ఇలా వుంటే ఉచితంగా చేయాల్సిన టిడ్కో ఇళ్ళ రిజిస్ట్రేషన్‌పై సంబంధిత అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నట్టు వినికిడి. ఎటువంటి అధికార, అనధికారిక రుసుములు రానటువంటి టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పక్కన పెట్టేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణంగా గృహాల రిజిస్ట్రేషన్‌లను ఏదైనా మంచి రోజు చేయించుకోవడం ఆనవాయితీ. అదే టిడ్కో గృహాల విషయానికి వస్తే అమావాస్య వంటి చెడ్డ రోజుల్లో పని కానిస్తుండడం గమనార్హం. ఫ్రీ అన్న కారణంతో పూర్తి అలక్ష్యం వహిస్తున్న అధికారులు లబ్ధిదారులు లక్షల్లో తమ వాటాగా చెల్లిస్తున్నారన్న విషయాన్ని గుర్తించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

### అప్పులపాలవుతున్న లబ్ధిదారులు...

టిడ్కో గృహాలు మంజూరయిన లబ్ధిదారులు తీవ్ర నిరీక్షణ కారణంగా అప్పుల అవస్థలతో సతమతమవుతున్నారు. ఒక పక్క తమ వాటాగా చెల్లించిన లక్షలాది రూపాయలకు వడ్డీలు కట్టలేక మరో పక్క వున్న ఇంటికి అద్దెలు చెల్లించుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా తమ కష్టాలకు వీలైనంత త్వరగా శుభం కార్డు పడేలా చూడాలని వేడుకుంటున్నారు.

### ప్రభుత్వ ప్రతిష్టపై....

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో లబ్ధిదారులకు వీలైనంత త్వరలో అన్ని ప్రక్రియలు పూర్తయి గృహాల అప్పగింత జరిగితే ప్రభుత్వ ప్రతిష్ట మరింత పెరుగుతుంది. రానున్న డిసెంబరులో గృహాలను అప్పగిస్తారని వినవస్తున్న నేపథ్యంలో జాప్యం చేయకుండా ఎప్పటికప్పుడు ప్రక్రియలు పూర్తయితే లబ్ధిదారుల కుటుంబాలు మరింత ఆనందిస్తాయన్నది నిర్వివాదాంశం.

## థీమ్ పార్కులను త్వరితగతిన పూర్తి చేయండి

విశాఖపట్నం అక్టోబర్ 13, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన పలు థీమ్ పార్కులను ల్యాండ స్కేప్ గార్డెన్ పార్కులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు శుక్రవారం ఆయన రెండవ జోన్ లో 6వ వార్డు నందు ఫిఫ్‌యార్డ్ లేఔట్ యోగ థీమ్ పార్కు బకన్నపాలెం లచ్చిరాజు లేఔట్ నందు స్పోర్ట్స్ థీమ్ పార్కు ఎంఎస్ఆర్ లేవుట్ ఉజ్వల్ నగర్ నందు ల్యాండ్ స్కేపింగ్ గార్డెన్ పార్కులను కార్యనిర్వాహక ఇంజనీర్ శాంసన్ రాజు రెండువ జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి డిడిహెచ్ దామోదర్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో ముందుగా కమిషనర్ మాట్లాడుతూ యోగ థీమ్ పార్క్ లో పెద్ద చెట్లతో ప్లాంటేషన్ చేయాలని దసరా నాటికి ఈ పార్కు చేసి అందంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఎస్ ఈ శాంసన్ రాజును ఆదేశించారు. అనంతరం లచ్చిరాజు లేవుట్ స్పోర్ట్స్ థీమ్ పార్కులో బాస్కెట్ బాల్ వాలీబాల్ కబాడీ క్రికెట్ నెట్ ప్రాక్టీస్ హాఫ్ బాస్కెట్ బాల్ మల్టీ ప్లే గ్రౌండ్స్ కోరు స్లు పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెస్సార్ లైఔట్ లో ఉజ్వల్ నగర్ నందు ల్యాండ స్కేపింగ్ గార్డెన్ పార్క్ ను అక్టోబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అనంతరం యోగ థీమ్ పార్కు ను వాల్ చంద్ నగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు స్పోర్ట్స్ థీమ్ పార్కును బక్కన్న పాలెం క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు పార్కులు సిద్ధమైన అనంతరం సొంతంగా పార్కుని పరిశుభ్రంగా కాలనీ వాసులు తీర్చిదిద్దుకున్నాట్లయితే పార్కులు సిద్ధమైన అనంతరం తప్పకుండా అప్పగిస్తామని కమిషనర్ ఆయా కాలనీ ప్రతినిధిలకు తెలిపారు. ఈకార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి ఎస్ ఈ శాంసన్ రాజు, డి డి హెచ్ ఎమ్ దామోదరరావు ఈఈ శాంతి రాజు, ఏసిపి శర్మ, అసిస్టెంట్ ఇంజనీర్లు సురేష్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిని ఇంటికి పంపడమే తమ లక్ష్యం...

7వ పేజీ తరువాయి..

కూడా ముందుకు రావడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని దించడానికి జాయింట్ యాక్షన్ కమిటి వేసి చర్యలు చేపడతామని లకవ్యాఖ్యలు చేసారు. బిజెపి కలిసి వస్తుందా , లేదా అనేది టైమ్ విల్ డిసైడ్ అన్నారు. బాబు అక్రమ అరెస్టు ప్రభావం తెలంగాణపై కూడా ఉంటుందన్నారు. ఏది ఏమైనా భవిష్యత్‌లో టిడిపి, జనసేన, సిపిఐలతో కలిసి పోరాటం చేస్తామని మాజీ మంత్రి గంటాశ్రీనివాసరావు పేర్కొన్నారు.

## వైభవంగా అయ్యప్ప ఉత్తర నక్షత్ర పూజ

జగదాంబ, అక్టోబర్ 13, ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ పూర్ణ ఉష్కల అయ్యప్పసేవ ట్రస్టు, అఖిల భారతీయ అయ ్యప్పధర్మ ప్రచారసభ ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం అయ్యప్ప స్వామి వారి ఉత్తర నక్షత్రం పూజ వైభవంగా జరిగింది. ఉదయం 6గంటలకు అయ్యప్పస్వామికి పంచామృత అభిషేకాన్ని చింతలపాలెంకు చెందిన వానపల్లి ప్రసాదరావు నిర్వహించారు. శంకరమఠంలో జరిగిన ఈ ప్రత్యేక పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారని గురుస్వామి డా.ఆదిమోహన్‌రెడ్డి తెలిపారు.

## ఎఎంసి నుంచి క్వాంటమ్ స్మాల్‌క్యాప్ ఫండ్

జగదాంబ, అక్టోబర్ 13, ప్రభాతవార్త

క్వాంటమ్ ఎఎంసి స్మాల్ క్యాప్‌ఫండ్‌తో న్యూఫండ్ ఆఫర్ ప్రారంభించినట్టు వెల్లడించింది. అది సబ్‌స్క్రిప్షన్‌కోసం ఈనెల 16వ తేదీన మూయబడుతుందన్నారు. ది స్మాల్-క్యాప్‌స్టాక్‌సలో ప్రదానంగా పెట్టుబడి పెట్టేఓపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీమ్, ఈనిని చిరాగ్ మెహతాఛీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ అభిలాసా సతాలే కలిసి నిర్వహిస్తారు. ఈ పథకం ఎస్‌అండ్ పిబిఎస్ ఈ 250 స్మాల్‌క్యాప్ బోటల్ రిటర్న్ ఇండెక్స్‌కి వ్యతిరేకంగా బెచర్‌మార్క్ చేయబడుతుంది. సామల్‌క్యాప్ స్టాక్సలో పెట్టుబడి పెట్టడం ద్వారా మూలధన ప్రశంసలు పొందడం ఈ పథకం యొక్క పెట్టుబడి లక్ష్యం. ఈ పథకంలో ప్రత్యక్ష, సాధారణ ప్రణాలిక ఉంటుంది.

## మహాకామేశ్వరి పీఠంలో శ్రీదేవి శరన్నవరాత్రులు

జగదాంబ, అక్టోబర్ 13, ప్రభాతవార్త:

పెదుర్తిరాంపరం శ్రీపురంలో వేంచేసిఉన్న శ్రీమహాకామేశ్వరి పీఠం ప్రాంగణంలో మహర్షియద్దనపూడి అయ్యన్నపంతులు వారి దివ్య ఆశీస్సులతో ఈనెల 15వ తేదీ నుండి 25వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటవరకు శ్రీదేవి శర్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర వ్రహిస్తున్నట్టు పీఠం ఉత్తర పీఠాధిపతి మహామహ శక్తిదేవి తెలిపారు. ఈ సందర్భంగా గోపూజ, కనకధార మహాయజ్ఞము, చండీయాగము, నాగశాంతిమహాయజ్ఞము, కాలసర్పదోష నివారణ, బాలోపాసన, సుహాసిని అర్చన, శ్రీదేవి నవవర్ణార్చన, పుష్పార్చన, శమీపూజ, మహిలలచే సామూహిక కుంకుమార్చనలు జరుగుతాయన్నారు. బుధవారం ఉదయం 10 గంటలకులోక కళ్యాణార్థం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి వారి కళ్యాణమహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. పైన పేర్కొన్న కార్యక్రమాల్లో పాల్గొనదలచిన వారు సెల్‌నెంబర్ 9885196274, సంప్రదించాలని పీఠం ప్రతినిధి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ తెలిపారు.

## కొత్త బెస్పోక్ రిఫ్రిజరేటర్‌లు ఏ కిచెన్‌కైనా సొగసునిస్తుంది

జగదాంబ, అక్టోబర్ 13, ప్రభాతవార్త

ఆధునిక భారతీయ వినియోగదారుల అవసరాలను తీర్చడానికి రూపొందించిన తమ బెస్‌పోక్ డబుల్ డోర్ రిఫ్రిజరేటర్ శ్రేణిని శుక్రవారం ప్రారంభించినట్టు భారతదేశంలో నంబర్‌వన్ రిఫ్రిజరేటర్ బ్రాండ్ సాంసంగ్ ప్రకటించింది. అందమైన రంగు ఎంపికల శ్రేణితో, కొత్త బెస్పోక్ రిఫ్రిజరేటర్‌లు ఏదైనా కిచెన్‌కైనా పట్టణ సొగసుదనం , వ్యక్తిగతతను అందిస్తాయి. బెస్పోక్ ప్రమియం కొట్టా స్టీల్ బెస్పోక్ గ్లాస్ వేరియంట్‌లలో అందుబాటులో ఉన్న ఒసంగ్ వారి సరికొత్త బెస్పోక్ డబుల్‌డోర్ రిఫ్రిజిరేటర్ శ్రేణి వ్యక్తిగతీకరించిన అందాన్ని ఆధునిక రిఫ్రిజరేషన్‌తో సజావుగా కలుపుతుంది. రోజువారీ జీవితాన్ని శ్రమరహితంగా ,స్టయిలిష్‌గా చేస్తుంది. బెస్పోక్ ప్రీమియం కొట్టావేరియెంట్ మీ కిచెన్‌కు పురాతన అందం, స్నేహపూర్వకమైన ఊపాన్ని స్తుంది.

## వైసిపి అడ్రస్ గల్లంతు ఖాయం : శ్రీభరత్



జగదాంబ, అక్టోబర్ 13, ప్రభాతవార్త:

త్వరలో రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో వైసిపి అడ్రస్ గల్లంతు ఖాయమని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జి ఎం. శ్రీభరత్ అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఉక్రవారం ర్లమెంట్ నియోజకవర్గం కమిటి ఆధ్వర్యంలో జరిగిన నిరసన దీక్షలో పాలొ గ్గన్న ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబుస్కిన్ ఎలర్జీతో భాధపడుతున్నారని అన్నారు. 34 రోజులపాటు ఎన్ని ఇబ్బందులు వచ్చినా సరే దృఢమైన విశ్వాసంతోనే ఉన్నారన్నారు. మేము వెళ్ళినప్పుడు కూఆ ఏ విధమైన సమస్యలకోసం చెప్పేవారుకాదని చెప్పుకొచ్చారు. రాజమండ్రిలో టిడిపి మేనిఫెస్టో విడుదల చేయడంతో ప్రజల్లో టిడిపి చొచ్చుకుపోయిందని, ఎప్పిన ప్రకారం మరోసారి దసరాకు అనేక అంశాలు ప్రస్తావించినట్టయితే జరగబోయే ఎన్నికల్లో అధికార వైసిపి అడ్రస్ గల్లంతవుతుందని జోష్యం చెప్పారు. చంద్రబాబును అక్రమ కేసులు పెట్టి అరెస్టుచేసారన్నారు. చంద్రబాబుకోసం దేశమంతా నిరసన దీక్షలతో మారుమ్రోగుతోందని, అదే సంయంలో ప్రతి ఇంటికి టిడిపి ప్రభుత్వం చేసే మేలు తెలియచేసే భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కోర్టుల మీద తమకు నమ్మకం ఉందని త్వరలోనే న్యాయం జరుగుతున్న శ్వాసాన్ని వ్యక్తం సారు. జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడుపలా శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబు ఆరోగ్యం కోసం ఆవేదన చెందారు. అరాచక పాలన చేస్తున్న కక్ష సాధింపులో భాగంగాజైల్లో ఇబ్బందులకు గురిచేస్తున్నార న్నారు. చంద్రబాబుకు ఏమి జరిగినా అది వైసిపి ప్రభుత్వం జగన్మోహనరెడ్డిదేనన్నారు. తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు కడిని ముత్యంలా బయటికి వస్తారన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాతరా ష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిందని ఆవేదనను వ్యక్తం చేసారు. టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి లోకేష అమిత్‌షాల భేటి గురించి వైసిపి మంత్రులు అధికార ప్రతినిధులు ఇష్టానుసారం మాట్లాడడం సమంజసం కాదన్నారు. శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు, జివిఎంసి ఫ్లోర్‌లీడర్ పీలా శ్రీనివాసరావు, ఉపాధ్యాక్షులు వాండ్రాసి అప్పలరాజు, వి.చంద్రశేఖర్, పైలాముత్యాలనాయుడుపివి రమణ, డా.విల్లూరిచక్రవర్తి , ఈతలపాక సుజాతబొడ్డేపల్లి లిత, నక్కకనకరాజు, అబ్దుల్ చిన్నరెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ బరువుతో జన్మించిన శిశువు ప్రాణాలు కాపాడిన మెడికవర్ వైద్యులు

జగదాంబ, అక్టోబర్ 13, ప్రభాతవార్త



విశాఖపట్నంకు చెందిన స్రవంతి ముందస్తు ప్రసవంతో శిశువు జన్మించింది. ఈ శిశువు భారతదే శంలోని అతి తక్కువ బరువున్న (460గ్రాముల) శిశువులలో ఒక్కరు వరియు భారతదేశంలోని తి పిన్న వయస్కులలో ఒక్కరు , (26 వారాలలో నెలలు నిండకుండా జన్మించిన) తదుపరి చికిత్స కోసం మెడికవర్ హాస్పిటల్‌లో డాక్టర్ సాయిసునీల్ కిషోర్ ఛీఫ్ కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్ , డాక్టర్ గీతావందన గైనకాలజిస్ట్‌ని సంప్రదించామని దంపతులకు వారు మార్గనిర్ధేశం చేసారన్నారు. అనంతరం సాయికిషోర్ మాట్లాడుతూ 460 గ్రాముల అతి తక్కువ బరువుతో జన్మించిన శిశువుకి మనుగడ చాలా తక్కువగా ఉన్నాయి. శిశువుకు 30 రోజులపాటు ఇన్వాసివ్ వెంటిలేషన్, మరో 40రోజులపాటు నాన్ ఇన్వెసివ్ వెంటిలేషన్‌లో ఉంచామని, 180 రోజుల ఆసుపరతిబస తర్వాత సాధారణ దృష్టి, సాధారణ మెదడుపనితీరుతో శిశువు 2.6 కిలోల బరువుతో ఆరోగ్యకరమైన స్థితిలో దిశ్చార్జ్ చేయబడిందన్నారు. సెంటర్ హెడ్ శ్యామల మాట్లాడుతూ నియోనటాలజిస్టులు, డాక్టర్లు సాయిసునీల్‌కిషోర్, విజయ్, మైనిక, జగదీష్‌ల బృందం, అనుభవజ్ఞులైన నర్సింగ్ బృందం , అత్యాధునిక సాంకేతికత సదుపాయాతో రౌండ్‌ది క్లాక్ కృషివల్ల మేము ఇటువంటి శిశువులను ఒదరనో కాపాడగలుగుతునానమన్నారు. శిశువు తల్లిదండ్రులు మాట్డాఉతూ డాక్టర్ సాయిసునీల్‌కిషోర్‌సేవలు , హాస్పిటల్ సిబ్బంది సేవలను ఎన్నడూ మరచిపోలేమని వారికికృతజ్ఞుతలు తెలిపారు.

## సిపిఎం బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలివెళ్లాలి.. సిపిఎం మండల కార్యదర్శి చిన్నబాబు



వి.ఆర్.పురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా, 15న ఆదివారం రంపచోడవరంలో జరిగే సిపిఎం బహిరంగ సభకు ముంపు గ్రామాల నుండి ప్రజలు పెద్దసంఖ్యలో తరలి వెళ్లాలని, సిపిఎం మండల కార్యదర్శి సాయం చిన్నబాబు పిలుపు నిచ్చారు. శుక్రవారం మండలంలోని పెద్దమట్టపల్లి గ్రామంలో కారం సత్తిబాబు అధ్యక్షతన బహిరంగ సభ సన్నాహక సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న చిన్నబాబు, రంపచోడవరంలో జరిగే పార్టీ బహిరంగ సభకు పార్టీ బాధ్యులు పెద్ద సంఖ్యలో ప్రజలను పార్టీలకు అతీతంగా తరలించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో స్థానిక సర్పంచ్ వెట్టి లక్ష్మి, సిపిఎం మండల నాయకులు వద్దాది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్‌పోర్ట్‌ల జారీకి జనన ధృవీకరణ పత్రం తప్పనిసరి

మాధవధార, అక్టోబర్ 13, ప్రభాతవార్త

దరఖాస్తుదారుల కోసం తక్షణమే అమలులోకి వచ్చేలా భారత ప్రభుత్వం నిర్ణయించిందని భారతీయ పౌరులందరి దృష్టికి తీసుకురావడానికి ఇది ఉద్దేశించబడిందని అక్టోబరు 2023న లేదా ఆ తర్వాత జన్మించిన వారు, పాస్‌పోర్ట్‌ల జారీకి (జనన మరణాల నమోదు చట్టం, 1969 సవరణకు అనుగుణంగా, సెక్షన్ 13 ప్రకారం, పుట్టిన తేదీ, పుట్టిన ప్రదేశానికి సంబంధించిన రుజువుగా జనన ధృవీకరణ పత్రాన్ని సమర్పించడం తప్పనిసరని ఆర్‌బిడి (సవరణ) చట్టం, 2023 1 అక్టోబర్ 2023న లేదా ఆ తర్వాత జన్మించిన దరఖాస్తుదారుల కోసం పాస్‌పోర్ట్ సంబంధిత సేవల కోసం దరఖాస్తు చేస్తున్నప్పుడు, డాక్యుమెంట్ కొరతతో రీషెడ్యూల్ చేయడం వల్ల కలిగే అసౌకర్యాన్ని నివారించడానికి పౌరులు పైన పేర్కొన్న ఆవశ్యకతను గమనించాలని సూచించారు.

## కంచరపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవి కిషోర్‌కు అభినందనలు

మాధవధార, అక్టోబర్ 13, ప్రభాతవార్త



కంచరపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవి కిషోర్ విధులు నిర్వహిస్తూ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అవడంతో ఫిర్యాదు దారులతో, పలు కేసుల్లో అంకితభావంతో పని చేయడంతో సిఐవిజే సాయి అభినందనలు తెలిపారు. అనంతరం సిబ్బంది పూలమాలతో సత్కరించి అభినందన తెలిపారు. ఈ కార్యక్రమం సిబ్బందితోపాటు ఎస్ఐలు సతీష్, హెచ్సిలు పివిఎల్ నరసింహ, సోనియా, సాగరా తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పంటను పండించిన వారికి కేసులు నమోదు



పెదబయలు, అక్టోబర్ 13, ప్రభాతవార్త

పెదబయలు మండలం కుంతుర్ల కిముడుపల్లి వాసభంగి పంచాయితీలో గంజాయి పంట ఉన్న ప్రాంతాల్లో విస్తృతంగా డ్రోన్ కెమెరాల సహాయంతో గుర్తించడమైనది గంజాయి పంటను పండించిన వారికి కేసులు నమోదు చేసి వారిపై జైలుకు పంపిస్తామన్నారు. పెదబయలు పోలీస్ ఇన్‌స్పెక్టర్ పి.మనోజ్ కుమార్ స్టేషన్ సిబంది తదితరులు పాల్గొన్నారు.

## నాతవరం పోలీస్‌స్టేషన్‌లో పూర్తి స్థాయి ఎస్సైను నియమించాలి

### నర్సీపట్నం ఏఎస్పీకి వినతిపత్రం అందజేసిన జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త



నర్సీపట్నం నియోజకవర్గం నాతవరం మండలంలో గల పోలీస్ స్టేషన్‌లో పూర్తి స్థాయి ఎస్సైను నియమించి శాంతి భద్రతలను కాపాడాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రాజాన వీరసూర్యచంద్ర కోరారు. శుక్రవారం నర్సీపట్నం ఏఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గత మూడు నెలల నుండి నాతవరం మండలంలో గల పోలీస్ స్టేషన్‌లో ఎస్సై లేరన్నారు. దీంతో ప్రజల ఫిర్యాదులకు పరిష్కారం కరువైందన్నారు. అలాగే మండలంలో విపరీతమైన దొంగతనాలు, అల్లర్లు, భూతగాదాలు, మందుబాబులు చేసే అల్లర్లు, మిస్సింగ్ కేసులు ఇలా ఎన్నో ఆరాచకాలతో పాటు పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే మండల కేంద్రమైన నాతవరం పోలీస్ స్టేషన్లో ఒక ఎస్సై పోస్టును కూడా నియమించుకోలేని స్థితిలో ఉన్నారని, దీనిపై ఎమ్మెల్యే బాధ్యత లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా నాతవరం పోలీస్ స్టేషన్‌లో పూర్తి స్థాయి ఎస్సైని నియమించి శాంతిభద్రతలు కాపాడాలని కోరారు. ఇదే విషయమై జిల్లా ఎస్పీ మురళీకృష్ణకు కూడా వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, మండల యూత్ అధ్యక్షులు బైన మురళీ, గొలుగొండ మండల అధ్యక్షులు దొరబాబు నాయకులు వాసం వెంకటేష్, నాతవరం మండల నాయకులు వేగిశెట్టి శ్రీను, మాకిరెడ్డి వెంకటరమణ, రాజాన లోపకుమార్ పాల్గొన్నారు.

## మురుగునీటి కాలువల పూడికతీత

నర్సీపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ అబీద్ సెంటర్లో గల మురుగు నీటి కాలువ పూడికపోయి వర్షం పడితే రోడ్డు మీదకు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీని పై స్పందించిన మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ రవిబాబుతో మాట్లాడి శుక్రవారం పూడికతీత పనులు చేపట్టారు. శానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ ఎఇ దగ్గరుండి శానిటరీ సిబ్బంది, ఫైర్ సిబ్బంది సహాయంతో పూడికతీతలు తీయించారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యుత్ చార్జీలు తగ్గించాలని వామపక్షాలు ధర్నా




నర్సీపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు దప దపాలుగా పెంచుతూ స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై దోపిడీ అని కట్టాలని శుక్రవారం నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదురుగా వామపక్షాల జాతీయ సమితి పిలుపుమేరకు ధర్నా నిర్వహించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, మాక్ రెడ్డి రామునాయుడు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు. మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. ఎన్నికల ముందు ఈ దేశంలో రాష్ట్రంలో పెరిగిన అత్యవసర ధరలు, గ్యాస్, పెట్రోల్, విద్యుత్ చార్జీలు సామాన్యులు, పేదవారిపై పెరుగుతున్న అధిక భారాలను తగ్గిస్తామని మాయమాటలు చెప్పే గద్దెక్కిన ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ దేశ రాష్ట్ర ప్రజల పైన మీకు జాలి దయ ఉంటే పెరుగుతున్న విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల పైన మోసాల దోపిడీని ఉపసంహరించుకోవాలని, వినియోగదారులపై విధిస్తున్న సర్దుబాటు ట్రూ ఆఫ్ చార్జీలు, ప్రభుత్వ విద్యుత్ సంస్థలను ప్రైవేట్ కరణ ఆలోచన విధానం విరమించుకోవాలని లేని పక్షాన ప్రజలు మేధావులు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారని ప్రజా వ్యతిరేక విధానాలపై వామపక్షాలుగా ఉద్యమిస్తాం హెచ్చరించారు. సిపిఐ, సిపిఎం వామపక్ష నాయకులు జి. గురుబాబు, సాపిరెడ్డి నారాయణమూర్తి, ఎల్.వి. రమణ, ఈరెల్లి చిరంజీవి, జి.రాధాకృష్ణ, శివలంక కొండలరావు, మేకా భాస్కరరావు, నల్లబెల్లి శ్రీరామమూర్తి భూషణం, శ్రీరంగ రాంబాబు పాల్గొన్నారు.

## బాలుర, బాలికల క్రికెట్ డిస్ట్రిక్ట్ సెలక్షన్స్

చోడవరం, అక్టోబర్ 13, ప్రభాతవార్త



త్రినేత్ర క్రికెట్ అకాడమీ నుండి అండర్ 17 బాలుర, బాలికల క్రికెట్ డిస్ట్రిక్ట్ సెలక్షన్స్ అనకాపల్లిలో జరిగాయి. ఇందులో చోడవరం వాళ్ళు నందిని (బ్యాటింగ్) కె.ప్రమోద్ (బ్యాటింగ్), లోహిత్ ఆక్షయ్ (బౌలింగ్) జిల్లా అండర్ 17 క్రికెట్ క్రీడా సాధికార సంస్థ నిర్వహించిన క్రీడాకారుల ఎంపిక పోటీల్లో (క్రికెట్) ఎంపిక అయినదని తెలిపారు. ప్రోత్సహించిన కొన్నాడ శ్రీను, స్పోర్ట్స్ డైరెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఇది ఆనందకరమైన విషయమని త్రినేత్ర క్రికెట్ అకాడమీ కోచ్ త్రినేత్ర తెలిపారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష.. సద్వినియోగం చేసుకోవాలి

గొలుగొండ, అక్టోబర్ 13, ప్రభాతవార్త

మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా గ్రామాల్లోనే వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తుందని ఎంపీపీ గజ్జల మణికుమారి, జడ్పీటీసీ సుర్ల వెంకటగిరి బాబు అన్నారు. చోద్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పాల్గొని ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులో ఉచితంగా అన్ని రకాల వైద్య సేవలు అందిస్తుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. హరి ప్రవీణ్, గాయత్రి ఆధ్వర్యంలో మరికొంతమంది ప్రత్యేక వైద్య నిపుణులు ద్వారా ఈ మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఇప్పటికే పంచాయతీ గ్రామాల్లో ఆరోగ్యశాఖ సిబ్బంది సర్వే నిర్వహించి వారు కేటాయించిన టోకెన్ ద్వారా ఈ శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందజేశారు. అలాగే మెరుగైన వైద్య సేవలు కావలసిన వారికి అందుకు అనువైన వైద్య పరీక్షలు వైద్యం అందించే ఆసుపత్రులను సూచించారు. గొలుగొండ మండలం చోద్యం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను 104 జిల్లా మేనేజర్ కె రమణ అచ్యుత్ రావు, 104 ఆపరేషన్స్ ఎక్సిక్యూటీవ్ కె వేంకట అప్పారావులు సందర్శించారు. అత్యుత్‌రావు మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ విధానంకు మరిన్ని సేవలను జోడించి స్పెషలిస్ట్ డాక్టర్లుతో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని పేదలందరికీ తమ స్వంత ఊర్లలోనే అందిస్తున్నారు. లబ్ధిదారుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అదనపు 104 సిబ్బందిని కేటాయిస్తున్నామని చెప్పారు. మండల పార్టీ అధ్యక్షుడు చిక్కల సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు సుజాత, వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోతల సత్యనారాయణ, ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు, పీఓపీఆర్డీ రఘురాం, సచివాలయ కార్యదర్శి టివి రమణ సిబ్బంది, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం అవగాహన : డా.కుప్పిలి సురేష్ బాబు



పీఎం పాలెం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

శరీర ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా సరిగ్గా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నట్లు. శరీరానికి జబ్బులు వచ్చినట్లే మనసుకు కూడా కొన్ని జబ్బులు వస్తాయి. వీటిని సకాలంలో గుర్తించి చికిత్స పొందడం ముఖ్యం. సమాజంలో మానసిక వ్యాధుల పట్ల సరియైన అవగాహన లేదు కనుక మానసిక స్థితిపై అవగాహన పెంచడానికి, దాని ప్రాముఖ్యతను వివరించడానికి ప్రతి సంవత్సరము అక్టోబర్ నెలలో ప్రపంచ మానసిక సమస్యల వారోత్సవాలు జరుపుతారు. చెప్పుకోలేని మనోవేదంతో ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది కృంగిపోతున్నారు. జీవితంలో పరిష్కారం కానీ ఎన్ని సమస్యలున్న మానసికంగా దృఢంగా ఉంటే వాటిని అధిగమించవచ్చును. ఈ ఏడాది నినాదం ఏమనగా మానసిక ఆరోగ్యము సార్వత్రిక మానవ హక్కు ఈ మానసిక సమస్యలకు వయోభేదం గాని లింగ బేధం గాని లేదు యువతలో కూడా ఎక్కువగా వస్తున్నట్టు అంచనా. మానసిక వ్యాధుల లక్షణాలు ఏమనగా జ్ఞాపకశక్తిలో మార్పులు, ప్రవర్తనలో మార్పులు, ఆకలి ఎక్కువగా గాని తక్కువ గాని ఉండడం, నిద్ర కూడా ఎక్కువగా గానీ తక్కువగానే ఉండడం, నీరసం నిస్సత్తుగా దేని మీద ఆసక్తి లేకపోవడం, భ్రాంతులకు గురి అవ్వడం వలన కనిపించని వాటిని కనిపిస్తున్నాయని వినిపించని మాటలను వినిపిస్తున్నాయని అని అనడం, ఒంటరిగా ఉండడం తనలో తనే మాట్లాడుకోవడం నవ్వడం, ఏడవడం అప్పుడప్పుడు ఎక్కువగా మాట్లాడటం లేదా మౌనంగా ఉండడం, ఆకారణంగా కోప్పడడం, తగాదాలు పెట్టుకోవడం, పొగ ,మద్యము మాదకద్రవ్యాలు వంటి దుర అలవాట్లకు బానిస అవ్వడం, దేని మీద ఏకాగ్రత లేకపోవడం, అదే పనిగా మనసులో అనేక ఆలోచనలు రావడం, కారణాలు ఏమనగా నేటికీ గ్రామాలలో ఈ మానసిక సమస్యలపై అనేక అనుమానాలు, అపోహలు మూఢనమ్మకాలు ఉన్నాయి. పెళ్లి కాకపోవడం, ఉద్యోగం లేకపోవడం, మానసిక సమస్యలను త్వరగా గుర్తించలేకపోవడం ,మానసిక సమస్యలతో బాధపడుతున్న అని నలుగురికి తెలిస్తే చిన్న చూపు చూస్తారని అపోహ. ఊహించినంత మార్కులు గాని ర్యాంక్ రాలేదని పిల్లలు ఆత్మహత్య ప్రయత్నాలు, నిరాశ నిస్పృహలకు గురిఅవ్వడం, మరికొందరు ఉన్మాదులుగా మారడం, సామాజిక మాధ్యమాలకు పూర్తిగా అలవాటు పడడం, ప్రస్తుత సమాజంలో ఉరుకుల పరుగుల జీవితములో గడిపి ప్రశాంతత లేకపోవడం, కష్ట సమయంలో కుంగిపోకుండా ఉంటే మెదడు సరిగ్గా పనిచేసి కెమికల్స్, హార్మోన్స్ విడుదలయి మెదడుకు తగినంత ప్రశాంతత ఏర్పడుతుంది, బాల్య అనుభవాలు, కుటుంబ వాతావరణము, అసమానతలు, మొదలగునవి. మానసిక సమస్యలను ఒక లోపంగా గాని ఒక శాపంగా గాని ఎంత మాత్రం పరిగణించ కూడదు. నివారణ ఏమనగా మానసిక ప్రశాంతతకు యోగా చేయడము, కుటుంబము మిత్రులతో, బంధువులతో మంచి సంబంధాలు కలిగి ఉండడం, ఒత్తిడి, నిరాశ నిస్పృహలకు దూరంగా ఉండడం, ఇష్టమైన హాబీలు జిమ్, సంగీతం వినడం వంటివి చేయాలి. మద్యం పొగ, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి. మన సమస్యలను మన యోగక్షేమాల గురించి ఆలోచించే సన్నిహితులతో పంచుకోవాలి, యెగా వ్యాయామం వంటివి చేయాలి. కుటుంబంలో ఎవరికైనా మానసిక సమస్యలు ఉంటే జన్యుపరంగా వచ్చే అవకాశం ఉంటుంది. చికిత్స ఏమనగా ఈ మానసిక సమస్యలను ప్రారంభంలోనే గుర్తించి మానసిక వైద్యున్ని సంప్రదించాలి, ప్రశాంత జీవితం గడుపుతూ నిరాశ నిష్పృహాలకు దూరంగా ఉండాలి. యోగ వ్యాయామము చేయాలి. అవసరమైతే కొన్ని రకాల రక్త పరీక్షలు చేయాలి. మానసిక వైద్యుని వద్ద కౌన్సిలింగ్ తీసుకోవాలి. మందులు కరెంటు చికిత్స మానసిక వైద్యున్ని పర్యవేక్షణలో జరుగుతుంది. దీని కోసం ప్రభుత్వము, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టి కృషితో నివారించవచ్చును. పై విధంగా మానసిక సమస్యలపై ది పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్ బాబు పూర్తి అవగాహనను ఏర్పరిచారు.

## జి.మాడుగుల స్పందనకు విశేష స్పందన

### రికార్డ్ స్థాయిలో 305 విజ్ఞప్తులు -ప్రజా సమస్యల పరిష్కార వేదికగా మండల స్థాయి స్పందన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్


పాడేరు,అక్టోబర్13, ప్రభాతవార్త



శుక్రవారం జి.మాడుగుల మండల కేంద్రంలో నిర్వహించి జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజలు తమ సమస్యలను విన్నపాల రూపంలో తగు పరిష్కారం కోసం కలెక్టర్ కు సమర్పించారు. రికార్డు స్థాయిలో 305 విన్నపాలు సమర్పించటం విశేషం. కలెక్టర్ ఆదేశాల మేరకు సంయుక్త కలెక్టర్‌తో సహా జిల్లా అధికారులందరూ మండల స్థాయి స్పందనకు హాజరు కావటంతో ప్రజలు పెద్ద ఎత్తున సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. అందులో అధిక శాతం పంచాయతి రాజ్, రహదారులు భవనాలు, గృహ నిర్మాణ, ఆర్.డబ్ల్యుఎస్ శాఖలకు చెందిన దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువగా మెరుగైన సేవలు అందించటానికి, వారి సమస్యలు అత్యంత దగ్గరగా పరిశీలించటానికి మండల స్థాయి జగనన్నకు చెబుదాం స్పందన వేదికగా ఉందని చెప్పారు. సమస్యల పరిశ్కారానికి జిల్లా యంత్రాంగం వచ్చినందున సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే నమ్మకంతో ప్రజలు విజ్ఞాపనలు సమర్పించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి సమస్యను పరిశ్కరించే దిశగా జిల్లా యంత్రాంగం కృషి చేయాలని, ప్రతి సమస్యపై ఒక విచారణ అధికారిని నియమించి సకాలంలో పరిష్కారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో జేసి జే.శివ శ్రీనివాసు, తహసిల్దార్ కే. అప్పల స్వామి, ఎంపిడిఓ ఆర్. లోహిత్ జయసాగర్, ఎంపిపి కే. పద్మ, జెడ్పిటిసి డా.వెంకట లక్ష్మి, జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జి.మాడుగుల స్పందనలో అందిన కొన్ని ముఖ్య సమస్యలు ఈ విధంగా ఉన్నాయి. అన్నవరం గ్రామానికి చెందిన కొండ్రపు స్వామి నాయుడు చాలా కాలము నుండి అదే గ్రామములో ఉంటున్నప్పటికీ అతనికి రైస్ కార్డ్, పెన్షన్ రావడం లేదని తన వయసు 61సం.లు ఐనప్పటికీ పెన్సన్ లేనందున పెన్షన్ మంజూరు కోరుతూ అర్జీ సమర్పించినారు. పెదలోచలి గ్రామానికి చెందిన మద్దిలి చిన్నకుమారి తమకు ఇల్లు మంజూరు చేయుటకై అర్జీ సమర్పించినారు. జి. మాడుగుల పంచాయితీ మూలగరువు గ్రామస్థులు తమ గ్రామానికి ఆనుకొని బిటి రోడ్డు ఉన్నప్పటికీ కేవలం 400 మీటర్ల దూరంలో ఉన్న తమ గ్రామానికి రోడ్డు లేనందున వర్షాకాలంలో ఇబ్బందికి గురి అగుచున్నందున 400 మీటర్ల సీసీ రోడ్డు మంజూరు చేయవలసినదిగా ఆ గ్రామప్రజలు అర్జీ సమర్పించినారు. బొయితలి సర్పంచ్, గ్రామస్థులు పంచాయతిలో గ్రామాలకు రోడ్లు మంజూరైనప్పటికీ పెదగరువు నుండి రాపల్లి వరకు 1.5కిలోమీటర్ రోడ్డు గ్రాంటు రానందున గ్రాంటు మంజూరు చేయవలసినదిగా విజ్ఞప్తి. కొరాపల్లి పంచాయితీ, పెద్దజాగేరు గ్రామస్థులు తమ గ్రామంలో 45 కుటుంబాలు ఉన్నాయని తమకు అత్యవసరమైన వైద్యసేవలకు సరైన రహదారి లేనందున కల్వర్టు, బ్రిడ్జి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. లువ్వాసింగి పంచాయితికి చెందిన ఎంపిటిసి గబ్బడి సన్యాసి దొర 250 కుటుంబాలు ఉన్న ఐదు గ్రామాలకు రహదారి సౌకర్యం లేన0దున, ఆసుపత్రి అవసరాలకు డోలీలో 25 కిలోమీటర్లు కాలినడకన వెళ్తున్నామని, ఐదు గ్రామాలకు జిఎస్‌బి రోడ్డు మంజూరు చేయాలని అదే విధంగా అలగం బ్రిడ్జి పూర్తయినందున బ్రిడ్జి కు ఇరువైపులా 150 మీటర్లు సీసీ రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గెమ్మలి సర్పంచ్ మోదేపురం నుండి రెల్లపుట్టు వరకు గ్రావెల్ రోడ్డు వేసినప్పటికీ అటవీ శాఖ వారు ఆపివేశారని, అటవీ శాఖ వారి నుండి అనుమతి ఇప్పిం చవలసినదిగా విజ్ఞప్తి చేశారు. జి.మాడుగుల మండలం బొయితలి సర్పంచ్ గంగి మాలన్న ఆ మండలం నుండి మడత కొండవరకు ఆరు కిలోమీటర్ల మట్టి రోడ్డు వర్షాలకు కొట్టుకుపోయినందున, ప్రజలకు రవాణాకు ఇబ్బంది కల్గుతుందని, శాశ్వత పరిష్కారం చూపాలని, తోకగరువులో 2 కిలోమీటర్లు, జాములవీది 2.5 కిలోమీటర్లు వరకు రోడ్డు సదుపాయం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించినారు. జి.మాడుగుల మండలం, జి.మాడుగుల పంచాయితీ, సాడేకు గ్రామానికి చెందిన గబ్బాడి సావిత్రి ప్రభుత్వము వారు ఇచ్చే వికలాంగుల పెన్షన్‌తో తమ ఇద్దరు పిల్లల కుటుంబ పోషణకు ఇబ్బందిగా ఉన్నందున, ఇంటర్మీడియట్ చదువుకున్న తనకు ఆఫీసు సబార్డినేట్ పోస్టు కోరుతూ అర్జీ సమర్పించి నారు. జి.మాడుగుల మండలం, జి.మాడుగుల పంచాయితీకు చెందిన నేరేడువలస గ్రామస్థులు తమ గ్రామంలో 85 కుటుంబాలు నివశిస్తున్నాయని, సుమారు 230 గ్రామ జనాభా ఉన్నారని, తమ గ్రామంలో రోడ్డు సదుపాయం, విద్యుత్ స్థంభాలు, త్రాగునీరు, కాలువలు అంగన్వాడి బిల్డింగ్, నాడు నేడు కింద స్కూల్ అభివృద్ధి గ్రామాన్ని అభివృద్ధి చేయవలసినదిగా విజ్ఞప్తిచేశారు. అరకువేలి మండలం, ఇరగాయి పంచాయితీ, బొణికిమెట్ట గ్రామస్థులు తమ గ్రామంలో 9 కుటుంబాలు, 36 మంది జనాభా ఉండగా తమ గ్రామానికి విద్యుత్ సదుపాయం లేక చాల ఇబ్బందికి గురి అగుచున్నారని ఫిర్యాదు చేయగా విద్యుత్ శాఖ వారు తమ గ్రామంలో విద్యుత్ స్తంభాలు మంజూరు అయ్యాయని చెబుతున్నారు. కాంట్రాక్టరు వస్తారని మాటలతో నమ్మించేస్తున్నారు కాని ఇంతవరకు ఎటువంటి విద్యుత్ స్తంభాలు మా గ్రామములో వేయలేదని అర్జీ సమర్పించినారు.

## గిరిజన మహిళలు పారిశ్రామిక వేత్తలుగా మార్చడమే లక్ష్యం : ఐటిడిఏ పీఓ వి.అభిషేక్

పాడేరు, అక్టోబర్13, ప్రభాతవార్త



గిరిజన మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మార్చడమే వన్ ధన్ వికాస కేంద్రాల లక్ష్యమని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ అన్నారు. ట్రైబల్ కో - ఆపరేటివ్ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ట్రైఫెడ్) అందిస్తున్న సహకారాన్ని గిరిజన మహిళలు సద్వినియోగం చేసుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని సూచించారు. స్థానిక కాఫీ హౌస్‌లో ఐటిడిఏ, వెలుగు, ట్రైఫెడ్ సంయుక్తంగా విడివికేల ఉత్పత్తులపై శుక్రవారం ఏర్పాటు చేసిన ట్రైబల్ ఆర్టిజాన్ ఎంప్యానెల్మెంట్ మేళాకు పిఓ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని సూచించారు. విడివికెల ఆధ్వర్యంలో అదనపు విలువలను జోడించిన గిరిజన ఉత్పత్తులను ఇతర రాష్ట్రాలలో విక్రయిం చాలని చెప్పారు. ఏజెన్సీలో సాగు చేస్తున్న ఆర్గానిక్ కాఫీ ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు పొందింద న్నారు. జి 20 సదస్సులో జి 20 దేశాల ప్రతినిదులకు భారత ప్రధాని అరకు కాఫీని బహుమతులుగా అందించారని చెప్పారు. గిరిజన ఉత్పత్తులు రాష్ట్రాలు దాటి వెళ్లాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఆర్థికంగా అభివృద్ధి చేందాలని చెప్పారు. ట్రైఫెడ్ ఆర్.ఎం.ఎస్ శ్రీని వాసన్ మాట్లాడుతూ గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తామన్నారు. విశాఖపట్నంలో రెండు విడివికె మార్టులు ఉన్నాయని, మరొక మార్టును విశాఖ బీచ్లో ఏర్పాట చేస్తామన్నారు. అనంతరం విడివికెలు ఉత్పత్తులపై ఏర్పాటు చేసిన స్టాల్సును పరిశీలించారు. చీపుళ్ల తయారీ, పసుపు, తెల్లరాజ్మా, ఎర్ర రాజ్మా, చీపుళ్లు, అల్లం పౌడర్, కాఫీ పౌడర్, శీకాయ పౌడర్, పాలపిండి, కొర్రలు, జీడిపప్పు, చిరుధాన్యాల బిస్కెట్లు తయారీలను ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి వి.మురళి, కాఫీ బోర్డు డిడి రమేష్, జిసిసిడి ఎం సింహాచలం, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సి.హెచ్ దేవి, వెలుగు సిబ్బంది, విడివికెల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సంపూర్ణ అరోగ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### వైద్య శిబిరానికి వచ్చే పేషెంట్లకు ఆహారం పంపిణీ : ఐటిడిఏ పీఓ వి.అభిషేక్



పాడేరు అక్టోబర్13, ప్రభాతవార్త

ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభు టత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తోందని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ అన్నారు. స్థానిక పాత పాడేరు గ్రామ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షా వైద్య శిబిరాని0్ని ఆయన పరిశీలించారు. వైద్య శిబిరం వద్ద ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ కౌంటర్లు, మందుల పంపిణీ, స్క్రీనింగ్ పరీక్షలు, రక్త పరీక్షలు, విభాగాలను, పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ స్టాల్సు పరిశీలించారు. రోగులతో మాట్లాడి జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమంలో అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు ఆహార పంపిణీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ అందరికి సంపూర్ణ ఆరోగ్యం ఉండాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న వైద్య శిబిరాలను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. వైద్యాధికారులు ఇచ్చిన మందులు సక్రమంగా వినియోగించాలని చెప్పారు. కొంత మంది రోగులతో మాట్లాడుతూ మద్యం వ్యసనానికి దూరంగా ఉండాలన్నారు. మం దులు ఎలా ఉపయోగిం టచాలో అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. కంటి వైద్య పరీక్షలు, సాధారణ వైద్య సేవలు, స్త్రీలకు వైద్య సేవలు, బి.పి., షుగర్ పరీక్షలు, హెమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్షా వైద్య శిబిరంలో సుమారు 350 మందికి వైద్య సేవలు అందించారు. డిఆర్‌డిఏ పిడి వి.మురళి, డా.గోపాల క్రిష్ణ, డా.ఎం.శివ రామకృష్ణ, డా.జాఫర్ హుస్సేన్, డా.కాటంరాజు, వైద్య సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయబాబు పాదయాత్ర

యలమంచిలి, అక్టోబర్ 13, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు ఆదేశాలతో నియోజవర్గం ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పిలుపుతో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయబాబు పాదయాత్ర 5వ రోజు శ్రీ పొలిమేరమ్మ గుడి దగ్గర నుంచి ఉదయం 9.30గం.కు యలమంచిలి పట్టణంలో గల కొత్తపేట శివాలయం, అయ్యప్ప స్వామి గుడి, సాయిబాబా గుడి, సంతోషిమాత గుడి, కామాక్షమ్మ గుడి, ఆంజనేయ స్వామి గుడి, శివుని పార్వతి దేవి విగ్రహాలు, ఆంజనేయ స్వామి గుడి శ్రీకృష్ణుడు గుడి, త్రిమూర్తులు గుడి, దేవాలయంలో పాదయాత్రగా వెళ్లి దర్శించుకుని చంద్రబాబు త్వరగా విడుదల కావాలని ఆ దేవుడి దయతో చంద్రబాబు మంచి జరగాలని కోరుకుంటూ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ కార్యదర్శి నాగేశ్వరావు యలమంచిలి పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, రైతు అధ్యక్షులు కొఠారి సాంబ, సెక్రటరీ ఆడారి రమణబాబు, మాజీ జెడ్పిటిసి రాజాన నారాయణమ్మ, క్లస్టర్ ఇంచార్జ్ ఆడారి ఆదిమూర్తి, బోద్ధపు శ్రీను, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, మాజీ కౌన్సిలర్స్ పిల్ల గంగాధర్, పండూరి శ్రీను, బి.నాగేశ్వరరావు, కరణం రవి, ఓమ్మి దేవుడు, గుర్రాల రాము, మజ్జి రాంబాబు, సాగర్ హుస్సేన్, ఊడి రామకృష్ణ, యడ్ల నారాయణరావు, ఎస్ నూకరాజు, దాడిశెట్టిపైడియ్య, కరణం వెంకటేష్, భీశెట్టి చిన్నారావు, పిల్ల ఆది బాబు, కిలాడి చిన్నబ్బాయి, లాలం రామకృష్ణ, ఆర్ శ్రీను, తప్పెట్ల శ్రీను, కొల్లి త్రినాథ్ రాజాన గోవిందు, బంగారు దేవుడు, జనసేన నాయకులు లాలం సోమ నాయుడు, అనపర్తి రాజు, పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ యలమంచిలి మండలశాఖ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక



యలమంచిలి, అక్టోబర్ 13,ప్రభాతవార్త

యలమంచిలి స్థానిక కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏపీటీఎఫ్ యలమంచిలి మండల శాఖ అధ్యక్షులు బొడ్డేటి సత్యనారాయణ అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నిక నిర్వహించబడింది ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి వై.శ్రీనివాసరావు వ్యవహరించడం జరిగింది. నూతన కార్యవర్గ కమిటీ వివరాలు గౌరవ అధ్యక్షులు బీశెట్టిలక్ష్మణరావు అధ్యక్షులు బొడ్డేడ సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి మల్లిపాటి సత్యనారాయణ ఉపాధ్యక్షులు కర్రి కోదండ రామలక్ష్మి నేతి సత్యనారాయణ ఉప కార్యదర్శులు పిల్లా అప్పారావు వి.సుజాత జిల్లా కౌన్సిలర్స్ ఏ.చంద్రశేఖర్ సత్యారావు కె.వీరభద్రరావు, పి.వరలక్ష్మి, ఎం.పాపారావు, ట్రెజరర్ జి.సర్వేశ్వరరావు పై సభ్యులను కార్యవర్గ సభ్య కమిటీగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యంపై వైసీపీ ప్రభుత్వం స్పందించకపోతే సహించేది లేదు

### టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్ను దొర

అరకులోయ, అక్టోబర్ 13, ప్రభాతవార్త



చంద్రబాబు నాయుడు ఆరోగ్యంపై వైసీపీ ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే సహించేది లేదని తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్ను దొర అన్నారు. శుక్రవారం పెదలబుడు మేజర్ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం తగదన్నారు. తమ నాయకుడు చంద్రబాబు ఆరోగ్యం రోజు రోజుకీ క్షీణిస్తుందని, ఆయన ఆరోగ్య విషయంలో తగిన జాగ్ర త్తలు తీసుకోకపోతే సహించేది లేదని అన్నారు. వైసీపీ ప్రభుత్వం రాక్షస పాలనను కొనసాగి స్తుందని, ప్రజలంతా దీనిని గమనిస్తున్నారని చెప్పారు. 2024లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఓటుతో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని చెప్పారు. తమ నాయకుడు చంద్రబాబు కడిగిన ముత్యంలా బయట కు వస్తారని అన్నారు. ప్రస్తుత పరిణామాలను రాష్ట్ర ప్రజలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలంతా గమనిస్తు న్నారన్నారు. వచ్చేది టిడిపి ప్రభుత్వమని, ఎవరైతే ప్రస్తుతం ఇబ్బంది పెడుతున్నారు. వారికి తప్పనిసరి గా భవిష్యత్తులో సమాధానం చెబుతామని చెప్పారు. వచ్చే ఎన్నికలలో టిడిపిని ప్రజలు గెలిపించాలని కోరారు. పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టలి దాసు బాబు, మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ భూర్జ లక్ష్మి, పార్టీ అధికార ప్రతినిధి కొర్రా నీరజ లక్ష్మి కుమారి, నాయకులు కుమార్, జగన్, సమర్థి లైచోన్, బట్నాయక్ రాము, నాగరాజు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు విడుదల అయ్యేంతవరకు టిడిపి పోరాటం ఆగదు

### మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



అరకులోయ, అక్టోబర్ 13, ప్రభాతవార్త

అరకు నియోజకవర్గం, అరకులోయ మండలం సుంకరమెట్ట పంచాయతీ పరిధిలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని, చంద్రబాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అంటూ తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మండల టీడీపీ నాయకులతో కలసి ఇంటి ఇంటికి వెళ్ళి బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, అరకులోయ నియోజక వర్గ ఇంచార్జీ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా 14సం.ల సుదీర్ఘ అనుభవం కలిగిన నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయడం చాలా దుర్మార్గమన్నారు. 40 ఏళ్ళు జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పిన చంద్రబాబుని, పైశాచిక ఆనందం కోసం జగన్ అరెస్ట్ చేయించారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన జగన్‌ను ప్రజలు తరిమి తరిమి కొడతారని, చంద్రబాబు నాయుడుని ఎన్ని ఇబ్బందులు పెట్టి పైశాచిక ఆనందం పొందినా అది తాత్కాలికమని అన్నారు. వైసిపి పెట్టిన కేసులకు టిడిపి నాయకులు, కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదని, చంద్రబాబు నాయుడు విడుదల అయ్యే వరకు మా పోరాటాలు ఆగవని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. మాజీ మంత్రి శ్రావణ్ కుమార్‌తో పాటు స్టేట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శెట్టి బాబురావు, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న క్లస్టర్ ఇంచార్జీలు సాయిరాం, రమేష్, యూనిట్ ఇంచార్జీలు కళావతి, అప్పలరాజు, ద్రౌపతి, శెట్టి రాజు, తెలుగు యువత సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ శాంతి రాజు, అజయ్ తదితులున్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష.. సద్వినియోగం చేసుకోవాలి

గొలుగొండ, అక్టోబర్ 13, ప్రభాతవార్త



మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా గ్రామాల్లోనే వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తుందని ఎంపీపీ గజ్జల మణికుమారి, జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు అన్నారు. చోద్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పాల్గొని ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులో ఉచితంగా అన్ని రకాల వైద్య సేవలు అందిస్తుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. హరి ప్రవీణ్, గాయత్రి ఆధ్వర్యంలో మరికొంతమంది ప్రత్యేక వైద్య నిపుణులు ద్వారా ఈ మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఇప్పటికే పంచాయతీ గ్రామాల్లో ఆరోగ్యశాఖ సిబ్బంది సర్వే నిర్వహించి వారు కేటాయించిన టోకెన్ ద్వారా ఈ శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందజేశారు. అలాగే మెరుగైన వైద్య సేవలు కావలసిన వారికి అందుకు అనువైన వైద్య పరీక్షలు వైద్యం అందించే ఆసుపత్రులను సూచించారు. గొలుగొండ మండలం చోద్యం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను 104 జిల్లా మేనేజర్ కె రమణ అచ్యుత్ రావు, 104 ఆపరేషన్స్ ఎక్సిక్యూటీవ్ కె వేంకట అప్పారావులు సందర్శించారు. ఈ సందర్భంగా అత్చుత్‌రావు మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ విధానంకు మరిన్ని సేవలను జోడించి స్పెషలిస్ట్ డాక్టర్లుతో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని పేదలందరికీ తమ స్వంత ఊర్లలోనే అందిస్తున్నారు. లబ్ధిదారుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అదనపు 104 సిబ్బందిని కేటాయిస్తున్నా మని చెప్పారు. నర్సీపట్నం డివిజన్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ కె.వేటంకట అప్పారావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా సిబ్బంది వారి కేటాయించిన విధులను సమయపాలన పాటిస్తూ సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. డిఈఓలకు స్పాట్ ఓపిపై దృష్టి పెట్టాలన్నారు.

## విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి



గరివిడి, అక్టోబర్ 13 ప్రభాతవార్త

రోబో రూపకల్పనలో అన్ని విభాగాల విద్యార్థుల పాత్ర అవసరం ఉంటుందని స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ అన్నారు. రోబో తయారీకి సంబంధించి విశాఖపట్నం ఇన్నోవేషన్ సంస్థ సీఈవో ఎం.ప్రవీణ్‌కుమార్ పర్యవేక్షణలో మూడురోజులు పాటు జరిగిన సెమినార్ శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జాషువా మాట్లాడుతూ మెకానికల్ విద్యార్థులతో పాటు ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్, కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల తోడ్పాటు అవసరం ఉందని ఆయన అన్నారు. కాగా రోబో తయారీకి మైక్రో కంట్రోలర్ చిప్స్ సర్వో మోటార్స్, ఆడినో యూనో బోర్డ్స్ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ప్రధానంగా విద్యార్థుల విజ్ఞాన పరిజ్ఞానం వెలికి తీసేందుకు వర్క్‌షాపులు దోహదకారిగా నిలుస్తాయన్నారు. సెమినార్‌లో విద్యార్థులు పలు ఆవిష్కరణలకు ఉత్సుకత చూపాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్, విభాగాధిపతులు ఎం.ఉమామహేశ్వర రావు, జి.ఉమమహేశ్వరరావు తదితర విభాగాధిపతులు పాల్గొని పలు అంశాలను వివరించారు.

## జాతీయ స్థాయిలో అమలవుతున్న పథకాలకు అధికారులు సహకరించాలి :కలెక్టర్

విజయనగరం అర్బన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త



జాతీయస్థాయిలో అమలవుతున్న పథకాలను సక్రమంగా ప్రజలకు చేరువయ్యేలా అధికారులు సహకరించాలని ఎం.పి బెల్లాన చంద్రశేఖర్ పేర్కొన్నారు. డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంటు కోఆర్డినేషన్ అండ్ మానటరింగ్ కమిటీ సమావేశం శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎం.పి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సంసద్ ఆదర్శ గ్రామ యోజన పథకం కింద అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలపై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మితో కలిసి సమీక్షించారు. ఉపాధిహామీ పథకం అమలులో జాతీయ స్థాయిలో జిల్లాలో ముందంజలో ఉండటం పట్ల అభినందిస్తూ అలాగే కొనసాగించాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని, పనులు వేగంగా జరిగేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను సూచించారు. జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కొళాయి కార్యక్రమం శతశాతం పూర్తి చేయాలన్నారు. సంసద్ ఆదర్శ గ్రామయోజన పథకం కింద జిల్లాలో ఐదు మండలాల్లో ఐదు గ్రామాలను ఎంపిక చయడం జరిగిందని ఈ గ్రామాల్లో చేపడుతున్న కార్యక్రమాలపై అధికారులను ఎం.పి ప్రశ్నించారు. ఇకపై ప్రతివారం సమీక్ష చేస్తానని కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. అందుకోసం సిపిఓ ఒక పార్మట్ తయారు చేసి వెంటనే సర్కులర్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్, జిల్లాపరిషత్ సీఈఓ రాజ్‌కుమార్, జిల్లా అధికారులు, సర్పంచ్‌లు ఎంపిపిలు పాల్గొన్నారు.

## అందరికీ వైద్యం అందుబాటులో

గరుగుబిల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో అందరికీ అందుబాటులో వైద్యంతో పాటు ఆరోగ్యం ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు అన్నారు. మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమను సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాలను పరిశీలించి వైద్య సహాయం నిమిత్తం వచ్చే పలువురిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అనంతరం జడ్పీచైర్మన్ బాపూజీ నాయుడు మాట్లాడుతూ ప్రజారోగ్యం పరిరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తలపెట్టారన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని పేదవారికి నాణ్యమైన వైద్యం ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. వైద్య సహాయం నిమిత్తం వచ్చే వారికి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు తద్వారా నాణ్యమైన మందులు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. జగనన్న ఆరోగ్య రక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వైద్య శిబిరంలో వైద్యాధికారులు డాక్టర్ పి.ఎ.ప్రియాంక దితరులు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అదికారిణి జి.పైడితల్లి, సర్పంచ్ ఆవాల సింహాచలం, వైఎస్సార్ నాయకులు అవాల రామకృష్ణ, ఆవాల కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## దౌర్భగ్య ముఖ్యమంత్రి పాలనలో ఉన్నాం

### జనసేన నేత గురాన అయ్యలు ధ్వజం



విజయనగరం అర్బన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త

విజయనగరం రాష్ట్రంలో ప్రజల మధ్యకు రాలేని దౌర్భగ్య ముఖ్యమంత్రి పాలనలో మనమంతా ఉన్నామని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరాచక, దుర్మార్గపు పాలన సాగుతోందని విమర్శించారు. ఆ భద్రతా భావంతో సీఎం జగన్, మంత్రులు నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ సరైన పద్దతి కాదని హెచ్చరించారు. పవన్ కల్యాన్ నామస్మరణ వైసిపికి తారకమంత్రంలా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక స్థాయి దిగజార్జుకుని వ్యక్తిగత విమర్శలకు పాల్పడటం సిగ్గు చేటన్నారు. పవన్‌కల్యాణ్‌పై జగన్ వ్యాఖ్యలు ఆయన అసహనానికి నిదర్శనమన్నారు. జగన్‌పై ఆయన కుటుంబంపై వ్యక్తిగత విమర్శలు చేస్తే తట్టుకోగలరా? అని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో బాబాయ్ హత్యను కూడా రాజకీయ లబ్ధికి వాడకున్నారని ప్రాణ భయంతోనే తల్లి, చెల్లి రాష్ట్రాన్ని వదిలిపోయారన్నారు. పవన్‌క్యాణ్ పెళ్ళిళ్ల వల్లనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేకపోయారా? అని జగన్‌ని ప్రశ్నించారు. పవన్‌ను దత్తపుత్రుడు అంటే జన సైనికులు చెప్పులు తీసి కొడతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏర్పాటు చేసిన జర్నలిస్టులు ప్రశ్నలకు సమాధానం చెప్పలేని పిరికి మనిషి జగన్మోహన్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. జగన్ సభల్లో కూడా మీడియాపై ఆంక్షలు విధించడం అమానుషమన్నారు.

## యాజమాన్యం పద్దతిలో ప్రకృతి వ్యవసాయసాగుతో లాభాలు



గుర్ల, అక్టోబర్ 13 ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయ సాగులో ఏటిఎం విధానం సాగు పద్దతిలో కూరగాయలు పంటలు వేయడం వల్ల అధిక లాభాలు వస్తుంటాయని ప్రకృతి వ్యవసాయ ఉత్తరకోస్తా రీజనల్ అధికారి ప్రకాష్‌రావు అన్నారు. శుక్రవారం జమ్ముపేట గ్రామంలో లండ దుర్గారావు పొలంలో కూరగాయలు పంటలతో ఏటీఎం మోడల్ విధానంలో ప్రకృతి వ్యవసాయ సాగు పద్దతులు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటీఎం మోడల్‌లో ఒక బెడ్ వెడల్పు నాలుగు అడుగులు మధ్యలో ఒక అడుగు కాలువ ఏర్పాటు చేసుకుని బెడ్‌పై దుంపజాతి, ముల్లంగి బీట్‌రూట్, క్యారెట్, కాయగూరలు, వంగ, టమాట, మిరప, చిక్కుడు,గోరుచిక్కుడు, అలసందలు, బెండ ఆకుకూరలు, బహువార్షిక జొన్న, సజ్జ తదితర పండ్లు జాతులు కొలతల ప్రకారం వేసుకోవాలన్నారు. ఈ విధానంలో 365 రోజులు ప్రకృతి వ్యవసాయ పద్దతులు ఆచరించడం వల్ల నిరంతరం కూరగాయలు దిగుబడులు ఆశించిన స్థాయిలో వస్తాయని తెలిపారు. అంతే కాకుండా 365 రోజులు కప్పి ఉంచడం ద్వారా పౌష్టికాహారంతో పాటు మంచి నేలలు కూడా తయారై చీడపీడల బెడద తక్కువగా ఉంటాయన్నారు. పద్దతిలో వేయడం వల్ల తక్కువ ప్రదేశంలో ఎక్కువ ఆదాయం ఎక్కువ రకాల పంటలు పండించుకోవచ్చని రైతులకు వివరించారు. వ్యవసాయాధికారి తిరుపతిరావు మాట్లాడుతూ ఇప్పటికే కొంతమంది రైతులు ఎటిఎం పద్దతిలో కూరగయాలు పంటలు వేయడం జరిగిందని, ఆశించిన లాభాలు రావడం జరుగుతుందని అన్నారు. పంటలు మార్పిడి విధానం ఎప్పటికప్పుడు చేస్తే ఇంకా దిగుబడులు వస్తాయని, రైతులు నష్టపోకుండా ఉంటారని సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాస్టర్ ట్రైనర్ సత్యనారాయణ, సూర్యకుమారి, గాయత్రి, రాజేశ్వరి, సంతోషి, రామలక్ష్మి, కృష్ణ, దుర్గ, రైతులు పాల్గొన్నారు.

## అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం

### రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన



నెల్లిమర్ల, అక్టోబరు 13 ప్రభాతవార్త

అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యమని , ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పారసాం గ్రామంలో స్వచ్ఛ ఉదయ్ సేవా వికాస్ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ శివగణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రేగాన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కనీస విద్య అవసరమని అన్నారు. ప్రతి ఇల్లాలు చదువుకుని తమ బిడ్డల బాగోగులను, భవిష్యత్తును మార్చుకోవాలని అన్నారు. మండలంలోని పారసాం గ్రామంతో పాటు సీతారామునిపేట, గుర్ల మండలం పెనుబర్తి, గుర్ల మండలం గరికివలస, గరివిడి బిసి కాలనీలను దత్తత తీసుకుని అక్షరాస్యత కార్యక్రమాలను నిర్వహించడానికి సంస్థ ప్రతినిధులు నిర్ణయించారని రేగాన వివరించారు. ఈ సందర్భంగా వలంటీర్లుకు పలకలు, లాంతర్లు, ఔషద, పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సంగిరెడ్డి జగన్నాధం, గ్రామ పెద్దలు సూర్యనారాయణ, స్టీఫెన్ పాల్, సువార్తమ్మ, జేమ్స్ తదితరులు పాలొన్నారు

## సంక్షేమ పాలన జగన్మోహనరెడ్డితోనే సాధ్యం



### ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు

నెల్లిమర్ల,అక్టోబరు 13 ప్రభాతవార్త

సంక్షేమ పాలన వైఎస్ జగన్మోహనరెడ్డితోనే సాధ్యమని ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కొండగుంపాం గ్రామంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వెల్ నెస్ సెంటర్‌లను ఆయన శుక్రవారం లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు.అలాగే గ్రామంలో వైస్‌ఎంపిపి పతివాడ సత్యనారాయణ, సర్పంచ్ పతివాడ అప్పన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం జగన్మోహనరెడ్డి అమలుచేస్తున్న సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రం వ్యవస్థ దేశంలోనే మరే రాష్ట్రంలోనూ అమలు కావడం లేదని అన్నారు.ఈ వ్యవస్థలతో ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందుతున్నాయని అన్నారు.రైతులకు ఆర్‌బికెల ద్వారా అత్యాదునిక టెక్నాలజీ తోకూడిన సదుపాయాలు అందుబాటులోనికి వచ్చాయని అన్నారు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు కూడా మంచి ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అవసరమైన రోగులకు ఉచితంగా ఆపరేషన్‌లతో పాటు ఉచితంగా మందుల పంపిణీ కూడా చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దక్షిణమధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ,, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు,సర్పంచ్ పతివాడ అప్పన్న, వైసిపి నాయకులు దంతులూరి జోగి జగన్నాధరాజు (గిరిబాబు), కర్రోతు వెంకటరమణ, వాళ్లె అప్పలనాయుడు, గుంటమాని ఉమామహేశ్వరరావు,గుంటమాని రాజబాబు, అట్టాడ శ్రీను, ఎంపీడీఓ జి.రామారావు, పంచాయితీ కార్యదర్శి కిరణ్‌కుమార్, వైద్యులు స్వప్నగాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## 420 మందికి ఆరోగ్య తనిఖీలు

కొత్తవలస, అక్టోబర్ 13 ప్రభాతవార్త



కొత్తవలస పిహెచ్‌సి పరిధిలో గులివిందాడ, గనిశెట్టిపాలెం సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత మెగా వైద్యశిబిరంలో 420 మందికి తనిఖీలు చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ డి.సీతల్‌వర్మ, బి.సింహాద్రి నాయుడు తెలిపారు. సర్పంచ్ ఈశ్వరరావు, గణబాబు, ఎంపిటిసి, గండ్రేడ్డి పావని ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్షా మోగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు సెక్రటరీ జి.పద్మావతి తెలిపారు. ఎంపిపి గోపమ్మ, జడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలనాయుడుబాబు, ఎమ్మార్‌రో శ్రీనివాస్‌మిశ్రా, మాజీ ఎంపిపి గొరపల్లి శివ, వైసిపి నాయకులు, ఓ నాయుడు, మీలాస్త్రి అప్పారావు, ఎంఈఓ బి.శ్రీనివాసరావు ఈఓపి ఆర్.డి దర్మారావు, వైద్య శిబిరాలను అంగన్వాడీ ఫండ్‌స్టాల్స్, ఓపీడాక్టర్ తనిఖీ మందులు ఇచ్చుగది, ల్యాబ్‌ను సందర్శించారు. ఈయనతో పలువురు సచివాలయ సిబ్బంది వాలంటరుల పాల్గొన్నారు.

## అక్రమంగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చర్యలు :సిఐ దర్మారావు



శృంగవరపుకోట, అక్టోబర్ 13 ప్రభాతవార్త

అక్రమంగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్.కోట ఎస్ఈబీ సిఐ ఎస.దర్మారావు తెలిపారు. జిల్లా ఎస్ఈబీ జాయింట్ వైరెక్టర్ ఎం.వెంకటరావు ఆదేశాలు మేరకు గురువారం ఎస్.కోట ఎస్ఈబి పరిధిలో అనుమానస్పద గ్రామాలైన శివరామరాజుపేట, సీతంపేట, కాపు సోంపురం, కొత్త అడ్డతీగ, వెంకటరమణపేట, వీరనారాయణంలలో సిబ్బందితో దాడులు నిర్వహించామని సిఐ దర్మారావు తెలిపారు. ఆయాగ్రామాల్లో ఎటువంటి బెల్ట్‌షాపులు ఏర్పాటు కానీ మద్యం అమ్మకాలు గాని జరగలేదని ఆయన తెలిపారు. ఎవరైనా అక్రమంగా బెల్ట్‌షాపులు ఏర్పాటు చేసినా మద్యం అమ్మకాలు చేపట్టిన 14,500 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని గ్రామస్తులకు కోరామని సిఐ దర్మారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ ఎన్.రమ్యశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.

## నవజీవన్ అన్నలక్ష్మి స్కీంతో ఒంటరి మహిళలకు భరసా

సాలూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త



సాలూరు పట్టణ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న నవజీవన్ నిరాశ్రత విద్యార్థినిల వసతి గృహం మేనేజర్ చిక్కాల చిన్నమ్మలు (శాంతి) అన్నలక్ష్మి సీఎం ద్వారా ప్రతి నెల రెండో శుక్రవారం ఒంటరి పేద మహిళలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ తిరుపతి నజీవన్ ట్రస్టు పౌండర్, ప్రెసిడెంట్ కె.శ్రీధర్ ఆచార్య ఆర్థిక సహయంతో 35 మంది ఒంటరి మహిళలకు అన్నలక్ష్మి స్కీంలో పది కేజీల రైస్‌బ్యాక్ ఒన్ లీటర్ ఆయిల్ కేజి కందిపప్పు, పంచదార ఆప్ కిలో టీపోడి వంటి నిత్యావసర సరుకులు అందిస్తామన్నారు. అంతేకాకుండా గత ఏనిమిదేళ్ళుగా మా నవజీవన్ బ్రాంచ్‌లో ఎందరో పేద ఒంటరి మహిళలు ఈ స్కీం ద్వారా సహయం అందుకుంటున్నారని ఈ సందర్భంగా మేనేజర్ చిన్నమ్మలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యం క్షీణిస్తున్నా పట్టించుకోలేదు : మాజీ ఎమ్మెల్యే

శృంగవరపుకోట, అక్టోబర్ 13 ప్రభాతవార్త

చంద్రబాబు ఆరోగ్యం క్షీణిస్తున్నా జైలు అధికారులు పట్టించుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. జైల్లో చంద్రబాబు చర్మ వ్యాధులతో బాధపడుతుతన్నారని వేడినీల్ళు అందించమని కోరుతున్నా జైలు అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపారు. చంద్రబాబు గురువారం డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ రిపోర్టులను జైలు సూపరింటెండెంట్‌కు ఇచ్చారే తప్ప చంద్రబాబు ప్రత్యేక డాక్టర్లకు హెల్త్ రిపోర్టులు ఎందుకు ఇవ్వలేదని ఆమె తెలిపారు. ఇదంతా సైకో జగన్ ఆడిస్తున్న కుట్రని చంద్రబాబును ఉద్దేశపూర్వకంగా రాజకీయ కక్షలతో హింసించాలని సీఎం జగన్ ఆడుతున్న జగన్నాటకమని ఆమె తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న చంద్రబాబును సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్పించాలని ఆయన కోలుకునే వరకు వైద్య నిపుణుల పర్యవేక్షణలో ఉంచాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల డీటీపీ అద్యక్షుడు సీ.ఎస్ నాయుడు, నాయకులు బీశెట్టి అరుణ, కిరణ్‌కుమార్, రాజు, చెల్లయ్య, సన్యాసిరావు, వాసు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంచి చేస్తున్న ముఖ్యమంత్రిని మరోసారి దీవించండి


పాచిపెంట, అక్టోబర్ 13 ప్రభాతవార్త



సంక్షేమ పథకాల ద్వారా ఓ వైపు, జగనన్న సురక్ష, ఆరోగ్య సురక్ష వంటి కార్యక్రమాల ద్వారా మరోవైపు ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఉప ముఖ్యమంత్రి రాజన్నదొరను ప్రజలంతా మరోసారి దీవించాలని ఎంపిపి బడానన ప్రమీల ఆకాంక్షించారు. శు క్రవారం మండలంలోని కేసలి గ్రామంలో సచివాలయ పరిధిలో స్థానిక సర్పంచ్ సత్తారపు నిర్మల ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరికీ నాణ్యమైన వైద్యాన్ని అందించి, ఆరోగ్య సమస్యలను దూరం చేయాలనే ప్రదాన ఉద్దేశ్యంతోనే ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. పెద్ద పెద్ద వ్యాదులకు, కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేనటువంటి వారందరికీ కూడా ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. సర్పంచ్ నిర్మల మాట్లాడుతూ ప్రజారోగ్యం కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. అలాగే ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొరకు అండగా ఉండి రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించి సాలూరు నియోజకవర్గం ముఖ్య మంత్రికి బహుమతిగా ఇవ్వాలని కోరారు. అనంతరం అంగన్వాడీలు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను పరిశీలించి, గర్భిణీలకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో వైసఫ్ ఎంపిపి కోరిపల్లి రవీంద్ర, ఎంపిటిసి మదల సత్యవతి స్థానిక నాయకులు కార్యకర్తలు, వైద్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారుల కుటుంబాలకు పరామర్శించిన ఎస్టీ కమిషన్

కురుపాం, అక్టోబర్ 13 ప్రభాతవార్త



మండలంలోని పొలంగూడ గ్రామంలో పచ్చకామెర్లతో బాధపడుతూ ఇటీవల పనరుమందు తిని మృతి చెందిన ఇద్దరు చిన్నారుల కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించిన ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డి.వి.జి శంకరరావు గ్రామంలో అనంతరం నిర్వహిస్తున్న వైద్య శిబిరంలో స్వయంగా వైద్య పరీక్షలు చేపట్టారు. గ్రామస్తులను వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

## జానపద నృత్యంలో మొయిద విద్యార్థుల ప్రతిభ

### జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధన



నెల్లిమర్ల, అక్టోబరు 13 ప్రభాతవార్త

వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్‌లో జనాభా విద్యపై అవగాహన కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల పాటు జరిగిన జానపద నృత్యం, రోల్‌ప్లే పోటీల్లో మండలంలోని మొయిద ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి జానపద నృత్యంలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అలాగే రోల్ ప్లే పోటీల్లో ఈ పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానం సాధించారు. జానపద నృత్యంలో ఈ పాఠశాల విద్యార్థులు ఎస్.మెహెర్‌సిరి, ఎం.గాయత్రి, ఎస్.లిఖిత, పి.వనిత, పి.భావన, కె.లక్షిత పాల్గొని బహుమతి సాధించారు. అలాగే రోల్ ప్లేలో ఎం.వెన్నెల, కె.లక్ష్మిలకు బహుమతి దక్కింది. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి బహుమతులు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బేతా మహాలక్ష్మి,డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.టి.నాయుడు, గణిత ఉపాధ్యాయుడు భోగాపురపు శ్రీనివాసరావు, సంగీత ఉపాధ్యాయుడు భోగాపురపు రాములప్పడు తదితరులు విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు

## రుణ సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



### నాబార్డు డిడిఎం నాగార్జున

నెల్లిమర్ల, అక్టోబరు 13 ప్రభాతవార్త

బ్యాంకులు కల్పిస్తున్న రుణ సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాబార్డు డిడిఎం నాగార్జున సూచించారు,మండలంలోని సతివాడ గ్రామంలో ఎపిజివిబి సతివాడ బ్రాంచి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో నాబార్డు జిల్లా అభివృద్ధి మేనేజర్ (డిడిఎం) ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భూములు ఉండి అప్పులేని రైతులు రుణ సదుపాయం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రధానంగా సైబర్ వలలోపడకుండా అప్రమతంగా వ్యవహరించాలని అన్నారు. ఓటిపిలు ఎవరికీ చెప్పకుండా ఉండాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సతివాడ బ్రాంచి మేనేజర్ కె.షన్ముఖరావు, రీజనల్ ఆఫీస్ అధికారులు కె.ప్రసాద్, సునీల్ వర్మ, మండల వెలుగు ఎపిఎం లోపింటి సత్యనారాయణ, సర్పంచ్ రేవల్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ రెడ్డి సత్యనారాయణ, వెలుగు సిసి సత్యవతి,ఎపిసిఎస్ సిఇఓ పంచాది సన్యాసప్పడు, గ్రామప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురం టిడిపి పరిశీలకుడు

### సువ్వాడ రవిశేఖర్‌కు అభినందనల వెల్లువ



నెల్లిమర్ల, అక్టోబరు 13 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గ టిడిపి పరిశీలకుడుగా నియమితులయిన పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పుష్పగుచ్చాలు, పూలదండలు తో ఆయన ఇంటికి వెళ్లి అభినందనలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి, పార్టీ జిల్లామహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, పార్టీ నగర పంచాయితీ నాయకులు లెంక అప్పలనాయుడు, అవనాపు సత్యనారాయణ, అట్టాడ శ్రీధర్ (బుజ్జి),పోలుబోతు సత్యనారాయణ, కింతాడ కళావతి,కాళ్ల రాజశేఖర్, కాళ్ల సత్యవతి, మద్దిల శ్రీను, పొడుగు కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

### ఎంపీపీ జ్ఞానదీపిక, జెడ్‌పిటిసి తౌడు



గజపతినగరం, అక్టోబరు 13 ప్రభాతవార్త

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, జెడ్‌పిటిసి గార తవుడు అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం నిర్వహించిన నియోజక వర్గ స్థాయి క్రీడా పోటీలను వారు లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న విషయాన్నిప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు. జాతీయ , అంతర్జాతీయ స్థాయి క్రీడల పోటీలకు ప్రతి ఒక్కరు ఎదగాలని, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకు రావాలని జ్ఞానదీపిక, తవుడు సూచించారు. విద్యను నిర్లక్ష్యంగా చేయకుండా, ఇతర విషయాలపై ఆసక్తి పెంచుకోకుండా క్రీడల వైపు దృష్టి సారించాలని అన్నారు. క్రీడల వల్ల మెరుగైన ఆరోగ్యం సిద్దిస్తుందని, మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం అబివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల హెచ్‌ఎంలను ఎంపీపీ, జెడ్‌పిటిసి ల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ విమలమ్మ, హెచ్‌ఎంలు చిప్పాడ రమేష్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

### ఎంపీపీ జ్ఞానదీపిక, జెడ్‌పిటిసి తౌడు



గజపతినగరం, అక్టోబరు 13 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనేదే తమ వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, జెడ్‌పిటిసి గార తవుడు అన్నారు. మండలంలోని కొణిస గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వారు శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం రోగులతోనూ, వైద్యులతో మాట్లాడారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలతో పాటు ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడిని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. వయసు రీత్యా ఆహారపు అలవాట్లు మార్చుకుంటే ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని జ్ఞానదీపిక, తవుడు వివరించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బూడి వెంకటరావు, మండల సురేష్, కరణం ఆదినారాయణ, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు

## గడ్డిమందు తాగి వ్యక్తి ఆత్మహత్య



రామభద్రపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోగల వసంతల వీధిలో ఈ నెల 11వ తేదీన సంతోష్‌కుమార్ (33) తండ్రి మందలించాడు. దీంతో మనస్థాపం చెందిన మృతుడు గడ్డి మందు తాగి మృతి చెందినట్లు రామబద్రపురం పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా పోలీసులు తెలిపారు.

## చంద్రబాబునాయుడుకు కార్పొరేట్ వైద్యం అందించాలి

గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడుకు ప్రభుత్వం కార్పొరేట్ వైద్యం అందించాలని కురుపాం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి 35 రోజులుగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో ప్రభుత్వం మానసికంగా శారీరకంగా అనేక ఇబ్బందులు గురి చేస్తుందని ఆమె ఆరోపించారు. జైల్లో ఉన్న బాబుకు ఏసీలు పని చేయకుండా శుభ్రపరమైన నీరు అందించకుండా ఆయన ఆరోగ్యం క్షీణించే విధంగా ప్రయత్నిస్తుందన్నారు. ఇప్పటికే చంద్రబాబు ఐదు కిలోల బరువు తగ్గగా జైల్లో ఉష్ణోగ్రత్తలు పెరిగి ఉక్కపోత కారణంగా చర్మవ్యాధులకు గురయ్యారని జగదీశ్వరి ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దష్టిసారించాలని ఆమె డిమాండ్ చేశారు.

14-10Pg 9cheli :Layout 1 1/1/02 6:20 AM Page 1



## వచ్చెను బతుకమ్మ



అప్పుడే వచ్చెను ఉయ్యాలో
బతుకమ్మ పండుగ ఉయ్యాలో
బంగారు నగలు ఉయ్యాలో
బంగారు గాజులు ఉయ్యాలో
గుమ్మడీ పూలు ఉయ్యాలో
గునుగూ పూలు ఉయ్యాలో
వరుస వరుసలతోటి ఉయ్యాలో
వరుసగా పేర్వగా ఉయ్యాలో
అప్పుడే వచ్చిది ఉయ్యాలో
మా ఆడబిడ్డలు ఉయ్యాలో
ఆటలు ఆడంగ ఉయ్యాలో
పాటలు పాడంగ ఉయ్యాలో
పసుపూ కుంకుమలు ఉయ్యాలో
సత్తూ సద్దులు ఉయ్యాలో
గంగశివులతోటి ఉయ్యాలో
మెప్పులు పొందంగ ఉయ్యాలో
ఆటలు ఆడంగ ఉయ్యాలో
బతుకమ్మ పాటలు ఉయ్యాలో
కలకాలం పాడెదము ఉయ్యాలో
బతుకమ్మ ఆటలు ఉయ్యాలో
కలకాలంం ఆడెదము ఉయ్యాలో..

– లక్ష్మీ

## చెలి చిట్కా

విరిగిన పాలలో బంగారం, వెండి ఆభరణాలను పావుగంట పాటు ఉంచి శుభ్రపరిస్తే కొత్తవాటిలా కనిపిస్తాయి.



# తెలుగు ఆడపడుచుల 'బతుకమ్మ'



తెలుగువారి సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతి బింబించేటటువంటి మహా పర్వదినం బతుకమ్మ పండుగ. తెలంగాణ ప్రాంతాలలో ఇటు బతకమ్మ పండుగ జరుగుతుంటే, అటు ఆంధ్రప్రాంతలో దసరా ఉత్సావాలు, దేవీశరన్నరాత్రులు ఎంతో ఉత్సాహంగా చేసుకుంటారు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలందరూ ఇరురాష్ట్రాలను కూడా పెద్ద పండగే విజయ దశమి పర్వదినాలు. బతుకమ్మ అనగానే తెలంగాణ పల్లెలు గుర్తుస్తాయి. ఇది తెలంగాణలోని ఆడపడుచులు వేడుకగా నిర్వహించుకుంటారు.

సెప్టెంబరు, అక్టోబరు నెలలు తెలంగాణ ప్రజలకు పండుగ నెలలు. ఈ నెలలలో రెండు పెద్ద పండుగలు జరుపు కుంటారు. ఈ పండుగలకు కనీసం పదిహేనురోజులు అటువైపు, ఇటువైపు అంతా పండుగ సంబరాలు, కుటుంబ కోలాహలాలు, కలయికలతో నిండిపోయుంటుంది. ఈ పండుగలలో ఒకటి బతుకమ్మ పండుగ. మరొకటి దసరా. అయితే బతుకమ్మ పండుగ మాత్రం తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన పండుగ. బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక ప్రతీక పండుగ. రంగురంగుల పూలతో త్రికోణాకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలి పువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ ఇలా దేని ప్రత్యేకత దానిదే. తొమ్మిది రోజులపాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్టసుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం, చరిత్ర, పురాణాలు మేళవిస్తారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన ఈ పండుగ తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారు. ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. నవాబులు, భూస్వాముల పెత్తందారీ తనంలో నలిగిపోయిన తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి.

వారి అకృత్యాలకు నలిగిపోయిన వారిని, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నవారిని తలచుకొని తోటి మహిళలు విచారించేవారు. వారికి ప్రతీకంగా పూలను పేర్చి బతుకవమ్మా, బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో పాటల వెనుక ఉండే మర్మం ఇదే. ఈ పండుగ వర్షాకాలపు చివరిలో, శీతాకాలపు తొలిరోజుల్లో వస్తుంది. అప్పటికే వర్షాలతో చెరువులన్నీ మంచినీటితో నిండి ఉంటాయి. రకరకాల పువ్వులు రంగురంగులలో ఆరుబయలులో పూసి ఉంటాయి. వీటిలో గునుగుపూలు, తంగేడుపూలు బాగా ఎక్కువగా పూస్తాయి. బంతి, చేమంతి, నందివర్ధనంలాంటి పూలకు కూడా ఇదే సమయం. సీతాఫలాలు కూడా ఈ కాలంలో ఒక పెద్ద ఆకర్షణ. అలాగే జొన్నపంట కోతకు సిద్ధంగా ఉంటుంది. వీటన్నింటి నేపథ్యంలో తెలంగాణ ఆడపడుచులు ప్రకృతిసౌందర్యాన్ని అద్భుతమైన రంగురంగుల పువ్వులతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాత్ర ఎంతో విశిష్టమైంది. ఉద్యమ సందర్భాల్లో బతుకమ్మతో ఊరేగింపులు చేసిన తెలంగాణ ప్రజలు తమతమ అస్థిత్వాన్ని సగర్వంగా ప్రకటించుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరుణంలో బతుకమ్మ పండుగకు ప్రాధాన్యత మరింతగా పెరిగిపోయింది.



తొమ్మిదిరోజులపాటు సాగే బతుకమ్మకు ప్రతిరోజు ఓ రకమైన నైవేద్యం సమర్పిస్తారు. చివరి రోజు సద్దుల బతుకమ్మ అంటారు. మహా అమావాస్యరోజు బతుకమ్మ మొదటిరోజు వేడుక మొదలవుతుంది. తెలంగాణలో దీన్ని పెద్దల అమావాస్య అంటారు. ఈ రోజు బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మ అంటారు. తరువాత రోజు అటుకుల బతుకమ్మ, ఆ తర్వాత ముద్దపప్పు బతుకమ్మ, నానిన బియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్నముద్దల బతుకమ్మ ఇలా తొమ్మిది రోజు ఒక్కోరోజు ఒక్కో పేరుతో బతుకమ్మకు నైవేద్యం చేస్తారు. తొమ్మిదోరోజు సద్దుల బతుకమ్మ అంటారు. ఆశ్వయుజ అష్టమినాడు జరిపే బతుకమ్మ పండుగ అదే రోజు దుర్గాష్టమి కూడా జరుపుతారు. ఈ రోజు అయిదురకాల నైవేద్యాలు పెడతారు. తొమ్మిదిరోజులు సమర్పించే నైవేద్యాలలో మొక్కజొన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, కాజు, బెల్లం, పాలు ఉపయోగిస్తారు. ఈ పండుగ రోజుల్లో ఆడపడుచులు అత్తవారింటి నుంచి కన్నవారింటికి చేరుకుని ఈ పూలపండుగ జరుపుకుంటారు. చివరిరోజు చేసే సద్దుల బతుకమ్మ పండుగ అత్యంత మనోహారంగా ఉంటుంది. ఆ రోజు తంగేడు, గునుగు పూలను భారీగా తెచ్చి ఇంటిల్లిపాది కూర్చుని ఆ పూలతో బతుకమ్మను తయారుచేస్తారు. ఇందులో గునుగుపూలు, తంగేడు పూలు ముఖ్యభూమికను పోషిస్తాయి. ఈ పూలను ఒక పళ్లెంలో వలయాకారంగా, రంగులు మార్చుకుంటూ పేరుస్తారు. ముందుగా తంగేడు ఆకులు, పూలు పళ్లెంలో పేర్చుతారు. ఆపై తంగేడు పూలతో కట్టలుగా కట్టిన కట్టలను పేర్చుతారు. మధ్య మధ్యలో ఇతర రకాల పూలను ఉపయోగిస్తారు. ఈ అమరిక ఎంత పెద్దదిగా ఉంటే అంత అందంగా ఉంటుంది. తెల్లని గునుగుపూలను



రంగులతో అద్ది పెడతారు. పేర్చడం అయ్యాక పసుపుతో చేసిన గౌరిని పెడతారు. ఇలా పేర్చిన బతుకమ్మను ఇంట్లో పూజామందిరంలో పెట్టి దీపం, ధూపంతో అలంకరిస్తారు. సాయంకాలం అందరూ తమ తమ బతుకమ్మలతో ఒకచోట చేరి వాటిని మధ్యలో పెట్టి చుట్టూ తిరుగుతూ పాటలతో గౌరీదేవిని కీర్తిస్తారు. ఆ తరువాత నీళ్లలో నిమజ్జనం చేసి పళ్లెంలో తెచ్చిన నీటితో వాయనాలు ఇచ్చిపుచ్చుకుంటారు. నైవేద్యాలను ఒకరికొకరు ఇచ్చుకుని ఇళ్లకు చేరుతారు.

– బి.మీనాక్షి

### బతుకమ్మను ఆడేటటువంటి తొమ్మిది రోజులు తొమ్మిది రకాల నైవేద్యాలను సమర్పిస్తారు.

**1వ రోజు** – నువ్వులు, బియ్యపిండి, చెక్కెర, మొక్కజొన్న (ఎంగలిపూల బతుకమ్మ)పండిని కలిపి సత్తుపిండిని నివేదిస్తారు.

**2వరోజు** - నానబియ్యం, బెల్లం, అటుకులు (అటుకుల బతుకమ్మ)

**3రోజు** – శనగపప్పు, బెల్లం, పాలు (ముద్దపప్పు బతుకమ్మ)

**4వరోజు** – నానబియ్యంలో బెల్లం, పాలు కలుపుతారు (నానబియ్య బతుకమ్మ)

**5వ రోజు** – అట్లు (అట్ల బతుకమ్మ )

**6వ రోజు**– అలిగిన బతుకమ్మగాం ఆడరు.

**7వ రోజు** – సకినాల పండిని వేపకాయ పరిమాణంలో చేసి నూనెలో వేయిస్తారు.(వేపకాయ బతుకమ్మ)

**8వ రోజు** – బెల్ల దంచి, నువ్వులు, వెన్న కలుపుతారు, వాటి ముద్దలు చేస్తారు (వెన్నముద్దల బతుకమ్మ)

**9వ రోజు** – దద్దోజనం, చింతపండు పులహోర, నిమ్మకాలో చేసిన పులిహోర, పల్లీలు, నువ్వులా కొబ్బరి, పుట్నాలను పొడి చేసి అన్నంలో కలుపుతారు. (సద్దుల బతుకమ్మ)

ఇవేకాకుండా మలిద ముద్దలను కూడా చేస్తారు. బియ్యం పిండిలో గాని, సజ్జలపిండితోగాని పంచదార లేదా బెల్లం కలిపి రొట్టెలు చేస్తారు. ఇలాంటి వాటితోపాటు పెరుగతోసద్దిచేసి అయిదు

లేదా 9 రకాల సద్దులను (నైవేద్యాలను) నివేదన చేస్తారు.


## నూడుల్స్ సూప్



**కావలసినవి** : నూడుల్స్– 150 గ్రాములు, తరిగిన ఉల్లిపాయలు–పావు కప్పు, బీన్స్–ఐదారు, క్యారెట్–ఒకటి, క్యాబేజీ తురుము–పావు కప్పు, స్ప్రింగ్ ఆనియన్స్–రెండు (గార్నిష్ కోసం), కొత్తిమీర–ఒక కట్ట, స్వీట్ చిల్లీసాస్–మూడు టేబుల్‌స్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు–రెండు, సోయాసాస్–రెండు టీస్పూన్లు, నూనె–రెండు టీస్పూన్లు, జీలకర్ర పొడి–అర టీస్పూన్, గరం మసాలా–పావు టీస్పూన్, ఉప్పు–రుచికి తగినంత, కూర గాయల రసం– నాలుగు కప్పులు.

**తయారీ విధానం :** ముందుగా నూడుల్స్‌ని ఉడికించి పక్కన పెట్టుకోవాలి. బీన్స్, క్యారెట్, కొత్తిమీరను తరిగి పక్కన పెట్టుకోవాలి. స్టవ్‌పై వెడల్పాటి పాన్ పెట్టి నూనెవేసి వేడి అయ్యాక తరిగిన ఉల్లిపాయలు, దంచిన వెల్లుల్లి వేసి వేయించాలి. ఉల్లిపాయలు వేగిన తరువాత కట్‌చేసి పెట్టుకున్న బీన్స్, క్యారెట్, క్యాబేజీ తురుము వేసి తగినంత ఉప్పువేసి కలుపుకోవాలి. కాసేపు ఉడికిన తరువాత గరంమసాల, స్వీట్ చిల్లీసాస్, సోయా సాస్ వేసి కలియబెట్టుకోవాలి. ఇప్పుడు కూరగాయల రసం పోయాలి, చిన్నమంటపై ఐదు నిమిషాలు మరిగించాలి. అవసరమైతే కొన్ని నీళ్ల కలుపుకోవచ్చు. తరువాత తరిగిన కొత్తిమీర వేసి మరో ఐదు నిమిషాలు మరిగించాలి. చివరగా నూడుల్స్ వేసి, జీలకర పొడి వేసి కలియబెట్టుకోవలి. చిన్న మంటపై రెండు, మూడు నిమిషాలు ఉంచి దింపు కోవాలి. స్ప్రింగ్ ఆనియన్స్‌తో గార్నిష్ చేసుకుని సర్వ్ చేసుకోవాలి. ❑

## దీంతో చర్మం తేమగా..




వయసు పెరుగుతున్న కొద్దీ ముఖంపై ముడతలు, గీతలు ఏర్పడి ముఖం కళ తప్పుతుంది. అలా జరగకుండా ఉండా లంటే రోజూ ఫేస్ సీరమ్ రాసుకోవాలి. అలా చేస్తే చర్మం కాంతిమంతంగా తయారవు తుంది. సరిపోయేంత నిద్ర లేనప్పుడు ముఖం డల్‌గా, అలసి పోయినట్టు కనిపిస్తుంది. అప్పుడు ఫేస్ సీరమ్ (మాయిశ్చరైజర్ కన్నా తేలికగా ఉండే జెల్ లేదా లిక్విడ్) రాసుకుంటే ముఖం కాంతిమంతంగా మారుతుంది. ఫేస్ సీరమ్ చర్మం లోపలి కణాల్లోకి వెళ్లి, చర్మానికి మృదుత్వాన్ని ఇస్తుంది. దీనిలోని రెటినాల్, కాపర్ పెప్టైడ్ ముఖం మీది ముడతలను తగ్గించి, చర్మాన్ని యవ్వనం ఉట్టిపడేలా మారుస్తాయి. ఫేస్ సీరమ్ ప్రధాన ఉపయోగాల్లో ఒకటి చర్మాన్ని తేమగా ఉంచడం. దీనిలోని హాయిలురోనిక్ యాసిడ్ చర్మానికి తేమను అందిస్తుంది. ❑

## చెడు కొవ్వును కరిగించేందుకు ..

ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ఉదయం వెళ్తే సాయంత్రం వరకు ఆఫీసులో కుస్తీ పడుతూ పని భారంతో తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. ఈ తీరిక లేని జీవితంలో సమయానికి తినక పోవడం, జింక్ ఫుడ్ తినడం లాంటివి చేస్తున్నారు. ఫలితంగా నేటి యువతలో చాలా మంది స్థూలకాయులుగా మారుతున్నారు. మళ్లీ ఆ చెడు కొవ్వును కరిగించేందుకు జిమ్‌లో ఆప సోపాలు పడుతున్నారు. అవును ఇది నిజమే.. తగ్గేందుకు కొన్ని చిట్కాలు..

▸ **రోజూ వ్యాయామం చేయాలి :** వ్యాయామానికి ఒక్కరోజు కూడా విరామం ఇవ్వకూడదు. ఎందుకంటే చెమట చిందిస్తేనే మీరనుకున్నది సాధించగలరు. క్రమశిక్షణగా జిమ్‌కు వెళ్తూ కసరత్తులు చేయడం ద్వారా క్రమంగా బరువు తగ్గుతారు. మీ మనసులో ఫిట్ నెస్ అనేది ముందు వరుసలో ఉండాలి.

▸ **వారానికి సరిపడా డైట్ ఛార్ట్ పెట్టుకోండి :** సరైన సమయంలో ఎలాంటి ఆహారం తీసుకోవాలి. పోషకాలుండే ఆహార మేంటో పక్కాగా వారానికి సరిపడా ఛార్జ్‌ను తయారు చేసుకోవాలి. అందుకు సరిపడా ముడి సురుకులను వారానికి సరిపడా తెచ్చుకుంటే మంచిది.



▸ **కోరికలను నియంత్రించుకోండి :** ఆకలిని పూర్తిగా నియంత్రించు కోమని చెప్పం.మీ కిష్టమైన జంక్ ఫుడ్, కొలెస్ట్రాల్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను తినే సమయంలో కొంచెం కోరికలు కంట్రోల్ చేసుకోండి. అన్నిసార్లూ అవే తినే బదులు కొన్నిసార్లు తింటే చాలు అని అనుకొని మిమ్మల్ని మీరు స్థిమితపరచు కోండి.

▸ **మీకు మీరు బహుమతి ఇచ్చుకోండి :** మీరు ఏదైనా కోరుకుంటే దాన్ని మీకు మీరు బహుమతిగా ఇచ్చుకోండి. మీకు నచ్చిన దుస్తులు లేదా ఎక్స్ బాక్స్ మిషన్ను కొనుక్కోండి. అయితే ఈ విధంగా ఎప్పుడు చేయాలంటే మీ శరీరంలో బరువు తగ్గినట్లు మీకు అనిపించిన పుడు మాత్రమే చేయండి. అప్పుడే మీకు ప్రేరణ కలుగుతుంది.

**రాత్రి త్వరగా తినండి:** ఎంతో మంది నిపుణులు మొదటగా చెప్పేది రాత్రుళ్ల త్వరగా తినమని. అంతేకాకుండా త్వరగా నిద్రించాలని కూడా చెబుతారు. అవును డిన్నర్‌ను త్వరగా పూర్తిచేస్తే జీర్ణం త్వరగా అవుతుంది. అంతేకాకుండా రాత్రుళ్ల మంచి నిద్రకూడా పడుతుంది.

▸ **ఉదయాన్నే ఇలా చేయండి :** ఉదయాన్నే చేయాల్సిన మొదటి పని వేడి నీటిలో నిమ్మరసం కలిపి ఆ ద్రావణాన్ని తాగడం అలవర్చుకోండి ఇది జీవక్రియను వేగవంతం చేస్తుంది.

## నవరాత్రికి ఉపవాసం ..

దేశవ్యాప్తంగా రేపటి నుంచి శరన్నవరాత్రులు ప్రారంభం అవుతాయి. ఈ నేపథ్యంలో ఉపవాసాలు ఉండేవారికి కొన్ని చిట్నాలు. భారతదేశపు అతిపెద్ద పండుగలలో విజయదశమి ఒకటి. విభిన్న ఆచారాలు, సంప్రదాయాలకు నిలయమై భారత్‌లో విజయదశమిని ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పేరుతో పిలిచినా.. నవరాత్రి ప్రత్యేకత మాత్రం చెక్కు చెదరనిది. **ఉపవాసాలు చేయుచున్న వారికి కొన్ని సూచనలు:**

ఉపవాసం చేయు నేపథ్యంలో రోగ నిరోధక శక్తిని కాపాడుకోవడం అత్యంత ఆవశ్యకం. అయితే ఉపవాసాలు దగ్గర పడుతుంటంతో ఎలాంటి ఆహారం తీసుకోవాలి.. ఉపవాసాలప్పుడు ఏం తినాలనేదానిపై కచ్చితంగా దృష్టి సారించాలి. తొమ్మిది రోజులపాటు ఆహారం ఏమి తీసుకోకుండా నిష్టగా ఉపవాసం ఉండి.. తర్వాత ఆహారం తీసుకుంటే దానికి మన శరీరం ఎలా సహకరిస్తుందనేది సందేహమే. అయితే కొత్తగా ఉపవాసం చేసేవాల్లు కొన్ని జాగ్రత్తలు తీసుకుని దేవి నవరాత్రులను నిష్టగా పాటించొచ్చు.



▸ కఠినంగా ఉండే ఉపవాసాలు చేయకపోవడమే మంచిది. అంటే కొంతమంది నీల్లుకూడా ముట్టుకోకుండా వ్రతం చేస్తారు. అయితే కొత్తగా చేసే వాళ్లు అలా చేయడం మంచిది కాదు. ఈ సమయంలో దానిని చేయకపోవడమే ఉత్తమం. ఈ. రోగనిరోదక శక్తిని కాపాడుకోవడం ఎంతో అవసరం. అందుకే మన బాడీని డీ హైడ్రేడ్ కాకుండా చూసుకోవాలి. ▸ పొడి గింజలు పోషక విలువలున్న ఆహారం. అవి మన బాడీకి ఎంతో శక్తినిస్తాయి. ఉపవాసం సమయంలో వీటిని తినొచ్చు. రోజూవారి

**మీరు తీసుకునే ఆహారంలో..** బాదం, వాల్నట్, ఎండు ద్రాక్ష వంటివి ఉండేలా చూసుకోండి. ▸ వ్రతం చేసే సమయంలో కుట్టు కేరళ, తమిళనాడులో ఫేమస్ వంటకం) సాయిదానాతో చేసిన పదార్థాలను తీసుకోండి. అందులో ఉండే హై క్యాలరీలు మీకు ఆకలి కాకుండా నిలువరిస్తాయి. ▸ ఆకలేస్తుందేమోననే భయంతో అంతా ఒకేసారి తినేయొద్దు. తక్కువ పరిమాణంలో ఎక్కువ సార్లు తినేలా చూసుకోవడం ఉత్తమం. ▸ సహజ పానీయాలు తీసుకోండి. మజ్జిగ, లస్సీ, షెర్బత్ లేదా పండ్ల రసాల వంటివి తీసుకుంటే బాడీ డీ హైడ్రేట్ కాకుండా ఉంటుంది. అంతే గాక వరీరానికి అవసరమయ్యే వక్తి కూడా అందుతుంది. ❑



## జుట్టుకీ, చర్మానికీ, గ్లిజరిన్ !

.వర్షా కాలం లో చర్మ పొడిబారడం, జుట్టు మెరుపును కోల్పోవడం చూస్తుంటాం. ఫలితమే.. యాక్నే, అలర్జీ, ఇన్ఫెక్షన్లు, వీటికి గ్లిజరిన్‌తో పరిష్కారం చెప్పేయొచ్చు..



▸ ఒక టేబుల్ స్పూను ముల్తానీ మట్టికి రెండు టేబుల్ స్పూన్ల రోజ్‌వాటర్, అర స్పూను గ్లిజరిన్ కలిపి ముఖానికి పట్టించాలి. 15 నిమిషాల తర్వాత కడిగేయాలి. ఇది చర్మాన్ని మాయిశ్చరైజ్ చేయడంతోపాటు మెరిపిస్తుంది.

▸ అరటిపండు గుజ్జులో స్పూన్ అలోవెరా గుజ్జు, అరచెంచా గ్లిజరిన్, రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరిపాలు కలిపి తలకు పట్టించాలి. ఇరవై నిమిషాల తర్వాత గాఢత తక్కువున్న షాంపూతో కడిగేస్తే సరి. జుట్టును కుదుళ్ల నుంచి చివరి వరకూ తేమనందించి ఆరోగ్యంగా ఉంచుతుంది.

▸ రోజ్‌వాటర్, కొబ్బరినూనె అరకప్పు చొప్పున, అలోవీరా గుజ్జు, బాదం నూనెలను పావు కప్పు చొప్పున తీసుకుని, వీటికి ఒక టేబుల్ స్పూన్ చొప్పున గ్లిజరిన్, ఇ విటమిన్ ఆయిల్ చేరక్చి బాగా కలపాలి. దీన్ని రోజూ రాత్రిపూట మాయిశ్చరైజర్‌గా రాసుకుని చూడండి. చర్మానికి తేమను అందిం చడంతోపాటు యౌవ్వనంగా కనిపించేలానూ చేస్తుంది. ❑

## పిల్లల్లో రేచీకటి

ఆరోగ్య భాగ్యం



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 30%** మంది పిల్లలు రేచీకటితో బాధపడుతున్నారు. ఇది విటమిన్ 'ఎ' లోపం వల్ల వస్తుంది. దీన్నే నైట్ బ్లైండ్‌నెస్, నిక్టాలోపియా అని అంటారు. ఇండియాలో ప్రతి ముగ్గురిలో ఒకరు విటమిన్ 'ఎ' లోపంతో బాధపడుతున్నారు.

విటమిన్ 'ఎ' ని రెటినాల్ అంటారు. ఇది కంటి ఆరోగ్యానికి ఇమ్యూనిటీకి, మెటబాలిజమ్‌కి, కణాల వృద్ధికి, చర్మానికి, ఇన్ఫెక్షన్స్ రాకుండా కాపాడుతుంది. విటమిన్ 'ఎ' ఎక్కువగా లివర్, పాలు, గ్రుడ్లు, చేపనూనె, మాంసం, క్యారట్స్, గుమ్మడి, చిలగడ దుంపలు, మామిడి, క్యాబేజీ వంటి కూరగాయలు, పాలకూర సోయా, బచ్చలి వంటి ఆకుకూరలు, ఛీజ్, ఆరెంజ్ వంటి పండ్లలో ఉంటుంది.

**కారణాలు :** తల్లిపాలు త్రాగే పిల్లల్లో విటమిన్ 'ఎ' లోపం ఏర్పడుతుంది. అలాగే అన్నంలో కూడా విటమిన్ 'ఎ' తక్కువగా ఉండడం వల్ల ఊడా విటమిన్ లోపం వస్తుంది. పేదరికం వల్ల పోషకాహారలోపం ఏర్పడురతుంది. దగ్గరి దృష్టి లోపం (మయోపియా' ఉన్నవారిలో, సలియాక్ డిసీజ్, క్రోన్స్ డిసీజ్, గియార్డి యాసిస్, సిస్టిక్ ఫైబ్రోసిస్, లివర్ సిర్రోసిస్ వంటి వ్యాధులున్నప్పుడు, ప్రెగ్నెన్సీలో విటమిన్ 'ఎ' లోపం ఉన్నప్పుడు, రెటినైటిస్ పిగ్మెంటోసా, యుషర్స్ సిండ్రోమ్ వంటి జెనిటిక్ వ్యాధులున్నప్పుడు పుట్టుకతో విటమిన్ 'ఎ' లోపం వల్ల రేచీకటి వస్తుంది.



**ఇది రెండు రకాలు వస్తుంది.** మైల్డ్ రకం: ఆహారంలో విటమిన్ 'ఎ' లోపంచడం వల్ల వస్తుంది. విటమిన్ 'ఎ' ని ఆహారంలో తీసుకుంటే తగ్గిపోతుంది.

**తీవ్ర రకం :** జెనిటిక్ జీర్ణకోశ లోపాల వల్ల పుట్టుకతో కాని, పుట్టిన 5 సంవత్సరాల లోపు వస్తే ఆహారంతో పాటు మందులు, కంటి అద్దాలు, ఆపరేషన్ ద్వారా కొంత వరకు నయం చేయవచ్చు.

**వ్యాధి లక్షణాలు :** కండ్లు పొడారిపోయి ఏడ్చినా కన్నీళ్ళు రాకపోవడం, చూపు మసకగా ఉండడం, రాత్రిళ్ళు చూపు కన్పించకపోవడం, కంటిలో త్రికోణాకృతిలో గుండ్రటి తెల్లటి బీటాట్ మచ్చలు ఏర్పరడం, కార్నియల్ జిరోసిస్, కెరటోమలేషియా కళ్లను నిరంతరం రుద్దడం, కాంతికి ఎక్కువ సున్నితత్వాన్ని ప్రదర్శించడం, కళ్ళు ఎర్ర బడడం, నీరు కారడం, కనుగ్రుడ్డు అసాధారణ కదలికలు, జుట్టు రాలడం, ఎదుగుదల లోపం జుట్టుపొడిబారి ఉండడం, చర్మం పొడారిపోయి గుల్లలు గుల్లలుగా ఉండడం (జిరోప్తాల్మియా) దురదలు, గాయాలు త్వరగా మానకపోవడం, మొటిమలు వంటి గుల్లలు రావడం, గొంతు,ఛాతీ ఇన్ఫెక్షన్స్ తరుచురావడం, గ్యాస్ట్రో ఎంటిరైటిస్ వల్ల విరేచనాలు, అరుగుదల లోపం వంటి వ్యాధి లక్షణాలు కల్గుతాయి.

**రిస్క్ :** నెలలు నిండకుండా, బరువు తక్కువగా ఉన్న పిల్లలు, డయాబెటిస్, పుట్టుకతో లోపాలున్నవారిలో, దృష్టిలోపాలున్నవారిలో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్ :** గొంతు శ్వాసకోశ, చర్మం వ్యాధులు, తరుచు ఇన్ఫెక్షన్స్ రావడం, విరేచనాలు, రోగ నిరోధక శక్తి తగ్గడం, అంధ్యతం, కార్నియల్ అల్సర్‌వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి. ❑

## కొఠారిలో రక్తదాన శిబిరం



ఇచ్ఛాపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త

మండలం కొఠారి పంచాయతీలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మనం ఫౌండేషన్, జిఎస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రాణదాత బ్లడ్‌బ్యాంక్ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. మూడేళ్ళ క్రితం అదే గ్రామానికి చెందిన బుద్దెపు జయ అనే గర్భిణీ రక్తహీనతతో మృతి చెందింది. ఆమె మరణవార్త తట్టుకోలేక భర్త బుద్దెపు చూడామణి కూడా మరణించారు. వారి మరణానికి జ్ఞాపికగా మూడవ వర్ధంతి సందర్భంగా తలసేమియా చిన్నారులు, గర్భిణీ స్త్రీల కోసం రక్తదాన శిబిరం నిర్వహించారు. 52 మంది రక్తదానం చేశారు. రక్తదాతలను నిర్వాహకులు అభినందించారు.

## ఖోఖో క్లస్టర్ పోటీలకు జ్ఞానభారతి విద్యార్థులు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త



స్థానిక జ్ఞానభారతి సీనియర్ సెకండరీ విద్యార్థులు సౌత్ జోన్ క్లస్టర్ ఖోఖో పోటీలకు పయనమయ్యారు. 24 మంది తునిలో శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో అండర్ 19 విభాగంలో ఆడనున్నారు. పీఈటీ క్లైరాక్ పండా నేతృత్వంలో వీరంతా తరలి వెళ్లారు. సెక్రటరీ జోహార్‌ఖాన్, ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ బి పండా, మేనేజర్ ప్రమోద్, ఎ.ప్రేమ్‌ఖాన్‌లు వీరిని అభినందించారు.

## స్వర్ణభారతిలో ముందస్తు దసరా వేడుకలు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త

స్థానిక స్వర్ణభారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ముందస్తు దసరా వేడుకలు నిర్వహించారు. దసరా సెలవులు నేపథ్యంలో విద్యార్థులకు దసరా ప్రాముఖ్యతను తెలియజేస్తూ మైసాసుర మర్దని వేషధారణలో విద్యార్థులు నాటిక ప్రదర్శించారు. స్కూల్ చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆశి గౌరీశంకర్‌రెడ్డి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమిపూజ

ఇచ్ఛాపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త



మండలం కేశుపురం పంచాయతీలో పలు అభివృద్ధిపనులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ భూమిపూజ చేశారు. 5లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ భవనం నిర్మాణానికి 4లక్షల రూపాయల జెడ్పీ నిధులతో చేపట్టనున్న బస్‌షెల్టర్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం నిధులు 3లక్షల రూపాయలతో చేపట్టనున్న విశ్రాంత భవనం నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నర్తు రామారావు, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, వల్ల దేవరాజు, వైస్ ఎంపీపీలు దువ్వు వివేకానంద, దున్న గురుమూర్తి, సర్పంచ్ గుజ్జు ఢిల్లీరావు, కారంగి మోహనరావు, ఉప్పాడ రాజారెడ్డి, నీలాపు చంద్రయ్య, హేమంత్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలించారు. టి.బరంపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోజిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ పాల్గొన్నారు. కార్యక్రమంలో కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, బాబూరావు, పాతిర్ల రాజశేఖర్, ఆశి పురుషోత్తం, కారంగి త్రినాథ్, నర్తు ప్రసాద్, దక్కత నూకయ్యరెడ్డి, తిప్పన నాగరాజు, ఆర్.చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 'బాబుతో నేను'



ఇచ్ఛాపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త

మండలం క్లస్టర్ 1లో లొద్దపుట్టి గ్రామంలో బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. మహిళలు చంద్రబాబుకు మద్దతుగా నినదించారు. తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. పరపటి పరశురాం, పెదిని దుర్యోధన, కొసాల మోహనరావు, ఆశి శంకర్, తదితరులు పాల్గొన్నారు. ఈదుపురం క్లస్టర్‌లో అంబటి ఈశ్వరరావు, బోర ప్రసాద్, అంబటి శంకర్, బోర దుర్యోధన, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన గాలి ఎంత అవసరమో నీరు అంతే అవసరం

### జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి : స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, అక్టోబర్ 13 ప్రభాతవార్త



స్వచ్ఛమైన గాలి ఎంత ముఖ్యమో స్వచ్ఛమైన నీరు అంతే అవసరమని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆమదాలవలస మండల పరిధిలోని నెల్లిపర్తి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. సుమారు 79 లక్షల నిధులతో నెల్లిపర్తి మరియు ఆ పంచాయతీ పరిధిలోని గొల్లపేట గ్రామాల్లో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గడపగడపకు జలజీవన్ మిషన్ ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నేల, గాలి, నీరు అనేవి జీవజాతి మనుగడకు అత్యంత ఆవశ్యకమైనవన్నారు. భూమి అంతర్భాగంలో ఉన్న నీటి వనరులను ప్రాధాన్యత క్రమంలో రక్షించుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, డైరెక్టర్ తిర్లంగి రామారావు, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ సూర్యనారాయణ, ఏఈ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

### ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, అక్టోబర్ 13 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శుక్రవారం మండలం తొగరాం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో స్పీకర్ పాల్గొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన వివిధ విభాగాలను ఆయన పరిశీలించారు. శిబిరాలకు వచ్చిన ప్రజానీకంతో మాట్లాడి వైద్యం అందుతున్న విధానాన్ని ఆరా తీశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన శాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు పేదలకు వరం అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పేదల కోసం పరి తపిస్తున్నారని చెప్పారు. వైద్యులు పల్లెలకు నిర్వహించి తగిన మందులు అందిస్తున్నారని చెప్పారు. వైద్య సేవలు పొందుతున్న వారికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య (ఐడి)ను జారీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సంఖ్యతో ఏ వైద్యుని వద్దకు వెళ్లినా ఆరోగ్యానికి సంబంధించిన పూర్తి సమాచారం ఉంటుందని తద్వారా వైద్య సేవలు అందిస్తారని ఆయన చెప్పారు. వైద్య రికార్డు ఏర్పాటు వలన వివరాలు మొత్తం ఉంటుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరికి మంచి వైద్య సేవలు అందించాలని, ఎంత ఖర్చు అయినప్పటికీ భరించుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం 45 రోజుల పాటు సాగుతుందని అన్నారు. జిల్లాలో నవంబర్ 10వ తేదీ వరకు వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. స్పెషలిస్ట్ వైద్యులు పాల్గొంటున్నారని అన్నారు. కార్పోరేట్ తరహా వైద్య సేవలను ప్రజలకు అంకితభావంతో తెచ్చిన ఘనత సిఎంకే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజానీకానికి ఖరీదైన వైద్యం ఉచితంగా అందుబాటులోకి తెచ్చారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, తోటాడ సర్పంచ్ బెండి శారద, అక్కివరం సర్పంచ్ ప్రతినిధి గురుగుబెల్లి నీలారావు, నాయకుడు, బెండి జయరాం, బెండి వెంకటరమణ, సచివాలయ కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, ఎంపీటీసీ తాండ్ర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎంఈఓలు

పాతపట్నం, అక్టోబర్ 13 ప్రభాతవార్త



పాతపట్నం మండలంలోని స్థానిక ఏపీ మోడల్ పాఠశాలలో శుక్రవారం ఎంఈఓలు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ 1 శ్రీధర్, ఎంఈఓ 2 తిరుమలరావు మాట్లాడుతూ మధ్యాహ్న బోజనాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలపారు మెనూ ప్రకారం భోజనాన్ని విద్యార్థులకు అందివ్వాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, పాఠశాల ప్రిన్సిపాల్ కె.వి.రత్నకుమారి, పేరెంట్స్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 'బాబుతో నేను' కరపత్రాలు పంపిణీ



పాతపట్నం, అక్టోబర్ 13 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు వైకాపా ప్రభుత్వం అక్రమ అరెస్ట్ చేయడంతో మండలం తిడ్డిమి గ్రామంలో అన్ని వీధుల్లో ఇంటింటికి వెళ్లి బాబుతో నేను కరపత్రాలు పంపిణీ చేసి చంద్రబాబు అక్రమ అరెస్ట్ గురించి, ఈ ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలు గూర్చి ప్రజలకు వివరించారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరిజనులు గ్రామస్తుల సహకారంతో రోడ్డు నిర్మాణం

పాతపట్నం, అక్టోబర్ 13 ప్రభాతవార్త



మండలం తెంబూరు మేజర్ పంచాయతీలో గల గ్రామదేవత అమ్మవారు శ్రీచింతల పోలమ్మతల్లి ఆలయానికి తెంబూరు గిరిజనులు, గ్రామస్తులు కలిసి శుక్రవారం ఆర్థిక సహాయంతో గ్రామ సర్పంచ్ బెనియా వెంకటరమణ, జిల్లా పరిషత్ స్కూల్ చైర్మన్ పేడాడ మన్మధరావు ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. గ్రామ శివారులో ఉన్న చింతల పోలమ్మతల్లి ఆలయానికి రైల్వేట్రాక్ దాటి పొలాల గట్లు మార్గంలో వెళ్లాల్సి ఉండగా దీనిని గమనించిన గ్రామస్తులు, గిరిజనుల సహకారంతో నాలుగు అడుగుల వెడల్పు రోడ్డుగా వేయడానికి నిశ్చయించుకుని దానిని నిర్మించారు. ఈ కార్యక్రమంలో గిట్టింగి నాగభూషణ, పట్నం చిన్నారావు, నీలయ్య తదితరులు గిరిజనుల సహాయ సహకారాలతో నిర్మించిన వారికి గ్రామస్తులు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## పలు పరామర్శ కార్యక్రమాల్లో పాల్గొన్న సిరిపురం తేజేశ్వరరావు

పాతపట్నం, అక్టోబర్ 13 ప్రభాతవార్త



పాతపట్నం మండలం బోరుభద్ర గ్రామం, పెద్దవీధికి చెందిన పొత్రకండి అప్పలస్వామి ఇటీవల మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన అందవరపు సాయమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గం సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు శుక్రవారం ఆ రెండు కుటుంబాలను పరామర్శించి చిత్రపటాలకు పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయనతో పాటు పొత్రకండి లోకేష్, పొత్రకండి చంద్రయ్య, పొత్రకండి రామారావు, శివాల జోగారావు, అందవరపు సింహాచలం, అందవరపు చిన్నారావు, అందవరపు హరికృష్ణ, అంగూరు వాసుదేవరావు, లింగాల వెంకటకృష్ణ, పడాల రాజారావు, మిత్రబృంద సభ్యులు పాల్గొన్నారు.

## నత్తనడకగా ప్రభుత్వ భవనాలు నిర్మాణం

### బిల్లులు లేక రెండేళ్లు జాప్యం -పూర్తయినా ప్రారంభానికి నోచుకోని వైనం

సంతబొమ్మాళి, అక్టోబర్ 13 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సచివాలయ భవనాలు నిర్మాణం నత్తనడకగా సాగుతుంది. ఏడాదిలో పూర్తి కావల్సిన ఈ భవనాలు నాలుగేళ్లయినా పూర్తి కాని వైనం. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పాలన ప్రజలకు మరింత చేరువు చేద్దామనే ఆలోచనతో గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చింది. ఇందులో భాగంగా సంతబొమ్మాళి మండలంలో 20 గ్రామ సచివాలయాలు ఏర్పడ్డాయి. వీటి కోసం 2019-2020లో నూతన భవనాలు కోసం శ్రీకారం చుట్టారు. వీటిలో ఇప్పటి వరకు రెండు సచివాలయ భవనాలు మాత్రమే ప్రారంభమయ్యాయి. మిగిలిన 18 భవనాలు ఇంకా వివిధ స్టేజ్‌లలో ఉన్నాయి. గోవిందపురం సచివాలయం భవనం మండలంలో మొట్టమొదటిసారిగా ప్రారంభం కాగా, భావనపాడులో ఇటీవల నూతన భవనం ప్రారంభమైంది. మొదట్లో ఈ భవన నిర్మాణం పనులు చురుకుగా సాగినప్పటికీ బిల్లులు పెండింగ్ వల్ల దాదాపు రెండేళ్ల పాటు పనులు జరగలేదు. కొన్ని చోట్ల గుత్తేదారులు చొరవతో భవన నిర్మాణాలు చివర దశకు తెచ్చి నిలుపుదల చేశారు. అప్పట్లో రేట్లు ఇప్పటి పనులకు బిల్లులు తేడా వల్ల గుత్తేదారులు ముందుకు రావడం లేదు. దీంతో నాలుగేళ్ల అయినప్పటికీ పనులు పూర్తి కాలేదంటే అధికారుల పనితీరుకు అద్దం పడుతుంది. జిల్లా అధికారులు భవనాలు త్వరితగతిన పూర్తి చేయండని పలుమార్లు ఆదేశాలు ఇచ్చినప్పటికీ గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో భవన నిర్మాణంలో తీవ్రజాప్యం నెలకొంది. చిన్నతుంగం సచివాలయం భవనం నిర్మాణం పూర్తయ్యి ఏడాది గడచినా ఇంత వరకు ప్రారంభం కాలేదు. అలాగే డీజీపురం, కె.నౌపడ, బోరుభద్ర ప్రారంభానికి ఎదురు చూస్తున్నాయి. నర్సాపురం, వడ్డితాండ్ర సచివాలయం భవనాలు మధ్యలో నిలిచిపోయాయి. అలాగే రైతు భరోసా, వెల్‌నెస్ కేంద్ర భవనాలు కూడా ఇదే పరిస్థితిలో ఉన్నాయి. సిమెంట్ తీసుకుని పనులు చేయని సంతబొమ్మాళి ఆర్‌బికె గుత్తేదారునిపై ఇటీవల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు కూడా ఇచ్చామని మండల ఇంజనీరింగ్ అధికారి తెలిపారు. ఈ భవనాలు జాప్యంపై సంతబొమ్మాళి మండలం పంచాయతారాజ్ జేఈ విష్ణుప్రియ వద్ద ప్రస్తావించగా ఒకటి రెండు మినహా దాదాపు భవనాలు చివరి దశకు వచ్చాయని త్వరలో పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## పరమేశ్వరరావును జిల్లా అధ్యక్షులుగా నియామకం పట్ల హర్షం

సంతబొమ్మాళి, అక్టోబర్ 13 ప్రభాతవార్త



కాంగ్రెస్‌పార్టీ నాయకుడు పేడాడ పరమేశ్వరరావు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కోత మధుసూదనరావు, టెక్కలి మండల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు చింతాడ దిలీప్, ఆ పార్టీ నాయకులు పొట్నూరు ఆనందరావు, భాస్కరబాబు తదితరులు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా ఉద్యమాల నాయకుడిగా సుదీర్ఘ అనుభవం కలిగి జిల్లా ప్రజలతో పటిష్టమైన సంబంధాలు కలిగిన పరమేశ్వరరావును కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమించడం శుభపరిణామం అన్నారు. నౌపడ-గుణుపూర్ పోరాటం, ఉప్పు కార్మికుల సమస్యల సాధన కోసం ఆయన చేసిన ఉద్యమాలు ప్రభుత్వాన్ని కదిలించాయన్నారు. హక్కుల పోరాట నాయకునిగా, అభ్యుదయ రచయితగా, విద్యావేత్తగా ఆయనకున్న గుర్తింపు కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికి ఉపకరిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏసీసీ కార్యదర్శిగా కొత్తగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు కార్యవర్గంతో కలిసి జిల్లాలో పార్టీ అభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. పిసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్‌రెడ్డి, ఇతర రాష్ట్ర కార్యవర్గానికి హామీ ఇస్తున్నాం. ఈ ప్రకటనలో ఇతర కాంగ్రెస్ నాయకులు జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రిక్క సూర్యకుమారి, టి.వనిత, మండల అధ్యక్షులు వెంకట్, ధర్మారావు, పాపారావు శుభాకాంక్షలు తెలిపారు.

## అనాథ విద్యార్థులకు బిగ్ హెల్ప్ సాయం




సంతబొమ్మాళి, అక్టోబర్ 13 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 15 మంది అనాధ ప్రతిభావంతులైన విద్యార్థులకు బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ నౌపడ శాఖ శుక్రవారం చెప్పులు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా నౌపడ బిగ్ హెల్ప్ చైర్మన్ సి.వి.రాజా, డైరెక్టర్ కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ ఇలాంటి విద్యార్థులకు మరిన్ని సహాయ సహకారాలు సంస్థ నుంచి అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.భాను ప్రకాష్ పాల్గొన్నారు. బిగ్ హెల్ప్ వ్యవస్థాపకులు చాందా పాషాకి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్న తుంగాంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

సంతబొమ్మాళి, అక్టోబర్ 13 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం చిన్న తుంగాం సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో జగనన్న పేద ప్రజల కోసం ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి, టెక్కలి మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావులు పాల్గొని కార్యక్రమం ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ చలమయ్య, సర్పంచ్ ప్రతినిధి గున్న ప్రభాకర్, అంగ జనార్ధన్, ఎంపీటీసీ జగది, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, విజయకుమార్, కెబిఎస్ రామదాస్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## జీవామృతం తయారీ విధానంపై అవగాహన

సోంపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త



సోంపేట మండలం బారువ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎటిఎం మోడల్ బెడ్స్ ప్రిపేర్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులకు ఘన జీవామృతం తయారీ విధానం మరియు ఉపయోగాలు గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. మండల యాంకర్ కుమారి మాట్లాడుతూ ఘనజీవామృతం తయారీకి 100 కేజీల దేశీ ఆవుపేడ, ఆవు మూత్రం, పప్పు దినుసులు పిండి 2 కేజీలు, బెల్లం రెండు కేజీలు, పుట్టమట్టి తీసుకుని పైన తెలిపిన పదార్థాలన్నీ ఆవుమూత్రంతో కొద్దికొద్దిగా కలుపుకుని ముద్దలుగా చేసుకోవాలి. వారం రోజులు నీడలో ఆరబెట్టిన తర్వాత పొడి చేసుకుని గోనె సంచుల్లో నిల్వ చేసుకోవాలని చెప్పారు. ఘన జీవామృతం భూమిలో సూక్షజీవుల వృద్ధి చేయడానికి, వాతావరణంలో తేమను గ్రహించడానికి, సుదీర్ఘ వర్షాభావ పరిస్థితులను తట్టుకోవడానికి ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.రామకృష్ణ, పి.స్నేహలత, ఎన్ఎస్ఎస్ పిఒ టి.రాజేంద్రప్రసాద్, ఎపిసిఎన్ఎఫ్ యూనిట్ ఇన్‌చార్జ్ కుమారి, ఐసిఆర్‌పిలు స్వాతి, జయలక్ష్మి, మహేష్ పాల్గొన్నారు.

## మండల స్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశం



సోంపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త

మండలంలో వ్యవసాయాధికారి కార్యాలయంలో శుక్రవారం మండల అధ్యక్షులు కర్రి కామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథులుగా ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, జెడ్పీటీసీ తడక యశోద పాల్గొన్నారు. ఈ సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ ఖరీఫ్ 2023 పంట కాలంలో వర్షాభావ పరిస్థితుల వల్ల చాలా గ్రామాల్లో వరినాట్లు పడలేదని, వేసిన నాట్లు కూడా వడలిపోతున్నాయని, కరువు మండలంగా ప్రకటించాలని కోరారు. రబి కాలానికి వేరుశనగ, చోడి, వరి, పువ్వుల విత్తనాలు రాయితీపై నవంబర్ నెలలో అందించాలని కోరారు. మండలంలో జగతి కేశుపురం, బెంకిలి, రుషికుడ్డ గ్రామాల ఎత్తిపోతల పథకాలకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. వరిలో సుడిదోమ ఉధృతికి అవకాశం ఉందని రైతులు వ్యవసాయ సహాయకులను సంప్రదించి సూచించిన పురుగు మందులను వాడాలని నిర్లక్ష్యం చేయరాదని కోరారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి, ఉద్యానశాఖ అధికారి పి.మాధవిలత, పశువైద్యాధికారి బి.శిరీష, నీటిపారుదల శాఖ అధికారి సూర్యప్రకాష్, విద్యుత్ శాఖ ప్రతినిధి, సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ వైద్యం.. కొల్లివలసలో జగనన్న ఆరోగ్య సురక్ష

బూర్జ, అక్టోబర్ 13 ప్రభాతవార్త



కార్పోరేట్ హాస్పిటల్‌కు ధీటుగా ప్రభుత్వ వైద్యం ప్రజలకు అందుతుందని జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు అన్నారు. శుక్రవారం కొల్లివలస సచివాలయం పరిధిలో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పట్ల చిన్నచూపు చూడకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ శిబిరంలో వైఎస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరనం కృష్ణంనాయుడు, టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, మామిడివలస ఎంపీటీసీ గుమ్మడి రాంబాబు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన వరమని అన్నారు. ఆప్తాల్మిక్ పిఎంఓ ప్రసాదరావు కంటి పరీక్షలు నిర్వహించారు. జేమ్స్ వైద్యులు ఎం.కావ్యశ్రీ, రిమ్స్ వైద్యులు బి.ప్రియదర్శిని, బూర్జ పిహెచ్‌సి డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ మీనాక్షి, డాక్టర్ రమ్యశ్రీ, డాక్టర్ పైడి సుజాత, వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్రబాబు, తహాశీల్దార్ రమణారావు, ఈఓపిఆర్‌డి విజయలక్ష్మి, సర్పంచ్‌లు బురి శ్రీరామమూర్తి, జీడి వేణు, వైఎస్సార్ సీపీ నాయకులు బొడ్డేపల్లి నాగరాజు, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికంగా పథకాలు వర్తింపు

### ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, అక్టోబర్ 13 ప్రభాతవార్త



అర్హులైన లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని నిరుపేదల గౌరవాన్ని పెంచేలా జగన్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శుక్రవారం సరుబుజ్జిలి మండలం రొట్టవలస గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల లబ్ధి ఏ మేరకు చేకూరుతుందో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జగన్మోహన్‌రెడ్డి ఆలోచన, ఆశయానికి ప్రతిరూపంగా ఉన్న గడపగడపకు మన ప్రభుత్వ లక్ష్యం ఉద్దేశాన్ని ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార యక్రమంలో ఎంపీపీ కెవిజి సత్యన్నారాయణ,జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కోవిలాపు చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు బద్రి రామారావు, మండల సచివాలయాల కోఆర్డినేటర్ అత్తులూర రవికాంత్, వైస్ ఎంపీపీలు లావేటి అనిల్‌కుమార్, శివానందబాబు, స్థానిక సర్పంచ్ జిల్లా బిసి సెల్ డైరెక్టర్ మూడడ్ల రమణ, స్థానిక నాయకులు హరీష్ తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## జిల్లేడు ద్రావణంతోనే పైరుకు మేలైన రక్షణ

కొత్తూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త

జిల్లేడు ద్రావణంతోనే పైరుకు మేలైన రక్షణ కలుగుతుందని మండల వ్యవసాయ సలహా మండలి కమిటీ అధ్యక్షులు అంపిలి బుచ్చిబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని గూనభద్ర గ్రామంలో పలువురు ప్రకృతి వ్యవసాయ రైతులకు జిల్లేడు ద్రావణం తయారీ విధానంపై ఏపీసిఎన్ఎఫ్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వి.ఎ.ఎ.రాజు, వెలుగు సిబ్బంది, విఓఎ సంధ్యారాణి, యూనిట్ ఇన్‌చార్జ్ జగన్, గూనభద్ర యూనిట్ ఐసిఆర్‌పి ఎస్ ముఖలింగం, భూదేవి సహా పలువురు ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య రక్షణే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రధాన లక్ష్యం



కొత్తూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రజల ఆరోగ్య రక్షణే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని కొత్తూరు మండల వైకాపా అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు మండల పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ వైకాపా జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, కొత్తూరు ఎంపీటీసీ ప్రతినిధి గండివలస ఆనందరావులు అన్నారు. శుక్రవారం మండలంలో కుంటిభద్ర గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న వీరంతా మాట్లాడుతూ గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలని పేర్కొంటూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉన్న నాడే రాష్ట్రం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మారుతుందని ముఖ్యమంత్రి మాటగా ప్రజలకు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధే ముఖ్యమంత్రి ప్రధాన ధ్యేయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో వైద్య సిబ్బంది సేవలు మరువరానివన్నారు.కుంటిభద్ర సర్పంచ్ ప్రతినిధి అగతముడి పావనీ రంజిత్‌కుమార్, కొత్తూరు జెడ్పీటీసీ కామక భాగ్యవతి, లోతుగెడ్డ తిరుపతిరావు, పారాపురం ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ, మెట్టూరు బిట్ 2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, పంకజ్‌దాస్, కొత్తూరు ఎంపీడీఓ ఎం.పావని, మండల వైకాపా నేతలు పలువురు మండల స్థాయి వైకాపా నేతలు, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది సచివాలయ వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడే దాయాదుల సమరం



**అహ్మదాబాద్ నరేంద్రమోడీ స్టేడియంలో ఇండియా -పాకిస్థాన్ మ్యాచ్**

**మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభం**

**మ్యాచ్ వీక్షించనున్న కేంద్రహోం మంత్రి అమిత్‌షా, పలువురు ప్రముఖులు**

**అహ్మదాబాద్:** వన్డేప్రపంచకప్ 2023లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడేందుకు టీంఇండియా సిద్దమైంది. ఈమెగా టోర్నీలో భాగంగా శనివారం అహ్మదాబాద్ వేదికగా భారత్ -పాకిస్థాన్ అమీ తుమీ తేల్చుకోనున్నాయి. మధ్నాహ్నం 2గంటలకు ప్రారంభమయ్యే మ్యూచ్‌కోసం నరేంద్రమోదీ స్టేడియంలో ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. మ్యాచ్ టికెట్లు ఇప్పటికే పూర్తిగా అమ్ముడు పోయాయి. దీంతో ఈహైవోల్టేజ్ మ్యాచ్‌కోసం అభిమానులు ఎంతో అతృతంగా ఎదురుచూస్తు న్నారు. ఇప్పటికే అహ్మదాబాద్ చేరుకున్న ఇరు జట్లు తమ ప్రాక్టీసు ముమ్మరం చేశాయి. కాగా వన్డే వరల్డ్‌కప్ చరిత్రలో ఇప్పటివరకు ఒక్కసారి కూడా భారత జట్టు పాకిస్థాన్ చేతిలో ఓటమి చెందలేదు. ప్రపంచకప్‌లో ఇప్పటివరకు ఇరుజట్లు 7సార్లు ముఖాముఖి తలపడగా టీంఇండియానే 7సార్లు విజయం సాధించింది. ఇప్పుడు ఎనిమిదోసారి కూడా పాకిస్తాన్‌ను చిత్తు చేయాలని భారతజట్టు వ్యూహాలు రచిస్తుంది.

**మ్యాచ్ తిలకించన్ను అమిత్‌షా ..పలువురు ప్రముఖులు**


శనివారం అహ్మదాబాద్ నరేంద్రమోడీ స్టేడియంలో జరిగే ఇండియా -పాకిస్థాన్ మ్యాచ్‌కు కేంద్రహోం శాఖ మంత్రి అమిత్‌షా హాజరుకానున్నారు. దీంతో స్టేడియం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. మ్యాచ్ ఆరంభానికి ముందు జరిగే వేడుకలకు తన కుటుంబసభ్యులతో కలిసి హాజరవుతారని తెలుస్తుంది. అలాగే అమిత్‌షా కొడుకు జైషా కూడా బిసిసిఐ కార్యదర్శి హోదాలో ఇందులో పాల్గొం టారు. మ్యాచ్ ప్రారంభం సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో సూపర్‌స్టార్ రజినీకాంత్, అమితాబచ్చన్, బ్యాటింగ్ లెజెండ్ సచిన్ టెండుల్కర్‌లు పాల్గొననున్నారు.




## న్యూజిలాండ్ హాట్రిక్ విజయం

### బంగ్లాదేశ్‌పై 8 వికేట్ల తేడాతో గెలుపు

**చెన్నై:** వన్డేవరల్డ్‌కప్‌లో న్యూజిలాండ్ హ్యాట్రిక్ విజయం సాధించింది. ఆరంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌ను మట్టికరిపించిన కివీస్ ..రెండో మ్యాచ్‌లో నెదర్లాండ్‌ను చిత్తు చేసింది. తాజాగా బంగ్లాదేశ్‌తో శుక్రవారం నాటి మ్యాచ్‌లో 8వికెట్ల తేడాతో విజయభేరి మోగించింది. బంగ్లాదేశ్ విధించిన 246 పరుగుల లక్ష్యాన్ని రెండు వికెట్లు కోల్పోయి 42,5 ఓవర్లలో ఛేదించింది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 50ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 245 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యచేధనలో కివీస్ బ్యాట్స్‌మెన్ మొదట్లోనే రవీంద్ర (9), నిరాశపరచగా, తర్వాత డెవాన్ కాన్వే (45) పర్వాలేదనిపించారు. ఇక కేన్ విలియమ్స్ (78), మిచెల్ (89) పరుగులతో కివీస్ విజయతీరాలకు చేర్చారు. బంగ్లా బౌలర్లు షకీబ్ అల్ హసన్, ముస్తాఫిజుర్ రెహమాన్ తలా ఓవికెట్ తీశారు.




ఉప్పల్ స్టేడియం వద్ద నామినేషన్‌పత్రాలతో జగన్మోహన్‌రావు ప్యానెల్

## హెచ్‌సిఎ ఎన్నికల్లో జగన్మోహన్‌రావు అధ్యక్షుడిగా నామినేషన్ దాఖలు

### మాజీ క్రికెట్ నోయల్ డేవిడ్ సహా వివాదరహితులతో ప్యానెల్

**హైదరాబాద్:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) ఎన్నికల్లో అధ్యక్షుడిగా పోటీ చేసేందుకు అర్శనపల్లి జగన్మోహన్‌రావు, అతడి ప్యానెల్ సభ్యులు నామినేషన్ దాఖలుచేశారు. శుక్రవారం ఉదయం ఉప్పల్ స్టేడియంలో నామినేషన్లు సమర్పించిన అనంతరం జగన్మోహన్‌రావు తమప్యానెల్‌పేరును ప్రకటించారు. యునైటెడ్ మెంబర్స్ ఆఫ్ హెచ్‌సిఏ ప్యానెల్‌నుంచి అధ్యక్షుడిగా జగన్మోహన్‌రావు, ఉపాధ్యక్షుడిగా పి.శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా ఆర్.హరినారాయణ, సహాయ కార్యదర్శిగా నోయల్‌డేవిస్ (మాజీక్రికెటర్), కోశాధికారిగా సి.జెశ్రీనివాస్, కౌన్సిలర్‌గా అన్సర్‌ఖాన్ పోటీ చేస్తున్నారు.

**క్రికెట్ అభివృద్ధికోసం ..**

జాతీయ హ్యాండ్‌బాల్ సంఘంలో గ్రూపురాజకీయాలకు, అక్రమాలు, అవినీతికి స్వస్తి చెప్పి తన నాయకత్వ లక్షణాలతో ఆక్రీడావృద్ధికి కృషి చేసిన జగన్మోహన్‌రావు ఇప్పుడు క్రికెట్ పురోగతి కోసం హెచ్‌ఎసిఏ ఎన్నికల సంగ్రామంలో బరిలోకి దిగారు. వివాదాలు ,కోర్టు కేసులతో హెచ్‌సిఏ పరువు మసుకబారుతుండటంతో అసోసియేషన్‌ను గాడిన పెట్టేందుకు దేశ క్రీడారంగంలో ఇప్పటికే తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న జగన్మోహన్‌రావును బిఆర్‌ఎస్ ముఖ్యనేతలే బరిలో దింపినట్లు తెలుస్తుంది.

## ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు చోటు

### ఆమోదం తెలిపిన అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ

**న్యూఢిల్లీ :** ఎట్టకేలకు క్రికెట్‌ను ఒలింపిక్స్‌లో చూసే అవకాశం దక్కింది. అయితే వచ్చే ఏడాది (పారిస్) ఒలిపింక్స్‌లో కాకుండా ..లాస్ ఏంజెలెస్ వేదికగా జరగనున్న 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను కూడా చేరుస్తూ అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ(ఐఓసి), నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఆసియా క్రీడల్లో క్రికెట్ విజయవంతం కావడం..చాలా ఏళ్లుగా మెగా ఈవెంట్‌లోనూ ఈక్రీడను చేర్చాలనే డిమాండ్ల నేపథ్యంలో ఐవోసి కమిటీ తాజాగా దీనికి ఆమోద ముద్ర వేసింది.

ఐవోసి ఆమోద ముద్ర వేసిన నిర్ణయాలను ఒలింపిక్ ప్రోగ్రామ్ కమిషన్ (ఓపిసి) సమీక్షించి ఓటింగ్ ద్వారా అధికారికంగా క్రికెట్‌లో చేర్చుతుంది. ఇప్పటికే వరల్డ్‌కప్, ఆసియా కప్, దీంతో ఛాంపియన్స్‌ట్రోఫీ వంటి టోర్నిలను వీక్షించే అభిమానులకు ఒలింపిక్స్ రూపంలో మరో మెగా సంబరం ఆస్వాధించే అవకాశం కలిగినట్లవుతుంది. అయితే టీ20ఫార్మాట్‌లో మ్యాచ్‌లు జరుగుతాయి. 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌తోపాటు బేస్‌బాల్, ఫ్లాగ్‌పుట్‌బాల్, లాక్రోసి, స్కాష్ క్రీడలకు కూడా చోటు కల్పించేందుకు ఆమోదం తెలిపినట్లు ఐవోసీ ట్విట్ చేసింది.

## వ్యక్తిగత రుణాలు పెరిగితే ప్రమాదమే..

**ముంబై, అక్టోబరు 13:** భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థలో రిటైల్ అన్‌సెక్యూర్డ్ లోన్‌లు (వ్యక్తిగత రుణాలు) గణనీయంగా పెరుగుతున్నాయి. మితిమీరిన అప్పులివ్వడమే ఇందుకు కారణమని యుబిఎస్ అభిప్రాయపడింది. దేశంలో కరోనా మహమ్మారి తర్వాత కుటుంబాలపై ఆర్థిక ఒత్తిడి తగ్గడంతో, గత కొన్ని నెలల నుంచి దేశీయంగా బ్యాంకులు తమ అన్‌సెక్యూర్డ్ రుణ పోర్ట్‌ఫోలియోలను విపరీతంగా పెంచాయి. ఈ క్రమంలోనే గతవారం భారతీయ రిజర్వ్ బ్యాంకు బ్యాంకింగ్ రంగంలో రిటైల్ అన్‌సెక్యూర్డ్ లోన్‌లు పెరగడం వల్ల ఆర్థిక స్థిరత్వం రిస్క్‌లో పడుతుందన్న ఆందోళననువ్యక్తం చేసింది. కాబట్టి భారత బ్యాంకింగ్ రంగం అన్‌సెక్యూర్డ్ రుణాలపై నియంత్రణను మరింత కఠినతరం చేయాలని యుబిఎస్ సూచించింది. రిటైల్ రుణాలు తీసుకునేవారి సంఖ్య వృద్ధి చెందడమే కాకుండా రిస్క్




కలిగిన ఖాతాదారుల రుణాల వాటా పెరగడం ఎక్కువ ఆందోళన కలిగించే అంశం. ఆర్‌బిఐ అధికారిక గణాంకాల ప్రకారం, ఈ యేడాది ఆగస్టు 25 నాటికి క్రెడిట్ కార్డుల నుంచి బ్యాంకులకు రావాల్సిన బకాయిలు 2.18 లక్షల కోట్ల రూపాయలుకు పెరిగాయి. గతేడాది ఇదే సమయంలో ఈ బకాయిలు 1.68 లక్షల కోట్ల రూపాయలుగా ఉన్నాయి. ఇదే కాలంలో వ్యక్తిగత రుణాల బకాయిలు 26 శాతం పెరిగాయి. వివిధ రకాల రిటైల్ రుణాలు తీసుకున్న వారు 2017-18లో 3.9శాతం ఉండగా, 2022-23లో 9.3శాతానికి చేరిందని యుబిఎస్ పేర్కొంది.

## వాటా తగ్గించుకున్న హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి !

**ముంబై, అక్టోబరు 13:** భారతదేశంలోని మూడవ అతి పెద్ద ఫండ్ హౌస్ అయిన హెచ్‌డిఎఫ్‌సి అసెట్ మేనేజ్ మెంట్ కంపెనీ లిమిటెడ్ పెర్సి స్టెంట్ సిస్టమ్స్ లిమిటెడ్‌లో 2శాతం కంటే ఎక్కువ వాటా ను విక్రయించడం ద్వారా 905 కోట్ల రూపాయలు వచ్చినట్లు ఎక్ఛేంజ్ ఫైలింగ్ వెల్లడించింది. ఈ విక్రయం 5 బిలియన్ డాలర్ల పుణెకు చెందిన ఐటి సంస్థలో హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి తన వాటాను 3.06శాతానికి తగ్గించుకుంది. దేశంలోని అగ్ర ఫండ్ మేనేజర్లు జూన్ చివరి నాటికి 35 విభిన్న పథకాల ద్వారా పెర్సిస్టెంట్ సిస్టమ్స్‌లో 23.5శాతానికిపైగా కలిగి ఉన్నారు. మ్యూచువల్ ఫండ్స్ గత సంవత్సరంలో పెర్సి స్టెంట్ సిస్టమ్స్‌లో తమ నికర మొత్తం హోల్డింగ్‌ను పెంచుకున్నాయి. 13 అక్టోబరు 2022 నుంచి కంపెనీ షేరు ధర యేడాది కనిష్టస్థాయి నుంచి 39శాతం పెరిగిఆంది. రూ.3,502 ఉంచి రూ.5,775 పెరిగింది. రాబోయే వారాల్లో పెట్టుబడిదారులు మరింత ప్రాఫిట్ బుకింగ్ ఉండవచ్చు. గత కొన్ని సంవత్సరాలుగా ఫండ్ మేనేజర్‌లలో పెర్సిస్టెంట్ సిస్టమ్స్ అగ్ర ఎంపికగా ఉంది. ఇది సాధారణ లాభాలను అంది స్తోంది. ప్రస్తుతం కోటాక్ ఎమర్జింగ్ ఈక్విటీ పథకం పెర్సిస్టెంట్ సిస్టమ్స్‌లో 4.36శాతం కలిగి ఉండగా,




యాక్సిస్ మ్యూచువల్ ఫండ్, మోతీలాల్ ఓస్వాల్ ప్లెక్సీ క్యాప్ ఫండ్, నిప్పాన్ లైఫ్ ఇండియా ట్రస్టీ లిమిటెడ్, హెచ్‌ఎస్ బిసి స్మాల్ క్యాప్ ఫండ్ 3.42 శాతం, 2.32 శాతం, 1.42శాతం, 1.45శాతం కలిగి ఉన్నాయి. డిసెంబరు 2021లో హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి సంస్థలో 2.06శాతం వాటాను విక్రయించడం ద్వారా ఇదేవిధమైన లాభాలను బుక్ చేసింది. దాని మొత్తం హోల్డింగ్‌ను 5.14శాతానికి తగ్గించింది. హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి జూన్ చివరి నాటికి రూ.5.2లక్షల కోట్ల ఆస్తులు కలిగి ఉంది. సెప్టెంబర్ త్రైమాసికంలో నికరలాభం సంవత్సరానికి 20శాతం పెరిగి రూ.436.5 కోట్లకు చేరుకుంది.

## ఒక్కో షేరుకు ఇన్ఫోసిస్ రూ.18 డివిడెండ్!

**ముంబై, అక్టోబరు 13:** ఇన్ఫోసిస్ అర్హులైన షేర్‌హోల్డర్లకు ఒక్కో షేరుకు రూ.18 చొప్పున డివిడెంట్లు కూడా ప్రకటించింది. 2025 అక్టోబరు 25న రికార్డు డేట్‌గా నిర్ణయించింది. అయితే ఈ విడిడెండ్ ప్రకటనతో బ్రిటన్ పిఎం రిషి సునాక్ సతీమణి అక్షతా మూర్తి సంపద 100కోట్లకుపైగా పెరగనుంది. 2023లో మొత్తం ఇన్ఫోసిస్ డివిడెండ్ కారణంగా ఆమె సందప రూ.138 కోట్ల వరకు పెరగనున్నట్లు తెలుస్తోంది. షేర్‌హోల్డింగ్ ప్యాటర్న్ ప్రకారం చూస్తే ఏప్రిల్-జూన్ త్రైమాసికం వరకు అక్షతా మూర్తి ఇన్ఫోసిస్ లో 3,89,57,096 షేర్లు ఉన్నాయి. ఈమె ఒక ప్రమోటర్ కూడా. స్వయంగా ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కుమార్తెనే అక్షతా అని తెలిసిందే. ఈ 3 కోట్లకుపైగా షేర్లు ఇన్ఫోసిస్‌లో దాదాపు 1.05 శాతం వాటాకు సమానం.




ప్రస్తుతం కూడా దాదాపు అన్నే షేర్లను ఆమె కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఇన్ఫోసిస్ షేరుపై రూ.18 డివిడెండ్ ప్రకటించగా, ఈ లెక్కన అక్షతా మూర్తి సంపద ఏకంగా రూ.70,12,27,728 పెరగనుంది. ఇక 2023 ఆర్థిక సంవత్సరంలో తొలి త్రైమాసికంలో కూడా ఇన్ఫోసిస్ రూ.17.50 చొప్పున డివిడెండ్ ప్రకటన చేసింది. 2023 జూన్ 2నే ఎక్స్ డివిడెండ్ అవగా ఈ పేమెంట్ అప్పటికే అర్హులైన వారికి సంస్థ చెల్లించింది. అప్పటి డివిడెండ్ ప్రకారం అక్షతా 2023 జూన్‌లోనే సుమారు రూ.68 కోట్లు సంపాదించారు. అప్పుడు రూ.68 కోట్లు, ఇప్పుడు రూ.70 కోట్లకు మొత్తం రూ.138 కోట్ల మేర ఆమె కేవలం ఇన్ఫోసిస్ డివిడెండ్‌తోనే సంపాదించడం విశేషం.

## భారత్ టెక్కీలకు యాక్సెంచర్ షాక్

**వాణిజ్యం**


**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** టెక్ కంపెనీలు ఉద్యోగుల ఆశలను అడియాశలు చేస్తున్నాయి. ఈ త్రైమాసికంలో అయినా తమకు మంచి రోజులు వస్తాయని భావించిన టెక్కీల ఆశలు ఆవిరవుతున్నాయి. ఈ క్రమంలోనే టెక్ దిగ్గజం యాక్సెంచర్ 2023లో భారతదేశం, శ్రీలంకలోని టెక్కీలకు వేతన పెంపులను నిలిపివేసింది. దీనికి తోడు వారికి ఇచ్చే బోనస్, ప్రమోషన్లను కూడా నిలిపి వేసింది. చట్టబద్ధంగా తప్పనిసరి చేసిన చోట లేదా క్లిష్టమైన నైపుణ్యం ఉన్న ప్రాంతాల్లో దానికి కట్టుబడి ఉన్న చోట తప్ప మిగిలిన చోట్ల పెంపులు ఉండవని కంట్రీ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ విజ్ ఉద్యోగులకు పంపిన ఇ-మెయిల్ వెల్లడించింది. ప్రస్తుతం యాక్సెంచర్ కంపెనీకి భారతదేశంలో 3 లక్షల మంది టెక్ ఉద్యోగులు ఉన్నారు. ఈ రంగంలోని కంపెనీలు వ్యాపారంలో ఎదురుగాలిని ఎదుర్కొంటున్నాయి. ఈ క్రమంలోనే మార్చి 2023లో దాదాపు 19వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు యాక్సెంచర్ ప్రకటించింది. 2023 ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఊహించిన దాని కంటే చాలా సవాలుగా ఉన్న స్థూల వాతావరణాన్ని కంపెనీ అనుభవించింది. కంపెనీ అంచనా వేసిన దానికంటే కంపెనీ వృద్ధిరేటు తక్కువగా ఉన్నట్లు విజ్ వెల్లడించారు.




2024లో కంపెనీ 16యేళ్ల అత్యల్ప వృద్ధి దారిలో నడుస్తోంది. కంపెనీ గ్లోబల్ వార్షిక బోనస్ ఫండింగ్ మా కంపెనీ పనితీరుపై ఆధారపడి ఉంటుందని అజయ్ విజ్ పేర్కొన్నారు. ప్రస్తుతం పనితీరు కారణంగా ఇది గత యేడాది కంటే తక్కువగా ఉంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. సంస్థ తన ప్రమోషన్లను కూడా తీవ్రంగా తగ్గిస్తుంది. లెవల్ 1 నుంచి 4 వరకు పనిచేస్తున్న ఉద్యోగుల ప్రమోషన్‌లు జూన్ 2024 వరకు వాయిదా వేయ బడ్డాయి. కంపెనీ తీసుకున్న సంచలన నిర్ణయాలు ప్రస్తుతం ఐటికంపెనీలు చూస్తున్న ప్రతికూల వ్యాపార పరిణామాలకు అద్దం పడుతోంది. ఇప్పటికే దేశీయ టెక్ కంపెనీలు విప్రో, హెచ్‌సిఎల్ టెక్ తమ ఉద్యోగులకు వేతన పెంపులను దాటవేశాయి.

## స్టాక్ సూచీలకు తప్పని నష్టాలు

**ముంబై, అక్టోబరు 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్ర వారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. ఉదయమే మార్కెట్లు ప్రతి కూలంగా ట్రేడింగ్‌ను ప్రారంభించాయి. కొనుగోళ్ల అండతో మధ్యలో పుంజుకొని లాభాల్లోకి వచ్చాయి. కానీ వెంటనే అమ్మకాల సెగతో తిరిగి నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 125.65 పాయింట్లు నష్టపోయి 66,282.74 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 42.95 పాయింట్లు క్షీణించి 19,751.05 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, నెస్లేఇండియా, మారుతిసుజుకి, సన్ ఫార్మా, టిసిఎస్, హిందుస్థాన్ యూనిలీవర్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. యాక్సిస్ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐ, విప్రో, జెఎస్ డబ్ల్యూ స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా స్టీల్, ఐటిసి, ఐసిఐసిఐ బ్యాంకువంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. దేశీయంగా విద్యుత్ కార్ల తయారీకి ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు యోచిస్తోందని వార్తలు వచ్చాయి. దీంతో ఈవీ తయారీ సంస్థల షేర్లు వెలుగులోకివచ్చాయి. దీంతో టాటామోటార్స్ షేర్లు ఇంట్రాడేలో 5శాతానికి పైగా పెరిగి ఆల్‌టైమ్ రికార్డును నమోదు చేసింది.




## గోఫస్ట్‌పై జిందాల్ పవర్ ఫోకస్

**ముంబై, అక్టోబరు 13:** నగదు కొరతతో ఏర్పడిన ఆర్థిక ఇబ్బందుల కారణంగా దేశీయ బడ్జెట్ విమానయాన సంస్థ గోఫస్ట్ తన సేవలను నిలిపివేసింది. వాడియా గ్రూప్ యాజమాన్యంలో నడుస్తున్న కంపెనీ మే 3, 2023 నుంచి గ్రౌండ్ అయ్యింది. ఈ క్రమంలోనే ఎయిర్‌లైన్ స్వచ్ఛందంగా దివాలాకు దాఖలు చేసింది. తాము కంపెనీని గతంలో ప్రకటించింది. అయితే సేవలను రివైవ్ చేసేందుకు చేసిన ప్రయత్నాలు సఫలీకృతం కాలేదని చెప్పుకోవాలి. దీంతో కంపెనీలో పనిచేస్తున్న చాలా మంది సిబ్బంది ఇతర ఏవియేషన్ సంస్థల్లో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో మూతపడిన భారతీయ విమానయాన సంస్థ గోఫస్ట్ కొనుగోలు రేసులో జిందాల్ పవర్ లిమిటెడ్ ప్రస్తుతం ముందంజలో ఉంది. జిందాల్ పవర్ ఎయిర్‌లైన్‌ను కొనుగోలు చేయడానికి ఆసక్తి వ్యక్తీకరణ (ఇఒఐ) సమర్పించింది. ఇఒఇ అనేది బిడ్డింగ్ ప్రక్రియలో మొదటిదశ. దీని ద్వారా దివాలా తీసిన కంపెనీని ఏ కంపెనీలే లేదా ఇన్వెస్టర్లు కొనుగోలు చేయాలనుకుంటున్నారో తెలుస్తుంది. 'బ్యాంకులు ఆసక్తి వ్యక్తీకరణను ఆమోదించిన ఏకైక విజయవంతమైన దరఖాస్తుదారు జిందాల్ పవర్ ని కొనుగోలు చేసే రేసులో రెండు విదేశీ సంస్థలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. గోఫస్ట్ అకస్మాత్తుగా తన సేవలను నిలిపి వేస్తునట్లు మే 3న వెల్లడించిన తర్వాత కంపెనీ ఎన్‌సిఎల్‌టిని సంప్రదించింది. ఆ తర్వాత వ్యాపారంలో వచ్చిన గ్యాప్‌ను రాకేష్ ఝున్‌ఝున్ వాలా సంస్థ ఆకాశ క్యాష్ చేసుకోవాలని చూసింది.

## డిస్నీ కొనుగోలుకు బ్లాక్‌స్టోన్ కసరత్తు!

**ముంబై, అక్టోబరు 13:** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ ఈక్విటీ సంస్థ బ్లాక్‌స్టోన్, భారతదేశంలోని వాల్ట్‌డిస్నీ స్ట్రీమింగ్, టెలివిజన్ కార్యకలాపాలను కొనుగోలు చేయడానికి చర్చలు జరుపుతుందని ఒక నివేదిక వెల్లడించింది. వాల్ట్ డిస్నీ ఇండియాలోని తన కార్యకలాపాలను విక్రయించేందుకు గతంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధినేత ముఖేష్ అంబానీతో పాటు ఇతర సంస్థ ప్రతినిధడిఉలతో చర్చలు జరిపింది. అయితే భారత మార్కెట్‌పై ఆసక్తి ఉన్న బ్లాక్‌స్టోన్, డిస్నీ కొనుగోలుకు సిద్ధం అవుతుందని నివేదిక తెలుపుతుంది. ఒకవేళ బ్లాక్‌స్టోన్‌తో ఈ ఒప్పందం కుదరకపోయినా డిస్నీ భారతదేశంలో తన డిజిటల్, టివి వ్యాపారాన్ని విక్రయించడానికి ఇతర మార్గాలను అన్వేషిస్తున్నట్లు తెలిసింది. ఇంకా బ్లాక్‌స్టోన్, డిస్నీ ఈ విషయంపై అధికారికంగా స్పందించలేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.